సాహిత్య గత వారంలోజుల పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
10-9-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 223 పేజీలు: 12 వెల: 6.50

సికింద్రాబాద్ నుంచి మరో వందేభారత్ రైలు 2లో
వినాయక నిమజ్జనంలో అపశ్రుతి: ఇద్దరుమృతి 3లో




# భారీ వర్షసూచన

## 47కు పెరిగిన వరద మృతులు

## 3.5 లక్షల హెక్టార్లలో పంట నష్టం

**విజయవాడ సెప్టెంబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రమంతటిని వర్షాలు వెన్నంటుతున్నాయి. భారీ వానలు జనజీవనాన్ని అస్తవ్యస్తం చేస్తున్నాయి. మరో పక్క బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా బలపడినట్లు వాతావరణ శాఖ తెలిపింది. ప్రస్తుతం అది పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో కళింగపట్నానికి 240 కిలోమీటర్లు, గోపాలపూర్‌కు 180 కి.మీ. పారదీప్ కు 190కిమీ దిఘాకు 350 కి.మీ.దూరంలో కేంద్రీకృతమైఉంది. ఈరోజు ఉదయం ఇది ఒడిశా, పశ్చిమ బంగ తీరాల్లో తీవ్ర వాయుగుండంగా బలపడింది.. అనంతరం పశ్చిమ, వాయువ్య దిశగా ప్రయాణిస్తూ మధ్యాహ్నానికి ఒడిశాలోని పూరీ సమీపంలో తీరం దాటే అవకాశముందని వాతావరణ శాఖ ప్రకటించింది. రెండు రోజుల్లో ఒడిశా, చత్తీస్‌గడ్ వైపు ప్రయాణించనుంది. దీని ప్రభావంతో రాబోయే మూడు రోజుల్లో కొస్తా జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణ కేంద్రం ముఖ్య అధికారిణి స్టెల్లా తెలిపారు. సోమవారం శ్రీకాకుళం, విజయ >>2

# నేనున్నది ప్రజలకోసమే



- ప్రాణాలకోసం భయపడే ప్రసక్తి లేదు
- బురదజల్లేవారు జనంలోకి వస్తే కష్టాలు తెలుస్తాయి
- గత ప్రభుత్వ పాపాలు ప్రజలకు శాపాలుగా మారాయి
- వరద ప్రాంతాల్లో కొనసాగిన సిఎం చంద్రబాబు పర్యటన

**విజయవాడ సెప్టెంబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజల కోసం నా జీవితాన్ని అంకితం చేస్తాను, ప్రాణాలకు భయపడనంటూ సిఎం చంద్రబాబు ఉద్వేగభరితంగా మాట్లాడారు. కచ్చితంగా గత సెప్టెంబరు 9న తనను ఏ ఆధారాలు లేకుండా అక్రమ కేసులో ఇరికించి అరెస్ చేసారన్నారు.ఆ రోజు ప్రజలంతా తన వెంటనే మన, తన అనేది లేకుండా నడిచారన్నారు.అప్పటి ప్రభుత్వ ఘాతుక చర్యను ఖండించారన్నారు. వారిని ఎప్పటికి మరిచిపోను. నాకు జరిగిన అన్యాయానికి చలించారు. మౌనంగానే నియంతలను గద్దెదించారన్నారు.ఆ రోజు ఈ రోజున బస్సులోనే ఉన్నానన్నారు. సోమవారం మీడియా సమావేశంలో తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో సిఎం చంద్రబాబునాయుడు సుడిగాలి పర్యటన కొనసాగుతుంది. వెళ్లేందుకు పూర్తి స్థాయి అవకాశాలు లేని ముంపు ప్రాంతాలకు చంద్రబాబు వెళ్లి బాధితులకు సహాయక చర్యలపై భరోసా ఇస్తున్నారు.వారి సమస్యలు తెలుసుకుని అప్పటికప్పుడు పరిష్కరిస్తున్నారు. గత ప్రభుత్వ పాపాలు ఇప్పుడు శాపాలుగా మారాయన్నారు.బుడమేరు నీరు కోల్లేరు వెళ్లకుండా అడ్డుకున్నారన్నారు. ఏటిని కబ్జా చేసి భవనాలు నిర్మాణానికి అప్పటి పాలక పార్టీ నేతలు ప్రయత్నించారన్నారు. ఇప్పుడు ఈ రోజు 9వ రోజున ముంపు ప్రాంతాల్లో పర్యటించారు.వరద సహాయకచర్యలను పరిశీలించారు.అక్కడ చేపడుతున్న సహాయక చర్యలు పరిశీలించారు.
ఈ క్రమంలోనే మీడియాతో మాట్లాడారు. బెంగళూరులో కూర్చుని ఇక్కడి పరిస్థితులపై బురద జల్లుతున్నారు. ఆపద వస్తే ప్రజల మధ్యకు రారు, మాపై విమర్శలు చేస్తారన్నారు.వరద ప్రాంతాల్లో తిరిగితే ప్రజల కష్టాలు తెలుస్తాయి. రూ.10.50 లక్షల కోట్లు అప్పులు చేసి జగన్ గద్దె దిగాడు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉంది.అయినా ప్రకృతి విపత్తును సమర్ధవంతంగా ఎదుర్కొంటున్నామన్నారు. అంతకు ముందు భారీ వర్షాలు ఉన్న ఉత్తరాంధ్ర గోదావరి జిల్లాల్లో పరిస్థితులపై కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సిఎం చంద్రబాబు నాయుడు ఏజెన్సీ ప్రాంతాల్లో భారీవర్షాలు వరదలపై మరింత అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. బుడమేరు వరద నీటి ప్రభావం కొంత మేరకు తగ్గింది.
ఈ రోజు సాయంత్రానికి దాదాపు అన్ని ప్రాంతాలు నీటి నుంచి బయట పడతాయి, వాహనాలు వ్యక్తులు వెళ్లలేని ప్రాంతాల్లో డ్రోన్స్‌ను ఉపయోగించండని ఆదేశించారు. విజయవాడలో కొన్ని ఇళ్ల మినహా విద్యుత్ పునరుద్దరణ పూర్తి అయ్యిందని అధికారులు ఆయనకు తెలి >>2

## వరదనష్టం అంచనాకు ప్రత్యేక బృందాలు

### ప్రత్యేక యాప్ కూడా ఏర్పాటు

### -మంత్రి కొలను పార్థసారథి



**విజయవాడ సెప్టెంబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి:** వరదల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అవలంబిస్తున్న విధానాలు, వ్యవహరిస్తున్న తీరును ప్రశంసిస్తూ జాతీయస్థాయిలో చర్చ జరుగుతోందని రాష్ట్ర గృహనిర్మాణం, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. సోమవారం ఎన్టీఆర్ జిల్లా విజయవాడ కలెక్టరేట్ కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ గత 9 రోజులుగా విజయవాడ చరిత్రలో ఎన్నడూ చూడని ఉపద్రవం ముంచుకొచ్చిందన్నారు. ప్రకాశం బ్యారేజీ నిర్మాణం తర్వాత రికార్డు స్థాయిలో వరదలు రావడం జరిగిందని, ఇలాంటి విపత్కర పరిస్థితు >>2



## 'ప్రకాశం'గేట్ల ధ్వంసం కేసు

# ఇద్దరి అరెస్టు

### ఒకరు తలశిల రాఘురామకు బంధువు

### 14 రోజులు రిమాండ్

**విజయవాడ క్రైం,సెప్టెంబరు 9,ప్రభాతవార్త:** ప్రకాశం బ్యారేజీకి చెందిన గేట్లను పడవలు ఢీ కొట్టి ధ్వంసం చేసిన ఘటనపై విజయవాడ,ఒన్‌టౌన్ పోలీసులు ఇద్దరిని అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గొల్లపూడికి చెందిన వక్కలగడ్డ ఉషాద్రి, సూరయ్యపాలెంకు చెందిన కోమటిరెడ్డి రామ్మోహన్‌లను అరెస్ట్ చేశారు. ఈ నెల 1న ప్రకాశం బ్యారేజీ కౌంటర్ వెయిట్లను 4 పడవలు ఢీ కొట్టిన విషయం పాఠకులకు తెలిసిందే. ఈ ఘటనలో 67,69,70 గేట్ల వద్ద సుమారు 17 టన్నుల కౌంటర్ వెయిట్లు ధ్వంసమయ్యాయి. పడవలు కొట్టుకురావడంలో యజమానుల నిర్లక్ష్యం ఉందని, పడవలకు వైఎస్సార్సీ రంగులుండటంతో,దీనిలో ఏదైనా కుట్ర దాగి ఉందా అనే అనుమానంతో ఈ ఘటనపై విచారణ జరపాలని కోరుతూ ఇరిగేషన్ అధికారులు ఒన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దర్యాప్తులో భాగంగా ఒన్‌టౌన్ సిఐ గురుప్రకాష్ గొల్లపూడికి చెందిన వి.ఉషాద్రి, సూరయ్యపాలెంకు చెందిన కోమటిరెడ్డి రామ్మోహనరావులను అరెస్ట్ చేశారు. మొదటి నిందితుడైన ఉషాద్రి క్రేన్‌లను ఆపరేట్ చేయడంతో పాటు బోట్లను కూడ తిప్పుతాడని దర్యాప్తులో వెల్లడైంది. ఇక రెండవ నిందితుడైన కోమటి రామ్మోహనరావు వైఎస్సార్సీ నాయకుడు తలశిల రఘురాంకు బంధువు అవుతాడని,ఇతనికి సదరు బోట్లలో పార్టనర్ షిప్ ఉందని,ఇసుక ర్యాంపు కూడ ఉందని, వైఎస్సార్సీ పార్టీకి చెందినవాడని తేలింది. వీరిద్దరిని అరెస్ట్ చేసి సోమవారం విజయవాడ కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి వీరిద్దరికి 14 రోజుల పాటు రిమాండును విధించారు. దర్యాప్తు నిమిత్తం వీరిని కస్టడీకి కోరే అవకాశం ఉందని సమాచారం.

**బ్యారేజీ వద్ద పూర్తి కావొచ్చిన మరమ్మత్తులు**

ప్రకాశంబ్యారేజీ వద్ద గేట్ల మరమ్మతు పనులు చివరి దశకు చేరుకున్నాయి. నేటికి సాయంత్రానికి ఈ పనులు దాదాపు పూర్తి కావొచ్చని అధికారులు తెలిపారు.చిన్నపాటి పనులు తప్ప అన్ని పనులు పూర్తయయ్యాని అధికారులు తెలిపారు. ఈ పనులు నాలుగు రోజులుగా ఇంజినీర్లు యుద్ద ప్రాతిపదికన చేస్తున్నారు.ఇటీవల బ్యారేజీని బోట్లు ఢీకొట్టడంతో 3 గేట్ల వద్ద కౌంటర్ వెయిట్లు దెబ్బతిన్నాయి. ఇప్పటికే 67,69 గేట్లకు కౌంటర్ వెయిట్లను ఏర్పాటు చేశారు. 67,69 కౌంటర్ వెయిట్లలో కాంక్రీట్ నింపే పనులు 90 శాతం పూర్తయ్యాయి. 70వ గేటు వద్ద దెబ్బతిన్న కౌంటర్ వెయిట్‌ను సిబ్బంది తొలగిస్తున్నారు. కాసేపట్లో భారీ క్రేన్లతో దీన్ని తొలగించనున్నారు. కొత్త కౌంటర్ వెయిట్ 17 టన్నుల బరువు వచ్చేట్టు కాంక్రీట్‌తో నింపనున్నారు. సోమవారం సాయంత్రానికి మూడు గేట్ల మరమ్మతులు పూర్తి చేసేలా అధి కారులు శ్రమిస్తున్నారు.

**దర్యాప్తు ముమ్మరం: మంత్రి నిమ్మల రామానాయుడు**

ప్రకాశం బ్యారేజీని అయిదు పడవలు ఢీకొన్న ఘటనపై ముమ్మర దర్యాప్తు జరుగుతోందని అందరికీ అన్నంపెట్టే అన్నదాతలకు నష్టం చేకూర్చడానికి ప్రయత్నించిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు హెచ్చరించారు. సోమవారం మంత్రి ఎన్డీఆర్ జిల్లా కలెక్టరేట్లో మీడియాతో మాట్లాడారు. 1854 నుంచి 1952 వరకు దాదాపు సంవత్సరాలపాటు ఉమ్మడి కృష్ణా, గుంటూరు, ప్రకాశం, పశ్చిమగోదావరి జిల్లాలకు సేవలందించిందని 1952లో వచ్చిన వరద >>2



సోమవారం ఏలేరు ముంపు ప్రభావిత ప్రాంతాల బాధితులతో మాట్లాడుతున్న డి.సిఎం పవన్ కల్యాణ్

## సురక్షిత ప్రాంతాలకు ఏలేరు ముంపువాసులు

### బాధితులతో మాట్లాడిన డి. సిఎం పవన్ కల్యాణ్

### అందరినీ ఆదుకుంటామని హామీ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** సోమవారం మధ్యాహ్నం కాకినాడ జిల్లాలోని ఏలేరు రిజర్వాయర్ వరద ప్రాంతాల్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పర్యటించారు. పిఠాపురం నియోజక వర్గం గొల్లప్రోలులోని జగనన్న కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడారు. ఏలేరు రిజర్వాయర్ పరిస్థితిపై ఎప్పటికప్పుడు కాకినాడ కలెక్టర్ షణ్మోహన్ సగిలితో మాట్లాడుతూనే ఉన్నానని, ముంపు ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సుద్ధగడ్డ వాగు సమస్యకు ఇక్కడి ఎమ్మెల్యేగా పూర్తిస్థాయి పరిష్కారం చూపుతానని పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు.
గత ప్రభుత్వం జగనన్న కాలనీలు పేరుతో చేసిన తప్పులకు ప్రజలు నష్టపోయారని, ఆ తప్పులను కూటమి ప్రభుత్వంలో మేము సరిచేయాల్సిన అవసరం ఏర్పడిందని చెప్పారు. >>2

## జగన్ పాస్‌పోర్టు కేసులో తీర్పు రిజర్వు

**విజయవాడ,సెప్టెంబరు 9, ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ ముఖ్యమంత్రి,వైకాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి పాస్‌పోర్టు కేసులో తీర్పును ఏపీ హైకోర్టు రిజర్వ్ చేసింది.ఈ నెల11వ తేదిన హైకోర్టు తీర్పును వెలువరించనున్నది, సార్వత్రిక ఎన్నికల్లో జగన్ అధికారం కోల్పోవడంతో ఆయన డిప్లొమేటిక్ పాస్‌పోర్టు రద్దయింది. దీంతో ఆయన జనరల్ పాస్‌పోర్టు కోసం దరఖాస్తు చేసుకున్నారు.కోర్టు నుంచి ఎన్‌వోసీ కావాలని పాస్‌పోర్టు కార్యాలయం అడిగింది. దీంతో జగన్ విజయవాడ ప్రజాప్రతినిధు కోర్టులో పిటిషన్ దాఖలు చేసారు.ఏడాదికి పాస్‌పోర్టు ఇవ్వాలని ప్రజాప్రతినిధుల కోర్టు ఆదేశాలు జారీ చేసింది.తనకు అయిదేళ్ళపాస్‌పోర్టు కావాలంటూ జగన్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ విచారణ జరిపిన న్యాయస్థానం సుదీర్ఘవాదనలు విన్న అనంతరం తీర్పును వాయిదా వేసింది.

## జిఎస్టీ సమావేశంలో 8 ప్రతిపాదనలు

**విజయవాడ.సెప్టెంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** ఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలో 54వ జీఎస్టీ మండలి సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొని 8 అంశాలపై ప్రతిపాదనలు చేసారు. పేదలకు, కీలక రంగాలకు ఊరటనిచ్చేలా జీఎస్టీ వెసులుబాటు కోరుతూ ప్రతిపాదనలు చేసారు.ఏపీకి ప్రయోజనం కలిగే విధంగా కొన్ని అంశాలపై జీఎస్టీ మినహాయింపు కోరారు. వచ్చే జీఎస్టీ సమావేశం ఏపీలో పెట్టాలని నిర్వహకులకు పయ్యావుల ఆహ్వానించారు. జౌట్ సోర్సింగ్ ఉద్యోగుల కార్పొరేషన్ సేవలకు జీఎస్టీ మినహాయింపు కల్పించాలని విజ్ఞప్తి చేసారు.



సోమవారం న్యూఢిల్లీలో ప్రధాని నరేంద్రమోడీతో భేటీ అయిన అబూదాబి యువరాజు

# బంధం బలోపేతం

### అబుదాబి యువరాజుతో ప్రధాని మోడీ భేటీ

### పరస్పర సహకారంపై విస్తృత చర్చలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** ప్రధాని నరేంద్రమోడీ మూడోసారి పాలన పగ్గాలుచేపట్టినతర్వాత మొట్టమొదటిసారిగా అబూదాబి యువరాజు భారత పర్యటనకు వచ్చారు, రెండుదేశాలమధ్య ఉన్న వ్యూహాత్మకసంబంధాలను మరింతగా బలోపేతం చేసుకునేందుకుగాను ఈపర్యటన చేస్తున్నారు. ముందురోజే ఢిల్లీకిచేరుకున్న అబూదాబి యువరాజు షేక్ ఖాలేద్ బియన్ మహ్మద్ బిన్ జాయేద్ అల్‌నహ్యాన్‌కు కేంద్ర మంత్రి పియూష్‌గోయల్, విదేశాంగశాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్‌లు సాదర స్వాగతం పలికారు. అలాగే హైదరాబాద్ హౌస్‌లో ప్రధాని నరేంద్రమోడీ యువరాజుతో భేటీ అయ్యారు. ఆత్మీయ ఆలింగనంతో ప్రధాని యువరాజుకు స్వాగతం పలికారు. వీరిరువురిమధ్య జరిగిన చర్చల్లో అనేక ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలు, వాణిజ్యప్రతిపాదనలు చర్చకువచ్చాయి. భారత్ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌తో ఉన్న ద్వైపాక్షిక సంబంధాలు, విభిన్న రంగాల్లో రెండుదేశాలమధ్య పరస్పర సహకారం అన్న అంశాలుప చర్చకువచ్చాయి.
ప్రధాని మోడీ 2015 ఆగస్టులో యుఎఇ పర్యటనకువెళ్లారు. రెండుదేశాలమధ్య అప్పటి నుంచి సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం విస్తృతంగా పెరిగింది. రెండుదేశాలు కూడా 2022 ఫిబ్రవరిలో సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందంపై సంతకాలుచేసాయి. అలాగే స్థానిక కరెన్సీ సెటిల్‌మెంట్ వ్యవస్థపైనా 2023 జులైలో ఒప్పందం జరిగింది. యునైటడ్ అరబ్ ఎమిరేట్స్ దిర్హంతో పాటు భారతరూపాయి చెలామణిని కూడా అనుమతించారు. రెండుదేశాలమధ్య వాణిజ్య పరంగా చూస్తే 85 బిలియన్ డాలర్లమేర జరుగుతున్నట్లు విదేశాంగప్రతినిధి జైస్వాల్ ప్రక >>2

# బుడమేరు ప్రాంతాల్లో రెడ్ అలర్ట్

**విజయవాడ సెప్టెంబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎగువ ప్రాంతాల్లో వాతావరణ ప్రభావంతో వర్షాలు అధికంగా పడుతున్న నేపథ్యంలో ఎన్టీఆర్ జిల్లా మైలవరం, నూజివీడు ప్రాంతాల్లో కొన్ని వాగులకు వరద నీరు పెరుగుతుంది. అయితే ఈ నీరు బుడమేరులో కలిసే అవకాశంఉన్నందున ఆ యేరు పరివాహక ప్రాంతాల్లోని లోతట్టు ప్రదేశాల్లో నివసిస్తున్న ప్రజలు వెంటనే సురక్షిత ప్రదేశాలకు తరలివెళ్లాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర సోమవారం ఉదయం ఆదేశాలు జారీ చేశారు. పరివాహక ప్రాంతంలో నిరంతరం భారీ వర్షాలు కురుస్తున్నాయన్నారు. దీంతో బుడమేరుకు ఏ క్షణమైనా ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉందనిచెప్పారు. గుణదల, సింగ్‌నగర్ పరిసర ప్రాంతాల ప్రజలందరై వెంటనే సురక్షిత ప్రదేశాలకు తరలివెళ్లాలని ధ్యానచంద్ర ఆదేశించారు. ఈ ప్రాంతాల్లో పునారవాస కేంద్రాలకు బాధితులను తరలించేందుకువీలుగా సహాయక సిబ్బందిని అధికార యంత్రాంగం సంసిద్ధం చేసింది.

**బుడమేరు కుట్రకోణంపై దర్యాప్తు: మంత్రి కొల్లు రవీంద్ర**

ఎపి ప్రజలకు 2024 సెప్టెంబరు 9 నిజమైన దీపావళి అని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.ఎన్టీఆర్ జిల్లా విజయవాడ కలెక్టరేట్‌లో సోమవారం మంత్రి కొల్లు రవీంద్ర మీడియాతో మాట్లాడారు. గత ఏడాది ఇదే సెప్టెంబరు 9 సమయానికి చంద్రబాబును జైల్లో పెట్టి ఇబ్బందులకు గురి చేశారు. కానీ ప్రజలు పట్టిన బ్రహ్మారథంతో నేడు వారి కోసం అహర్నిశలు కష్టపడుతున్నారు. పండగ రోజుల్లో కూడా రాష్ట్ర ప్రజల కోసం పరితపిస్తున్న వ్యక్తి సిఎం చంద్రబాబు. 9 రోజులుగా విజయవాడలోనే ప్రభుత్వ యంత్రాంగం. యుద్ధ ప్రాతిపదికన పారిశుద్ధ్య పనులు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే విజయవాడలో ప్రస్తుత పరిస్థితులు, బ్యారేజీని డ్యామేజ్ చేయాలని చూశారు. దీనిపై సమగ్ర >>2



వలసగడ్డ వాగువద్ద కొటుకోనిపోయిన రోడ్డు

# పొంగిపొర్లుతున్న ఎగువ ప్రాజెక్టులు

### గేట్లు ఎత్తడంతో చింతూరు వద్ద శబరి ఉగ్రరూపం

### వాయుగుండం అల్లూరి జిల్లాకు గండం

### విరిగిపడ్డ కొండచరియలు-మునిగిన జాతీయ రహదారులు

### ఒకరు మృతి-ముగ్గురికిగాయాలు-జనజీవనం అతలాకుతలం

**చింతూరు సెప్టెంబర్ 9 ప్రభాతవార్త :** తుఫాను ప్రభావంతో ఛత్తీస్‌ఘడ్ -ఒరిస్సాతో పాటు అల్లూరి జిల్లాలో గత 36 గంటలుగా కుంభ వృష్టి కురుస్తోంది.వర్షం ధాటికి చింతూరు వద్ద శబరి నది ఉగ్రరూపం దాల్చి లోతట్టు ప్రాంతాలను ముంచెత్తింది. భద్రాచలం-విశాఖ రహదారిపై మొత్తం 12 చోట్ల ఘాట్ రోడ్డుపై కొండచరియలు విరిగిపడి రహదారి సౌకర్యం లేకుండా పోయింది.అనేక చోట్ల రోడ్లు తెగిపోయి రకపోకలు నిలిచిపోయాయి. అల్లూరి జిల్లా డొంకరాయి డ్యాంకు ప్రధాన నీటి వనరు అయిన వలసగడ్డ వాగుకు ఆదివారం అర్ధరాత్రి నుండి రికార్డు సాయిలో వరదరావటంతో వంతెన పైనుండి డొంకరాయి డ్యామ్‌లోకి భారీ వృక్షాలు కొట్టుకొచ్చాయి.వంతెన అప్రోచ్ కొట్టుకోనిపోయింది.డొంకరాయి నుంచి సీలేరుకు రహదారి సౌకర్యం లేకుండా పోయింది.డొంకరాయి డ్యామ్ నుండి 7గేట్లను ఎత్తి 110000క్యూసెక్కుల వరద నీటిని సీలేరు నదిలోకి విడుదల చేయటంతో శబరినది చింతూరు వద్ద ఉగ్రరూపం దాల్చింది. 1986లో మాత్రమే ఇటువంటి పరిస్థితి వచ్చిందని, తాజా వరదలతో మోతుగూడెం-పొల్లూరు మద్య రహదారి మునిగిపోయింది.సీలేరు నది ప్రవాహవేగాన్ని,చింతూరు వద్ద శబరి నది వేగాన్ని చూస్తె వోళ్లు జలదరించేలా ఉంది పరిస్థితి. చింతూరు వద్ద శబరి నది నీటి మట్టం సోమవారం ఉదయం 29 అడుగులు ఉండగా సాయంత్రానికి 40అడుగులు దాటింది అంటె పరిస్థితి ఎంత భయానకంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.
ఎపి నుంచి ఒరిస్సాలను కలిపే జాతీయ రహదారి యన్.హెచ్.326 నీటమునిగిపోయింది.చింతూరు మండలం చట్టి,వీరాపురం వద్ద జాతీయ రహదారి యన్.హెచ్.30 వరద నీటిలో మునిగి పోయింది. వేలాది ఎకరాల్లో వరినాట్లు మునిగిపోయాయి. ఒరిస్సాలోని శబరి నది ఎగువ ప్రాంతాల్లో ఉన్న అన్ని ప్రాజెక్టులు నిండుకుండలా మారటంతో గేట్లను ఎత్తి వరదనీటిని దిగువకు >>2

10-9pg2exHMNWJQE.qxd:10-9pg2exHMNWJQE.qxd 1/1/02 7:20 AM Page 1





సోమవారం ముంబయిలో గణేశ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, సిఎం ఫడ్నవిస్ తదితరులు

# సికింద్రాబాద్ నుంచి మరో వందే భారత్ రైలు

## 15న లాంఛనంగా ప్రారంభించనున్న ప్రధాని మోదీ

**హైదరాబాద్ (తార్నాక), సెప్టెంబరు 9 ప్రభాతవార్త:** భారతీయ రైల్వేలు ప్రవేశపెట్టిన వందే భారత్ రైళ్లకు ప్రయాణికుల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది. ఈ నేపథ్యంలో రైల్వే శాఖ కొత్తగా మరికొన్ని రూట్లలో వందే భారత్ రైళ్లను ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకోస్తోంది. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో పలు వందేభారత్ రైళ్లు నడుస్తున్న సంగతి తెలిసిందే. సికింద్రాబాద్-తిరుపతి, సికింద్రాబాద్-విశాఖపట్నం, విజయవాడ-చెన్నై, కాచిగూడ-బెంగళూరు మధ్య ఈ రైళ్లు ప్రయాణిస్తున్నాయి. ఇప్పుడు మరో వందే భారత్ రైలు అందుబాటులోకి రానుంది. సికింద్రాబాద్ నుంచి మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌కు కొత్తగా వందేభారత్ రైలు నడవనుంది. ఈ రెండు నగరాల మధ్య 578 కి.మీ దూరం ఉండగా కేవలం 7 గంటల 20 నిమిషాలల్లోనే గమ్యస్థానాలకు చేర్చనుంది. ఈ రైలు ఉదయం 5గంటలకు నాగ్‌పూర్ నుంచి బయలు దేరి అదే రోజు మధ్నాహ్నం 12.15 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. తిరగి మధ్నాహ్నం ఒంటి గంటకు సికింద్రాబాద్ నుంచి బయలు దేరి రాత్రి 8.20 గంటలకు గమ్యస్థానానికి చేరుకుంటుంది.

ఈ రైలు సేవాగ్రామ్, చంద్రాపూర్, రామగుండం, కాజీపేట్ స్టేషన్లలో మాత్రమే ఆగనుందని అధికారులు వెల్లడించారు. ఈ రైలును సెప్టెంబర్ 15న ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రారంభించనున్నారు. ఇప్పటికే నాగ్‌పూర్ నుంచి రెండు వందేభారత్ రైళ్లు నడుస్తుండగా ఇప్పుడు నాగ్‌పూర్....సికింద్రాబాద్ రైలుతో పాటు నాగ్‌పూర్....పూణె రైలు కూడా సెప్టెంబర్‌న ప్రారంభం కానుంది.

# మహిళలు ఇంటికేపరిమితం కావాలని భావించే ఆర్ఎస్ఎస్

## టెక్సాస్ వర్సిటీ సదస్సులో రాహుల్ గాంధీ

**డల్లాస్(యుస్), సెప్టెంబరు 9:** బిజెపి సైద్ధాంతిక గురువు ఆర్ఎస్ఎస్ నిరంతరం మహిళలు ఇంట్లోనే ఉండాలని భావించే ఛాందసవాద సంస్థగా కొనసాగుతోందని, బిజెపికి కూడా అందుకు తీసిపోలేదని లోక్‌సభలో ఇండియా కూటమి నాయకుడు రాహుల్ గాంధీ సంచలన వాఖ్యలుచేసారు. అమెరికా పర్యటనలోభాగంగా డల్లాస్‌లో జరిగిన బహిరంగ సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. బిజెపి, ఆర్ఎస్ఎస్‌తో పాటు విభిన్న అంశాలన్నింటిపైనా రాహుల్ తనప్రసంగంలో ప్రస్తావించారు. టెక్సాస్ యూనివర్సిటీలో భారత సంతతికి చెందిన ప్రజానీకంనుద్దేశించి ఆయన ప్రసంగించారు. తన ప్రసంగంలో రాహుల్ ఆర్ఎస్ఎస్‌పై ప్రత్యేకప్రస్తావన తెచ్చారు. ఆర్ఎస్ఎస్ ఎప్పుడూ భారత్ ఒక ఆలో చనగా భావిస్తుందని, కాంగ్రెస్ బహుళ ఆలోచనల సమాహారంగా ఉంటుందని అందువల్లనే రెండింటిమధ్య భావసారూప్యత వీలుపడదని అన్నారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై మాట్లాడుతూ ఎన్నికల ఫలితాలు వెలువడినతర్వాత బిజెపి అంటే భయం తొలగిపోయిందని ఫలితాల మరునిమిషంలోనే బిజెపి అంటే ఎవ్వరూ భయపడిన స్థితికి వచ్చారని ఆయన అన్నారు. బిజెపి అన్నా ప్రధానిమోడీ అన్నా ఎవ్వరూ భయపడే పరిస్థితి లేదని అన్నారు. ఇండియా కూటమి భారీ విజయం సాధించిందని, కేవలం రాహుల్ గాంధీనో లేక కాంగ్రెస్ పార్టీఓసాధించలేదని, భారత ప్రజలు రాజ్యాంగంపై దాడిచేయడాన్ని అంగీకరించలేదని అన్నారు. విద్యార్థులతో నిర్వహించిన ముఖాముఖీలోకూడా రాహుల్ తన అభిప్రాయాలు నిష్కర్షగా చెప్పారు.

# ప్రత్యేక బృందాలు

>> లను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలోని ప్రభుత్వం ధీటుగా ఎదుర్కొంటోంద న్నారు. ఈ ఉపద్రవాన్ని ఎదుర్కోవడంలో వయసు, ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా బస్సులోనే ఉంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చూపిస్తున్న చొరవ, కృషి, పనితీరు భవిష్యత్ తరాలకు, నాలాంటి ప్రజాప్రతినిధులకు ఆదర్శమని కొనియాడారు. వరదల నేపథ్యంలో ఐఎఎస్ అధికారులు, ఉన్నతాధికారులు, మంత్రులు, ప్రజా ప్రతినిధులు అధికార పార్టీ యంత్రాంగం, సచివాలయ సిబ్బంది ఇలా ప్రతి ఒక్కరూ నిరంతరం పర్యవేక్షిస్తూ సమస్య పరిష్కారం దిశగా పాటుపడుతున్నారు.

# ముంపువాసులు

>>గొల్ల ప్రోలులోని జగనన్న కాలనీ స్థలాన్ని లోతట్టు ప్రాంతంలో కొనేశారు. రూ.30 లక్షలకు ఎకరా భూమి మార్కెట్ ధరను రూ.60 లక్షలు చెల్ ్లంచి కొన్నారని విమర్శించారు. ఏలేరు రిజర్వాయర్ వరద పరిస్థితిపై ఎప్పటికప్పుడు సమీక్షించి తగు సూచనలు ఇస్ుున్నామని ప్రజల బాధలు వెతలు స్వయంగా పరిశీలించేందుకే ఈ రోజు ఆరోగ్యం సరిగా లేకపోయినా క్షేత్రస్థాయి పరిశీలనకు వచ్చానని పవన్ కల్యాణ్ తెలిపారు. గత ప్రభుత్వంలో పంచాయతీలు పూర్తిగా నిర్వీర్యం అయ్యే పరిస్థితి వచ్చిందని కష్టాల్లో ఉన్న పంచాయతీలను ఆదుకోవడం బాధ్యతగా తీసుకున్నానన్నారు. బుడమేరుకు సంబంధించిన అక్రమ నిర్మాణాలపై హైడ్రా వంటి వ్యవస్థ కంటే ముందుగా ఆక్రమణలు చేసిన వారితో మాట్లాడాలని బుడమేరు ఆక్రమణలు చాలా మంది తెలిసో తెలియకో చేసిన వారు ఉన్నారు. ఆక్రమణ స్థలం అని తెలియక కొన్నవారు కూడా ఉన్నారు. ముందుగా ఆక్రమణలు గుర్తించి అందరితో కలిసి కూర్చుని మాట్లాడి చర్యలు తీసుకుంటే మంచిది అన్నది నా వ్యకిగత అభిప్రాయమన్నారు.

# బంధం బలోపేతం

>> టించారు. యుఎఇలో భారత సంతతికి చెందిన ప్రజలు కూడా 3.5 మిలియన్లమంది ఉన్నారు. జి20 భారత్ అధ్యక్షతన జరిగిన సదస్సుకు యుఎఇని విశిష్ట అతిథిగా ఆహ్వానించారు. 2023 ఫిబ్రవరిలో భారత్,యుఎఇ, ఫ్రాన్స్ (యుఎఫ్ఐ) త్రైపాక్షిక కూటమి లాంఛనంగా ప్రారంభించారు. భారత్ క్రియాశీలక మద్దతుతో యుఎఇ షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్‌లో చేరింది. అలాగే బ్రిక్స్ కూటమిలో కూడా సభ్య దేశంగా గత ఏడాదిజనవరిలో భారత్ మద్దతుతోనే చేరింది. గడచిన కొన్నేళ్లుగా రెండుదేశాలమధ్య రక్షణరంగ సహకారం కూడాభారీగా పెరిగింది. భారత్ యుఎఇల సైనిక కసరత్తులు రాజస్థాన్‌లో డిజర్ట్ సైక్లోన్‌పేరిట ఈ ఏడాది జనవరిలో నిర్వహించారు.

# భారీ వర్షసూచన

>> నగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురవొచ్చని హెచ్చరించారు. అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, తూర్పుగోదావరి జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తున్నారు. సముద్రం మారిందని, గంటకు గరిష్టంగా 70 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని విశాఖ వాతావరణ కేంద్రం ముఖ్య అధికారి కెవిఎస్ శ్రీనివాస్ తెలిపారు. గురువారం వరకు మత్స్యకారులు వేటకు వెళ్లరాదని హెచ్చరించారు. కళింగపట్నం, విశాఖపట్నం, గంగవరం, కాకినాడ పోర్టుల్లోమూడో నంబరు హెచ్చరికలు, మచిలీపట్నం, నిజాంపట్నం, కృష్ణపట్నం పోర్టుల్లో ఒకటో నంబరు హెచ్చరికలు జారీ చేశారు. మరో పక్క ఎన్టీఆర్,కృష్ణాజిల్లాల్లో మున్నేరు.ఇతర వాగులు,వంకల వరద తగ్గుముఖం పట్టాయి.దీంతో ఇప్పుడిప్పుడే పంటల పొలాల్లో నీరు తీస్తుంది.వీధుల్లో బురదను శుభ్రం చేసుకుంటున్నారు.మాగాణితో సహా నీటి మునిగిపలు పైర్లు కుళ్లిపోయిన పరిస్థితులున్నాయి.చెరువులు నిండా నీటితో సిరంగా ఉన్నాయి.పలు రోడ్లపై గండ్లు,గతుకులు బయటపడుతున్నాయి,మరో పక్క ఇప్పటి వరకు భారీ వరదలకు 47 మంది మరణించినట్లు ప్రభుత్వ అధికార యంత్రాంగం ప్రకటించింది.వారిలో ఇద్దరు గల్లంతయ్యారు.ఒక్క ఆదివారమే మృతుల్లో 13మంది శవాలు లభ్యమయ్యాయి.ఒక్క విజయవాడలోను.నగర శివారుల్లో ఎన్టీఆర్ జిల్లా పరిధిలోని ప్రాంతాల్లో 35 మంది మరణించారు.ఒక్కరు గల్లంతయ్యారు.పంట నష్టం ఇప్పటికే మాగాణి,ఇతర పైర్లు.,ఉద్యాన పంటలు కలిపి 3.25లక్షల హెకార్టులపై ఉందని అధికారులు చెబుతున్నారు.

**బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం కోస్తాంధ్రకు భారీ వర్ష సూచన**

వాయువ్య పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తీవ్రంగా బలపడిందని వాతావరణ శాఖ కేంద్రం అధికారులు తెలిపారు. ఇది ఉత్తర, వాయువ్య దిశగా గంటకు 6 కిలోమీటర్ల వేగంతో కదులుతోంది. ఒడిశాలోని పూరీకి 70 కిలోమీటర్లు, గోపాలపూర్‌కు 140 కిలోమీటర్లు కళింగపట్నం కు 240, దిఘాకు 290 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉంది. ఇది వాయవ్య దిశగా ఈ మధ్యాహ్నానికి ఒడిశాలోని పూరీ సమీపంలో తీరం దాటే అవకాశముంది. రుతుపవన ద్రోణి బంగాళాఖాతంలో ఉన్న వాయుగుండం కేంద్రం వరకు కొనసాగుతోంది. ఈ ప్రభావంతో కోస్తాంధ్రలోని పలు జిల్లాల్లో నేడు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో కొన్నిచోట్ల భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.


# వినాయక నిమజ్జనంలో అపశ్రుతి

## ఒకరు మృతి, మరొకరు గల్లంతు

**వాకాడు, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా వాకాడు మండలం తూపిలిపాలెం సముద్రంకి వినాయక నిమజ్జనానికి వచ్చిన నాయుడుపేట గ్రామానికిచెందిన ముగ్గురుయువకులు సముద్రంలో గల్లంతయ్యారు. పోలీసుల కథనం మేరకు సోమవారం నాయుడుపేట గ్రామానికి చెందిఒ ముగ్గురు యువకులు వినాయక నిమజ్జనానికి వచ్చారు. ముగ్గురు కలిసి సముద్రంలో దిగడంతో ఫయాజ్ (22) అక్కడికక్కడే మృతి చెందాడు. మునిరాజ ఇప్పటివరకు కనిపించలేదు. మూడో యువకుడు గజ ఈతగాళ్ల సహాయంతో వెలికి తీశారు. వాకాడు ప్రభుత్వ ఆసుపత్రికి ఫయాజ్ మృతదేహాన్ని తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నాగబాబు తెలిపారు.

# బుడమేరు ప్రాంతాల్లో రెడ్ అలర్ట్

>> విచారణ జరుగుతోంది. విజయవాడ కలెక్టరేట్లోనే ఉండి సీఎం సహాయక చర్యలు చేపడతుంటే విమర్శలు చేస్తున్నారు. ప్రజల కోసం ప్రతి నిమిషం కష్టపడుతున్నారు. ముంపు ప్రాంతాల్లో తాగునీరు, ఆహారం, పాలు మెడిసిన్స్ తదితర నిత్యావసరాలు సరఫరా జరుగుతున్నాయి. చంద్రబాబు తన ఇల్లు కాపాడుకోవడం కోసం ఇక్కడకు వచ్చారని విమర్శిస్తున్నారు. విజయవాడలో ప్రస్తుత పరిస్థితులకు గత ప్రభుత్వమే కారణం. బ్యారేజీని కూడా డ్యామేజీ చేయాలని చూశారు. దీని వెనుక ఎంతటి వారు ఉన్నా వదిలే ప్రసక్తి లేదన్నారు.



సోమవారం సిఎం చంద్రబాబుకు విరాళం చెక్కును అందిస్తున్న లలితా జ్యుయెలర్స్ అధినేత కిరణ్ కుమార్

## వరదబాధితులకు లలితా జ్యుయెలర్స్

# రూ. కోటి విరాళం

## సిఎం చంద్రబాబుకు చెక్‌ను అందించిన లలితా అధినేత కిరణ్ కుమార్

**విశాఖపట్నం, సెప్టెంబరు 9 ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలతో తీవ్రంగా నష్టపోయిన విజయవాడ ప్రజలకు అండగా నిలిచేందుకు లలితాజ్యుయెలర్స్ కోటి రూపాయలు చెక్కును సిఎం చంద్రబాబునాయుడికి సోమవారం అందజేసారు. ఈ మేరకు లలితా జ్యుయెలర్స్ అధినేత కిరణ్‌కుమార్ చంద్రబాబును సోమవారం విజయవాడ కలెక్టరేట్ వద్ద కలిసారు. ఈసందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్రలో 24 షోరూమ్‌లు ఉన్నాయని తాను ఎప్పుడూ ఇటు వంటి వరదలు చూడలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. ఎపి సిఎం గత కొద్ది రోజులుగా కనీసం ఇంటికి వెళ్లకుండా కలెక్టర్ కార్యాలయంలోనే ఉండి సహాయ చర్యలలో పాల్గొనడం గొప్పవిషయమని తెలిపారు. తొందరగా విజయవాడ కోలుకోవాలని ఆకాంక్షించారు.





సోమవారం వరద బాధితులకు కిట్లను పంపిణీ చేస్తున్న ఎంపి కేశినేని చిన్ని, ఎమ్మెల్యే బొండా ఉమా

## వరద బాధితులకు

# యుబిఐ ఆపన్నహస్తం

## పంపిణీ చేసిన ఎంపి కేశినేని చిన్ని, ఎమ్మెల్యే బొండా ఉమా

**విజయవాడ, సెప్టెంబరు 9, ప్రభాతవార్త :** విజయవాడలో సంభవించిన వరద ప్రభావిత ప్రాంతాల్లో బాధితులకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆపన్నహస్తం అందించింది. విజయవాడ ఎంపి కేశినేని చిన్ని, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావుల చేతుల మీదుగా బాధితులకు కిట్లను పంపిణీ చేశారు. 5కెజీల బియ్యం, 2చీరెలు, రెండు పంచెలు, 1తువ్వాలు, 1 బెడ్‌షీట్, 1కెజీ పప్పు, 1కెజీ షుగర్, 1కెజీ ఉల్లి, 1కెజీ ఆయిల్, పసుపు, కారంలతో కూడిన 500 కిట్లను ఎంపి, ఎమ్మెల్యేలు సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జోనల్ హెడ్ సివిఎన్ భాస్కర్ రావు, ఇతర అధికారులు శారదా మూర్తి, ఎం.శ్రీధర్, హరీష్, ఐఎస్ఎస్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.


THE GOVERNMENT OF BODOLAND

Results of 09/09/2024

M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:11
1st Prize Rs.100000/- 253494
2nd Prize Rs.7000/- 14797
3rd Prize Rs.3500/-
21161 24829 34833 36265 41403
44109 50461 83479 84289 90974
4th Prize Rs.200/-
0125 0986 1080 3135 3704
4098 6186 6478 8498 9533
5th Prize Rs.100/-
0462 1418 2407 3017 4432
6043 6330 7552 7822 8298
6th Prize Rs.50/-
0111 1904 3944 5101 6721 8646
0249 2085 3974 5208 6984 8786
0409 2108 3979 5239 7137 8802
0475 2160 4043 5274 7189 8814
0519 2206 4047 5485 7201 8817
0534 2225 4176 5512 7303 8907
0555 2413 4184 5542 7324 9280
0615 2534 4200 5693 7358 9419
0639 2554 4397 5784 7438 9500
0889 2633 4708 6018 7522 9539
0994 2750 4754 6076 8008 9609
1205 2825 4759 6117 8051 9712
1208 2988 4782 6338 8252 9717
1226 3231 4868 6385 8323 9881
1591 3240 4873 6509 8379 9984
1818 3372 4908 6549 8452
1896 3742 5038 6586 8581

SINGAM SERIES Dr No:11
1st Prize Rs.100000/- 574513
2nd Prize Rs.7000/- 66871
3rd Prize Rs.3500/-
16588 25171 36198 51504 52262
54855 80393 86109 86807 89648
4th Prize Rs.200/-
0465 1092 1277 1318 1691
2999 3851 4654 6881 7291
5th Prize Rs.100/-
0036 1307 1836 3102 3594
7323 7614 7937 8453 8996
6th Prize Rs.50/-
0074 2102 3376 5173 6708 8982
0356 2217 3420 5225 6716 9112
0557 2266 3482 5242 6797 9134
0678 2357 3534 5337 6855 9211
0764 2372 3566 5524 6883 9242
0842 2488 3758 5586 6901 9278
0886 2508 3882 5595 6973 9369
0970 2519 3994 5681 7014 9395
1029 2615 4143 5859 7025 9434
1055 2681 4181 5904 7453 9468
1071 2724 4193 6120 7676 9486
1131 2761 4291 6201 8112 9546
1312 2896 4439 6283 8323 9657
1359 3096 4560 6362 8384 9787
1851 3168 4566 6431 8462 9998
1956 3199 4573 6452 8584
1963 3319 4583 6587 8706

KUIL SERIES Dr No:11
1st Prize Rs.100000/- 578052
2nd Prize Rs.7000/- 84222
3rd Prize Rs.3500/-
22311 31963 55022 64459 69567
74191 86820 86918 90807 94243
4th Prize Rs.200/-
0542 0939 1368 3783 4565
5248 6295 6659 7230 8013
5th Prize Rs.100/-
1279 2062 2661 3378 4786
5405 6828 7309 8321 8543
6th Prize Rs.50/-
0084 1543 3272 4751 6822 8227
0088 1573 3284 4929 6878 8348
0134 1609 3287 5060 6939 8367
0215 1746 3458 5282 7001 8394
0284 1884 3646 5512 7011 8462
0421 1903 3717 5567 7076 8569
0759 2064 3734 5592 7105 8584
0762 2084 3805 5665 7201 8765
0796 2090 3823 5938 7478 8882
0895 2254 3896 6032 7481 8950
0957 2264 4003 6078 7510 9022
1005 2506 4161 6249 7513 9526
1054 2920 4316 6377 7567 9596
1291 2953 4529 6544 7646 9775
1303 3037 4563 6591 7675 9926
1489 3072 4598 6613 7820
1542 3108 4666 6742 8205

ROSA SERIES Dr No:11
1st Prize Rs.100000/- 573607
2nd Prize Rs.7000/- 18575
3rd Prize Rs.3500/-
06781 11871 16609 19580 22557
30226 50073 52631 66870 79888
4th Prize Rs.200/-
1506 2088 2494 3276 7906
8426 8525 9106 9373 9678
5th Prize Rs.100/-
0859 1861 2208 3181 6345
6612 7949 8168 8212 8885
6th Prize Rs.50/-
0116 2232 3589 5153 6922 8085
0221 2282 3778 5178 7012 8098
0248 2314 3883 5342 7070 8123
0314 2390 3908 5390 7148 8579
0361 2435 3969 5443 7226 8763
0684 2465 4063 5659 7245 8873
0945 2554 4256 5675 7273 9004
1019 2692 4379 5887 7275 9021
1188 2755 4430 6011 7305 9350
1205 2808 4570 6063 7332 9538
1390 2947 4615 6237 7480 9641
1415 3259 4730 6280 7640 9666
1747 3329 4829 6343 7775 9704
1751 3350 4920 6390 8016 9778
1917 3380 4942 6463 8026 9945
1935 3537 5014 6575 8028
2149 3564 5060 6920 8068

DEAR SERIES Dr No:11
1st Prize Rs.100000/- 294372
2nd Prize Rs.7000/- 65255
3rd Prize Rs.3500/-
17750 18712 30699 32692 35826
51231 77816 82271 84906 98864
4th Prize Rs.200/-
0732 1818 2195 2995 4502
4687 7739 8921 9226 9294
5th Prize Rs.100/-
0074 0304 3775 4340 4666
4829 5640 5646 7365 7574
6th Prize Rs.50/-
0237 1456 3195 5508 6678 8592
0348 1494 3202 5528 6810 8689
0364 1504 3213 5619 6850 8811
0532 1513 3570 5626 6889 8837
0537 1606 3720 5644 7304 8842
0543 1656 3828 5746 7612 8850
0647 1990 4218 5854 7622 8885
0746 2147 4292 5875 7698 9012
0758 2158 4345 5900 7706 9038
0768 2227 4769 5907 8081 9117
0793 2587 4923 6184 8180 9215
0861 2607 4929 6213 8236 9353
0969 2660 5054 6468 8255 9456
1106 2743 5303 6469 8293 9708
1273 2746 5325 6512 8344 9786
1301 2829 5343 6521 8409
1437 2877 5370 6535 8514

THANGAM SERIES Dr No:11
1st Prize Rs.100000/- 991510
2nd Prize Rs.7000/- 85225
3rd Prize Rs.3500/-
16128 20522 27852 50873 61448
62432 75266 75594 78401 96374
4th Prize Rs.200/-
1021 1486 2274 4302 5095
6080 6838 7820 8444 9482
5th Prize Rs.100/-
0390 1024 1366 4553 5246
5557 8049 8389 8600 9501
6th Prize Rs.50/-
0260 2002 3892 5023 6755 8300
0462 2191 4004 5191 6926 8524
0711 2194 4058 5194 6966 8630
0761 2222 4074 5279 7053 8783
0801 2442 4104 5348 7183 8788
1040 2643 4204 5543 7306 9170
1094 2764 4412 5554 7326 9229
1192 2915 4572 5649 7360 9276
1230 3000 4587 5690 7423 9322
1292 3226 4607 5798 7602 9547
1515 3403 4647 5851 7627 9567
1525 3508 4699 5988 8100 9668
1551 3654 4754 6154 8110 9721
1576 3753 4886 6233 8181 9754
1647 3760 4914 6344 8236 9784
1828 3806 4929 6392 8287
1856 3838 4960 6721 8292

THE GOVERNMENT OF BODOLAND

Results of 09/09/2024

M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:11
1st Prize Rs.100000/- 645106
2nd Prize Rs.7000/- 55084
3rd Prize Rs.3500/-
00397 19927 33165 38504 41096
65314 67599 84905 96593 97079
4th Prize Rs.200/-
0155 0578 2289 4575 5768
6220 7240 8536 9406 9751
5th Prize Rs.100/-
0976 2347 2386 4450 4839
5338 7869 8687 8959 9378
6th Prize Rs.50/-
0015 1683 3670 4678 5885 7642
0178 1687 3701 4680 6069 7780
0246 1877 3720 4730 6303 8385
0256 1994 3745 4797 6725 8398
0319 2070 3755 4881 6803 8569
0738 2153 3825 5011 6806 8612
0765 2203 3858 5139 6851 8726
0853 2334 3985 5149 7024 8837
0921 2351 4048 5366 7108 9096
0978 2535 4115 5558 7146 9165
1259 2728 4196 5569 7215 9401
1312 2825 4463 5639 7320 9520
1431 3212 4482 5644 7328 9807
1547 3257 4554 5684 7430 9857
1573 3581 4588 5704 7584 9998
1619 3618 4634 5734 7627
1622 3624 4642 5859 7636

NALLANERAM SERIES Dr No:11
1st Prize Rs.100000/- 844708
2nd Prize Rs.7000/- 90335
3rd Prize Rs.3500/-
01434 01523 10554 36745 52039
67906 70945 74542 90156 99316
4th Prize Rs.200/-
1814 2757 3154 3177 3189
3973 4155 5846 6918 9195
5th Prize Rs.100/-
1450 2095 5478 5553 6090
6828 7007 7485 8555 8838
6th Prize Rs.50/-
0177 1436 3060 5036 6501 7823
0517 1584 3097 5270 6605 7928
0528 1718 3178 5365 6705 8175
0586 1848 3545 5451 6805 8189
0705 1920 3550 5516 6825 8242
0765 2050 3622 5549 6831 8339
0787 2063 3648 5739 6959 8471
0831 2088 3851 5750 6964 8553
0993 2249 3891 5819 7073 8627
1065 2361 3947 5873 7106 8708
1073 2445 3986 5992 7125 8907
1231 2524 4077 6003 7208 8910
1244 2541 4511 6139 7269 9337
1313 2580 4824 6252 7313 9536
1339 2638 4880 6384 7404 9713
1348 2639 4919 6409 7606
1387 2958 4940 6493 7646

KUMARAN SERIES Dr No:11
1st Prize Rs.100000/- 133440
2nd Prize Rs.7000/- 62861
3rd Prize Rs.3500/-
14521 17822 22542 27601 32678
40870 65817 89346 95979 97034
4th Prize Rs.200/-
0158 1018 4374 5533 5644
6170 6529 9134 9310 9476
5th Prize Rs.100/-
0962 2840 2878 2911 5616
6665 7070 7488 7960 9041
6th Prize Rs.50/-
0053 1951 3870 5493 7374 8646
0089 2222 3944 5555 7425 8719
0128 2310 3958 5574 7483 8816
0154 2489 4066 5601 7590 8943
0191 2583 4074 5606 7612 9067
0246 2621 4245 5716 7884 9201
0541 2642 4315 5966 7895 9212
0654 2644 4520 6304 7941 9325
0656 2907 4636 6504 7977 9379
0659 2986 4710 6656 8004 9381
0784 3239 4762 6850 8086 9459
0852 3372 5013 6861 8238 9698
1278 3397 5025 6868 8304 9772
1523 3461 5290 6953 8427 9955
1600 3473 5338 7058 8524 9962
1645 3731 5361 7202 8544
1945 3788 5452 7346 8605

VISHNU SERIES Dr No:11
1st Prize Rs.100000/- 376591
2nd Prize Rs.7000/- 15483
3rd Prize Rs.3500/-
00878 02050 05536 21508 21630
28548 49119 68034 94544 97957
4th Prize Rs.200/-
0452 0700 1024 1437 2872
3156 3917 7059 7216 8674
5th Prize Rs.100/-
0699 1534 2692 3858 4062
7005 7921 8359 8616 8669
6th Prize Rs.50/-
0178 1638 3223 4971 6791 8377
0312 1758 3224 5000 6866 8391
0454 1813 3364 5116 7028 8412
0526 1974 3382 5151 7117 8716
0632 1986 3532 5241 7140 8778
0715 2003 3721 5518 7152 8906
0781 2026 3795 5678 7154 9062
1179 2103 4172 5709 7746 9132
1219 2320 4243 5774 7907 9298
1393 2421 4316 6060 7915 9345
1455 2438 4319 6084 8038 9368
1476 2726 4492 6095 8069 9485
1492 3028 4610 6335 8108 9715
1536 3040 4673 6364 8205 9728
1548 3069 4785 6453 8231 9824
1554 3082 4822 6584 8339
1577 3210 4872 6592 8366

SWARNALAXMI SERIES Dr No:11
1st Prize Rs.100000/- 417997
2nd Prize Rs.7000/- 85667
3rd Prize Rs.3500/-
17256 28158 28506 39119 41237
52438 63297 74365 85485 96706
4th Prize Rs.200/-
0294 1960 2170 3129 3593
3937 6653 8549 9055 9879
5th Prize Rs.100/-
0035 0432 4131 5137 6467
8393 8437 9155 9266 9441
6th Prize Rs.50/-
0000 1380 3701 5834 7283 8648
0014 1849 4066 5874 7303 8662
0136 1874 4145 6048 7405 8733
0157 1940 4172 6190 7425 8843
0335 2134 4307 6201 7427 8845
0383 2407 4668 6206 7813 8939
0411 2498 4974 6368 7847 9109
0459 2540 5009 6380 7937 9124
0513 2564 5058 6430 8018 9145
0587 2573 5061 6575 8074 9154
0597 2874 5097 6583 8124 9543
0798 2986 5142 6598 8225 9640
0981 3048 5224 6771 8250 9767
1021 3066 5380 6823 8304 9786
1035 3170 5491 7052 8366 9841
1188 3362 5517 7063 8425
1334 3562 5671 7248 8431

LION SERIES Dr No:11
1st Prize Rs.100000/- 795591
2nd Prize Rs.7000/- 84445
3rd Prize Rs.3500/-
16110 16527 27302 27755 38463
49408 49852 51338 62205 73307
4th Prize Rs.200/-
0920 1337 1878 2097 2346
5091 5694 6815 8876 9362
5th Prize Rs.100/-
5500 5979 6566 7487 8613
8706 8732 8802 9171 9891
6th Prize Rs.50/-
0012 1918 3436 5009 6736 7879
0226 1973 3541 5015 6822 7917
0285 1974 3624 5037 6824 8222
0372 1976 3758 5517 6835 8252
0881 2179 3767 5536 6931 8460
0998 2291 3903 5561 7082 8501
1023 2544 3951 5576 7120 8599
1122 2569 3996 5595 7123 8819
1157 2630 4286 5604 7148 8981
1184 2631 4293 5606 7356 9005
1410 2783 4312 5809 7443 9154
1505 2791 4468 6045 7509 9255
1526 3045 4657 6173 7560 9566
1706 3087 4782 6230 7613 9818
1714 3147 4814 6415 7792 9959
1809 3262 4936 6533 7837
1874 3344 4979 6625 7840


# ఇద్దరి అరెస్టు

>>లకు బ్యారేజీ దెబ్బతినడంతో ప్రభుత్వం పునర్నిర్మాణం చేసి మాజీ ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు పేరును పెట్టడం జరిగిందన్నారు. ఆపై 1957 నుంచి దాదాపు 13.8 లక్షల ఎకరాలకు సాగునీరు, లక్షలాది ప్రజలకు తాగునీరు ప్రకాశం బ్యారేజీ ద్వారా అందుతున్నాయి. ఈ బ్యారేజీ ఉమ్మడి కృష్ణా, గుంటూరు ప్రకాశం పశ్చిమగోదావరి జిల్లాలకు వరప్రదాయనిగా నిర్విరామంగా సేవలందిస్తోంది. ఆ విధంగా పాత ఆనకట్ట వంద సంవత్సరాలు, కొత్త ఆనకట్టకు దాదాపు 70 సంవత్సరాల చరిత్ర ఉంది. అంటే దాదాపు 170 సంవత్సరాల ఘన చరిత్ర ప్రకాశం బ్యారేజీకి ఉంది. 11,42,00 క్యూసెక్కుల వరద నీరు వచ్చిన కీలక పరిస్థితిలో ఐదు పడవలు ప్రకాశం బ్యారేజీని ఢీకొనడం వెనుక కుట్ర కోణం వుందనే అభిప్రాయం అందరిలోనూ ఉంది. ఘటనపై వాస్తవాలను వెలికి తీసేందుకు దర్యాప్తు సంస్థలు ముమ్మర విచారణ సాగిస్తున్నాయి.

# నేనున్నది ప్రజలకోసమే..

>>పారు. అంటువ్యాధులు ప్రబలకుండా పూర్తిసాయిలో పారిశుధ్య చర్యలు చేపట్టాలని సిఎం ఆదేశించారు. మెడికల్ క్యాంపులు కొనసాగించాలని సూచించారు. భారీ వర్షాలు కురిసిన శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, కాకినాడ, ఏలూరు, తూర్పుగోదావరి కలెక్టర్లతో మాట్లాడి పలు సూచలనలు చేసిన సిఎం చంద్రబాబు ఎర్రకాల్వకు వరద వచ్చే ఇన్‌ఫ్లో అవుట్‌ఫ్లో బ్యాలెన్స్ చేసుకోవాలన్నారు. ముందస్తు చర్యలు తీసుకోవడం వల్ల ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించవచ్చన్నారు.

**ఆక్రమణలు తొలగించేలా పటిష్ట చట్టం తెస్తాం**

పశ్చిమ మధ్య, వాయవ్య బంగాళాఖాతంపై ఏర్పడిన తీవ్ర అల్పపీడం మరింత బలపడి వాయుగుండంగా మారిందని భారత వాతావరన సంస్థ అమరావతి విభాగం తెలిపింది. పశ్చిమ వాయవ్య దిశగా కదులుతోందని రాగల 24 గంటల్లో తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఆక్రమణలు తొలగించేలా పటిష్ట చట్టం తెస్తామని అన్నారు. అంతేకాకుండా బుడమేరు ఆక్రమణలు తొలగిస్తామని చెప్పారు. కొంతమంది ఆక్రమణల కారణంగా లక్షల మంది ఇబ్బంది పడుతుంటే చూస్తూ ఊరుకోమని పేర్కొన్నారు. కొల్లేరులో ఆక్రమణలు వల్ల నీరు వెనక్కి తన్నే పరిస్థితి ఉంది. దీనిని పరిశీలించి ఆక్రమణలు కొట్టేస్తామన్నారు. రాజకీయ అండతో కొందరు విచ్చలవిడిగా చేశారు. ప్రజా భద్రత కంటే ఈ ప్రభుత్వానికి ఏదీ ముఖ్యం కాదు ముఖ్యమంత్రి తెలిపారు. ప్రజల్లో నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు ఏం చేయాలో అన్నీ చేస్తున్నాం.. 5 ఏళ్లలో డ్రైన్లన్నీ నాశనం చేశారని దుయ్యబట్టారు. అన్నీ కూడా ఆధునీకరిస్తాం అని చంద్రబాబు చెప్పారు.

# ఎగువ ప్రాజెక్టులు

>> వదులు తున్నారు. ఛత్తీస్‌ఘడ్‌లోని సుకుమా, దంతెవాడ, బీజాపూర్, జగ్దల్‌పూర్‌తో పాటు మొత్తం 7జిల్లాలో గత 36గంటలుగా ఎడతెరిపిలేకుండా వర్షం కురుస్తుండటంతో అనేక రోడ్లు నీటమునిగి రహదారి సౌకర్యాలు దెబ్బతిన్నాయి. ఛత్తీస్‌ఘడ్,ఒరిస్సాల్లో కురిసే భారీ వర్షాల కారణంగా శబరి నదిలో వరద ఉధృతి కొనసాగుతుంది. భద్రాచలం వద్ద గోదావరి నది నీటిమట్టం కేవలం 30అడుగులు మాత్రమే ఉండటంతో పెద్దగా ప్రమాదం లేదని భావిస్తున్నారు. అయినా తుఫాను ప్రభావం మరో రెండు మూడు రోజులు కొనసాగితె పరిస్దితి ఆందోళనకరంగా మారే పరిస్దితి నెలకొంది. ఒరిస్సాలోని మల్కన్‌గిరిజిల్లాలో 18సెంటిమీటర్లు వర్షపాతం నమోదు అయ్యింది. ఛత్తీస్‌ఘడ్‌లోని సుకుమా జిల్లా 118మిల్లిమీటర్ల వర్షపాతం నమోదు అయ్యింది. అల్లూరి జిల్లా జికె వీధి మండలం గాలిగొండ పంచాయితీ పరిధిలో చట్రాపల్లి గ్రామములో కొండచరియలు విరిగిపడి కొర్రా కుమారి (25) అనే యువతి మృతిచెందగా మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. మొత్తం ఆరుగృహాలు ధ్వంసం అయ్యాయి. చింతూరు మండలం తూలుగొండ, చట్టి గ్రామాల్లో వర్షం దాటికి రెండు ఇండ్లు కూలిపోయాయి. ఒకవైపు ఎడతెరిపలేని వర్షం, శబరి నది వరద ఉధృతితో చింతూరు, వి.ఆర్. పురం మండలాల మధ్య రహదారి నీటిమునిగిపోయి రవాణా సౌకర్యాలు నిలిచిపోయాయి. గోదావరి ప్రభావం లేకుండా శబరినది ఈస్థాయిలో ప్రవహించటంతో ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. చింతూరులోని లోతట్టు ప్రాంతాల ప్రజలు పిల్లా పాపలతో సురక్షిత ప్రాంతాలకు తరలిపోతున్నారు. మరో భయంకరమైన అంశం ఏమిటంటె ఇదే వేగంతో శబరినది లోతట్టు ప్రాంతాలపై విరుచుకోని పడితె లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ఇండ్లు మొత్తం కూలిపోయే ప్రమాదం ఉంది. ఎప్పుడు వరదలు వచ్చినా గోదావరి బ్యాక్ వాటర్ వస్తుంది తప్ప గతంకు భిన్నంగా కృష్ణానది పరివాహక ప్రాంతాలను బుడమేరు ముంచినట్టు శబరి పరివాహ ప్రాంతాలను సీలేరునది వరద ముంచేసేలా ఉంది పరిస్దితి. దాంతో సామాన్లతో తరలిపోతున్న ప్రజలు తమ ఇండ్లు ఉంటాయా లేదా అనే అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 10-09-2024, మంగళవారం

శ్రీ క్రోధి నామ సంవత్సరం, భాద్రపదమాసం, దక్షిణాయనం, వర్షఋతువు, శుక్లపక్షం,

సప్తమి రా.11.12

అనూరాధ రా.8.03

వర్జ్యం రా.1.57-3.38

దు.ఉ.8.31-9.20, (2) రా.11.19-12.08

శుభసమయం : ఉ.7.00-8.00, సా.5.00-6.00

రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. ఆరోగ్యం విషయాలలో నిర్లక్ష్యం తగదు.

**వృషభం :** రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి కొంతవరకు అనుకూలంగా వుంటుంది. ధనలాభం.

**మిథునం:** భూముల క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. దీర్ఘకాలిక సమస్యలనుండి బయటపడతారు.

**కర్కాటకం :** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. పట్టుదలతో ముందుకు సాగుతారు.

**సింహం:** సన్నిహితుల నుండి ముఖ్య సమాచారం అందుతుంది. రుణాలనుండి బయటపడతారు.

**కన్య :** మిత్రులనుండి సహాయ సహకారాలు అందుతాయి. కోపతాపాలకు దూరంగా వుండండి.

**తుల :** నూతన ప్రయత్నాలలో జాప్యం జరిగినా చివరికి పూర్తిచేస్తారు. కాంట్రాక్టులు దక్కుతాయి.

**వృశ్చికం:** రాజకీయ, కళారంగాల వారికి కొంత అనుకూలంగా వుండును. స్థిరాస్తి వివాదాలు తీరును.

**ధనుస్సు:** పనులు అనుకున్నవిధంగా పూర్తిచేస్తారు. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

**మకరం:** పలుకుబడి కలిగిన వ్యక్తులు పరిచయమవుతారు. సంఘంలో గౌరవం పెరుగుతుంది.

**కుంభం:** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. క్రయవిక్రయాలలో ప్రోత్సాహం.

**మీనం :** మీలోని ప్రతిభాపాటవాలు వెలుగులోకి వస్తాయి. నూతన వస్తు-వస్త్రాలు కొనుగోలుచేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



విజయవాడలో విలేకరులతో మాట్లాడుతున్న వైద్య శాఖమంత్రి సత్యకుమార్ యాదవ్

## వరద ప్రభావిత ప్రాంతాల్లో పెద్ద ఎత్తున వైద్యసేవలు అందిస్తున్నాం

### - వైద్య ఆరోగ్యశాఖమంత్రి సత్యకుమార్ యాదవ్

**సచివాలయం,సెప్టెంబర్ 9,ప్రభాతవార్త :** ఇప్పటికే 32డివిజన్లలో 131కు పైగా మెడికల్ క్యాంపులు ఏర్పాటుచేసి ప్రజలకు వైద య సేవలు అందిస్తున్నామని మంత్రి సత యకుమార్ యాదవ్ అన్నారు.వీటికి అదనంగా డోర్ టు డోర్ డిసీజ్ సర్వేను 450మంది ఏఎన్ఎం,ఆశా కార్యకర్తలతో,నగర పాలక వైద్య సిబ్బందితో సర్వే నిర్వహించడం జరుగుతుంద న్నారు. దోమకాటు కారణంగా మలేరియా,డెంగ్యూ తదితర సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉంది,ఒక్కొక్క వారు సెక్రటేరియట్ పరిధిలో ముగ్గురు మల్టి పర్పస్ హెల్త్ అసిస్టెంట్లను, మల్టిపర్పస్ హెల్త్ సూపర్‌వైజర్లను, శానిటేషన్ వర్కర్లను,వీఎంసీ వైద్య సిబ్బందిని సర్వేకి నియమించడం జరిగింది.సర్వే కోసం వచ్చే వైద్య సిబ్బందికి ప్రజలు సహకారం అందించాలి,ప్రజలు కూడా తగిన జాగ్రత్తలు తీసుకొని వా ్యధుల బారిన పడకుండా అని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి కోరారు. - ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ ...విజయవాడ నగరంలో ప్రకృతి ఇబ్బంది పెట్టిన కారణంగా ప్రజలు వరదల్లో చిక్కుకొని చాలా ఇబ్బంది పడ్డారు.అయినా కూడా అపార అనుభవం గల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఉండడం వల్ల దాన్ని సమర్థవంతంగా ఎదుర్కొన్నామన్నారు.మంత్రులు ఎమ్మెల్యేలు ఎంతో శ్రమించి వీరిని ఆదుకుంటున్నారన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా వరద బాధితులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం చాలా ముందుందన్నారు.బిజెపి తరపున 8మంది ఎమ్మెల్యేలు,మంత్రి ఉన్నారని,నెల రోజుల వేతనాన్ని ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళంగా అందిస్తామన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు నుంచి మాకొచ్చే విరాళాలను కూడా సీఎం సహాయనిధికి ఒకేసారి అందిస్తామన్నారు.

## మద్యం మత్తులో మున్నేరులో దూకి యువకుని గల్లంతు

**విజయవాడ,సెప్టెంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:**ఎన్టీఆర్ జిల్లా నందిగామలో మద్యం మత్తులో ఇద్దరు యువకులు మున్నేరులో వరదలో దూకారు.వారిద్దరిలో ఒకరు క్షేమంగా ఒడ్డుకు చేరుకున్నారు.మరొకరు యేట్లో గల్లంతయ్యారు.పట్టణంలోని మధిర రోడ్డు ప్రాంతం నివాశితులు మాదుగుల చంటి,అతని స్నేహితుడుమున్నేటి వరదను చూసేందుకు మద్యం తాగిన స్దితిలో వెళ్లారు.వ వరదలో దూకి ఎవ్వరు బయటకు ముందుకు వస్తారనే అంశంపై పందెం కాసుకున్నారు.ఈ ఘటనలో చంటి గల్లంతయ్యాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్దలికి చేరుకున్నారు.ఏసీపీ రవి కిరణ్ ఆదేశాల మేరకు బోటును రప్పించి గాలింపు చర్యలు చేపట్టారు.

## హృదయశ్వాసకోశ పునరుజ్జీవన చర్య పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగిఉండాలి

### - తిరుమలలో జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు

**తిరుమల,సెప్టెంబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** వయసుతో సంబంధం లేకుండా గుండెపోటుకు గురై సకాలంలో ప్రథమచికిత్స అందుకోలేక భక్తులు ప్రాణాలు కోల్పోతున్నారని తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు ఆందోళన వ్యక్తం చేశారు. అలాంటి సందర్భాల్లో అత్యవసర ప్రక్రియ హృదయశ్వాసకోశ పునరుజ్జీవచర్య(సిపిఆర్)పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగివుండాలని ఆయన సూచించారు. ఒకవ్యక్తి యొక్క అనివార్యపరిస్థితుల్లో గుండె కొట్టుకోవడం స్తంభించినపుడు ,ఊపిరితిత్తులు శ్వాసతీసుకోలేని స్థితిలో ఉన్నపుడు వెంటనే పక్కన ఉండేవారు దాన్ని మళ్ళీ కొట్టుకునేలా చేసే సిపిఆర్‌పై అవగాహన కలిగి ఉండటం మంచిదన్నారు. సోమవారం సాయంత్రం తిరుమలలో సిపిఆర్‌పై తిరుమల పోలీసులు, టిటిడి విజిలెన్స్ సెక్యూరిటీ సిబ్బంది, శ్రీవారి సేవకులకు సిపిఆర్ చేసే విధానంపై అవగాహన సదస్సు నిర్వహించారు. అక్టోబర్‌లో శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్నందున, పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారని ఏదేని అత్యసవర సమయాల్లో చికిత్స చేసేందుకు సిద్దంగా ఉండాలన్నారు. రెడ్‌క్రాస్ సంస్థ సహాయంతో సిపిఆర్‌పై అవగాహన కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో తిరుమలలో గుండెపోటు కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయని, చిన్న,పెద్దతేడా లేకుండా ఎలాంటి జబ్బులు లేకుండా ఆరోగ్యంగా ఉన్న వాళ్లు గుండెపోటు బారిన పడుతున్నారన్నారు. చికిత్స అందించడం ఆలస్యమైతే ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ప్రతి ఒక్కరూ సిపిఆర్ చేసేవిధానంపై అవగాహన కలిగించుకోవాలని ఎస్పీ సూచించారు.

# జగన్ కాలనీలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటన



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త:** ఏలేరు నది వరద పోటెత్తడంతో దిగువన ఉన్న గ్రామాలు వరద ముంపునకు గురయ్యాయి. గొల్లప్రోలు గొర్రిఖండికి గండి పడి వరద నీరు పంట పోలాల్లో వరద నీరు పోటెత్తింది. గొల్లప్రోలు స్థానిక జగన్ కాలనీకి వెళ్లే మార్గంలో వరద నీరు పోటెత్తి గత పది రోజులుగా బోటులోనే స్థానికులు ప్రయాణిస్తున్నారు. ఈ విషయం డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ దృష్టికి రావడంతో ఆయన బోటులో ప్రయాణించి జగన్ కాలనీ వాసులను కలిశారు. మహిళలంతా పవన్ కళ్యాణ్ దగ్గరకు వచ్చి వారి సమస్యలను మొరపెట్టుకున్నారు. నీరు తగ్గి న వెంటనే ఈ సమస్యకు పరిష్కారం చూపుతామని పవన్ కళ్యాణ్ తెలిపారు. గతంలో తక్కువ విలువ చేసే భూమిని అధిక ధరకి కొనుగోలు చేసి అవినీతికి పాల్పడ్డారని తెలిపారు. నివాసం యోగ్యం కాని స్థలాలు ఇవ్వడంపై కమిటీ వేసి నివేదిక రూపొందించి బాధ్యులపై తగిన చర్యలు తీసుకుంటామని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వివరించారు. కాలనీలో పర్యటించిన పవన్ కళ్యాణ్ మోకాలు లోతు బురదలో పర్యటించి కాలనీ వాసులు సమస్యలు అడిగి తెల్సుకున్నారు. తొందర్లోనే అన్ని సమస్యలుకూ పరిష్కారం చూపుతామని కాలనీ వాసులకు ఆయన హామీ ఇచ్చారు.

# వినాయక నిమజ్జనంలో అపశ్రుతి

### - వేంపల్లెకు చెందిన ఇరువురు మృతి - నాలుగు గంటల పాటు కొనసాగిన గాలింపు - ఎట్టకేలకు లభించిన మృతదేహాలు



**వీరపునాయునిపల్లె, సెప్టెంబరు 9, ప్రభాతవార్త :** వైఎస్ఆర్ కడప జిల్లా వీరపునాయునిపల్లె మండలంలోని మొగమూరు నదిలో వినాయక నిమజ్జనంలో అపశృతి చోటు చేసుకుంది. వేంపల్లెకు చెందిన పలువురు వ్యక్తులు వినాయకుడి విగ్రహాన్ని తీసుకుని ఇక్కడకు నిమజ్జనం చేసేందుకు వచ్చారు. విగ్రహాన్ని నదిలో నిమజ్జనం చేస్తుండగా వేంపల్లెకు చెందిన వంశీ, రాజా అనే ఇరువురు వ్యక్తులు ప్రమాదవశాత్తు నదిలో పడిపోయి మృతిచెందారు. రాజా అనే వ్యక్తికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. మొగమూరు నదిలో సోమవారం మధ్యాహ్నం వేంపల్లెకు చెందిన వంశీ, రాజాలు గల్లంతయ్యారు. ఈ సమాచారం అందుకున్న పోలీసులు, రెవెన్యూ సిబ్బంది పక్క గ్రామాల నుండి గజ ఈతగాళ్లను పిలిపించి దాదాపు నాలుగు గంటల పాటు గాలింపు చర్యలు నిర్వహించారు. అయినప్పటికీ ఫలితం లేదు. సమాచారం అందుకున్న పులివెందుల అగ్నిమాపక అధికారి రామకృష్ణ తన సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకున్నారు. రెండు గంటల పాటు శ్రమించి ఎట్టకేలకు వంశీ, రాజా మృతదేహాలను బయటకు తీశారు. మృతదేహాలను చూడగానే కుటుంబ సభ్యులు రోధించిన తీరు అందరినీ కలచివేసింది. గాలింపు చర్యలు చేపడుతున్న విషయం తెలుసుకుని చుట్టుపక్కల గ్రామాల నుండి ప్రజలు తమ సహాయ, సహకారాలు అందించేందుకు తరలివచ్చారు. గాలింపు చర్యలు చేపట్టిన సిబ్బందిని ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల ఆర్డీవో వెంకటేశులు, వీఎన్‌పల్లె ఎస్సై మంజునాథ్, తహసీల్దారు లక్ష్మిదేవి, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రణాళిక విభాగం సహాయ కార్యదర్శి పెండ్యాల శ్రీనివాస్‌పై సస్పెన్షన్ ఎత్తివేత

**విజయవాడ,సెప్టెంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రణాళిక విభాగం సహాయ కార్యదర్శి పెండ్యాల శ్రీనివాస్‌పై సస్పెన్షన్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎత్తివేసింది.ఆ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ సోమవారం ఉత్తర్వులు జారీ చేసారు.ఆయన సస్పెన్షన్ కాలాన్ని ఆన్ డ్యూటీగా పరిగణిస్తున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వుల్లో జారీ చేసారు.2023 సెప్టెంబరులో పెండ్యాల శ్రీనివాస్‌పై అప్పటి ప్రభుత్వం పలు ఆరోపణలు చేసింది.ఆయా అభియోగాలపై సస్పెండ్ చేసింది. ఈ అభియోగాలపై శాఖాపరమైన విచారణ చేపట్టినట్లు ప్రభుత్వం పేర్కొంది.వీటికిఇ సంబంధించిన ఆధారాలు శాఖ పరమైన విచారణలో లేకపోవడంతో ఆయన సస్పెన్షన్‌ను ఎత్తివేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.ఇదే సందర్భంలో సర్వీసు నిబంధనలను ఉల్లంఘించే రీతిలో ప్రవర్తించవద్దని ప్రభుత్వం ఈ ఉత్తర్వుల్లో స్పష్టంగా హెచ్చరించింది.

## వరద సహాయక చర్యల్లో విస్తృతంగా పర్యటిస్తున్న అచ్చెన్నాయుడు

**విజయవాడ సెప్టెంబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి:**విజయవాడలో వరద సహాయక చర్యలో మంత్రి అచ్చెన్ననాయుడు విస్తృతంగా పాల్గొంటున్నారు.అందరికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరో ఇస్తున్నారు. 45 వ డివిజన్‌లో రామరాజు నగర్, కబేళా సెంటర్ పవర్ స్టేషన్ రోడ్డు, జోజి నగర్‌లో వరద నీటి నిల్వలు తొలగించేందుకు చేపట్టిన చర్యలపై అధికారులతో మంత్రి అచ్చెన్నాయుడు సమీక్ష నిర్వహించారు. జేసీబీలతో వరద నీరు తొలగించేందుకు చేపట్టిన చర్యలు పర్యవేక్షించారు. ముంపు ప్రాంతాల్లో మురుగు నీటిని తొలగించి తక్షణమే శానిటేషన్ కార్యక్రమాలు చేపట్టే విధంగా చర్యలు.పలు ప్రాంతాల్లో గుర్తించని సమస్యలు మంత్రి దృష్టికి తీసుకుని వస్తే వెంటనే వాటిని పరిష్క రిస్తు న్నారు.గత ప్రభు త్వ నిర్లక్ష్యం వల్లే విజయవాడలో ప్రస్తుత పరిస్థితులు, బ్యారేజీని డ్యామేజ్ చేయాలని చూశారు. దీనిపై సమ గ్ర విచారణ జరుగు తోంది. విజయ వాడ కలెక్టరేట్లోనే ఉండి సీఎం సహాయక చర్యలు చేపడతుంటే విమర్శలు చేస్తున్నారు. ప్రజల కోసం ప్రతి నిమిషం కష్టపడుతున్నారు. ముంపు ప్రాంతాల్లో తాగునీరు, ఆహారం, పాలు మెడిసిన్స్,నిత్యావసరాలు సరఫరా జరుగుతున్నాయి.



# విజయవాడలో టిడిపి నాయకులతో కలిసి పర్యటించిన రాష్ట్ర బిసి సంక్షేమ మంత్రి సవిత

**విజయవాడ సెప్టెంబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి:** పంజా సెంటర్ మహబూబ్ సుభానీ స్ట్రీట్, గుల్లాం అబ్బాస్ స్ట్రీట్, వించిపేటలో వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన మంత్రి. ఇస్లాం పేట సెంటర్‌లో పారిశుద్ధ్య పనులు పరిశీలించిన మంత్రి సవిత. వించిపేట ఉర్దూ ప్రాథమిక పాఠశాలను పరిశీలించిన మంత్రి. పాఠశాల శుభ్రం చేసి తరగతులు ప్రారంభించడంపై విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం.వరద సాయం, వైద్య శిబిరాల నిర్వహణ, తక్కువ ధరకే కూరగాయలు విక్రయం, ఫైర్ ఇంజిన్లతో ఇళ్ళ, వీదులు శుభ్రం చేయడంపై బాధితులు సంతృప్తి. అన్ని విధాలా అందుకుం టున్నా రంటూ చంద్రబాబుకు ధన్య వాదాలు తెలిపిన వరద బాధితులు. థాంక్యూ చంద్ర బాబు అంటూ ఆనందం వ్యక్తం చేసిన వరద బాధితులు. సవిత గత వారం రోజులుగా నగరంలో వరద సహాయక చర్యల్లో విస్తృతంగా పాల్గొంటున్నారు.



వరద సహాయక చర్యల్లో మంత్రి సవిత

# ఆంధ్రా ఒడిశా సరిహద్దులో 25 కిలోల గంజాయి స్వాధీనం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ మహేశ్వరరెడ్డి

**శ్రీకాకుళం ఎస్పి కె.వి.మహేశ్వరరెడ్డి**

**ఇచ్ఛాపురం (శ్రీకాకుళం జిల్లా), సెప్టెంబర్ 9 ప్రభాతవార్త** ఆంధ్రా ఒరిస్సా సరిహద్దు శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం పురుషోత్తపురం చెక్‌పోస్టు వద్ద 25.56 కిలోల గంజాయిని సీజ్ చేసి ఆరుగురిని అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి చెప్పారు. సోమవారం ఇచ్ఛాపురం సర్కిల్ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. పురుషోత్తపురం వద్ద లారీ డ్రైవర్లకు గంజాయిని విక్రయిస్తున్న అదే గ్రామానికి చెందిన బుగ్గ చిరంజీవి, బుగ్గ సావిత్రి, వికెపేటకు చెందిన తెలుకల కృష్ణసాహు ఒడిశా గంజాం జిల్లా పాత్రపురం బ్లాక్ కిన్‌పురియా గ్రామానికి చెందిన రవీంద్రసేఠి, సింహాచలం సేఠి తమిళనాడు తిరునవెల్లి జిల్లా వెట్టూరు గ్రామానికి చెందిన రమేష్ వేలయత్తంలను అరెస్ట్ చేసినట్లు చెప్పారు. వీరి వద్ద నుంచి ఒక ద్విచక్ర వాహనం, ఏడు మొబైల్ ఫోన్‌లను 25.56 కిలోల గంజాయిని సీజ్ చేసినట్లు చెప్పారు. గంజాయిపై ఉక్కుపాదం మోపుతున్నట్లు చెప్పారు. కాలేజీలలో విద్యార్థులు మాదక ద్రవ్యాల పట్ల బానిసలు కాకుండా ఉండేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తాను ఎస్పీగా బాధ్యతలు చేపట్టాక జిల్లాలో ఇది మూడో కేసు అని చెప్పారు. గంజాయి ఎక్కడైనా అక్రమ రవాణా జరిగినట్ల యితే తమకు సమాచారం ఇవ్వాలని, గంజాయి సేవించిన వారిపైకూడా కేసులు నమోదు చేస్తామని అన్నారు. కీలకంగా వ్యవహరించిన స్పెషల్ బ్రాంచ్ సీఐ ఇమ్మాన్యూయెల్ రాజును అభినందించారు. విలేకర్ల సమావేశంలో కాశీబుగ్గ డిఎస్పీ, ఇన్‌చార్జ్ క్రైమ్ ఎఎస్పీ పాత్రుని శ్రీనివాసరావు, సీఐ ఎం.చిన్నంనాయుడు, టౌన్ ఎస్సై వి.చిన్నంనాయుడు, రూరల్ ఎస్సై శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## బుడమేరు ముంపు ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్

**కుప్పం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త** విజయవాడ నగరంలో వరద భీభత్సంతో ముంపుకు గురైన 30వ డివిజన్‌లోని బుడమేరు వాగు, మధ్య కట్ట ఈస్ట్ ప్రాంతాల్లో సోమవారం తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ, సమన్వయ కమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పర్యటించారు. ఈసందర్భంగా ముంపుకు గురైన ప్రాంతాలు, నేలమట్టమైన ఇళ్లను ఆయన ఐఎఎస్ అధికారి లక్ష్మీషాతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా జరిగిన నష్టం గురించి అధికారులతో అంచనాలు వేసి నోట్ సిద్ధం చేశారు. ఈ నివేదికను సిఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళి వరద బాధితులకు ప్రభుత్వం తరపున తగు సాయం అందేలా చర్యలు తీసుకుంటామని ఆయన ప్రజలకు భరోసా ఇచ్చారు. వరదల్లో సర్వం కోల్పోయిన ప్రజలకు ఎన్డీయే ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రజలు అధైర్యపడవద్దని వారికి ధైర్యం చెప్పారు. సాధ్యమైనంత త్వరగా ప్రభుత్వం నుంచి తగు సాయం అందేలా చూడాలని ఆయన అధికారులకు సూచించారు. ఇళ్లు కోల్పోయిన బాధితులకు ప్రభుత్వం తప్పక ఇళ్లు నిర్మించి ఇస్తుందని ఎవరూ భయపడవద్దని పేర్కొన్నారు.



# తిరుమల సమాచారం

## భగవంతుడి సేవే పరమావధిగా తిరుమలనంబి కైంకర్యం

### - టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి



**తిరుమల,సెప్టెంబర్ 9ప్రభాతవార్త ప్రతినిధి:** భగవంతుడి సేవే పరమావధిగా భావించి తిరుమలనంబి జీవితం మొత్తాన్ని శ్రీవేంకటేశ్వర స్వామి కైంకర్యానికి అంకితం చేశారని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. శ్రీవేంకటేశ్వరస్వామికి తీర్థ కైంకర్యం చేసిన తిరుమల ప్రథమ పౌరుడు తిరుమలనంబి అన్నారు. తిరుమలేశుని వైభవాన్ని నలు దిశలా చాటడానికి కృషి చేసిన పరమభక్తుల జన్మదినాల సందర్భంగా ప్రతిసంత్సరం వాళ్లపేరున ఉన్న ఉప ఆలయాల్లో వార్షికోత్సవాలు టిటిడి నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ప్రముఖ వైష్ణవాచార్యులు తిరుమలనంబి 1051వ అవతార మహోత్సవం సోమవారం తిరుమలలోని ఆలయ దక్షిణమాఢవీధిలోని తిరుమలనంబి ఆలయంలో శాస్త్రోక్తంగా జరిగింది. శ్రీమాన్ శ్రీవణ్ శఠగోప రంగనాథ యతీంద్ర మహాదేశికన్‌స్వామి అనుగ్రహభాషణం చేస్తూ తిరుమలనంబి తాతగారైన యమునాచార్యుల ఆజ్ఞతో తిరుమలకు వచ్చి పాపవినాశనం తీర్థం నుండి ప్రతిరోజూ జలాన్ని తీసుకువచ్చి స్వామివారిని అభిషేకించేవారన్నారు. వృద్ధాప్యంలో కూడా పాపవినాశనం నుండి తీసుకువస్తున్నపుడు స్వామివారు జాలిపడి అంజనాద్రిలో ఉద్భవింపజేసిన ఆకాశగంగ తీర్థంతో అభిషేకం చేయాలని ఆజ్ఞాపించినట్లు పురాణాల కథనం, సాక్షాత్తు భగవంతుడు ఉపదేశించిన భగవద్గీతలోని 700శ్లోకాలను సంగ్రహించి ,యమునాచార్యులు 32శ్లోకాలతో గీతార్థ సంగ్రహం పేరుతో గ్రంథం రచించారని చెప్పారు. ఈ శ్లోకాలు బ్రహ్మవిద్యతో సమానమైనవని చెప్పారు. ఈ సందర్భంగా తిరుమలనంబి ఆలయంలో ఆంధ్ర,తెలంగాణా, కర్నాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల నుండి వచ్చిన 16మంది ప్రముఖ పండితులు శరగాణతి తత్వాన్ని గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో టిటిడి ధార్మికప్రాజెక్టుల ప్రోగ్రాం అధికారి రాజగోపాల్, ఆళ్వార్‌దివ్యప్రబంధ ప్రాజెక్టు ప్రోగ్రాం అధికారి పురుషోత్తం, తిరుమలనంబి వంశీకులు తాతాచార్య కృష్ణమూర్తి, సి.రగంనాథన్, ఇతర అధికారులు,అర్చకులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ భక్తులకు ఇక రోజూ తిరుమలేశుని లడ్డూలు

### -నూతన విధానం అమలుచేస్తున్న టిటిడి

**తిరుమల,సెప్టెంబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రం రాజధాని నగరం హైదరాబాద్ పరిసరాల్లో నివాసముంటున్న శ్రీవారి భక్తులు ఇప్పుడు ప్రతిరోజూ స్వామివారి లడ్డూప్రసాదాలను అందుకునే వీలుకల్పించింది. ఇందుకోసం రోజువారీగా 20వేల లడ్డూల వరకు హైదరాబాద్‌కు పంపిస్తున్నారు. ఇదివరకు హైదరాబాద్ పరిసరాల్లోని శ్రీవారి భక్తులకు శనివారం, ఆదివారాల్లో రెండురోజులు మాత్రమే హిమాయత్‌నగర్, జూబ్లీహిల్స్ లో లడ్డూ ప్రసాదాలు విక్రయించేవారు. అయితే భక్తుల నుండి అందిన సూచనలు, సలహాలు, వినతులతో తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు ప్రతిరోజూ భాగ్యనగరవాసులకు తిరుమల వెంకన్న దేవుని లడ్డూలు అందుకునే వీలుకల్పించింది. ప్రస్తుతం హైదరాబాద్‌లోని హిమాయత్‌నగర్ లిబర్టీ, జూబ్లీహిల్స్ లోని శ్రీవేంకటేశ్వరస్వామిదేవస్థానంలో లడ్డూప్రసాదం విక్రయించేవారు. ఇకపై కూడా ఇక్కడ ప్రతిరోజూ భక్తులకు అందుబాటులో ఉంటాయి. ఇప్పటికే దేశంలోని పలు చోట్ల టిటిడి సమాచార కేంద్రాల్లోకూడా భక్తులకు ప్రతిరోజూ లడ్డూలు విక్రయించేలా చూస్తున్నారు. ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి తిరుమలకు తెలంగాణా రాష్ట్రప్రజలేగాక ఆంధ్రప్రదేశ్, కర్నాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో రోజూ వస్తున్నారు. ఇక్కడ లడ్డూలకోసం భక్తులు తంటాలుపడతున్నారు. అంతేగాక స్వామివారి దర్శనం కోసం తిరుమలకు రాలేకపోయినా స్వామివారి లడ్డూప్రసాదాన్ని పవిత్రంగా, భక్తితో స్వీకరించే భక్తులు ఉన్నారు. వారికోసం ఇప్పుడు భాగ్యనగరంలోనే లడ్డూలు విక్రయించేలా టిటిడి అధికారులు చర్యలు తీసుకున్నారు.

## రేపు అనంతపద్మనాభవ్రతం - శాస్త్రోక్తంగా చక్రస్నానం



**తిరుమల,సెప్టెంబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో బుధవారం అనంతపద్మనాభవ్రతం వైభవంగా జరగనుంది. ఇందులో భాగంగా ఆరోజు ఉదయం 6గంటలకు శ్రీవారి సుదర్శనచక్రత్తాళ్వార్‌ను ఆలయం నుండి ఊరేగింపుగా స్వామివారి పుష్కరిణి వద్దకు తీసుకొస్తారు. అక్కడ అర్చకులు శాస్త్రోక్తంగా వేదమంత్రాలతో స్నపనతిరుమంజనం అభిషేకం నిర్వహిస్తారు. ఈ వ్రతంలో భూభారాన్ని మోస్తున్న అనంతుడిని, ఆదిశేషుడిని శయ్యగా చేసుకుని పవళించి వున్న శ్రీమహావిష్ణువును పూజించడం ప్రత్యేకత.

## నేను పార్టీ మారడం లేదు..

### - రాష్ట్ర ప్రజల కోసం సిఎం చంద్రబాబు శ్రమిస్తున్నారు బిఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి



**తిరుమల,సెప్టెంబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** నేను పార్టీ మారడం లేదు...సమయం వచ్చినపుడు నేనే చెబుతాను అంటూ బిఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ట్విస్ట్‌తో వ్యాఖ్యలు చేశారు. బిఆర్ఎస్‌లోనే కొనసాగుతారా?లేక పార్టీమారుతారా అనేది చర్చనీయాంశంగా మారింది. తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తరువాత మల్లారెడ్డికూడా బిఆర్ఎస్‌ను వీడుతారని పలు రకాలుగా అపోహలు వచ్చినా ఆయన తాజాగా సోమవారం తిరుమల శ్రీవారి ఆలయం ముందు పార్టీ మార్పుపై స్పష్టత నిచ్చారు. తెలంగాణాలో రైతులు ఆత్మహత్యలకు పాల్పడవద్దని విజ్ఞప్తి చేశారు. అంతేగాక ఆంధ్రప్రదేశ్‌లో భారీ వర్షాలు,వరదల సమయంలో విజయవాడను అతలాకుతలంచేశాయన్నారు. అయినా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 74ఏళ్ల వయసులో ప్రజల కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారని ప్రశంసలు కురిపించారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఇబ్బందులు,కష్టాలు కలగకుండా ప్రభుత్వయంత్రాంగం ప్రణాళికబద్దంగా పనిచేస్తుందని తెలంగాణా ఎమ్మెల్యే మల్లారెడ్డి కితాబిచ్చారు. సోమవారం ఉదయం విఐపి బ్రేక్‌లో పలువురు బిఆర్ఎస్ నేతలు, కార్యకర్తలతో కలసి ఆలయంలోనికి చేరుకున్న మల్లారెడ్డి శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి వేదాశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీకాళహస్తీశ్వరాలయ కొత్త ఇఒ భాగ్యం ఎవరికి దక్కేనో?


**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 9 ప్రభాతవార్త** ప్రభుత్వం చేపట్టిన బదిలీల ప్రక్రియ మధ్యలోనే విజయవాడను ప్రకృతి వైపరీత్యం ముంచేసింది. ఎవరూ ఊహించని రీతిలో కష్టాలు నష్టాలు తెచ్చిపెట్టింది. బదిలీలు ఎక్కడికక్కడే ఆగిపోయాయి. పుణ్యక్షేత్రంలోని దేవస్థానంకు రెగ్యూలర్ ఇఒ లేదు. అలాగే మున్సిపాలిటికి రెగ్యూలర్ కమిషనర్ లేదు. దాంతో పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. శ్రీకాళహస్తీశ్వరాలయ ఫుల్ అడిషనల్ ఇన్‌చార్జిగా దేవాదాయశాఖకు చెందిన ఎన్‌వియస్ఎన్ మూర్తి రెండు నెలలుగా బాధ్యతలు నిర్వర్తిసున్నారు.ఆయన రెండు నెలల పాలన సాఫీగా సాగింది.మొదటి నెల పలు సంస్కరణలను అమలు చేసి హుండీల ఆదాయాలు పెంచారు. అలాగే పరిపాలన సజావుగా సాగింది.కొత్తగా ఆలయ ఇఒ ఎవరు? అనేది ప్రశ్నార్థకంగా మారింది.అయితే శాసనసభ్యుడు ఇద్దరి పేర్లను ప్రభుత్వానికి సమర్పించినట్లు తెలిసింది.ఇద్దరిలో ఏ ఒక్కరిరైనా తనకు అభ్యంతరం లేదన్నారు.అయితే ఆ ఇద్దరు ఎవరు అన్నది చర్చనీయాంశంగా మారింది.వీరిలో గతంలో ఇక్కడ తిరుపతి రూరల్ ఎంపిడిఓగా పని చేసారు. తరువాత ఆమె టిటిడి శ్వేత డైరెక్టర్‌గా పని చేసి మంచిపేరు తెచ్చుకున్నారు.ఇక మరో ఇఒగా రెవెన్యూశాఖలో స్పెషల్ గ్రేడ్ డెప్యూటీ కమిషనర్‌గా పని చేస్తున్న బాబుల్‌రెడ్డి పేర్లు ఎంపిక చేసినట్లు సమాచారం.అయితే శివయ్య సేవా భాగ్యం ఎవరికి దక్కుతుందో అని చర్చనీయాంశంగా మారింది. శ్రీకాళహస్తీశ్వరాలయ పరిపాలన అస్తవ్యస్తంగా మారింది.ఏటా రూ.200కోట్లు పెరిగిన ఆదాయాలకు సంబంధించి సంస్కరణలతో పాటు అభివృద్ధి దిశగా యోచించే అధికారి కావాలని కోరుకుంటున్నారు.ఈ నేపధ్యంలో దేవాదాయశాఖలో అర్హులైన ఇఒలు లేనందువల్ల రెవెన్యూశాఖ నుంచి దిగుమతి చేసుకుంటున్నారు. అయితే ప్రస్తుత శాసన సభ్యుడు చెప్పారు.

10-9Pg6exHMNWJQE.qxd:10-9Pg6exHMNWJQE.qxd 1/1/02 7:23 AM Page 1



# 12 నుంచి దులీప్‌ట్రోఫి రెండో రౌండ్ క్రికెట్ పోటీలు

## - టీంలను ప్రకటించిన బిసిసిఐ
## - రెండు మైదానాల్లో జరగనున్న మార్పులు



సోమవారం అనంతపురం చేరుకున్న భారత్ క్రికెట్ ప్లేయర్లు

**అనంతపురం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త బ్యూరో** ఈ నెల 12నుంచి దిలీప్‌ట్రోఫీ క్రికెట్‌పోటీల్లో భాగంగా రెండో రౌండ్ పోటీలు ఈ నెల 12వ తేది నుంచి అనంతపురం ఆర్‌డిటి స్టేడియంలో రెండో రౌండ్ పోటీలు జరగనున్నాయి. ఇందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చురుగ్గా ఇప్పటికే దిలీప్ ట్రోఫీ క్రికెట్ పోటీల్లో భాగంగా మొదటి విడత సిడి టీంలు అనంతపురం స్టేడియంలో తలపడగా ఏబి టీంలు బెంగుళూరులోని చిన్న స్వామి స్టేడియంలో తలపడిన విషయం తెలిసిందే. రెండో విడత పోటీల్లో భాగంగా అనంతపురం ఆర్డిటి స్టేడియంలో 12వ తేది నుంచి నాలుగు టీంలు పోటీ పడుతున్నాయి.

దిలీప్‌ట్రోఫీలో భాగంగా టీం, భారత్ సీ టీంతోను, భారత్-ఏ టీం, భారత్-డి టీంతో తలబడుతున్నాయి. ఇందుకు రెండు మైదానాలను సిద్ధం చేశారు. స్టేడియంలో జరిగే మ్యాచ్ మాత్రమే ప్రేక్ష కులు వీక్షించేందుకు అవకాశం ఉంది. స్టేడియం సమీపంలో మరో మైదానంలో జరిగే మ్యాచ్‌ను ప్రత్యక్షంగా అక్కడే కూర్చుని ప్రేక్షకులు వీక్షించేందుకు అవకాశం లేదు. టీవీలో లైవ్‌లో రెండు మ్యాచ్‌లను వీక్షించొచ్చు. ఇదిలా ఉండగా భారత్-ఎ టీం, భారత్-బి టీం జట్ల సభ్యులు రియాన్ పరాగ్, రింకు సింగ్, శివం, దూబే, ఖలీల్ అహ్మద్, వర్మ తదితరులు సోమవారం రోజు అనంతపురం చేరుకున్నారు. ఏబి జట్లు కూడా అనంతపురం చేరుకోవడంతో మంగళవారం ప్రాక్టీస్ చేసే అవకాశం ఉంది. భారత్ ఏ, బి జట్ల సభ్యులు వీరే.. దిలీప్ ట్రోఫీ క్రికెట్ పోటీల్లో భాగంగా ఈ నెల 12వ తేది నుంచి అనంతపురంలో జరిగే మ్యాచ్‌లకు భారత్ ఏ, బి జట్లను బిసిసిఐ సోమవారం అధికారికంగా ఆ జట్ల వివరాలు ఇలా ఉన్నాయి.

**జట్టు-ఎ :** మయాంక్ అగర్వాల్ (కెప్టెన్), రియాన్ పరాగ్, ఎస్‌కె రషీద్, తిలక్ వర్మ, శివమ్ దూబే, అక్షయ్, వాడ్కర్, ధనుష్ కోటియన్, షమ్స్ ములానీ, ప్రసిధ్ కృష్ణ, ఖలీల్ అహ్మద్, అవేష్‌ఖాన్, కుమార్ కుషగ్రా, శాశ్వత్‌రావత్, అక్విబ్‌ఖాన్, ప్రథమ్ సింగ్, కోచ్ సునీల్ జోషి.

**టీం-బి :** అభిమన్యు ఈశ్వరన్ (కెప్టెన్), ర ఇంకూ సింగ్, నవదీప్ సైనీ, వాషింగ్టన్ సుందర్, ముఖేష్‌కుమార్, ఆర్.సాయికిషోర్, ముషీర్‌ఖాన్, నితీష్‌కుమార్‌రెడ్డి, సుయాష్, ప్రభుదేశాయ్, రాహుల్‌చాహర్, ఎన్.జగదేషన్, హిమాన్షు, మంత్రి సౌరాశిష్ లహరి, మోహిత్ అవస్థి, సింగ్, కోచ్ సితాన్షు కోటక్ టీం డి-అక్సర్ స్థానంలో నిశాంత్, తుషార్ దేశ్ పాండే స్థానంలో కావరప్ప ఉన్నారు.

# వినాయకచవితి ఉత్సవాలకు పూర్ణాహుతి

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 9, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో ఈనెల 7 నుండి జరుగుతున్న వినాయకచవితి ఉత్సవాలకు సోమవారం పూర్ణాహుతిని నిర్వహించి ముగింపు పలికారు. శ్రీ నటరాజస్వామివారి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ఈ పూర్ణాహుతి అనంతరం సాయంత్రం 5 గంటలకు గణపతి స్వామివారి మూర్తిని పవిత్ర కృష్ణానదిలో నిమజ్జనం చేశారు. **- కూచిపూడి నృత్యంతో నీరాజనం:** దుర్గమ్మ ఆలయంలో ధర్మపథంలో భాగంగా సోమవారం కళావేదికపై విజయవాడకు చెందిన నాట్య తరంగిణి డ్యాన్స్ ఇన్‌స్టిట్యూట్ కు చెందిన నాట్యాచార్యులు ఎం అనూష నాయుడు నేతృత్వంలో కళాకారులు నారాయణాచ్యుత, కృష్ణం కలయసఖి, తరంగం, శబ్దాలు, భావములోన, కొండలలో, అయిగిరినందిని, చక్కటితల్లికి చాంగుభళా, ముద్దుగారే, జయజనార్ధన, శ్రీనివాస కళ్యాణం, నందగోప తదితర కీర్తనలకు కూచిపూడి నృత్యం భక్తులను అలరించింది.



నృత్యనీరాజనంతో అలరిస్తున్న కళాకారులు

# చిట్టి చేతుల పెద్ద సాయం - చంద్రబాబు ప్రశంస

## - భారీగా విరాళాలను ముఖ్యమంత్రికి అందించిన దాతలు

**విజయవాడ.సెప్టెంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో వరద భాధితులకు పలు విద్యాసంస్థలకు చెందిన చిన్నారులు తమ తల్లిదండ్రులు ఇచ్చే చిన్నపాటి మొత్తాలను వరద బాధితులకు అందిస్తున్నారు.వారందిస్తున్న సేవల పట్ల సీఎం చంద్రబాబు ఎంతె సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.పసి మనస్సులో సేవ గుణం,తమ చిన్నపాటి ఖర్చులకు తల్లిదండ్రుల ఇచ్చే డబ్బును తనకు అందించడం పట్ల ఆయన సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.పశ్చిమ గోదావరి జిల్లా పడమర విప్పర్రు గ్రామం లోని శ్రీ విద్యా నికేతన్ పాఠశాల విద్యార్థులు విరాళం ఇచ్చారు. వారి పాకెట్ మనీని విరాళంగా ఇస్తు్న వీడియోను సిఎం చంద్రబాబు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. చిట్టిచేతులు పెద్ద సాయం చేశాయంటూ ప్రశంసించారు. ఆ వీడియో తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. విద్యార్థులకు ఉన్నత విలువలు నేర్పుతున్న స్కూల్ యాజమాన్యాన్ని సిఎం అభినందించారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం,ఇతరులను గౌరవంగా చూడటం లాంటి లక్షణాలు మానవత్వాన్ని పెంచుతాయని, చిన్నారులను భాధ్యత గల పౌరులుగా తీర్ది దిద్దుతాయని ఆయన పేర్కొన్నారు. విజయవాడలో ఎన్టీఆర్ జిల్లాకు చెందిన విద్యాసంస్థలు చేయూతను అందిస్తున్నాయి. నందిగామ కాకతీయ విద్యాసంస్థల అధినేతలు కాపారవీంద్రనాథ్,కార్తికేయ తమ సంస్థ తరుపున,వ్యక్తిగతంగాను,విద్యార్థుల తమ చేతి ఖర్చులకు తల్లిదండ్రులు ఇచ్చి డబ్బును విరాళంగా ఇచ్చిన డబ్బుతో ఆహార పదార్థాలు. పాలు.పండ్లు,బాధితులకు విజయవాడ ముంపు ప్రాంతాల్లో తిరిగి అందించారు.ఇక వరద బాధితులను ఆదుకునేందుకు ప్రజల నుంచి అనుహ్యంగా స్పందన లభిస్తోంది. ముఖ్యమంత్రి సహాయనిధికి విరివిగా విరాళాలను నేరుగా ఆయన చేతులకు చెక్కుల రూపంలో అందిస్తున్నారు. విశాఖ పట్టణం చెందిన జీఎంఆర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చల్లా ప్రసన్న.సీఈఓ మనోమేరాయ్ రూ.2.5 కోట్లు. ఏఐజీ హాస్పిటల్స్ డాక్టర్ డి.నాగేశ్వరరెడ్డి రూ.1కోటి,వెల్ జాన్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ అధినేత వేలమాటి జనార్దన్‌రావు రూ.కోటి చెక్కులను సీఎంకు అందించారు.మెప్మా తరుపున తేజ్‌భరత్ రూ.1కోటి, ప్రసాద్ సీడ్స్ అధినేత ప్రసాద్ రూ.50లక్షలు, తణకు ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో సింగపూర్ ప్రవాస తెలుగువారు రూ.17.5లక్షలు,సిద్దార్ధ మెడికల్ కాలేజీ పూర్వ విద్యార్ది డాక్టర్ అమ్మన్న రూ.15లక్షలు, పాతపట్టణం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు రూ.10లక్షలు,ఎన్ఆర్ఐ సురేష్ మానుకొండ, ఉప్పు వినోద్‌బాబు,వరదా అమర్ రూ.10 లక్షలు అందించారు.

ఏపీ ప్రభుత్వ డాక్టర్స్ అసోషియేషన్ నుంచి డాక్టర్ ఐ.బాబ్జి శ్యామ్‌కుమార్ రూ.6లక్షలు, బెస్ట్ ఆగ్రో లైఫ్ లిమిటెడ్ యాజమాన్యం సూర్యదేవరం బాబు,వెంకట రమా ప్రసాద్

రూ.5లక్షలు,వల్లూరి రవీంద్రనాథ్,తేజ్ రూ.5లక్షలు,మండపేట రైస్ మిల్లర్‌స తరపున రూ.5లక్షలు, చాంబర్ ఆఫ్ కామర్స్ తరుపున రూ.1,5లక్షలు,రోటరీ క్లబ్బు తరపున రూ.75వేలకు సంబంధించిన చెక్కులను ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అందించారు.

# జాతీయ విపత్తుగా విజయవాడ వరదనష్టం

## - తక్షణం రాష్ట్రానికి రూ.7 వేల కోట్లు సహాయం - పిసిసి మీడియా ఛైర్మన్ తులసిరెడ్డి డిమాండ్

**చిత్తూరు, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:** రాష్ట్రంలో విజయవాడలో సంభవించిన వరదలతో కనివినీ ఎరుగని నష్టం జరిగింది. బుడమేరు వరద వల్ల విజయవాడ, దాని పరిసర ప్రాంతాలు అల్లకల్లోలం అయ్యాయి. ఈ పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంను ఉదారంగా ఆదుకోవాలి. వియడవాడ వరదలను జాతీయ వరదలుగా పరిగణించి కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా సత్వరం ప్రకటించి తక్షణ సహాయం కింద రాష్ట్రానికి 7 వేల కోట్ల రూపాయలు విడుదల చేయాలని రాష్ట్ర ఎపిసిసి మీడియా ఛైర్మన్ తులసీరెడ్డి డిమాండ్ చేశారు. చిత్తూరు ప్రెస్‌క్లబ్‌లో నూతనంగా ఎన్నికైన జిల్లా కాంగ్రెస్ పార్టీ, నగర కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యులను ఆయన అభినందించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి అనేక కారణాలు వున్నప్పటికీ అందులో ప్రధాన కారణం ప్రజలు ఆ పార్టీ ఎన్నికల హామీగా ఇచ్చిన సూపర్ సిక్స్ వాగ్దానాలు అన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వంపై వున్న వ్యతిరేకతతో పాటు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే మరింత లబ్ది చేకూరుతుందని భావించిన ప్రజలు తెలుగుదేశం పార్టీని గెలిపించారన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి మూడు నెలలు పూర్తి అయినప్పటికీ సూపర్ సిక్స్ హామీల్లో ఒక్క సామాజిక పెన్షన్ల పంపిణీ మినహాయించి మిగిలిన ఐదు హామీలను ప్రభుత్వం అమలు చేయలేదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మిగిలిన ఐదు హామీల మాట ఏమిటని ఆయన నిలదీశారు. ఈ ఐదు హామీలను అధికారం చేపట్టి మూడు నెలలు కావస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. యువగళం కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు నిరుద్యగ భృతి కింద ప్రతి నెల 3 వేల రూపాయలు చెల్లిస్తామని ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ హామీ ఇచ్చిందని, అయితే ఈ హామీకి సంబంధించి ఇప్పటి వరకు అతిగతి లేదన్నారు. దీనిని ఎప్పటి నుండి అమలు చేస్తారనేది స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే గత ప్రభుత్వంలో విద్యార్థులకు అమ్మఒడి పథకం అమలు అయ్యేదని తాము అధికారంలోకి వస్తే ఈ పథకంను తల్లికి వందనంగా మార్చి ఒక కుటుంబంలో ఎంత మంది విద్యార్థులు వుంటే అంతమందికి ఒకొక్కరికి ప్రతి ఏడాది 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చారన్నారు. అర్ధ విద్యాసంవత్సరం కావస్తున్నప్పటికీ తల్లికి వందనం పథకం ఊసే ప్రభుత్వం ఎత్తడం లేదని విమర్శించారు. తల్లికి వందనం పథకం ఎప్పటి నుండి అమలు చేస్తారనే విషయంపై ప్రభుత్వం సత్వరం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే గత ప్రభుత్వంలో రైతులకు పంట సాగుకు భరోసా ఇవ్వడానికి రైతు భరోసా పథకం కింద ప్రతి ఏడాది 15 వేల రూపాయలు అందేదని, తాము అధికారంలోకి వచ్చే ఈ పథకం పేరును అన్నదాత సుఖీభవ పథకంగా మార్చి ప్రతి రైతుకు ఏడాదికి 20 వేల రూపాయలు చెల్లిస్తామని హామీ ఇచ్చారన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే ఖరీఫ్ ముగింపు దశకు చేరుకుందని, అయితే రైతులు మాత్రం అన్నదాత సుఖీభవ పథకం కోసం వెయ్యి కళ్ళలో ఎదురు చూస్తున్నారన్నారు.

ప్రస్తుత ప్రభుత్వం రైతుకు ఏడాదికి 20 వేల రూపాయలు కాదా కానీ 20 పైసలు సైతం సహాయం చేసింది లేదని ఈ విషయంను ప్రభుత్వం గమనించి అన్నదాత సుఖీభవ పథకంను సత్వరం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# ప్రకాశం బ్యారేజీని ఢీకొన్న బోట్లు వైఎస్సార్సీ నేతలవే

## సిఎం చంద్రబాబుకు అధికారుల నివేదిక..

**విజయవాడ సెప్టెంబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రకాశం బ్యారేజీకి బోట్లు ఢీకొన్న ఘటనపై సీఎం చంద్రబాబుకు విచారణ అధికారులు నివేదిక సమర్పించారు. ఈ సంఘటనలో కుట్ర కోణం ఉందనినివేదికలో స్పష్టం చేసారు.గేట్లును ఢీకొన్న బోట్లు వైకాంగ్రెస్‌పార్టీ నేతలు కార్యకర్తలకు చెందినవని నిర్ధరించారు. వైకాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ తలశిల రఘురామ్ ,బాపట్ల మాజీ ఎంపీ నందిగం సురేష్ అనుచరులు బోట్లుగా గుర్తించినట్లు నివేదికలో వెల్లడించారు. ఇసుక అక్రమ తవ్వకాలకు నందిగం సురేష్ ఉషాద్రికి చెందిన బోట్లనే వినియోగించుకునే వారని చెప్పారు. బోట్ల రిజిస్ట్రేషన్ నెంబర్ల ద్వారా యజమానులను గుర్తించామన్నారు. ప్రకాశం బ్యారేజీని ఢీకొన్న బోట్లను ఉషాద్రి కర్రి నరసింహా స్వామి గూడూరు నాగమల్లేశ్వరీలకు చెందినవిగా గుర్తించారు. ఉషాద్రికి చెందిన మూడు బోట్లను కలిపి కట్టడం వెనుక కుట్ర కోణం ఉందని చెప్పారు. సహజంగా మూడింటిని కలిపి కట్టరని నివేదికలో వ్యాఖ్యానించారు. వాటికి ఇనుప చైన్ల లంగరు వేయకుండా ప్లాస్టిక్ తాళ్లతో కట్టేసినట్లు పేర్కొన్నారు. తమ బోట్లతో పాటు సమీపంలోని మరో రెండింటిని కూడా కొట్టుకెళ్లేలా కుట్ర చేశారని తెలిపారు. సెప్టెంబరు 2న తెల్లవారు జామున 3 గంటల సమయంలో 5 బోట్లు ప్రకాశం బ్యారేజీ గేట్లను ఢీ కొట్టినట్లు నివేదికలో స్పష్టం చేశారు. అవి గేట్లకు ఉండే కౌంటర్ వెయిట్‌లకు కాకుండా బ్యారేజీ పిల్లర్లను బలంగా ఢీకొడితే ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండేదని తెలిపారు. మరోవైపు పోలీసులు నిందితుల కాల్ డేటాను విశ్లేషిస్తున్నారు.

# బాధితులపై చేయి చేసుకున్న విఆర్‌ఓపై ప్రభుత్వం సీరియస్

## విధుల నుండి తొలగింపు

**విజయవాడ,సెప్టెంబరు 9,ప్రభాతవార్త ప్రతినిధి:** వరద భాధితులపై చేయి చేసుకున్న విఆర్‌ఓ జయలక్ష్మి తీరుపై ప్రభుత్వం సీరియస్ అయ్యింది. విఆర్‌ఓను విధుల నుండి తప్పిస్తున్నట్లు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ సృజన వెల్లడించారు. ఆమెకు షోకాజ్ నోటీసులను ఇచ్చినట్లు తెలిపారు. బాధితులతో సంయమ్మంగా వ్యవహరించాలని ఇప్పటికే చంద్రబాబు అధికారులకు సూచించారు. బాధలో ఉన్న బాధితులు ఓ మాట అన్నా ఓపిగ్గా సమాధానం చెప్పాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. సీఎం స్వయంగా హెచ్చరించినా పలువురు ఉద్యోగుల తీరు మారట్లేదనే అభియోగాలు ఉన్నాయి. దీంతో అలాంటి వారి విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోంది. ఎక్కడైన బాధితుల పట్ల అనుచితంగా వ్యవహరించిన వారి సమాచారం వెలుగులోకి వస్తే వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు నేరుగా ఆదేశించారు. ఈ నేపథ్యంలో మంచినీరు, ఆహారం తమ వీధిలోకి అందలేదని విజయవాడలో వరద భాధితులు ప్రశ్నించినందుకు విఆర్‌ఓ జయలక్ష్మి ఒకరి చెంప పగులగొట్టారు. అక్కడితో ఆగకుండా పోలీసుల ముందు భాధితుడిని దుర్భాషలాడారు. నన్నే ప్రశ్నిస్తావా? అంటూ భాధితులపైనే అధికారులకు ఫిర్యాదు చేశారు. భోజనాలు, మంచినీరు అందటం లేదని ప్రశ్నించినందుకు ఇలా ఓ విఆర్‌ఓ,వరద భాధితులపై చేయి చేసుకోవడం వివాదానికి దారి తీసింది. ఆమె వైఖరిపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారు.

# ఇడబ్ల్యుఎస్ లేకుండా మెడికల్ అడ్మిషన్లు

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు హైకోర్టు నోటీసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 9:** ఎంబిబిఎస్, బిడిఎస్,పిజీ కోర్సుల్లో ఈడబ్లుఎస్ రిజర్వేషన్ల కల్పనకు మార్గదర్శకాలు రూపొందించక పోవడంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. మార్గదర్శకాలపై వివరణ ఇవ్వాలని ఆదేశిస్తూ విచారణను ఈనెల 18వ తేదీకి వాయిదా వేసింది. 2024-25 విద్యా సంవత్సరానికి ఎంబిబిఎస్,పీజీ కోర్సుల్లో ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్ల కల్పనకు మార్గదర్శకాలు జారీ చేయాలంటూ జనవరి 1న కాళోజీ నారాయణరావు మెడికల్ సైన్స్ యూనివర్సిటీ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు లేఖ రాసినా స్పందించకపోవడాన్ని సవాలు చేస్తూ బిజెపికి చెందిన కామారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. ఈ పిటీషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాధే,జస్టిస్ జె.శ్రీనివాసరావులతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది.

ఈడబ్లుఎస్ రిజర్వేషన్లు కల్పించామంటూ ఆగస్టు 28న తాను వినతి పత్రం ఇచ్చినా పట్టించుకోలేదని పిటీషనర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఎన్ఎంసీ నోటిఫికేషన్ ప్రకారం ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు 10శాతం అమలు చేయాల్సి ఉందన్నారు. అయితే రాష్ట్రంలో ఈ ప్రస్తావనే లేకుండా అడ్మిషన్లు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.

వాదనలను విన్న ధర్మాసనం ప్రతివాదులైన కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ,విద్యాశాఖ,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి,కాళోజీ నారాయణరావు యూనివర్సిటీలకు నోటీసులు జారీ చేసింది. పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశిస్తూ విచారణను 18వ తేదికి వాయిదా వేసింది.

# అర్ధరాత్రి విరిగిపడిన కొండచరియలు

## చత్రాపల్లిలో జనం బెంబేలు ఒకరు మృతి, ముగ్గురు గల్లంతు, నలుగురిని రక్షించిన గ్రామస్తులు

**గూడెంకొత్తవీధి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త** మండలంలో గాలికొండ పంచాయితీ చత్రాపల్లి గ్రామంలో విషాదం చోటుచేసుకుంది గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు అర్ధరాత్రి కొండ చరియలు విరిగిపడడంతో గ్రామం అతలకుతలమైంది వరద ఉధృతికి ముగ్గురు గల్లంతయ్యారు. హుటాహుటిన గ్రామస్తులు గాలింపు చర్యలు చేపట్టగా కొర్ర కుమారి, అనే గృహిణి మృతదేహం లభించింది. గ్రామానికి సహాయక చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరగా విషయం తెలుసుకున్న జిల్లా కలెక ్టర్ దినేష్‌కుమార్ గ్రామానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాలని ఐటీడీఏ పీవో, అధికారులను ఆదేశించారు. హుటాహుటిన బయలుదేరిన ఐటీడీఏ పీవో అభిషేక్ గ్రామానికి చేరుకునుందుకు త్రీవంగా ప్రయత్నించారు. మార్గమధ్యంలో రహదారులు ధ్వంసం కావడం వంతెనలు కొట్టుకుపోవడంతో మరో మార్గం లేక సంపంగిగొంది నుంచి వెనుదిరిగారు. చరవాణి ద్వారా గ్రామంలో పరిస్థితిని ఎప్పటికప్పుడు ఆరాతీస్తూ గ్రామస్థులకు పురావాస కేంద్రాలకు తరలించే ఏర్పాట్లు చేపట్టారు. గాయాలైన వారికి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిచికిత్స అందించాలని ఆదేశించారు. గిరిజన ఆదివాసి గ్రామాలలో ఇటువంటి ఘటనలు జరగడం బాధాకరమన్నారు. ఎవరు అధైర్యపడవద్దని రహదారుల తాత్కాలికంగా రాకపోకలకు ఇబ్బందులను తొలగిస్తున్నామన్నారు. చిత్రాపల్లి గ్రామంలో 30కుటుంబాలు 120మంది జనాభా ఉన్నారని రెవెనూ ్య అధికారులు పిఓ దృష్టికి తీసుకుని వచ్చారు. చత్రాపల్లి గ్రామస్తులను సప్పర్ల ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలకు తరలించి పునరావాసం ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అందరకి భోజన వసతి సదుపాయాలు కల్పించాలన్నారు. ప్రభుత్వ భవనాలను రెవెన్యూ అధికారులు ఆధీనంలోకి తీసుకుని బాదితులకు ప్రత్యామ్నయ ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. రెవెనూ ్య అధికారులు ఆధీనంలోకి తీసుకుని బాధితులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. వైద్యసేవలు అవసరమైన వారిఇ ప్రాధమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి వైద్యం అందించాలని సూచించారు. జాతీయ రహదారి అధికారుల సహాయం తీసుకుని యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.లంకపాకలు గ్రామం వద్ద కల్వర్టు దగ్గర బారి కేడింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా నేషనల్ హైవే అధికారుతో మాట్లాడి రహదారుల మరమ్మత్తులకు సహాకారం అందించాలన్నారు రింతాడ గ్రామం



వద్ద వర్షాలకు దెబ్బతిన్న రహదారిని పరిశీలించారు. కొండ చరియలు విరిగిపడి మృతిచెందిన కొర్ర కుమారి కుటుంబానికి జాతీయ విపత్తుల సంస్థ నిభంధనల ప్రకారం ఐదు లక్షల ఎక్స్ గ్రేషియా అల్లూరి జిల్లా కలెక ్టర్ దినేష్‌కుమార్ ప్రకటించారు. గాయపడిన వారికి సప్పర్ల ఆరోగ్య కేంద్రంలో చికిత్స అందిస్తున్నామని పరిస్థితి నాలకడగా ఉందని కలెక్ట ర్ తెలిపారు. ఈకార్యక్రమంలో రహదారులు భవనాల శాఖ బాల సుందరబాబు, గిరిజన సంక్షేమ శాఖ డి ఇ చాణక్యరావు, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, డిప్యూటీ తహసిల్దార్ కుమారస్వామి ఎంపీపీ బోయిన కుమారి, వైసీపీ మండల అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, ఎస్టీ అప్పలసూరి ఈవోపీ ఆర్డీ పాపారావు జనసేన తెదెపా నాయకులు ఇతరప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ నిందితుడు భుజంగరావుపై మరోకేసు నమోదు

**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడుగా ఉన్న మాజీ అదనపు ఎస్‌పి భుజంగరావుపై సైబరాబాద్ పరిధిలో మరోకేసు నమోదయింది. గతంలో ఆయన కూకట్ పల్లి ఎసిపిగా ఉన్న సమయంలో భూవివాదంలో ఓ వ్యక్తిని బెదరించినట్లు ఆరోపణలు రాగా ఇప్పుడు అదే వ్యక్తి సైబరాబాద్ పోలీసు కమిషనర్ అవి నాష్ మొహంతిని కలిసి ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగం భుజంగరావుపై కేసు నమోదుచేసి విచారణ చేబట్టింది. భుజంగరావును గత మార్చి నెలలో హైదరాబాద్ పశ్చిమ మండల పోలీసులు అరెస్టు చేయడం తెలిసిందే. అప్పటి నుంచి ఆయన చంచల్‌గూడ జైల్లో రిమాండు ఖైదీగా ఉండగా ఇటీవలే ఆయనకు నాంపల్లి కోర్టు అనారోగ్య కార ణాలతో మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. గుండెసంబంధ వ్యాధి కార ణంగా ఆయన హైదరాబాద్‌లో ఉంటూ వైద్యం చేయించుకుంటున్నారు.

# శివార్లలో వేగంగా గ్రీన్ ఫార్మాసిటీ

**కాలుష్యరహితంగా ఉండేలా అన్ని చర్యలు తీసుకోవాలి**

**భూములు కోల్పోయిన వారికి ఫార్మాసిటీలో భాగస్వామ్యం**

**పరిశోధన,శిక్షణ,నైపుణ్యాల కోసం ప్రత్యేక విశ్వవిద్యాలయం**

**ఫార్మాసిటీ అభివృద్ధిపై సమీక్షించిన సిఎం రేవంత్‌రెడ్డి**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 9:** హైదరాబాద్ శివార్లలో (ముచ్చెర్లలో)గ్రీన్ ఫార్మాసిటీ అభివృద్దిని వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం సచివాలయంలో ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు గ్రీన్ ఫార్మా సిటీ ప్రణాళికలపై సుదీర్ఘంగా చర్చించారు. పర్యావరణ హితంగా కాలుష్య రహితంగా ఉండేలా గ్రీన్ ఫార్మాసిటీ అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గ్రీన్ ఫార్మా సిటీ అభివృద్ధికి అవసరమైతే నూతన సాంకేతికతను ఉపయోగించుకోవాలని సిఎం సూచించారు. గ్రీన్ ఫార్మాసిటీలో భూములు కోల్పోయిన వారికి గ్రీన్ ఫార్మాసిటీ అభివృద్దిలో భాగస్వామ్యం కల్పించాలని ముఖ్యమంత్రి చెప్పారు. అందుకు అవస రమైన ప్రణాళికలు రూపొం దించాలని అధికా రులను ఆదేశించారు. పరిసర ప్రాంతాల ప్రజలకు ఇబ్బంది లేకుండా పరిశ్రమల అభివృద్ధి జరగాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. అక్కడ అభివృద్ధికి అవసరమైన రోడ్లు, తాగునీరు, విద్యుత్, డ్రైనేజీలు,తదితర మౌలిక సదుపాయాల నిర్మాణాలను వీలైనంత తొందరగా చేపట్టాలని సిఎం ఆదేశించారు. భవిష్యత్తుకు అవసరాలను అంచనా వేసుకొని,వాటికి అనుగుణంగా మౌలిక సదుపాయాలు ఉండాలని సిఎం అధికారులను అప్రమత్తం చేశారు. పక్కాగా ప్రణాళికలు సిద్ధం చేసుకొని పనులు చేయాలని సూచించారు. గ్రీన్ ఫార్మాసిటీలో పెట్టుబడులకు ఇప్పటికే పేరొందిన ఫార్మా కంపెనీలు ముందుకు వస్తున్నాయని, త్వరలోనే ఆ కంపెనీలతో సంప్రదింపులు జరుపుతామని సిఎం తెలిపారు. ఔషదాల తయారీ కంపెనీలు,బయోటెక్ అండ్ లైఫ్ సైన్సెస్ కంపెనీలకు కొత్తగా నెలాకొల్పే అత్యాధునిక గ్రీన్ ఫార్మా సిటీ సింగిల్ స్టాప్‌గా ఉండాలని ముఖ్య మంత్రి అభిప్రాయపడ్డారు. యాంటీ బయాటిక్స్, ఫెర్మంటేషన్ ఉత్పత్తులు, సింథటిక్ డ్రగ్స్, రసాయి నాలు, విటమిన్లు, వ్యాక్సిన్లు, డ్రగ్ ఫార్ము లేషన్, న్యూట్రా స్యూ టికల్స్, హెర్బల్ ఔషధ ఉత్పత్తులు,ప్రత్యేక రసాయనాలు, కాస్మోటిక్స్ తదితర సంబంధిత ఉత్పత్తులన్నింటికీ ఫార్మా సిటీలో ప్రాధాన్యముంటుందని చెప్పారు.



సోమవారం సాయంత్రం సచివాలయంలో గ్రీన్ ఫార్మా సిటీ ప్రణాళికలపై మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి అధికారులతో మాట్లాడుతున్న సిఎం రేవంత్

# అధికారుల్లో 'హైడ్రా' వణుకు

## మందుస్తు బెయిల్ పిటిషన్‌కు అప్పీలు

## ప్రభుత్వ అధికారులకు బెయిల్ ఇవ్వొద్దని కోరిన పోలీసులు

**హైదరాబాద్, సెప్టెంబరు 9, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారిన హైడ్రా అక్రమ నిర్మాణాలపై దృష్టి పెడుతూనే అనుమతులు ఇచ్చిన అధికారులపై కొరడా ఝులిపిస్తుంది. ఈ నేపథ్యంలో పలువురు ప్రభుత్వ అధికారులపై సైబరా బాద్ ఆర్థిక నేరాల విభాగానికి హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఫిర్యాదు చేశారు. దీంతో సైబరాబాద్ ఆర్థిక విభాగం పోలీసులు కేసులు నమోదు చేసి చందానగర్, బాచుపల్లిలోని గవర్నమెంట్ ఉద్యోగులపై చర్యలు తీసుకున్నారు. దీంతో మరోవైపు కేసుల నమోదుతో పలువురు అధికారులు ముందస్తు బెయిల్‌కు దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో బాచుపల్లి తహసీల్దార్ పూల్‌సింగ్, లాండ్ అండ్ రికార్డ్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసులు, హెచ్ఎండీఏ అసిస్టెంట్ ప్లానింగ్ ఆఫీసర్ సుధీర్‌కుమార్ ముందస్తు బెయిల్‌కు పిటిషన్ దాఖలు చేసుకున్నారు. ఈక్రమంలో ప్రభుత్వ అధికారులకు బెయిల్ ఇవ్వొంద్దంటూ కోర్టును సైబరాబాద్ ఆర్థికవిభాగం పోలీసులు కోరారు.

10-9Pg5.qxd:10-9Pg5.qxd 1/1/02 6:27 AM Page 1



# వైద్యుల నిరసనలతో 23 మంది రోగులు మృతి

## సుప్రీంకు నివేదిక ఇచ్చిన బెంగాల్ ప్రభుత్వం



**కోల్‌కత్తా, సెప్టెంబరు 9:** ట్రైనీడాక్టర్‌పై హత్యాచారం కేసుకుసంబంధించి సుప్రీం సోమవారం విచారణచేపట్టింది. సిబిఐ దర్యాప్తు నివేదికను అందచేసేందుకు మరో వారం రోజులు గడువు పొడిగించింది. అంటే 17వ తేదీలోపు నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. రాష్ట్రవైద్యుల నిరసనలతో ఇప్పటివరకూ 23 మంది ప్రాణాలు కోల్పోయారని బెంగాల్‌ప్రభుత్వం సుప్రీంకోర్టుకు నివేదించింది. సిబిఐ తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా మాట్లాడుతూ ఫోరెన్సిక్ నివేదిక కోసం నమూనాలను ఢిల్లీ ఎయిమ్స్‌కు పంపాలనుకుంటున్నట్లు చెప్పారు. మావద్ద ఫోరెన్సిక్ నివేదిక ఉందని, ఆ మృతదేహాన్ని ఉదయం 9.30 గంటలకు గుర్తించారని, ఆమెను అర్ధనగ్న స్థితిలో గుర్తించారని, అప్పుడు అక్కడ నమూనాలు సేకరించి బెంగాల్‌లోని ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపారని అయితే ఇపుడు ఆ నమూనాలను ఎయిమ్స్‌కు పంపించాలని సిబిఐ నిర్ణయం తీసుకుందని తెలిపారు. దీనిపై కోర్టు స్పందిస్తూ మంగళవారానికి కేసు వాయిదా వేస్తున్నామని, కొత్తగా నివేదిక ఇవ్వాలని సిబిఐని ఆదేశిస్తున్నట్లు సుప్రీం న్యాయమూర్తులు వెల్లడించారు. దర్యాప్తులో ఎలా కొనసాగాలో మేం సిబిఐకి చెప్పదలుచుకోలేదని అన్నారు. బెంగాల్ తరపున వాదించిన సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్ మాట్లాడుతూ ఘటన వెలుగుచూసిన రోజున మధ్యాహ్నం 1.47గంటలకు డెత్ సర్టిఫికేట్ ఇచ్చారని తెలిపారు. తర్వాత 2.55 గంటలకు అసహజమరణంగా కేసు నమోదయిందని చెప్పగా ఆ అసహజ మరణం నివేదికపై స్పష్టత రావాలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ అన్నారు. ఆరోజు రికార్డయిన సిసిటివి ఫుటేజిని సిబిఐకి ఇచ్చారా అని రాష్ట్రాన్ని ప్రశ్నించారు. గత విచారణలో వైద్యుల నిరసనలపై సుప్రీం కీలక వ్యాఖ్యలుచేసింది. ఎలాంటి చర్యలు తీసుకోవద్దని బెంగాల్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఆందోళన చేస్తున్న వైద్యులు వెంటనే విధుల్లో చేరాలని కోరింది. విధుల్లో చేరిన తర్వాత వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని అధికారులకు సూచించింది. ఈ అంశాన్ని మరోసారి ప్రస్తావించిన ధర్మాసనం వైద్యుల భద్రత కోసం ఎలాంటి చర్యలు తీసుకున్నారని బెంగాల్ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది.

సుప్రీం ఆదేశాలతో ఆర్జీకర్ ఆసుపత్రివద్ద రక్షణ కల్పిస్తున్న సిఐఎస్ఎఫ్‌కు బెంగాల్ ప్రభుత్వం సహకరించడంలేదని కేంద్రం సుప్రీంకోర్టుకు వివరించింది. కనీస సదుపాయాలులేక మహిళా సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారని తెలిపింది. బెంగాల్‌ప్రభుత్వం, సిఐఎస్ఎఫ్ వెంటనే ఆ సమస్యను పరిష్కరించుకోవాలని ఈరోజు రాత్రిలోగా వారికి అన్ని సదుపాయాలు కల్పించాలని ఆదేశించింది. అన్ని సోషల్ మీడియాల్లోను మృతురాలికి సంబంధించిన దృశ్యాలను తక్షణమే తొలగించాలని కోర్టు ఆదేశించింది. అలాగే నిరసన చేస్తున్న వైద్యులు వెంటనే విధుల్లో చేరాలని చీఫ్‌జస్టిస్ ఆదేశించారు. మంగళవారం సాయంత్రంలోపు వైద్యులు విధుల్లో చేరితే వారిపై ఎలాంటిచర్యలు తీసుకోవద్దని కోర్టు స్పష్టం చేసింది. విధుల్లోకి రాకపోతే వారిపై చర్యలు తీసుకునే అధికారం ప్రభుత్వానికి ఉంటుందని వెల్లడించింది.



## తెలుగు కేవలం భాషకాదు.. ఒక సంస్కృతి, సంప్రదాయం భారత జాతీయగీతం అన్ని రాష్ట్రాలను ప్రతిబింబిస్తుంది: రాహుల్

**డల్లాస్, సెప్టెంబరు 9:** భారత దేశంభిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలుస్తున్నదని, భాషలు సంప్రదాయాలు పేరుతో ఎవరినీ వేరుచేసి చూడొద్దని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. తెలుగుభాషగురించి ఆయన ప్రత్యేకించి ప్రస్తావించారు. భారత జాతీయ గీతం అన్ని రాష్ట్రాలను ప్రతిబింబిస్తుందని, సమానంగా చూపిస్తుందని, అంతేకానీ ఒక రాష్ట్రం బెస్ట్ మరో రాష్ట్ర సెకండ్ బెస్ట్ అని అందులో ఎక్కడా ఉండదన్నారు. ఈ గీతం మన దేశాన్ని రాష్ట్రాల సమాఖ్యగా చెపుతున్నది,. అప్పుడు ఒక రాష్ట్రం కంటే ఇంకోరాష్ట్రం ఎక్కువా కాదు. తక్కువా కాదు. అలాగేభాష సాంప్రదాయాలు కూడా అని తమిళం మాట్లాడేవారు మాకు నచ్చరని, హిందీ మాట్లాడేవారే ఇష్టమనం మనం చెప్పడంసరికాదని రాహుల్ అన్నారు. ఇపుడు తెలుగునే తీసుకోండి.

మనం తెలుగు అని చెపుతున్నపుడు అది కేవలం భాషకాదు. ఒక చరిత్ర, ఒక సంప్రదాయం, సంస్కృతి. హిందీతోపోలిస్తే తెలుగుభాష అంతముఖ్యం కాదని ఒకవేళ ఆ రాష్ట్రప్రజలకు మీరు చెప్పి నట్లయితే వారిని మీరు అవమానించినట్లే. అలా పోలుస్తూ తెలుగు చరిత్ర అక్కడి సంప్ర దాయం, సంస్కృతి పూర్వీకులు ముఖ్యంకాదని మీరు చెప్పినట్లేనని కాంగ్రెస్ ఎంపి అన్నారు. ఈ చిన్న తేడాను కొందరు అర్థం చేసుకోక పోవడం వల్లే భారత్‌లో దీనికోసం పోరాటం జరుగుతోందంటూ బిజెపిపై రాహుల్ విమర్శల దాడి చేసారు.

## ఇజ్రాయెల్, హమాస్ యుద్ధంలో జోక్యం చేసుకోలేం

### వెల్లడించిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** ఇజ్రాయెల్, హమాస్ మధ్య జరుగుతోన్న యుద్ధానికి సంబంధించిన అంశంపై దాఖలైన పిటిషన్‌ను సోమవారం సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఇజ్రాయెల్‌కు భారత్ ఆయుధాలు, మిలిటరీ పరికరాల ఎగుమతిని నిలిపివేయాలని కేంద్రాన్ని ఆదేశించాలని కోరుతూ కోర్టులో వ్యాజ్యం దాఖలైంది. దేశవిదేశాంగ విధానపరమైన నిర్ణయాల్లో తాము జోక్యం చేసుకోలేమని వెల్లడించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ మేరకు వ్యాఖ్యానించింది. ఈ విధంగా ఆదేశిస్తే ఆయుధాల ఎగుమతిలో భాగమైన సంస్థలు ఒప్పందాలు ఉల్లంఘించాయంటూ దావాలను ఎదుర్కొనే ప్రమాదం ఉంటుందని, అందుకే ఆ సంస్థలను నిలువరించలేమని కోర్టు పేర్కొంది. ఇలాంటి విషయాలు విదేశాంగ విధానంపై ప్రభావం చూపుతాయని వ్యాఖ్యానించింది. అశోక్‌కుమార్ శర్మ, మరికొందరు వ్యక్తుల తరఫున సీనియర్ న్యాయవాది ప్రశాంత్‌భూషణ్ ఈ పిల్ వేశారు. ఇజ్రాయెల్‌కు ఆయుధాలు సరఫరా చేసే భారతీయ సంస్థల లైసెన్స్ రద్దు చేసేలా కేంద్రాన్ని ఆదేశించాలని అందులో పేర్కొన్నారు. గత ఏడాది అక్టోబర్ 7న హమాస్ దాడి చేయడంతో ప్రతీకారంగా ఇజ్రాయెల్ మొదలుపెట్టిన పోరు అంతర్జాతీయంగా తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది. గాజాలో రెండు వర్గాల మధ్య జరుగుతోన్న ఈ యుద్ధంలో 40 వేల మందికిపైగా పాలస్తీనావాసులు ప్రాణాలు కోల్పోయారని స్థానిక ఆరోగ్య విభాగం వెల్లడించింది. హమాస్ దాడిని ఖండించిన భారత్ చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని రెండు వర్గాలకు సూచిస్తోంది. అలాగే కాల్పుల విరమణ ఒప్పందం ఆలస్యమవుతుండటం, ఇటీవల ఆరుగురు బందీలు మృతి చెందడంపై తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. చర్చలు ఫలప్రదం కావడానికి తగిన ప్రయత్నాలను నెతన్యాహు చేయడం లేదన్న కోణంలో అధ్యక్షుడు జో బైడెన్ ఇటీవల వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే.

## వైద్యురాలి తల్లిదండ్రులకు లంచం ఇవ్వలేదు..

### ఆరోపణలు తోసిపుచ్చిన బెంగాల్ సిఎం మమతా బెనర్జీ



**కోల్‌కతా, సెప్టెంబరు 9:** కోల్‌కతాలో జూనియర్ వైద్యురాలి హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఈ కేసు దర్యాప్తులో పోలీసులకు అక్రమాలకు పాల్పడ్డారంటూ బాధితురాలి తల్లిదండ్రులు చేసిన ఆరోపణలపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందించారు. వారు చేసిన ఆరోపణలను దీదీ కొట్టిపారేశారు. తమ ప్రభుత్వంపై అపనిందలు వేసే ప్రయత్నమంటూ మండిపడ్డారు. బెంగాల్ ప్రభుత్వాన్ని అపనిందల పాలుచేసే ప్రయత్నం జరుగుతోంది. బాధితురాలి తల్లిదండ్రులకు మేము ఎప్పుడూ డబ్బు ఇవ్వలేదు. ఒక నిండు జీవితాన్ని డబ్బు ఎప్పటికీ భర్తీ చేయలేదు. కానీ వారి కుమార్తె జ్ఞాపకార్థం ఏదైనా మంచి పనిచేయాలని భావిస్తే వారికి మా ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చా. ఆ విషయంలో వారు నన్ను ఎప్పుడైనా సంప్రదించవచ్చు. ఎప్పుడే ఏం మాట్లాడాలో నాకు తెలుసు అని దీదీ పేర్కొన్నారు. ఇదంతా కేంద్రంలోని బిజెపి చేస్తున్న కుట్ర. ఇందులో వామపక్షాలు కూడా ఉన్నాయి. మా ప్రభుత్వంపై కుట్ర చేస్తున్నాయి. పొరుగు దేశంలోని పరిస్థితులను కూడా తమకు అనుకూలంగా మార్చుకుంటున్నాయి. భారత్, బంగ్లాదేశ్ రెండూ వేర్వేరు దేశాలు అనే విషయాన్ని కూడా మరిచి పోయారు అని మమతా బెనర్జీ ఆరోపించారు. నిరసనలు కొనసాగిస్తున్న వైద్యులు వెంటనే విధుల్లో చేరాలని సిఎం కోరారు. కాగా కేసులో దర్యాప్తులో పోలీసులు అక్రమాలకు పాల్పడ్డారంటూ బాధితురాలి తల్లిదండ్రులు సంచలన ఆరోపణలుచేసిన సంగతి తెలిసిందే. కేసును తప్పుదోవ పట్టించేందుకు పోలీసులు ప్రయత్నించారని హడావుడిగా తమ కుమార్తె దహన సంస్కారాలు పూర్తి చేయించారని తెలిపారు. తమకు లంచం కూడా ఇవ్వచూపారని ఆరోపించారు. ప్రజలకు వాస్తవాలు తెలియనీయకుండా కేసును అణగదొక్కేందుకు పోలీసులు మొదటి నుంచి ప్రయత్నిస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు. దీనిపై తాజాగా స్పందించిన దీదీ ఈ వ్యాఖ్యలు చేశారు.

## సిబిఐకి సవాల్‌గా మారిన బెంగాల్ హత్యాచార కేసు



**కోల్‌కతా, సెప్టెంబరు 9:** పశ్చిమబెంగాల్‌లో వెలుగు చూసిన ఘోర హత్యాచార ఘటన జరిగి సరిగ్గా నెల రోజులవుతోంది. తొలుత బెంగాల్ పోలీసులు ఈ కేసును దర్యాప్తు చేయగా ఇప్పుడది సిబిఐ పరిధిలో ఉంది. కానీ ఇంతవరకు ఈ విచారణ ఒక కొలిక్కి రాలేదు. దర్యాప్తు సంస్థకు ఈ కేసు సవాల్‌గా మారిందని తెలుస్తోంది. దీనిపై సిబిఐ అధికారి ఒకరు మీడియాతో మాట్లాడారు. నేరం జరిగిన ప్రాంతంలో తగిన ఆధారాలు లభించకపోవడంతో, ఆ ప్రభావం దర్యాప్తుపై పడుతోందన్నారు. ఆ డాక్టర్ మృతదేహం దొరికిన మరుసటి రోజు సెమినార్ హాల్ సమీపంలో ఉన్న రెస్ట్‌రూం, టాయిలెట్‌ను కూల్చివేయాలని ఆర్జీకర్ వైద్య కళాశాల మాజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్ ఆదేశించినట్లు సిబిఐ గుర్తించింది. అప్పుడే కీలక ఆధారాలు మిస్ అయినట్లు తాము అనుమానిస్తున్నట్లు చెప్పారు. అలాగే మృతదేహాన్ని గుర్తించిన వెంటనే సెమినార్ హాల్ వద్ద భారీగా జనం గుమిగూడినట్లుగా ఉన్న ఒక వీడియో వైరల్ అయింది. ఈ ఘటనకు నిరసగా ఆగస్టు 14న అర్ధరాత్రి చేపట్టిన ఆందోళన ఆసుపత్రిలో విధ్వంసానికి దారితీసింది. ఈ రెండు సందర్భాల్లో ఆధారాలు ధ్వంసమయ్యాయా? అనే అనుమానాలు తలెత్తాయి. కానీ కోల్‌కతా పోలీసులు అలాంటిదేవీ లేదని వెల్లడించిన సంగతి తెలిసిందే. ఇదిలా ఉండగా ఈ ఘటనపై బాధితురాలి తల్లిదండ్రులు హైకోర్టులో వేసిన పిటిషన్‌లో గ్యాంగ్ రేప్ జరిగి ఉండవచ్చని అనుమానాలు లేవనెత్తారు. ఆధారాలు మొత్తం తారుమారయ్యాయని ఆరోపించారు. ఈ పరిణామాలన్నింటిని ఉద్దేశించి సిబిఐ అధికారి మాట్లాడుతూ ఈ కేసులో తగిన ఆధారాలు లేవు. అందుకే మా అధికారులు తొందరగా ఓ కొలిక్కి రాలేకపోతున్నారు. డిఎన్ఎ ఫలితం, ఘటనా స్థలంలో లభించిన ఆధారాలు, పలువురిని ప్రశ్నించిన మీదట లభించిన వివరాల ప్రకారం ఆ డాక్టర్‌పై జరిగిన దాడిలో ఒకరికి మించి వ్యక్తుల ప్రమేయం లేదని వెల్లడయింది. ఘటనా స్థలంలో సేకరించిన నమూనాలు, రాయ్ నమూనాలతో మ్యాచ్ అయ్యాయి అని అన్నారు. ఇదిలా ఉండగా అసలైన నేరస్తుల కాపాడేందుకు సంజయ్‌ను ఇరికించారని అతడి తరఫు న్యాయవాది వాదిస్తున్న సంగతి తెలిసిందే. మరోవైపు కేసు విచారణలో భాగంగా ఆసుపత్రిలో చోటుచేసుకున్న ఆర్థిక అవకతవకలు వెలుగులోకి వచ్చాయి. దాంతో మాజీ ప్రిన్సిపల్ ఘోష్‌తో సహా మరో ముగ్గురిని సిబిఐ అరెస్టు చేసింది. ఇది కూడా ఈ అక్రమాలను విచారిస్తోంది. అర్జీకర్ ఆసుపత్రిలోని సెమినార్ రూమ్‌లో ఆగస్టు 9న పిజి విద్యార్థి విగత జీవిగా కనిపించి ఉండటాన్ని గుర్తించారు. తొలుత ఆత్మహత్య చేసుకుందని అధికారులు చెప్పినప్పటికీ హత్యాచారమని దర్యాప్తులో గుర్తించారు.

## వంతెనతోపాటు కొట్టుకుపోయిన ట్రక్కులు, కార్లు

### ఉత్తర వియత్నాంలో పెను వరద బీభత్సం



**హనోయ్, సెప్టెంబరు 9:** అత్యంత శక్తివంతమైన టైఫూన్ యాగి ప్రభావంతో వియత్నాం వణికిపోయింది. వరదలు, కొండచరియలు విరిగిపడిన ఘటనల్లో మరణించిన వారి సంఖ్య 59 కి చేరింది. ఉత్తర వియత్నాంలో అనేక నదులు ప్రమాదకరస్థాయిలో ప్రవహిస్తున్నాయి. వరదల కారణంగా ఓ ఉక్కు వంతెన కూలిపోయిన ఘటనలో అనేక కార్లు, ట్రక్కులు కొట్టుకుపోయాయి. మరో ఘటనలో 20 మంది ప్రయాణికులతో కూడిన బస్సు కూడా వరద ప్రవాహంలో కొట్టుకుపోయింది. ఉత్తర వియత్నాంలోని ఫుతో ప్రావిన్స్‌లో రెడ్ నదిపై నిర్మించిన ఉక్కు వంతెన కూలిపోయింది. ఈ ఘటనలో 10 కార్లు, ట్రక్కులు, రెండు బైక్‌లు నీళ్లలో పడిపోయినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. ముగ్గుర్ని బయటకు తీసుకురాగా.. మరో 13 మంది గల్లంతయ్యారు. మరో ప్రావిన్సు కావో బాంగ్‌లో వరదలకు కొండచరియలు విరిగిపడ్డాయి. ఆ జల ప్రవాహంలో 20 మంది ప్రయాణికులతో కూడిన ఓ బస్సు కొట్టుకుపోయింది. సహాయక బృందాలు రంగంలోకి దిగినప్పటికీ ఘటన ప్రదేశానికి చేరుకోలేక ఆగిపోయాయి. యాగి టైఫూన్ శనివారం వియత్నాం తీరం దాటగా ఆ సమయంలో అక్కడి ఉత్తర తీరప్రాంతాలు వణికి పోయాయి. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో 30 లక్షల మందికిపైగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. లక్షల హెక్టార్లలో పంట నష్టం వాటిల్లినట్లు అంచనా. ఈ ప్రాంతాన్ని తాకిన అత్యంత శక్తివంతమైన టైఫూన్‌లలో 'యాగి'ని ఒకటిగా పేర్కొంటున్నారు.



## న్యూఢిల్లీలో బాణాసంచాపై నిషేధం

### కాలుష్యం కట్టడికి చర్యలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** రాబోయే శీతాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఢిల్లీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దేశ రాజధాని నగరంలో కాలుష్య నియంత్రణే లక్ష్యంగా బాణసంచా తయారీ, విక్రయాలపై నిషేధం విధిస్తున్నట్లు ప్రకటించింది. ఈ నిషేధం వచ్చే యేడాది జనవరి 1 వరకు అమలులో ఉంటుందని ఢిల్లీ పర్యావరణ శాఖమంత్రి గోపాల్‌రాయ్ వెల్లడించారు. బాణసంచా ఆన్‌లైన్‌లో విక్రయం, డెలివరీలకు సైతం ఈ నిషేధం వర్తిస్తుందని తెలిపారు. ఈ నిషేధాన్ని కఠినంగా అమలు చేసేందుకు ఢిల్లీ పోలీసు, ఢిల్లీ కాలుష్య నియంత్రణ కమిటీ, రెవెన్యూ శాఖల సమన్వయంతో కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఢిల్లీలో వాయు కాలుష్యాన్ని నియంత్రించడమే లక్ష్యంగా నిర్దేశించుకున్న 21 ఫోకస్ పాయింట్ల ఆధారంగా శీతాకాల కార్యాచరణ ప్రణాళికలో భాగంగానే తాజా నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.

## భారత్‌తో పారదర్శక సత్సంబంధాలు అభిలషిస్తున్నాం

### బంగ్లా సారథి మహమ్మద్ యూనస్



**ఢాకా, సెప్టెంబరు 9:** భారత్‌తో సత్సంబంధాలను కోరుకుంటోందని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ ప్రధాన సలహాదారు మహమ్మద్ యూనస్ పేర్కొన్నారు. ఈ సంబంధాలు సమాన హోదాతో పారదర్శకంగా ఉండాల న్నారు. ఈ విషయాన్ని అక్కడి ప్రభుత్వ న్యూస్ ఏజెన్సీ బిఎస్ఎస్ వెల్లడించింది. ఇటీవల ఉద్యమాల్లో పాల్గొన్న విద్యార్థులు, ఇతర వర్గాలతో మహమ్మద్ యూనస్ భేటీ అయ్యారు. దీనిపై అడిగిన ప్రశ్నకు ఆయన సహాయకుడు మహఫుజ్ ఆలం స్పందిస్తూ.. 'మేం భారత్‌తో మంచి సంబంధాలు నెరపాలని భావిస్తున్నాం. ఇవి కచ్చితంగా సమానత్వం, పారదర్శకంగా ఉండాల్సిన అవసరం ఉందని యూనస్ చెప్పారు' అని వెల్లడించారు. పొరుగు దేశాలతో సంబంధాల విషయంలో బంగ్లాదేశ్ పరస్పర గౌరవం ఇస్తుందని పేర్కొన్నారు. సార్క్ (సౌత్ ఏషియన్ అసోసియేషన్ రీజనల్ కోపరేషన్)ను పునరుద్ధరించాలని యూనస్ నొక్కి చెప్పినట్లు ఆలం తెలిపారు. భారత్‌తో కూర్చొని బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా రాజకీయ వ్యాఖ్యలు చేస్తున్నారని మహమ్మద్ యూనస్ ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఆమెను అప్పగించాలని బంగ్లాదేశ్ ప్రభుత్వం కోరే వరకు ఆమె భారత్‌లో మౌనంగా ఉండాలన్నారు. లేకపోతే ఆమె వ్యాఖ్యలు ఇరుదేశాల సంబంధా లపై ప్రతికూల ప్రభావం చూపుతుందని హెచ్చరించారు.

**రాజ్‌నాథ్ ప్రకటనపై ఆశ్చర్యం:** మరోవైపు మన కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ మాట్లాడుతూ బంగ్లాదేశ్‌పై చేసిన వ్యాఖ్యలపై ఆ దేశ విదేశాంగ శాఖ సలహాదారు ఎండి తౌహిద్ హుస్సేనీ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. 'ఆ వ్యాఖ్యలను చూసి నేను ఆందోళన చెందడం కంటే.. ఆశ్చర్యపోయాను. ఆయన అటువంటి వ్యాఖ్యలు ఎందుకు చేశారో నాకు తెలియదు. వాటి వెనక నాకు బలమైన కారణమేదీ కనిపించలేదు' అని అన్నారు. ఇటీవల లఖ్‌నవూలో జరిగిన కమాండర్ కాన్ఫరెన్స్‌లో రాజ్‌నాథ్‌సింగ్ మాట్లాడుతూ.. గాజా, ఉక్రెయిన్‌లో పరిస్థితితోపాటు భవిష్యత్తులో వచ్చే సవాళ్లను ఎదుర్కోవడానికి వీలుగా సైనికాధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. అనుకోని ఘటనలు చోటుచేసుకొంటే వెంటనే ఎదుర్కొనేలా ఉండాలని పేర్కొన్నారు.

## మంకీపాక్స్ అనుమానితులకు పరీక్షలు..


### రాష్ట్రాలు అప్రమత్తంగా ఉండాలని కేంద్రం సూచన



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** దేశంలో తొలిసారి మంకీపాక్స్ అనుమానితుడిని గుర్తించడంతో కేంద్రం అప్రమత్తమై రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కీలక అడ్వైజరీ జారి చేసింది. ఇప్పటికే ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ వ్యాధిని పబ్లిక్ హెల్త్ ఎమర్జెన్సీగా ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా జారీచేసిన హెల్త్ అడ్వైజరీ ప్రకారం భారత్‌లో ఇప్పటి వరకు ఒక్క మంకీపాక్స్ కేసు కూడా నిర్ధారణ కాలేదు. కానీ దీని విషయంలో రాష్ట్రాలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఈ క్రమంలో ఆరోగ్య మంత్రిత్వ శాఖ సూచించిన వ్యూహాలను అమలు చేయాలని పేర్కొంది. దేశంలో మంకీపాక్స్ క్లస్టర్లను గుర్తించడానికి నేషనల్ ఇంటిగ్రేటెడ్ సర్వైలెన్స్ ప్రోగ్రామ్ పని చేస్తోందని పేర్కొన్నారు. ఎయిర్‌పోర్టుల్లో మంకీపాక్స్ స్క్రీనింగ్ మరింత వేగవంతం చేసినట్లు వెల్లడించింది. అనుమానిత కేసులను పరీక్షించేందుకు వీలుగా ఐసిఎంఆర్ ఆధీనంలోని పరిశోధనాశాలల నెట్‌వర్క్‌ను బలోపేతం చేస్తున్నట్లు హెల్త్ మినిస్ట్రీ పేర్కొంది. రాష్ట్రాలు చర్మ, ఎస్‌టిడి వ్యాధులకు చికిత్స చేసే క్లినిక్స్‌పై దృష్టి పెట్టాలని సూచించింది. వ్యాధి లక్షణాలు కనిపించిన పేషెంట్ల విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలి. ఈ వ్యాధి, దాని వ్యాప్తిపై అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలిన తెలిపింది. ప్రజల్లో అనవసర భయాలు పోగొట్టేందుకు కృషి చేయాలని కేంద్ర ఆరోగ్యశాఖ తన అడ్వైజరీలో పేర్కొంది. ఈ వ్యాధిని 1958లో తొలిసారి గుర్తించారు. 1970లో మొదటిసారిగా ఓ మనిషికి ఇది సోకింది. ముఖ్యంగా ఉష్ణమండల ఆఫ్రికా దేశాల్లోని మారుమూల గ్రామాల్లో మాత్రమే ఎక్కువగా కనిపించేది. అయితే ప్రపంచ వ్యాప్తంగా శాస్త్రవేత్తలు, ఆరోగ్య విభాగాలు దీనిని నిర్లక్ష్యం చేశాయి. తొలిసారి 2022లో భారీ స్థాయిలో మంకీపాక్స్ వ్యాపించింది. దీంతో ఉలిక్కిపడిన ప్రపంచదేశాలు దీనిపై పరిశోధనలకు నిధులను పెంచాయి. మంకీపాక్స్‌లో రెండు వేరియంట్లు ఉన్నాయి. క్లాడ్ 1, క్లాడ్ 2గా వర్గీకరించారు. ప్రసుతం ప్రపంచవ్యాప్తంగా క్లాడ్ 1 ఐబి వేరియంట్ వేగంగా వ్యాపించడమే ఆందోళనకు కారణం. లైంగిక సంబంధాల కారణంగా ఈ వేరియంట్ వేగంగా వ్యాపిస్తుంది.

## భారత్‌లో తొలి ఎంపాక్స్ కేసు నిర్ధారణ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9:** భారత్‌లో మంకీపాక్స్ కేసు నిర్ధారణ అయింది. విదేశాలనుంచి వచ్చిన ఒక యువకుడి నమూనాలను పరీక్షించగా అది పశ్చి ఆఫ్రికాలో వ్యాప్తిలో ఉన్న క్లేడ్-2రకంగా తేలింది. అత్యయక స్థితికి కారణమైన క్లేడ్‌వన్ కాదని, ప్రస్తుతానికి ఆందోళన చెందాల్సిన పనిలేదని కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. బాధితుడి ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగానే ఉందని ఆ యువకుడిని ఐసొలేషన్‌లో ఉంచినట్లు తెలిపారు. సేకరించిన నమూ నాలను ప్రయోగశాలలకు పంపిస్తే మంకీపాక్స్ అని నిర్ధారణ అయింది. గతంలో భారత్‌లో వెలుగుచూసిన 30కేసుల తరహాలోనే ఈకేసు ఉందని కేంద్రం ప్రకటించింది. డబ్ల్యుహెచ్ఓ ఇటీవల ప్రకటించిన క్లేడ్‌వన్ ఆందోళనకర వైరస్ కాదని నిర్ధారించింది.



## రామమందిర ట్రస్టు అధ్యక్షుడు గోపాల్‌దాస్ ఆరోగ్యం విషమం

**లక్నో, సెప్టెంబరు 9:** శ్రీరామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్టు ప్రెసిడెంట్ మహంత్ నృత్యగోపాల్‌దాస్ ఆరోగ్యం క్షీణించింది. ప్రస్తుతం ఆయనను లక్నోలోని మేదాంత ఆసుపత్రిలో చేర్పించారు. ఐసియువార్డులో ఆయనచికిత్స పొందుతున్నారు. ఆయన ఆరోగ్యం విషమంగా ఉందని వైదునయలు తెలిపారు. ఓ డాక్టర్ల బృందం ప్రస్తుతం ఆయన ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షిస్తున్నది. మూత్రాశయ, ఉదర సంబంధిత రుగ్మతలతో ఆయన బాధపడుతున్నారు. ఆదివారం సాయంత్రమే ఆయన్ను మేదాంత ఆసుపత్రిలో చేర్చారు. కృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొనేందుకు మథు వెళ్లిన సమయంలో ఆయన అస్వస్థతకు గురయ్యారు. తొలుత గ్వాలియర్‌లో ఆయనకు చికిత్స అందించారు. కోలుకోకపోవడంతో ఆయన్ను లక్నోకు తరలించారు.

## హర్యానా ఎన్నికల్లో కాంగ్రెస్‌తో ఆప్ కటీఫ్..

### అన్ని స్థానాల్లోను అభ్యర్థులు పోటీకి..



**న్యూఢిల్లీ,సెప్టెంబరు 9:** హర్యానా అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీతో పొత్తులు లేనట్లేనని ఆప్ స్పష్టంచేస్తోంది. మొత్తం 90 స్థానాల్లోను తమ పార్టీ అభ్యర్థులను పోటీకి దించుతామని ప్రకటించింది. అంతేకాకుండా మొత్తం 20 మంది అభ్యర్థులతో మొదటి జాబి తాను విడుదలచేసింది. వీరిలో 11 స్థానాల కుగాను ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థుల జాబితాను వెల్లడించిన సంగతి తెలిసిందే. ఆప్ హర్యానా మాజీ బాస్ సుశీల్‌గుప్తా మాట్లాడుతూ రెండో జాబితాను కూడా సత్వరమే విడుదల చేస్తామని ప్రకటించింది. ఇప్పటివరకూ వేచి చూసేధోరణిలో ఉన్న ఆప్ కాంగ్రెస్‌తో ఇక వీలు కాదని తెగతెంపులుచేసుకున్నట్లు స్పష్టం అవుతోంది. రెండుపార్టీలు కలిసి పోటీచేసి బిజెపిని కట్టడిచేయాలని అధికారంలోకి రాకుండా అడ్డుకోవాలని నిర్ణయించిన కొద్ది రోజులకే మళ్లీ బ్రేకులు పడ్డాయి. సీట్లపంపకాలవద్దనే క్లిష్టం అయింది. ఆప్ కనీసం పదిసీట్లు కావాలని కోరితే కాంగ్రెస్ పార్టీ ఏడుస్థానాలు మాత్రమే ఇవ్వగలమని చెపుతూ వచ్చింది. గత పార్లమెంటు ఎన్నికల్లో కురుక్షేత్ర స్థానం ఇస్తే పార్టీ తన అభ్యర్థిని గెలిపించుకోలేకపోయిందని ఆ తర్వాత ఈ స్థానం బిజెపికి చెందిన నవీన్‌జిందాల్ చేతిలో పెట్టిందని కాంగ్రెస్ విమర్శిస్తోంది. మాజీ సీఎం భూపీందర్‌సింగ్ హూడా సొంతప్రాంతం అయిన స్థానాలు కూడా ఆప్ కోరింది. అయితే ఈస్థానాలన్నింటినీ హుడా తన విధేయులకు ఇవ్వాలని భావించారు. పొత్తులు రాష్ట్ర పరిధిలోకాదని జాతీయ స్థాయిలో అని అందువల్లనే వారితో మాట్లాడటం లేదని ఇపుడు యుద్ధం బిజెపి, కాంగ్రెస్ పార్టీల మధ్యనేనని తేల్చేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన దీపక్ బబారియా మాట్లాడుతూ తమ పార్టీ కేవలం స్వల్పసంఖ్యలో మాత్రమే సీట్లు ఇవ్వగలదని, ఆప్ రాఘవ్‌చద్దా ఈ విష యమై మాట్లాడరని చెప్పారు. అయితే చివరకు డీల్ వీలుకాదని తేలిపోయింది. అందువల్లనే ఇపుడు ఆప్ అన్నిస్థానాలకు తన అభ్యర్థులను పోటీకి దించుతోంది. బిజెపిని కట్టడిచేసేందుకు ప్రతిపక్ష పార్టీలన్నీ మరోసారి సమైక్యం కావా లన్న భావనను రాహుల్ గాంధీ వ్యక్తంచేసారు. హిందీ బెల్ట్‌లో కాషాయ పార్టీని కట్టడిచేయా ల్సిందేనని, 2014 నుంచి పట్టుమీదున్న బిజెపిని ఈ సారి గద్దెదించాలన్న లక్ష్యంతో ఉన్నారు. అయితే ఆప్ లోక్‌సభ ఎన్నికల్లో విఫలం కావడంతో కాంగ్రెస్ పార్టీదే పైచేయి అయింది. ఇపుడు అదే అసెంబ్లీ ఎన్నికల పరంగా ప్రభావితంచేస్తోంది. కాంగ్రెస్ పార్టీపరిస్థితి ఇపుడు మరింత బలపడిందని, వినేశ్ ఫోగట్, బజ్‌రంగ్‌పూనియాలు పార్టీలో చేరడంతో మరింతగా మెరుగుపడినట్లు భావిస్తోంది.

వినేశ్‌ఫొగట్ జులానా స్థానంనుంచి పోటీ చేస్తుంటే పూనియా కాంగ్రెస్ పార్టీ రైతు విభాగాన్ని పర్యవేక్షిస్తారని తేలింది.

## ప్రభుత్వం చేతకాని తనం వల్లే తీవ్ర వరద ప్రభావం

**మాజీ మంత్రి గుడివాడ అమర్**



విశాఖపట్నం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

ఇటీవల కురిసిన వర్షాలు, వరదలతో విజయవాడ అతలాకుతలం అయిందని కేవలం ప్రభుత్వం చేతకాని వలనే ఇటువంటి పరిస్థితి ఏర్పడిందని వైసిపి మాజీ మంత్రి గుడివాడ అమర్ విమర్శించారు.సోమవారం బీచ్‌రోడ్డులో గల ఎమ్మెల్సీ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు ముందునుండే తీవ్ర వర్షాలు పడతాయని వరద వచ్చేఅవకాశం ఉందని తెలిపినా ముఖ్యమంత్రి, ఇతర మంత్రులు పట్టించుకోలేదని దుయ్యబట్టారు. విజయవాడలో ఎన్నో కళ్యాణమండపాలు, హాల్స్ ఉన్నాయని ముందునుండే ప్రజలను అక్కడకి తరలిస్తే ఇంతమంది మృతి చెందేవారు కారని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ఘోరానికి ముఖ్యమంత్రి, మంత్రులు బాధ్యత వహించాలని ఆయన సూచించారు. తిరిగి వైసీపీ పై బురద జల్లే కార్యక్రమం చేపడుతున్నారని ఎక్కడ ఏమి జరిగినా వైసీపీ పై అభాండాలు వేయడం సరికాదని అన్నారు. ప్రకాశం బ్యారేజిని బోట్లు ఢీకొట్టడం పై కూడా వైసీపీనే అని చెప్పడం పై ఆగ్రహం వ్యక్తం చేసారు. సీఎంతో పాటు మంత్రులు విన్యాసాలు చూడలేకపోతున్నామని ఒక ముఖ్యమంత్రి అయి ఉండి బుల్ డోజర్‌పై తిరగ డమేమిటని కలెక్టరేట్ లోకూర్చొని అధికారులకు సంకేతాలు ఇస్తే సరిపోదా అని ఆయన అన్నారు. గతంలో తాము అధికారంలో ఉన్నప్పుడు ఎటువంటి విన్యాసాలు చేయకుండా కలెక్టర్ కార్యాలయం నుండి అధికారులకు సూచనలు ఇస్తూ పరిస్థితులను అదుపులోకి తీసుకొని వచ్చామని తెలిపారు. గతంలో వరదలు వచ్చినప్పుడు తాము అందరిని ఆదుకున్నామని కనీసం తాము ఏవిధంగా చేసామో అదేవిధంగా చేయ్యలని ఆయన తెలిపారు.

## తుఫాన్ బాధితులకు అండగా టీడీపీ శ్రేణులు

ఆరిలోవ, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఆరిలోవ ప్రాంతం ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారు. సోమవారం స్థానిక 13వ వార్డు సెక్టర్ 5 జైభీమ్ నగర్ పాత మార్కెట్ రేకుల షేడ్‌లో నివాసముంటున్న 13కు టుంబాలకు సెక్టర్ 5 కమ్యూనిటీ హాల్‌లో పునరావాసం కల్పించారు.వార్డు అధ్యక్షులు పాత్రికొండ ధర్మారావు, తెలుగు యువత అధ్యక్షులు తురకపూడి బాలస్వామితో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చత్రాపల్లి గ్రామంలో విషాదం

7వ పేజీ తరువాయి..

ధ్వంసం కావడం వంతెనలు కొట్టుకుపోవడంతో మరో మార్గం లేక సంపంగిగొంది నుంచి వెనుదిరిగారు. చరవాణి ద్వారా గ్రామంలో పరిస్థితిని ఎప్పటికప్పుడు ఆరాతీస్తూ గ్రామస్తులకు పురావాస కేంద్రాలకు తరలించే ఏర్పాట్లు చేపట్టారు. గాయాలైన వారికి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిచికిత్స అందించాలని ఆదేశించారు. గిరిజన ఆదివాసి గ్రామాలలో ఇటువంటి ఘటనలు జరగడం బాధాకరమన్నారు. ఎవరు అధైర్యపడవద్దని రహదారుల తాత్కాలికంగా రాకపోకలకు ఇబ్బందులను తొలగిస్తున్నామన్నారు. చిత్రాపల్లి గ్రామంలో 30కుటుంబాలు 120మంది జనాభా ఉన్నారని రెవెన్యూ అధికారులు పిఓ దృష్టికి తీసుకుని వచ్చారు. చత్రాపల్లి గ్రామస్తులను సప్పర్ల ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలకు తరలించి పునరావాసం ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అందరికి భోజన వసతి సదుపాయాలు కల్పించాలన్నారు. ప్రభుత్వ భవనాలను రెవెన్యూ అధికారులు ఆధీనంలోకి తీసుకుని బాధితులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. వైద్యసేవలు అవసరమైన వారిఇ ప్రాధమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి వైద్యం అందించాలని సూచించారు. జాతీయ రహదారి అధికారుల సహాయం తీసుకుని యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారుల ను ఆదేశించారు. ప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. లంకపాకలు గ్రామం వద్ద కల్వర్టు దగ్గర బారి కేడింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా నేషనల్ హైవే అధికారుతో మాట్లాడి రహదారుల మరమ్మత్తులకు సహకారం అందించాలన్నారు రింతాడ గ్రామం వద్ద వర్షాలకు దెబ్బతిన్న రహదారిని పరిశీలించారు. కొండ చరియలు విరిగిపడి మృతిచెందిన కొర్ర కుమారి కుటుంబానికి జాతీయ విపత్తుల సంస్థ నిభంధనల ప్రకారం ఐదు లక్షల ఎక్స్ గ్రేషియా అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ ప్రకటించారు. గాయపడిన వారికి సప్పర్ల ఆరోగ్య కేంద్రంలో చికిత్స అందిస్తున్నామని పరిస్థితి నాలకడగా ఉందని కలెక్టర్ తెలిపారు. ఈకార్యక్రమంలో రహదారులు భవనాల శాఖ బాల సుందరబాబు, గిరిజన సంక్షేమ శాఖ డి ఇ చాణక్యరావు, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, డిప్యూటీ తహసిల్దార్ కుమారస్వామి ఎంపీపీ బోయిన కుమారి, వైసీపీ మండల అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, ఎస్సై అప్పలసూరి ఈవోపీ ఆర్డీ పాపారావు జనసేన తెదెపా నాయకులు ఇతరప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీస్కంద గణపతిగా శ్రీసంపత్ వినాయగర్ స్వామి

7వ పేజీ తరువాయి..



దాతలచే ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయ ఆవరణలో నారాయణ సేవ 2100మందికి చేపట్టారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. స్కంద గణపతి అవతారంలో విశేష అలంకరణ స్వామి వారికి నిర్వహించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈవో కె శిరీష, ఫ్యామిలీఫౌండర్ నెం.టి ఆర్ చోలాన్,దేవాలయం సిబ్బంది జి.గోవిందరెడ్డి ఏర్పాట్లును పర్యవేక్షించారు.

## ముంపు ప్రాంతాల్లో గంటా పర్యటన

పద్మనాభం సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పద్మనాభం ఆనందపురం మండలాల్లో దెబ్బ తినన ప్రాంతాల్లో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సోమవారం పర్యటించారు. తాటిపూడి రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేయడంతో మద్ది కాజ్ వే మీదుగా ఉధృత నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. కాజ్ వే మీదుగా ప్రయాణం చేసినప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. సమీపంలోని చెత్తా చెదారాన్ని తొలగించాలని అధికారులను ఆదేశించారు. పొట్నూరు వాగులో నీటి ప్రవాహం పట్ల జాగ్రత్తగా ఉండాలని స్థానికులకు సూచించారు. కొయ్యపేట బుడ్డివలస ఆగ్రహాల్లో వాగులు వర్షం కారణంగా దెబ్బ తిన్న పంటలను నిర్మాణాలను చూశారు.

## పాడుబడిన స్కూల్ భవనాన్ని దగ్గరుండి పడగొట్టించిన ఎమ్మెల్యే

పద్మనాభం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

పాడుబడిన స్థితిలో ఉన్న పద్మనాభం మండలంలోని బుడ్డివలస స్కూల్ భవనాన్ని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ముందు జాగ్రత్తగా దగ్గరుండి కూల్చివేయించారు. ఇక్కడ నడుస్తున్న ఎలిమెంటరీ స్కూల్ భవనం చాలాకాలంగా అవసాన దశలో ఉంది. గత రెండు రోజులుగా కురుస్తున్న కుంభవృష్టి వల లమరింత ప్రమాదకరంగా తయారైంది. వర్ష మరింత ప్రమాదకరంగా తయారైంది. వర్ష ప్రభావిత ప్రాంతాల పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సోమవారం పద్మనాభం, భీమిలి, ఆనందపురం మండలాల్లో పర్యటించారు. కూలిపోయే స్థితిలో ఉన్న పాత స్కూల్ భవనాన్ని చూసి ఆగ్రహం వ్యక్తం చేశారు. పక్కనే ఉన్న తరగతి గదిలో చదువుకుంటున్న విద్యార్థులు దీని వల్ల ప్రమాదం బారిన పడే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. పక్కనే ఉన్న తరగతి గదిలో చదువుకుంటున్న విద్యార్థులు దీని వల్ల ప్రమాదం బారిన పడే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. అప్పటికప్పుడు జేసీబీని రప్పించి దగ్గరుండి పడగొట్టించారు. అనంతరం పాండ్రంగి బ్రిడ్జి మహారాజు పేట ముంపు ప్రాంతాలను కూడా పరిశీలించారు.

## మాకే కాదు...రాష్ట్ర ప్రజలకు ధైర్యం సీఎం చంద్రబాబు

నక్కపల్లి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

తుఫాన్‌తో పెద్ద ఎత్తున నష్టపోయిన విజయవాడ ప్రాంతంలో ప్రజలకే కాకుండా రాష్ట్రం నుంచే ప్రతి ఒక్కరికి మమ్మల్నీ ఆదుకోవడానికి సకాలంలో స్పందించడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉన్నాడనే ధైర్యం విజయవాడ బాధితులను ఆదుకునే పరిస్థితిని బట్టి తెలుస్తుందని ఒక్క అక్కడే కాదు మాకు కూడా ఆయన ధైర్యం అని ఆ ధైర్యంతోనే ముందడుగులు వేస్తామనిరాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. పాయకరావుపేట మండలం తాండవం నదికి వస్తున్న వరద పరిస్థితులను పరిశీలించి నీటిని బయటకు వదిలే పరిస్థితిలో లోతట్టు ప్రాంతపు ప్రజలకు ఏ విధంగా ఆదుకోవాలని వారిని ఏ విధంగా రక్షించుకోవాలి అనేదానిపై పేరుగా ఆమె తాండవ నదిని పరిశీలించారు అనంతరం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి అధికారులతో వరద పరిస్థితిపై జరిగిన నష్టాన్ని భవిష్యత్తులో జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై కాకుండా ప్రజల ఆరోగ్య పరిస్థితిపై కూడా సమీక్షించారు. గ్రామాల్లో వేగవంతంగా శానిటేషన్ పనులు పూర్తి తీసుకోవాలని ఆదేశించారు. మూడు జిల్లాలో జరిగిన నష్టాన్ని పూర్తిస్థాయిలో అంచనా వేసేందుకు మంగళవారం ఆయా జిల్లా కలెక్టర్ల అధ్యక్షతన జిల్లా స్థాయి సమావేశాలు నిర్వహించనున్నట్లు చెప్పారు అనంతరం స్థానికుల విలేకరులతో మాట్లాడుతూ గత పదిరోజులుగా వర్షాలు రావడం రాష్ట్రాన్ని అతలాకుతలం చేశాయని పరిస్థితులు చూస్తేనే చాలా బాధాకరమని అన్నారు. ఇది సీఎం చంద్రబాబు నాయకత్వంలో సమర్థవంతంగా వరద బాధితులకు సమయం సహకారాలు అందించే విషయంలో పది రోజులు పాటు విజయవాడ కలెక్టరేట్లోనే ఉండి యంత్రాంగం అంతటిని అప్రమత్తం చేశారు. దేశంలో ఆయనే మొదట్టిగా ఉన్నారు అని అన్నారు. ఇంతటి పరిస్థితిని ధైర్యంగా ఎదుర్కొన్న వ్యక్తి చంద్రబాబునాయుడు అని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది రాకుండా జరుగుతుందని ఉద్దేశంతో రాత్రింబగళ్ళు కష్టపడ్డారని ఆయన కష్టపడిన తీరని చూసి నాయకుడు అంటే ఆయన అంటూ సంతోషం వ్యక్తం చేశారని అన్నారు. విజయవాడ వరద బాధితులకు సహాయం అందించే విషయంలో ఆవేదనతో ఉన్న వారిని స్థాయి దగ్గర నుంచి రాష్ట్ర స్థాయి అధికారుల వరకు స్వచ్ఛంద సంస్థలు పార్టీ నాయకులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఎంతోమంది దాతలు వరద బాధితులకు సహాయం అందజేస్తుంటే పులివెందుల ప్రాక్టీసు ఉన్నవి వ్యక్తి మాట్లాడడం, జగన్ మోహన్ రెడ్డి బెంగుళూరు వెళ్లిపోవడం చేస్తే మాట్లాడడం ప్రజలు ఇటువంటి నాయకులు లేకపోవడం అదృష్టవంతులు అయ్యామని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న జలాశయాలు పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించడం జరిగింది. ప్రకాశం బ్యారేజ్ బోట్లు విషయంలో కుట్రకోణం ఉందన్నారు. సమగ్ర విచారణ జరుగుతుందని ఇప్పటికి ఇద్దరిని అరెస్ట్ చేసామన్నారు. కొటఉరట్ల మండలం పంచాయితీ బ్రిడ్జి నీ నష్టం వాగు వద్ద కొత గిర్జిన ప్రదేశాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ జిల్లా ఎస్పీ దీపిక పాటిల్, ఆర్డిఓ జయరాం, డిపిఓ శిరీషరాణి, తాసిల్దార్ అంబేద్కర్ ఎండిఓ శ్రీనివాసరావు, ఈవోపీ ఆర్డి సత్యనారాయణ ఏవో దెందుకూరు సీతారామరాజు జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్తు, టిడపి జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశినాయుడు, కురందాసు దాసు నూకరాజు టిడిపి మండలం శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేశ్, యువనాయకులు కొప్పిశెట్టి బుజ్జి, గంటూరు శ్రీనివాసరావు, పెద్దిరెడ్డి చిట్టిబాబు, రమాకుమారి తదితరులు పాల్గొన్నారు.

## కొత్త ఎల్లవరాన్ని ముంచెత్తిన పాలగెడ్డ...

గొలుగొండ, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కొత ఎల్లవరం గ్రామాన్ని పాలగెడ్డ ముంచెత్తింది. వరద ఉద్రిక్తతని తెలుసుకున్న అనకాపల్లి స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తనయుడు నర్సీపట్నం కౌన్సిలర్ చింతకాయల రాజేష్ ఎల్లవరాన్ని సందర్శించారు. పాలగెడ్డ ఉధృతిని పరిశీలించి గ్రామంలో నీట మునిగిన ఇళ్లల్లోకి వెళ్లి వరిని పరామర్శించారు. తుఫాను ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఆరిలోవ ఏజన్సీ ప్రాంతం నుంచి ప్రవహించే పాలగెడ్డ ఉరకలు వేసింది. దీంతో ఎల్లవరం గ్రామం నీటి మునిగి గడ్డ ప్రవాహానికి ఇళ్లల్లోకి నీరు చేరింది. గ్రామన్ని ఆనుకుని ప్రవహిస్తున్న పాలగెడ్డ పొంగితే ప్రతిసారి ఇదే పరిస్థితి నెలకొంటుందని రాజేష్ కు సర్పంచ్ కొల్లు రాంబాబు వివరించారు. ఇప్పటికే గడ్డ ప్రవాహాన్ని అడ్డు లేకుండా సీసీతో ఇరువైపుల గట్టు కూడా ప్రతిపాదన చేశామని తెలిపారు అయినప్పటికి కొండ నీరు ఉధృతంగా ఉందిరం కురుస్తున్న వర్షాలకు గడ్డ ఒక్కసారిగా పొంగి గడ్డకు ఇరువైపులా ఉన్న ఇళ్ళల్లోకి నీరు చేరిందని అన్నారు. వీటన్నిటిపై అధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామని రాజేష్ సర్పంచ్‌తో అన్నారు. రాజేష్ వెంట సర్పంచ్‌తో పాటు టిడిపి పార్టీ వైస్ ప్రెసిడెంట్ కొల్లు గోవిందు, గ్రామ పార్టీ అధ్యక్షుడు శెట్టి శివకుమార్ తోపాటు టిడిపి ముఖ్య నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గోపాలపట్నంలో పర్యటించిన ఎంపీ శ్రీభరత్

విశాఖపట్నం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త


విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ పశ్చిమ నియోజకవర్గంలో ఎమ్మెల్యే గణబాబు కలిసి గోపాలపట్నం ప్రాంతంలో కొండచరియాలు విరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడి, స్థానిక ప్రజలు ప్రాణాలకు ప్రమాదం ఉంది అని తెలిసి, అధికారులతో కలసి ప్రదేశాన్ని ఎంపీ పర్యవేక్షించారు. వెంటనే స్పందించి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించిన అధికారులను ఆయన అభినందించారు శ్రీభరత్ మాట్లాడుతూ ప్రజల భద్రత మా ప్రాధాన్యత అధికారులు అత్యవసర సమయంలో సత్వర చర్యలు తీసుకోవడం ప్రశంసనీయం ఇప్పుడు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి అధికారులందరూ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలి అని సూచించారు. ఎంపీ శ్రీభరత్ అనంతరం నిర్వాసిత కేంద్రాలను సందర్శించి అక్కడి ప్రజలకు అందుబాటులో ఉన్న సౌకర్యాలను సమీక్షించారు. ప్రజల అవసరాలను త్వరగా తీర్చేందుకు అన్ని వనరులను సమర్ధంగా వినియోగించాలని అధికారులను ఆదేశించారు.

## విశాఖ పోర్టు ఆధారిటీని సందర్శించిన ఎంపీ శ్రీభరత్

విశాఖపట్నం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

విశాఖపోర్టులో సోమవారం విశాఖ ఎంపీ శ్రీభరత్ పర్యటించారు. పోర్టు చైర్మన్ డాక్టర్ ఎం అంగముత్తు ఎంపీ శ్రీభరత్‌కు సాదర స్వాగతం పలికారు. విశాఖపట్నంలో అభివృద్ధి చేయవలసిన అంశాలపైన సమావేశంలో శ్రీభరత్ ప్రధానంగా ప్రస్తావించారు. ముఖ్యంగా విశాఖ కు రోడ్డు రైలు కనెక్టివిటీకి సంబంధించిన అంశాలను మెరుగుపరచడంతోపాటుగా విశాఖ నగరాన్ని కాలుష్య రహితంగా మార్చేందుకు తీసుకోవాలసిన చర్యల పైన సమావేశంలో చర్చించారు. సరుకు రవాణాను మరింత వేగవంతం చేసేందుకు మౌలిక వసతులును త్వరితగతిన అభివృద్ధి చేయాలని వన్‌టౌన్ ప్రాంతంలో కాలుష్య నివారణకు చర్యలు చేపట్టాలని ఎంపీ పోర్టు యాజమాన్యాన్ని కోరారు. పోర్టు అధికారులు ఈ సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరించాలని అలాగే విశాఖ సమగ్ర అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. విశాఖ నగరాన్ని స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేయడంలో భాగంగా పోర్టులో పలు పనులు చేపడతామని పోర్టు యాజమాన్యం తెలిపింది.విశాఖ నగరాన్ని అభివృద్ధి చేయడంలో నగరాన్ని కాలుష్య రహితంగా తీర్చి దిద్దటంలో పోర్టు యాజమాన్యంతో కలిసి పని చేస్తామని ఎంపీ హామీ ఇచ్చారు. ఈసమావేశంలో విపిఎ డిప్యూటీ చైర్మన్ దుర్గేష్ కుమార్ దూబే ఐఆర్‌టిఎస్ వివిధ విభాగాధిపతులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## జెసిఐ విశాఖ వ్యాలీ ఆధ్వర్యంలో జెసిఐ వీక్ కార్యక్రమం



విశాఖపట్నం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

నగర ప్రజలందరికీ మంచి ఆరోగ్యంతో పాటు వృత్తి నైపుణ్యతపై అవగాహన పెంచుతూ ప్రతి ఒక్కరిని నాయకత్వ లక్షణాలను పెంచుతూ జేసిఐ ఎన్నోవిప్లవాత్మక కార్యక్రమాలు చేపడుతుందని దానిలో భాగంగా సెప్టెంబర్ 9 నుంచి 15వరకు జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో జెసిఐ విశాఖ వ్యాలీ వివిధ కార్యక్రమాల నిర్వహిస్తున్నట్లు అధ్యక్షురాలు ఇంద్రజ సంకు మీడియాకు తెలిపారు. విశాఖ నగరంలో సిఎంఆర్ సెంట్రల్ వద్ద జేసిఐ జెండా ఆవిష్కరణతో వీక్ సెలబ్రేషన్స్ ప్రారంభించారు.తొలిరోజు వృద్ధులతో సంతోషకరమైన అవగాహన మూడవ రోజు పర్యావరణ పరిరక్షణ, వారం రోజుల పాటు అవగాహన కార్యక్రమాలు అనంతరం సన్మాన కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. జెసిఐ సెక్రటరీ సతీష్ మాట్లాడుతూ వారం రోజులు పాటు పలు రంగాల్లో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

## కాంట్రాక్టు నర్సులు అందరినీ రెగ్యులర్ చేయాలి

### కాంట్రాక్టు నర్సులకు న్యాయం జరిగే వరకు తెలుగుశక్తి పోరాటం



విశాఖపట్నం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త

రాష్ట్రంలోని వివిధ ఆస్పత్రులలో పనిచేస్తున్న కాంట్రాక్టు నర్సులు అందరినీ రెగ్యులర్ చేయాలని తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ డిమాండ్ చేసారు. హక్కుల సాధన కోసం కేజీహెచ్ క్లాక్ టవర్ వద్ద కాంట్రాక్ట్ నర్సులు సోమవారం చేపడుతున్న నిరసనకు తెలుగుశక్తి సంఘీభావం ప్రకటించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఆరోగ్య కుటుంబ, సంక్షేమశాఖ ఇటీవల జారీ చేసిన జీవో నెంబర్ 115ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేసారు. జీవో నెంబర్ 115 రద్దు అయితేనే కాంట్రాక్టు నర్సులకు న్యాయం జరుగుతుందన్నారు. ఉత్తరాంధ్ర ఆరోగ్యపదాయని కేజిహెచ్ తోపాటు రాష్ట్ర వ్యాప్తంగా 11,500 మంది నర్సులు కాంట్రాక్టు ప్రాతిపతికన పనిచేస్తున్నారని తెలియజేసారు. కోవిడ్ సమయంలో ఒక చిన్నారిని కాపాడటం కోసం కాంట్రాక్ట్ స్టాఫ్ నర్స్ సూర్యకళ ప్రాణాలు సైతం లెక్క చేయకుండా కాపాడిన తన కల్లు పోగొట్టుకొని కానీ గత ప్రభుత్వం ఎటువంటి ప్రకటించలేదని తెలిపారు, ఈ కార్యక్రమంలో జి.శాంతమ్మ,బి.శాంతికుమారి, డాక్టర్ పప్పూర్‌నికుంజ్, వి.వెనిలా, ఎస్.వరలక్ష్మి, ఎన్.శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ వరద బాధితులకు సహాయం

విశాఖపట్నం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

విశాఖపట్నం నుంచి విజయవాడ వరద బాధితుల సహాయార్థం విశాఖపట్నం వ్యవసాయ మార్కెటింగ్ శాఖ రైతు బజార్ రైతులు, వ్యాపారులు, జ్ఞానాపురం న్యూ హోల్‌సేల్ మార్కెట్ వ్యాపారులు, సహకారంతో 10.5మెట్రిక్ టన్నుల కూరగాయలు ,నిత్యవసర సరుకులు సేకరించి జిల్లా కలెక్టర్ హరేంధ్రప్రసాద్ చేతుల మీదుగా పచ్చ జెండా ఊపి పంపించడం జరిగింది. ఈకార్యక్రమంలో జిల్లా వ్యవసాయ వాణిజ్య మార్కెటింగ్ శాఖ అధికారి షేక్, యాసిన్, ఎస్టేట్ అధికారి జి ప్రసాద్, టీ.వై నాయుడు వ్యాపారులు వి పరమేశ్వరరావు కె ప్రసాద్ పి సత్యనారాయణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటక కేంద్రంగా గంభీరం రిజర్వాయర్

ఆనందపురం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

గంభీరం రిజర్వాయర్ లాంటి ఆహ్లాదకరమైన ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి గల అవకాశాలు పరిశీలిస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. కుండబోత వర్షాల నేపథ్యంలో గంభీరం రిజర్వాయర్ నీటి మట్టాన్ని సోమవారం పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ యుట్టూ పచ్చని కొండలతో నగరానికి దగ్గర్లో ప్రశాంతంగా ఉన్న ఈ ప్రాంతంలో కాటేజీలు నిర్మిస్తే పెద్ద ఎత్తున పర్యాటకకులు వస్తారన్నారు. రిజర్వాయర్ వరకు ఉన్న అ ప్రోచ్ రోడ్డును జీవీఎంసీ సహకారంతో అభివృద్ధి చేస్తామని తెలిపారు. వర్షం కారణంగా జరిగిన నష్టం వివరాలను తెలుసుకోవడానికి నియోజకవర్గంలో పర్యటించానని వివరించారు. పద్మనాభం ఆనందపురం, భీమిలి మండలాల్లో కాజ్ వేలపైన వర్షపు నీరు ఉధృతంగా ప్రవహిస్తోందని చెప్పారు. ప్రాణ నష్టం జరగకుండా చూడడంతో పాటు సాధ్యమైనంతగా ఆస్తి పంట నష్టాలను తగ్గించడానికిచర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అదృష్టవశాత్తు నియోజకవర్గంలో భారీ నష్టాలేవీ నమోదు కాలేదన్నారు. వలలు కొట్టుకుపోయి నష్టం జరిగినట్లు మత్స్యకారులు చెప్పారని ఆ వివరాలను ప్రభుత్వానికి పంపాలని అధికారులకు సూచించానని వెల్లడించారు.

## నివాసితులకు 500నిత్యావసర వస్తువుల కిట్‌లు పంపిణీ

విశాఖపట్నం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

వరద బాధితులకు వస్త్రాలు కిరాణా వంటి నిత్యవసర వస్తువులు పంపిణీ కార్యక్రమం చేపట్టారు నివాసితులకు 500 నిత్యావసర వస్తువుల కిట్‌లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈకార్యక్రమానికి విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే సెంట్రల్ విజయవాడ బొండా ఉమామహేశ్వరరావు, జోనల్ అధినేత సి వి ఎన్ భాస్కర్ పాల్గొని ప్రజలకు పంచిపెట్టారు. వరద బాదితులకు వస్త్రాలు కిరాణా వంటి నిత్యావసర వస్తువుల పంపిణీ నిర్వహించారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జోనల్ ఆఫీస్ విజయవాడ సింగ్ నగర్ ప్రాంతంలోని శాంతినగర్ కాలనీలో వరద ప్రభావిత ప్రాంతాల నివాసితులకు ప్రతి కిట్‌లో ఇవ్వబడిన విధంగా ప్రతి 12కిలోల బరువు 3వేలు 5వందల కిట్‌లు ఇవ్వబడింది. ఎం శారదమూర్తి, డిప్యూటీ జోనల్ హెడ్ ఎం శ్రీధర్ ప్రాంతీయ అధిపతి విజయవాడ హరీష్ డిప్యూటీ రీజియన్ హెడ్, ఐఎస్ఎస్ మూర్తి పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లా భారీ వర్షాలకు అతలాకుతలం



పాడేరు, సెప్టెంబర్9, ప్రభాతవార్త:

అల్లూరిసీతారామరాజు జిల్లా ఏజెన్సీలో గత నాలుగైదు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు వంకటు, ఏజెన్సీలో ఉన్న ప్రధాన గెడ్డలు ప్రమాదకరంగా పొంగి ప్రవహించడంతో ఏజెన్సీలో పలు చోట్ల రోడ్డు, వంతెనలు కొట్టుకుపోయి గిరిజన గ్రామాలకు రాకపోకలు స్థంబించుకుపోయాయి. భారీ వర్షాలతో ఇళ్లలు ధ్వంసం కాగా రోడ్లు, వంతెనలు కొట్టుకు పోతున్నాయి. జికెవీధి మండలంలో కొండచరియలు విరిగిపడి చత్రాపల్లి గ్రామం దారుణంగా కొట్టుకుపోగా ఒక బాలిక మృతిచెందగా మరికొంత మంది గాయాలతో బయటపడ్డారు.కొండచరియలు విరిగిపడటంతో గ్రామం అంతా ద్వంసం అయింది. రహదారులుపై నుంచి కొండలనుంచి వర్షపు నీరు రోడ్లపైకి పడు తుండటంతో ఘాట్ రోడ్లు ప్రమాదకరంగా మారాయి. దీంతో ఏజెన్సీలో ఉన్న ఘాట్ రోడ్లలో తాత్కాలికంగా వాహనాలను రాకపోకలను కలెక్టర్ నిషేదించారు. పాడేరు, అరకు, చింతపల్లి, కొయ్యూరు, అనంతగిరి, రంపచోడవరం, మారెడిమిల్లి, చింతూరు ఘాట్ రోడ్‌లలో వాహనాలు రాకపోకలను కలెక్టర్ దినేష్‌కుమార్ నిషేదిస్తూ ఉత్తర్వులు జారీ చేసారు.భారీ వర్షాలతో ఘాట్ రోడ్‌లలోచెట్టు కొమ్మలు, బండరాళ్లు, కొండచరియలు విరిగి పడే ప్రమాదం ఉండటంతో అధికారులు అప్రమత్తంగా ఉంటూ వాహనాలను రాకపోకలు ఘాట్ మార్గాల్లో నిలిపివేసారు. భారీ తుఫాన్ కారణంగా జిల్లాలో సుమారు మూప్పై గృహాల వరకూ ద్వంసం అయ్యాయిని. జిల్లాలో ఉన్న ప్రముఖ పర్యాటక కేంద్రాలైన బొర్రా గుహాలు,పద్మపురం,చాపరాయి,రణజిల్లేడు వాటర్‌ఫాల్స్,కొత్తపల్లి జలపాతం, పలు పర్యాటక ప్రదేశాల్లో పర్యాటకులకు అనుమతులను నిలిపివేసారు.



**మనోరమ టవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పట్టాభిరెడ్డి గార్డెన్స్‌లో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో కెబివిఎస్ఎన్ వర్మ, కె రాజేశ్ జి సాయి, బాబా, సిహెచ్ సత్యనారాయణ, జివివిఎస్ఎన్ మూర్తి వరహాల శెట్టి అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.**

**విశాఖపట్నం, ప్రభాతవార్త**

---

## SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

### అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన

**SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.**

టు, **తేది: 03-09-2024**

ఋణగ్రహీత చిరునామా: మెస్సర్స్ శశి వర్ధని అగ్రో ఫుడ్స్, మేనేజింగ్ పార్ట్‌నర్ : **శ్రీమతి వర్రి రమణమ్మ & పార్ట్‌నర్ : శ్రీమతి వర్రి చినబుల్లి,** డోర్ నెం.13-101/1, జోగినాధుని పాలెం గ్రామం, పెద్దబొడ్డేపల్లి, నర్సీపట్నం మండలం, విశాఖపట్నం జిల్లా - 531116. **శ్రీమతి వర్రి రమణమ్మ,** భర్త : శ్రీ శ్రీనివాసరావు, డోర్ నెం.13-101/1, జోగినాధుని పాలెం గ్రామం, పెద్దబొడ్డేపల్లి, నర్సీపట్నం మండలం, విశాఖపట్నం జిల్లా - 531116. **శ్రీ వర్రి అప్పల నాయుడు,** తండ్రి : శ్రీ సూర్య నారాయణ, డోర్ నెం.13-101/1, జోగినాధుని పాలెం గ్రామం, పెద్దబొడ్డేపల్లి, నర్సీపట్నం మండలం, విశాఖపట్నం జిల్లా - 531116. **శ్రీమతి వర్రి చినబుల్లి,** భర్త : శ్రీ అప్పల నాయుడు, డోర్ నెం.13-101/1, జోగినాధుని పాలెం గ్రామం, పెద్దబొడ్డేపల్లి, నర్సీపట్నం మండలం, విశాఖపట్నం జిల్లా - 531116. **శ్రీ వర్రి తాతాలు,** తండ్రి : శ్రీ సూర్య నారాయణ, డోర్ నెం.13-107/1, జోగినాధుని పాలెం గ్రామం, పెద్దబొడ్డేపల్లి, నర్సీపట్నం మండలం, విశాఖపట్నం జిల్లా - 531116.

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి **తేది.16-08-2019న** జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా **తేది.16-08-2019** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.3,68,75,001/-** (అక్షరాల మూడు కోట్ల అరవై ఎనిమిది లక్షల డెబ్బై ఐదు వేల ఒక్క రూపాయి మాత్రమే) + **తేది.17.08.2019** నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని **తేది.23.10.2019న** స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును **తేది.24-10-2019న** స్థానిక దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల **తేది.16-08-2019న** డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

**చర/స్థిరాస్తుల వివరములు**

**పార్ట్-1:** బ్యాంక్ ఫైనాన్స్‌తో పొందిన ఫ్యాక్టరీ భూమి, భవనం, నిర్మాణం మరియు యంత్రాలతో సహా గల మొత్తం ఫిక్స్‌డ్ అస్సెట్స్ (చర మరియు స్థిరాస్తులు).

**పార్ట్-2 : ఆస్తి నెం.1 : శ్రీ వర్రి అప్పల నాయుడు గారు తనఖా పెట్టిన స్థిరాస్తి :** విశాఖపట్నం జిల్లా, నర్సీపట్నం మండలం & మున్సిపాలిటీ, బ్లాక్ నెం.09, వార్డు నెం.09, సర్వే నెం.476/2 లోని 300.19 చ॥గ॥ల స్థల విస్తీర్ణంలో డోర్ నెం.13-1-104తో గల ఒక అంతస్తుతో కూడిన ఇంటి యావత్తు ఆస్తి టైటిల్ డీడ్ నెం.4831/2015, తేది.16.11.2015 ప్రకారం శ్రీ వర్రి అప్పల నాయుడు, తండ్రి : సూర్యనారాయణ గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** పోతురాజు అప్పారావు గారి ఇల్లు (53.00 అ॥లు), **పడమర :** వర్రి స్వామి నాయుడు గారి ఇల్లు (53.00 అ॥లు), **ఉత్తరం :** రోడ్డు & సిహెచ్. శ్రీరాములు గారి ఇల్లు (68.50 అ॥లు), **దక్షిణం :** వర్రి దేములమ్మ గారి ఇల్లు (68.50 అ॥లు).

**ఆస్తి నెం.2 : శ్రీ వర్రి తాతాలు గారు తనఖా పెట్టిన స్థిరాస్తి :** విశాఖపట్నం జిల్లా, నర్సీపట్నం మండలం & మున్సిపాలిటీ, బ్లాక్ నెం.09, వార్డు నెం.09, సర్వే నెం.476/2 లోని 194.75 చ॥గ॥ల స్థల విస్తీర్ణంలో డోర్ నెం.13-1-104తో గల ఒక అంతస్తుతో కూడిన ఇంటి యావత్తు ఆస్తి టైటిల్ డీడ్ నెం.4831/2015, తేది.16.11.2015 ప్రకారం శ్రీ వర్రి తాతాలు, తండ్రి: సూర్యనారాయణ గారికి చెందినది. **హద్దులు : తూర్పు :** పైలా అమ్మన్న గారి ఇల్లు (48.00 అ॥లు), **పడమర :** పైలా కొండబాబు గారి ఇల్లు (47.00 అ॥లు), **ఉత్తరం :** కొండ గోర్జు కాలువ (44.00 అ॥లు), **దక్షిణం :** మున్సిపాలిటీ రోడ్డు (40.75 అ॥లు).

**ఆస్తి నెం.3 : మెస్సర్స్ శశి వర్ధిని అగ్రి ఫుడ్స్ తనఖా పెట్టిన స్థిరాస్తి :** విశాఖపట్నం జిల్లా, మాకవరపాలెం మండలం, వజ్రగడ గ్రామం, ఎస్.నెం.39 లోని ఎ.1.08 సెంట్లు విస్తీర్ణం గల స్థలం యావత్తు ఆస్తి మెస్సర్స్ శశి వర్ధిని అగ్రో ఫుడ్స్‌కు చెందినది. **హద్దులు : తూర్పు :** అనిమిరెడ్డి సత్తిబాబు గారి భూమి, **పడమర :** తమ్మరాన అప్పల నాయుడు గారి భూమి, **ఉత్తరం :** పంట కాలువ, **దక్షిణం :** తమ్మయ్యపాలెం రోడ్డు.

తేది: 09-09-2024
ప్రదేశం: విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

---

## SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

### అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన

**SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.**

టు, **తేది: 05-09-2024**

ఋణగ్రహీత చిరునామా: **1. మెస్సర్స్ యూరోమిన్ పెట్రోకెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్, డైరెక్టర్స్ : శ్రీ గుమ్ముడు వీరు నాయుడు & శ్రీ బగాది రమణ,** ఫ్లాట్ నెం.201, ఎస్ఎస్ఎస్ రెసిడెన్సీ, వెటర్నరీ కాలనీ, 80 అ॥ల రోడ్డు, విశాలాక్షి నగర్, విశాఖపట్నం - 530043. **2. మెస్సర్స్ యూరోమిన్ పెట్రోకెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్, డైరెక్టర్స్ : శ్రీ గుమ్ముడు వీరు నాయుడు & శ్రీ బగాది రమణ,** ఫ్లాట్ నెం.407, ఎమ్ఎమ్ ప్యారడైజ్, అయ్యప్ప నగర్, మధురవాడ, విశాఖపట్నం - 530048. **3. శ్రీ గుమ్ముడు వీరు నాయుడు, మెస్సర్స్ యూరోమిన్ పెట్రోకెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క డైరెక్టర్,** 21/8, గాంధీ వీధి, కొత్తకోట, రావికమతం మండలం, విశాఖపట్నం - 531114. **4. శ్రీ బగాది రమణ, మెస్సర్స్ యూరోమిన్ పెట్రో కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క డైరెక్టర్,** 22-73-14, నూకాలమ్మ గుడి, దల్లివానిపాలెం, పెదగంట్యాడ, విశాఖపట్నం - 530044. **5. శ్రీ బగాది మోహనరావు అలియాస్ భగవతి మోహనరావు (హామీదారు),** 22-73-14, నూకాలమ్మ గుడి, దల్లివానిపాలెం, పెదగంట్యాడ, విశాఖపట్నం - 530044.

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి **తేది.30-11-2023న** జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా **తేది.29-11-2023** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.57,23,970.91 పై** (అక్షరాల యాభై ఏడు లక్షల ఇరవై మూడు వేల తొమ్మిది వందల డెబ్బై రూపాయల తొంభై ఒక్క పైసలు మాత్రమే) + **తేది.30.11.2023** నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని **తేది.27.08.2024న** స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును **తేది.28-08-2024న (సాక్షి: విశాఖపట్నం సిటీ ఎడిషన్ (తెలుగు) మరియు ది హిందూ : విశాఖపట్నం సిటీ ఎడిషన్ (ఇంగ్లీష్))** దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల **తేది.30-11-2023న** డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

**స్థిరాస్తి వివరములు**

**ఐటమ్-1:** విశాఖపట్నం జిల్లా, ద్వారకా నగర్ సబ్ రిజిస్ట్రేషన్ మరియు జివిఎమ్‌సి పరిధిలో, మాధవధార గ్రామం, సర్వే నెం.28/2 మరియు సమీప డోర్ నెం.39-19-71/2 వద్ద 300 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలోని పడమరవైపు గల 140 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం యావత్తు ఆస్తి రిజిష్టర్డు గిఫ్ట్ డీడ్ నెం.1052/2007, తేది.30.03.2007 ప్రకారం మోహనరావు గారి పేరున కలదు. **హద్దులు : తూర్పు :** నంబాల లక్ష్మి గారి ఇల్లు, **దక్షిణం :** పి. బేబీ మంగతాయారు గారి ఇల్లు, **పడమర :** ఎ. మంగవేణి గారి ఇల్లు, **ఉత్తరం :** బి. సత్యనారాయణ గారి ఖాళీ స్థలం మరియు గోవిందు గారి ఇల్లు మరియు ఉత్తరం వైపు ఉన్న రోడ్డుకు పోవు 4 అ॥ల వెడల్పు దారి.

**ఐటమ్-2:** విశాఖపట్నం జిల్లా, ద్వారకా నగర్ సబ్ రిజిస్ట్రేషన్ మరియు జివిఎమ్‌సి పరిధిలో, సర్వే నెం.28/2 మరియు సమీప డోర్ నెం.39-19-71/2 వద్ద 300 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలోని ఉత్తరం నుండి దక్షిణం భాగం (5 అ॥ల దారితో) వైపు గల 20 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం యావత్తు ఆస్తి శ్రీ బగాది మోహనరావు అలియాస్ భగవతి మోహనరావు గారి పేరున కలదు. **హద్దులు : తూర్పు :** నంబాల లక్ష్మి గారి ఇల్లు, **దక్షిణం :** దానం పొందినవారి యొక్క 140 చ॥గ॥లు, **పడమర:** భగవతి గోవిందు మరియు సత్యనారాయణ గార్ల ఆస్తి, **ఉత్తరం :** 30 అ॥ల వెడల్పు రోడ్డు.

తేది: 09-09-2024
ప్రదేశం: విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

---

## SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

### అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 యొక్క రూల్స్ లోని 9 (1)తో చదువుకోవలసిన రూల్ 8 (6) నిబంధనల అనుసరించి జారీ చేయడమైనది.**

టు,

ఋణగ్రహీత చిరునామా: **మెస్సర్స్ సాంఖ్య ఎడ్యుకేషనల్ సొసైటీ, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రెసిడెంట్: శ్రీ చావా శ్రీనివాస రావు,** డి.నెం.1-30-15(3), వైకుంఠపురం, చీరాల, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523155. **వేరొక చిరునామా: మెస్సర్స్ సాంఖ్య ఎడ్యుకేషనల్ సొసైటీ, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రెసిడెంట్: శ్రీ చావా శ్రీనివాస రావు,** రాహుల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ కాలేజ్, తత్తడపల్లి, బెరహంపురం, గంజాం జిల్లా, ఒరిస్సా-760001. **హామీదారులు: 1) శ్రీ చావా శ్రీనివాస రావు,** తండ్రి: కృష్ణ మూర్తి, డోర్ నెం.39-10-46, మురళీ నగర్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530007, **2) శ్రీ కంభంపాటి వెంకట శివ ప్రసాదరావు,** తండ్రి : పాండురంగారావు, డి.నెం.14-16-1(3), ఆర్.ఆర్.రోడ్డు, చీరాల, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523155, **3) శ్రీ మొహమ్మద్ కదిర్ ఆలీ పాషా,** తండ్రి : మొహమ్మద్ మస్తాన్ షరీఫ్, ఫ్లాటు నెం.66, ఎమ్ఐజి-I, సెక్టార్-II, ఎమ్‌విపి కాలనీ, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530017, **4) శ్రీ కంభంపాటి శివ నారాయణ రావు,** తండ్రి : పాండురంగారావు, డి.నెం.14-16-1(3), ఆర్.ఆర్.రోడ్డు, చీరాల, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523155, **5) శ్రీమతి రొకళ్ళ రేఖారెడ్డి,** (తండ్రి: రొకళ్ళ గంగరాజు రెడ్డి) భర్త: కంభంపాటి శివ ప్రసాద్ రావు, డి.నెం.14-16-1(3), ఆర్.ఆర్.రోడ్డు, చీరాల, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523155, **6) శ్రీ పెద్దపల్లి అప్పారావు,** తండ్రి: లేటు సింహాచలం, డోర్ నెం.50-83-2/15, టియఫ్ నెం.4, 3వ అంతస్తు, శ్రీ వెంకటేశ్వర రెసిడెన్సీ, మిల్క్ బూత్ లేన్, మధురానగర్, విశాఖపట్నం-530016, **7) శ్రీ పెద్దపల్లి అప్పారావు,** తండ్రి: లేటు సింహాచలం (శ్రీమతి పి.కవిత గారి లీగల్ వారసులు), డోర్ నెం.50-83-2/15, టియఫ్ నెం.4, 3వ అంతస్తు, శ్రీ వెంకటేశ్వర రెసిడెన్సీ, మిల్క్ బూత్ లేన్, మధురానగర్, విశాఖపట్నం-530016. **8) శ్రీ పెద్దపల్లి సిరి శ్రీ,** (శ్రీమతి పి.కవిత గారి లీగల్ వారసులు), తండ్రి: అప్పారావు, డోర్ నెం.50-83-2/15, టియఫ్ నెం.4, 3వ అంతస్తు, శ్రీ వెంకటేశ్వర రెసిడెన్సీ, మిల్క్ బూత్ లేన్, మధురానగర్, విశాఖపట్నం-530016, **9) కుమారి పెద్దపల్లి రసజ్ఞ,** (శ్రీమతి పి.కవిత గారి లీగల్ వారసులు), తండ్రి: అప్పారావు, డోర్ నెం.50-83-2/15, టియఫ్ నెం.4, 3వ అంతస్తు, శ్రీ వెంకటేశ్వర రెసిడెన్సీ, మిల్క్ బూత్ లేన్, మధురానగర్, విశాఖపట్నం-530016.

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు దిగువ సంతకందారు అయిన **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం** యొక్క అధీకృత అధికారి **తేది.15-06-2020న** జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా **తేది.14-06-2020** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.14,05,16,524.77 పై.** (అక్షరాల పద్నాలుగు కోట్ల ఐదు లక్షల పదహారు వేల ఐదు వందల ఇరవై నాలుగు రూపాయల డెబ్బై ఏడు పైసలు మాత్రమే) + కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని **తేది.09.10.2020న** స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును **తేది.11-10-2020న (ఆంధ్రప్రభ - విశాఖపట్నం & ప్రకాశం జిల్లా), ధరిత్రి - బరంపూర్ ఎడిషన్ (ఒడియా)** మరియు **ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ - విజయవాడ, విశాఖపట్నం & ఒరిస్సా ఎడిషన్)** దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల **తేది.15-06-2020న** డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

**స్థిరాస్తుల వివరములు**

**తనఖాలో ఉన్న మెస్సర్స్ సాంఖ్య ఎడ్యుకేషనల్ సొసైటీ, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రెసిడెంట్: శ్రీ చావా శ్రీనివాస రావు గారికి చెందినది:** గంజం జిల్లా, ఒరిస్సా, కొనిసి తహసిల్, తత్తడపల్లి గ్రామం, కొనిసి తహసిల్, ఎస్ఐయస్‌టి దగ్గర, సర్వే నెం.65, 65/478, 65/479, 67, 68, 69, 75, 77, 80, 81, 92/3, 71/65, 96, 98, 99లలోని మొత్తం ఎ.10.183 సెంట్లు లేదా 443571.48 చ॥అ॥ల భూమి మరియు ఎక్విప్‌మెంట్స్‌తో గల భవనం మెస్సర్స్ సాంఖ్య ఎడ్యుకేషనల్ సొసైటీ వారికి చెందినది.

**బ్లాక్-ఎ:** క్రింద అంతస్తు, మొదటి అంతస్తు, రెండవ అంతస్తు. **బ్లాక్-బి:** క్రింద అంతస్తు, మొదటి అంతస్తు. **వర్క్ షాప్:** క్రింద అంతస్తు.

ఒరిస్సా, గంజం జిల్లా, కనిసి యస్ఆర్ఓ, తత్తడపల్లి రెవిన్యూ, కనిసి తహసిల్, కనిసి గ్రామం, మౌజ, ఓవర్ ఫ్లాట్ నెం.65,80/497, 84, 85, 91, 96, 95, 92/371, 90, 89, 65/479, 78, 92, 66, 68, 69, 67, 96/448, 98, 99, 65/478, 80, 81, 75, 82, 83, 80/498, కట్టా నెం.35, 83, 29, 110, 123, 65, 121, 100, 12, 5, 22, 79 & 82 (పాత), కొత్త-131/273. ఎ.10.183 సెంట్లు. **(డాక్యుమెంట్ నెంలు.5198/07, తేది.29-12-2007, 5199/07, తేది.29-12-2007, 5200/07, తేది.29-12-2007, 5201/07 తేది.29-12-2007, 5202/07, తేది.29-12-2007, 1029/08, తేది.01-03-2008, 1221/08, తేది.12-03-2008, 2263/08, తేది.28-04-2008, 2264/08, తేది.28-04-2008, 2265/08, తేది.28-04-2008, 3745/08, తేది.15-08-2008, 4145/08, తేది.14-07-2008, 4146/08, తేది.14-07-2008, 2259/08, తేది.26-04-2008, 4752/08, తేది.21-08-2008** ప్రకారం). **(ఫ్లాట్ నెం.82 & 83) ఉమ్మడి ఆస్తులు: తూర్పు:** ఫ్లాట్ నెం.496 & 64లోని భూమి, **పడమర:** ఫ్లాట్ నెం.497లోని భూమి, **ఉత్తరం:** గోలోంతర మౌజా గారి ఫ్లాట్ నెం.2368లోని భూమి, **దక్షిణం:** ఫ్లాట్ నెం.81 & 86లోని భూమి. **(ఫ్లాట్ నెం.81) ఉమ్మడి ఆస్తులు: తూర్పు:** శ్రీ కె.రమ్య గారి భూమి, **పడమర:** శ్రీ వి.బాలకృష్ణ గారి భూమి, **ఉత్తరం:** మెస్సర్స్ సాంఖ్య ఎడ్యుకేషనల్ ఇనిస్టూషన్ వారి భూమి, **దక్షిణం:** మెస్సర్స్ సాంఖ్య ఎడ్యుకేషనల్ ఇనిస్టూషన్ వారి భూమి. **(ఫ్లాట్ నెం.67 & 68) ఉమ్మడి ఆస్తులు: తూర్పు:** ఫ్లాట్ నెం.66లోని భూమికి సంబంధించినది, **పడమర:** శ్రీ సిహెచ్.దండాసి గారి భూమి, **ఉత్తరం:** ఫ్లాట్ నెం.78 & 79లోని భూమి, **దక్షిణం:** శ్రీ జి.తామేయ గారి ఫ్లాట్ నెం.63లోని భూమి. **(ఫ్లాట్ నెం.80) ఉమ్మడి ఆస్తులు: తూర్పు:** ఫ్లాట్ నెం.80లోని భూమి, **పడమర:** శ్రీ కె.యల్.మూర్తి గారి భూమి, **ఉత్తరం:** ఫ్లాట్ నెం.80లోని భూమి, **దక్షిణం:** ఫ్లాట్ నెం.78లోని భూమి. **(ఫ్లాట్ నెం.80) ఉమ్మడి ఆస్తులు: తూర్పు:** శ్రీ భూషణ రెడ్డి గారి భూమి,**పడమర:** శ్రీ కె.యల్.మూర్తి గారి భూమి, **ఉత్తరం:** ఫ్లాట్ నెం.499 & 497లోని భూమి, **దక్షిణం:** ఫ్లాట్ నెం.80లోని భూమి. **(ఫ్లాట్ నెం.80) ఉమ్మడి ఆస్తులు: తూర్పు:** శ్రీ భూషణ రెడ్డి గారి భూమి, **పడమర:** ఫ్లాట్ నెం.80లోని భూమి, **ఉత్తరం:** ఫ్లాట్ నెం.80లోని భూమి, **దక్షిణం:** శ్రీ కె.అప్పారావు మరియు ఇతరులకు చెందిన భూమి. **(ఫ్లాట్ నెం.80/498) ఉమ్మడి ఆస్తులు: తూర్పు:** మెస్సర్స్ సాంఖ్య ఎడ్యుకేషనల్ ఇన్‌స్టూషన్ వారి భూమి, **పడమర:** మెస్సర్స్ సాంఖ్య ఎడ్యుకేషనల్ ఇన్‌స్టూషన్ వారి భూమి, **ఉత్తరం:** గొలంతర మౌజ సరిహద్దు, **దక్షిణం:** ఫ్లాట్ నెం.80లోని భూమి.**(ఫ్లాట్ నెం.66) ఉమ్మడి ఆస్తులు: తూర్పు:** ఫ్లాట్ నెం.76లోని భూమి, **పడమర:** ఫ్లాట్ నెం.67లోని భూమి. **ఉత్తరం:** ఫ్లాట్ నెం.79లోని భూమి, **దక్షిణం:** ఫ్లాట్ నెం.63 & 477లోని భూమి. **(ఫ్లాట్ నెం.78) ఉమ్మడి ఆస్తులు: తూర్పు:** ఫ్లాట్ నెం.79లోని భూమి, **పడమర:** ఫ్లాట్ నెం.76లోని భూమి. **ఉత్తరం:** ఫ్లాట్ నెం.80లోని భూమి, **దక్షిణం:** ఫ్లాట్ నెం.53 & 67లోని భూమి. **(ఫ్లాట్ నెం.75) ఉమ్మడి ఆస్తులు: తూర్పు:** రెవిన్యూ ఫ్లాట్ నెం.77, **పడమర:** రెవిన్యూ ఫ్లాట్ నెం.75, **ఉత్తరం:** ఫ్లాట్ నెం.77లోని భూమి, **దక్షిణం:** నడక దారి. **(ఫ్లాట్ నెం.75) ఉమ్మడి ఆస్తులు: తూర్పు:** ఫ్లాట్ నెం.76, **పడమర:** ఫ్లాటు నెం.75, **ఉత్తరం:** నడక దారి, **దక్షిణం:** ఫ్లాట్ నెం.69.**(ఫ్లాట్ నెం.75) ఉమ్మడి ఆస్తులు: తూర్పు:** రెవిన్యూ ఫ్లాట్ నెం.76, **పడమర:** నడకదారి, **ఉత్తరం:** మెస్సర్స్ సాంఖ్య ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్ వారి రెవిన్యూ ఫ్లాట్ నెం.75, **దక్షిణం:** మెస్సర్స్ సాంఖ్య ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్ వారి రెవిన్యూ ఫ్లాట్ నెం.75.

తేది: 09-09-2024, ప్రదేశం: విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



6లో

## శ్రీస్కంద గణపతిగా సంపత్ వినాయగర్

విశాఖపట్నం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

శ్రీస్కంద గణపతిగా శ్రీసంపత్ వినాయగర్ స్వామి సోమవారం భక్తులకు దర్శనమిచ్చారు. నగరం నుంచి కాకుండా వివిధ ప్రాంతాల నుంచి కూడా భక్తుల స్వామి వారిని దర్శించుకున్నారు. గణపతి హోమం, నాదస్వర కచేరి, ఉభయ మిగతా 6లో

## కొత్త ఎల్లవరాన్ని ముంచెత్తిన పాలగెడ్డ

వరద ఉద్రిక్తతను పరిశీలించిన చింతకాయల రాజేష్ -నష్టం.. సహాయం చర్యలపై ఆరా



6లో

## నివాసితులకు 500 నిత్యావసర వస్తువుల కిట్ల పంపిణీ

విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే ఉమామహేశ్వరరావు, సివిఎన్ భాస్కర్



6లో

# చత్రాపల్లి గ్రామంలో విషాదం

అర్ధరాత్రి కొండచరియలు విరిగిపడి అతలాకుతలం -గల్లంతైన ముగ్గురు.. ఒకరు మృతి.. నలుగురిని రక్షించిన గ్రామస్తులు -సహాయక చర్యలకు ఇబ్బందులు -చత్రాపల్లి గ్రామస్తులకు పునరావాస ఏర్పాట్లు -ఐటిడిఎ పీఓ అభిషేక్



గూడెంకొత్తవీధి, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

మండలంలో గాలికొండ పంచాయితీ చత్రాపల్లి గ్రామంలో విషాదం చోటుచేసుకుంది గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు అర్ధరాత్రి కొండ చరియలు విరిగిపడడంతో గ్రామం అతలకుతలమైంది వరద ఉధృతికి ముగ్గురు గల్లంతయ్యారు. హుటాహుటిన గ్రామస్తులు గాలింపు చర్యలు చేపట్టగా కొర్ర కుమారి, అనే గృహిణి మృతదేహం లభించింది. గ్రామానికి సహాయక చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరగా విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ గ్రామానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాలని ఐటీడీఏ పీవో, అధికారులను ఆదేశించారు. హుటాహుటిన బయలుదేరిన ఐటీడీఏ పీవో అభిషేక్ గ్రామానికి చేరుకునుందుకు త్రీవంగా ప్రయత్నించారు. మార్గమధ్యంలో రహదారులు మిగతా 6లో

## మాకే కాదు.. రాష్ట్ర ప్రజలకు ధైర్యం సీఎం చంద్రబాబు

రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత



6లో



## మిజోరాం గవర్నర్ కంభంపాటి హరిబాబుకు తీవ్ర అస్వస్థత..

విశాఖపట్నం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త

మిజోరాం గవర్నర్ కంభంపాటి హరిబాబుకు తీవ్ర అస్వస్థత కలిగింది. శంషాబాద్ విమానాశ్రయం నుంచి గ్రీన్ ఛానెల్స్ ద్వారా గచ్చిబౌలి ఆసుపత్రికి తరలించారని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

## గోపాలపట్నంలో ఎంపీ శ్రీభరత్ పర్యటన



6లో

## పాడుబడిన స్కూల్ భవనాన్ని పడగొట్టించిన ఎమ్మెల్యే

అప్పటికప్పుడు జేసీబీని రప్పించిన గంటా



6లో

## ముంపు ప్రాంతాల్లో గంటా పర్యటన

వాగుల ప్రవాహాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచన



6లో

# కైలాసగిరి కొండపై బస్సు ప్రమాదం






బ్రేక్ ఫెయిల్యూర్ కావడంతో జరిగిన ప్రమాదం - ప్రమాదంలో 16 మందికి స్వల్ప గాయాలు -కేజీహెచ్‌కు తరలింపు

9లో

## విశాఖ పోర్టు అథారిటీలో ఎంపీ శ్రీభరత్ పర్యటన




6లో

## పర్యాటక కేంద్రంగా గంభీరం రిజర్వాయర్

నియోజకవర్గంలో నష్టం తెలుసుకోవడానికి పర్యటన -పరిస్థితి ఆదుపులోనే ఉందన్న ఎమ్మెల్యే గంటా



6లో

విజయవాడ వరద బాధితులకు

## వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సహాయం



6లో

## విశాఖ రేంజ్‌లో సీఐల బదిలీలు



విశాఖక్రైమ్, ప్రభాతవార్త

విశాఖపట్నం రేంజ్ పరిధిలో తొమ్మిది మంది సీఐ లను బదిలీ చేస్తూ డీఐజీ గోపినాధ్ జెట్టి ఆదివారం ఉత్తర్వులు జారీ చేసారు. రేంజ్ విఆర్‌లో ఉన్న వానపల్లి నాగరాజును శ్రీకాకుళం ట్రాఫిక్‌కు ఎంవివి రమణమూర్తి ని విజయనగరం విఆర్‌కు, ఎం.బుచ్చిరాజును అనకాపల్లి పిసిఆర్ కు జి దుర్గా ప్రసాద్‌ను ఏఎస్ఆర్ జిల్లా సోషల్ మీడియా సైబర్ సెల్‌కు జి/ఆర్ కె.తులసి దాస్‌ను శ్రీకాకుళం టిడిసికు సువ్వరి రామును, ఏఎస్ఆర్ జిల్లా ఎన్డీపీఎస్ టాస్క్ ఫోర్స్‌కు గంగుల గోవిందరావును అనకాపల్లి జిల్లా నర్సీపట్నం టౌన్‌లో ఉన్నటి కాంతి కుమార్‌ను విశాఖ రేంజ్ విఆర్‌కు బదిలీ చేశారు.

## నిబంధనలను పట్టించుకోని అక్రమ ఇసుక వ్యాపారులు పట్టుబడితే అపరాధ రుసుమే కదా..!

**ఇసుకతో పట్టుబడిన రెండు ట్రాక్టర్లు జరిమానా విధింపు..**

**నక్కపల్లి, సెప్టెంబర్, 09, ప్రభాతవార్త**



అక్రమ ఇసుక వ్యాపారులు మండలంలోని సముద్ర తీర ప్రాంతాల్లో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు నిబంధనలను పట్టించుకోకుండా వారు వ్యవహరిస్తున్న తీరు అటు అధికారులకే చర్చనీయాంశంగా మారుతుంది. ప్రధానంగా కోస్తా తీరంలోని ఉన్న ఏపీఐఐసీ భూముల్లో ఉన్న ఇసుకను ఇతర ప్రాంతాలకు తరలించుకుపోయేందుకు పెద్ద ఎత్తున అక్రమ ఇసుక వ్యాపారులు కొన్ని స్థావరాలను ఏర్పాటు చేసుకొని వ్యాపారాలు కొనసాగిస్తున్నారు మండలంలోని డీఎల్ పురం రాజయ్యపేట బోయపాడు ప్రాంతంలో ఇసుక వ్యాపారాలు ఇష్టానుసారంగా ఇసుకను తరలించుకుపోయే పరిస్థితి ..!ఇప్పటికే మూడు దఫాలుగా డీఎల్ పురం ప్రాంతం నుంచి ఇసుకను తరలించుకుపోతున్న పలు వాహనాలను అందిన సమాచారం మేరకు సీఐ కుమారస్వామి, ఆధ్వర్యంలో ఎస్సై సన్నీ బాబు పట్టుకొని జరిమానా విధించి వాహనాలు విడిచిపెట్టిన విషయం తెలిసినదే..! ఈ వాహనాలు విడిచిపెట్టిన విషయం జరిమానాలతోనే పోతుందని భావించిన వ్యాపారులు నిబంధనలను లోబడకుండా యధావిధిగా ఇసుకను తరలించుకుపోతే ఈ ఇసుక ఇతర ప్రాంతాలకు తరలించి వ్యాపారం చేసుకుంటున్నారు. మండలంలోని గత కొద్దిరోజులుగా ఈ ఇసుక వ్యాపారం కొనసాగుతూ వస్తుంది ఇంత వ్యాపారం జరుగుతున్నప్పటికీ ప్రధానంగా ఆ ప్రాంతాల్లో ఉండే వీఆర్వోలు గాని, ఏపీఐఐసీ అధికారులు గాని దృష్టి పెట్టకపోవడం స్థానికులు సమాచారం మేరకు పోలీస్, అధికారులు పట్టుకుని జరిమానా విధించడంతో ఈ అక్రమ ఇసుక వ్యాపారులు చాలా సులువుగా తీసుకుంటున్నారని, ప్రచారం పెద్ద ఎత్తున సాగుతుంది. డీఎల్ పురం, గునుపూడి ప్రాంతాల్లో రాత్రి సమయంలో ఇసుకను పెద్ద ఎత్తున ఈ శివారులో ఉన్న స్థావరాలు వద్ద స్టాక్ పాయింట్లుగా ఎంచుకొని నిల్వ చేస్తున్నట్టు తెలిసింది అక్కడినుంచి పెద్దపెద్ద వాహనాల్లో ఇసుకను రాత్రి సమయాల్లో ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్టు ఈ మధ్యకాలంలో పోలీసులకు పట్టుబడిన వాహనాలు బట్టి చెప్పవచ్చు ఇంత పెద్ద ఎత్తున వ్యాపారం కొనసాగుతున్నా జిల్లా అధికారులు మైనింగ్ అధికారులు దృష్టి పెట్టకపోవడం పైన గ్రామస్తులు విమర్శలకు దారితీస్తున్నాయి. ఇదిలా ఉండగా గురువారం ప్రాంతంలో అందిన సమాచారం మేరకు ఇసుకను తరలించుకుపోతున్న రెండు ట్రాక్టర్లను సీఐ కుమారస్వామి ఆధ్వర్యంలో ఎస్సై సన్నీబాబు ఆదివారం ప్రాంతంలో ఆ గ్రామ శివారు ప్రాంతంలో పట్టుకున్నారు. పట్టుకున్న రెండు ట్రాక్టర్లకు జరిమానా విధించి వాహనాలు విడిచి పెట్టినట్టు ఎస్సై సన్నీ బాబు స్థానిక విలేకరులకు తెలిపారు.

## భారీ వర్షాలకు అప్రమత్తంగా ఉండాలి : ఎంపీపీ బాగా ఈశ్వరి


**డుంబ్రిగుడ రూరల్ సెప్టెంబర్, 09, ప్రభాతవార్త**



బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా మన్యంలో మూడు రోజులకు భారీ వర్షం కురుస్తుంది. వింత ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఎంపీపీ బాగా ఈశ్వరి అన్నారు. సోమవారం ఆమె మాట్లాడుతూ గడ్డలు పొంగి ప్రవహిస్తున్నాయి ప్రజలందరూ బయటకు రాకుండా అప్రమత్తంగా ఉండాలని ఆమె అన్నారు. చిన్నపిల్లలకు బయటకు పంపించకుండా చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని గడ్డలు దాటి ప్రయత్నాలు ఎవరు కూడా చేసుకోవద్దని ఆమె సూచించారు. ఏమైనటువంటి నష్టాలు జరిగినా వెంటనే అధికారులకు సంప్రదిం అందించాలని సూచించారు.

## రెండో రోజు మూతబడిన చాపరాయి

**డుంబ్రిగుడ రూరల్ సెప్టెంబర్, 09, ప్రభాతవార్త**




ఉత్తరాంధ్ర లో రానున్న 48 గంటల్లో భారీ తుఫాన్ కారణంగా పాడేరు ఐటీడీఏ పి వో అభిషేక్ ఆదేశాల మేరకు ప్రముఖ పర్యాటక కేంద్రం చాప రాయి జలపాతం సోమవారం మూతబడింది. మైదాన ప్రాంతం నుంచి వచ్చిన పర్యాటకులకు వాటం వద్ద గడ్డ ప్రవహిస్తున్నందున ఎవరిని కూడా అనుమతి లేకపోవడం తో పర్యాటకులు బయట నుంచి తిలకించి వెన్నుతిరి గారు. తుఫాన్ ఉద్రిక్తత ఉంటే రెండు రోజులు చాపరాయి మూతపడుతుందని నిర్వాహకులు తెలిపారు.

## పాడుబడిన స్కూల్ భవనాన్ని పడగొట్టించిన ఎమ్మెల్యే గంటా

**ఆనందపురం, సెప్టెంబర్, 09, ప్రభాతవార్త**



శిథిలావస్థ ప్రమాద స్థితిలో ఉన్న ఆనందపురం మండలంలోని బుద్ధివలస స్కూల్ భవనాన్ని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు దగ్గరుండి కూల్చివేయించారు. ఇక్కడ నడుస్తున్న ప్రాథమిక పాఠశాల భవనం చాలాకాలంగా శిథిలావస్థలో ఉంది. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పాక్షికంగా కూలి ప్రమాదకరంగా తయారైంది. వర్ష ప్రభావిత ప్రాంతాల పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే గంటా సోమవారం పద్మనాభం, భీమిలి, ఆనందపురం మండలాల్లో పర్యటించారు. కూలిపోయే స్థితిలో ఉన్న పాత స్కూల్ భవనాన్ని చూసి ఆగ్రహం వ్యక్తం చేశారు. పక్కనే ఉన్న తరగతి గదిలో చదువుకుంటున్న విద్యార్థులపై దీని పడే ప్రమాదం బారిన పడే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. అప్పటికప్పుడు జేసీబీని రప్పించి దగ్గరుండి నేలమట్టం చేయించారు.

## రౌడీ , సస్పెక్ట్ షీటర్స్ కదలికలపై దృష్టి పెట్టండి

**- భీమిలి పోలీస్ స్టేషన్ ను సందర్శించిన సీపీ శంఖబ్రత బాగ్చి**

**విశాఖ క్రైమ్, సెప్టెంబర్, 09, ప్రభాతవార్త**





సస్పెక్ట్ షీటర్స్ కదలికలపై ఎప్పటికప్పుడు దృష్టి పెట్టాలని పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి అన్నారు. ఆదివారం రాత్రి ఆయన ఆకస్మికంగా భీమిలి పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ మొత్తం నిశితంగా పరిశీలించారు, స్టేషన్ ఆనుకొని ఉన్న ప్రాంతాలను వ్యర్థాలతో నింపకుండా, ఆయా భౌతిక ప్రాంతాలను శుభ్రపు చేయించి, మొక్కలు నాటాలని ఆదేశించారు, స్టేషన్ తో పాటుగా, మరుగుదొడ్లను ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు, స్టేషన్ లో ఎల్లవేళలా శుభ్రత సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు. పెండింగ్ కేసులు తక్షణం పరిష్కరించాలని తెలిపారు. అన్ని రికార్డ్స్ ఎల్లవేళలా అప్డేట్ గా ఉంచాలని ఆదేశించారు.సిబ్బందితో మాట్లాడుతూ వారికి సమస్యలు ఏమైనా ఉంటే తెలుపమని అడిగారు . సిబ్బంది తెలిపిన కొన్ని సమస్యలను తక్షణ పరిష్కారం కొరకు చర్యలు తీసుకున్నారు, అలాగే సిబ్బందికి కుటుంబం , ఉద్యోగం పరమైన సమస్యలు ఉన్నా నాకు ఇచ్చిన నా 7995095799 నెంబరుకు తెలియపరచవచ్చునని తెలిపారు, అనంతరం స్టేషన్ కు ఫిర్యాదులకు వచ్చే ఫిర్యాదుదారులకి స్పందిస్తున్న తీరు తెలుసుకున్నారు. కేసులను పారదర్శకముగా విచారణ చేసి త్వరితగతిన పరిష్కారించాలని తెలిపారు. క్రైమ్ పోలీస్ స్టేషన్ అవరణలోగల సీజ్ చేయబడిన , వినియోగం లో లేని వాహనాలను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్టేషన్ లో పలు విభాగాలలో పనిచేస్తున్న అధికారులు , సిబ్బందితో వారి విధి విధానాలు నిర్వహిస్తున్న తీరు పరిశీలించి పలు సూచనలు చేశారు. పర్యాటక ప్రదేశాలలో పాటు, శివారు ప్రాంతాలు, తీర ప్రాంతం ఎక్కువగా ఉన్న స్టేషన్ పరిధిలో దొంగతనాలు, అసాంఘిక చర్యలు జరగకుండా క్రైమ్ పోలీసులు పోలీసింగ్ చేయాలని, సీసీటీవీ కెమెరాలు మరిన్ని వినియోగించి విధమైనా పగ్గేరు తీసుకోవాలని తెలిపారు, రౌడీ షీటర్స్, సస్పెక్ట్ షీటర్స్ యొక్క ప్రతి కదలిక ఎల్లవేళలా పరిశీలించాలని, గంజాయి రవాణాదారులను అరికట్టు చేయాలని, స్టేషన్ పరిధిలో ఒక్క గంజాయి మొక్కలు పెంచినా ఉండరాదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు, విధులలో ఎటువంటి అధికార దుర్వినియోగానికి పాల్పడినా కఠిన చర్యలు తీసుకోబడతాయని కావునా ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని ఈ సందర్భంగా తెలియ జేశారు . సీపీ పోలీస్ స్టేషన్ సందర్శించే సమయంలో భీమిలి సిఐ సుధాకర్ , ఎస్సైలు, ఇతర పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## జిల్లా ఎస్పీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 10 ఫిర్యాదులు

**అనకాపల్లి, సెప్టెంబర్, 09, ప్రభాతవార్త**



ప్రజా సమస్యలను చట్టపరిధిలో సత్వరమే పరిష్కరించి వలసిందిగా సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ ఎం.దీపిక ఆదేశాలు జారీ చేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 10 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. వీటిలో ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు తదితర ఫిర్యాదులు అందాయని తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ తో పాటు అదనపు ఎస్పీ నేరుగా ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, ముఖాముఖీ మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఫిర్యాదులపైన చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహన్ రావు, ఎస్సై దివ్య పాల్గొన్నారు.

## భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్

**అనకాపల్లి, సెప్టెంబర్, 09, ప్రభాతవార్త**



జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ తెలిపారు. సోమవారం ఉదయం మాడుగుల మండలం, రావులపాలెం రైవాడ రిజర్వాయర్ ను పరిశీలించారు. రిజర్వాయర్ పూర్తి స్థాయి నీటిమట్టం వివరాలతో పాటు, ప్రస్తుత నీటిమట్టం 133.4 మీటర్ల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. భారీ వర్షాల దృష్ట్యా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఉండాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ తో పాటు చోడవరం ఆర్డీఓ జయారామ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ ఫిర్యాదు పై.. విచారణ చేపట్టిన డీ ఎల్ పి ఓ ఎస్ఎస్ఎన్ మూర్తి

**గొలుగొండ సెప్టెంబర్, 09, ప్రభాతవార్త**



మండల కేంద్రం గొలుగొండ లో గ్రామకంఠం ఆక్రమించి దుకాణాలు నిర్మిస్తున్నారని లోక్ అదాలత్ లో అందించిన ఫిర్యాదు పై విచారణ చేపట్టినట్లు నర్సీపట్నం డీ ఎల్ పి ఓ ఎస్ ఎస్ ఎన్ మూర్తి తెలిపారు. తన సొంత స్థలం ఎదుట ఉన్న ఆర్ అండ్ బీ స్థలంలో ఆక్రమణలు తొలగించాలని పీఏసీ శ్రీనివాస్ లోకాయుక్తలో ఫిర్యాదు చేశారన్నారు. ఈ ఫిర్యాదు పై విచారించేందుకు గొలుగొండ వచ్చామని అయితే ఆ స్థలం మాది కాదంటూ ఆర్ అండ్ బి అధికారులు నివేదిక అందించారన్నారు. రెవెన్యూ అధికారులు గ్రామ కంఠం గా నిర్ధారించారని అన్నారు. ఇక్కడ ఆక్రమించుకున్న వారిని విచారించి చర్యలకు ఉపక్రమిస్తామని తెలిపారు. ఈ విచారణలో ఆక్రమణదారులను ప్రశ్నించిన సంధర్భంలో పలువురు పంచాయతీ నివేదిక తయారు చేస్తామని డి ఎల్ పి ఓ పేర్కొన్నారు. ఈ విచారణలో ఈఓపీఆర్డీ జి రమణి, పంచాయతీ కార్యదర్శులు దేవి రమణ, రమణ పాల్గొన్నారు.

## చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలించిన డిపిఓ

**( నక్కపల్లి: ప్రభాతవార్త )**



నక్కపల్లి లో ఉన్న చెత్త సంపద కేంద్రాన్ని జిల్లా పంచాయతీ అధికారి శిరీష రాణి సోమవారం సాయంత్రం పరిశీలించారు. నిర్వహణ విషయమై రాజశేఖర్ కు పలు సూచనలు చేశారు. ఆమెతోపాటు డి పి ఆర్ సి అధికారిని నాగలక్ష్మి, ఈఓపీఆర్డీ సత్యనారాయణ, ఇంజినీరింగ్ అసిస్టెంట్ వెంకటేష్ లు ఉన్నారు.

## గిరిశిఖర గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయండి:

**జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్:**

**పాడేరు, సెప్టెంబర్, 09, ప్రభాతవార్త**



గిరి శిఖర గ్రామాలు, కొండవాలు ప్రాంతాలలో నివాసం ఉండే ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావం జిల్లాపై ఎక్కువగా ఉందన్నారు. ఎడతెరిపిలేకుండా వర్షాలు కురుస్తున్నాయని స్పష్టం చేసారు. సోమ వారం ఉదయం కలెక్టరేట్ నుండి అధికారులతో టెలీ కాన్ఫెరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారులు, వంతెనలు ఎక్కడ తెగిపోయాయో వెంటనే సమాచారం అందించాలని స్పష్టం చేసారు. ప్రజలు కాలి నడకన, వాహనాలపైన వాగులు గెడ్డలు దాటకుండా చైతన్యవంతం చేయాలని సూచించారు. తెగిపోయిన గెడ్డలు, వాగుల వద్ద పోలీసు, రెవెన్యూ సిబ్బందిని నియమించాలని అన్నారు. క్షేత్ర స్థాయి అధికారులు, సిబ్బంది నిరంతరం కాజ్ వేలు, కల్వర్టుల పరిస్థితులను పరిశీలించి నివేధించాలని చెప్పారు. మండలాల్లో వర్షపాతం నమోదు సక్రమంగా చేయాలని పేర్కొన్నారు. పాడేరు డివిజన్లో తొమ్మిది చోట్ల, రంపచోడవరం డివిజన్లో ఏడు చోట్ల రకాపోకలకు అంతరాయం ఏర్పడిందన్నారు. ప్రమాదాలు తాగునీటి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. వ్యవసాయ, ఉద్యానవన అధికారులు పంటనష్టాలను నమోదు చేయాలన్నారు. జిల్లాలో ఉన్న ఐదు ఘాట్ రోడ్లలో వాహనాల రవాణాను నిషేదం పొడిగించాలని అన్నారు. నిత్యావసర సరుకులు, అత్యవసర సేవల వహనాలను అనుమతించాలని అధికారులను ఆదేశించారు. రహదారులు పునరుద్ధరణ పనులను యుద్ధ ప్రాతి పదికన చేపట్టాలని రాహదారులు భవనాలు, పంచాయితీ రాజ్, గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. రానున్న 24 గంటల్లో పునరుద్ధరణ పనులు పూర్తి చేసి రవాణా సదుపాయాలు మెరుగు పరచాలన్నారు. జోలా పుట్టు డ్యాం ఏడు గేట్లు ఎత్తి దిగువకు నీరు విడుదల చేస్తున్నారని లోతట్టు గ్రామాల ప్రజలకు అప్రమత్తంగా ఉండాలన్నారు. చింతూరు డివిజన్ శబరి సదికి 38 అడుగుల నీటి మట్టం పెరిగినందున ప్రభావిత గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాసం కల్పించాలన్నారు. రంపచోడవరం డివిజన్ లో అన్ని మండలాలలో నీటి ప్రవాహాలు అధికంగా ఉందని చెట్లు నేలకొరిగే అవకాశం ఉందని అవసరమైన చోట పునరావాసం కల్పించాలని పేర్కొన్నారు. పాడేరు డివిజన్ పాడు పడి భవనాలు, మట్టి నిర్మాణాలు, కల్వర్టులు పరిశీలించి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు చేపట్టాలన్నారు.మృతుని కుటుంబానికి రూ.5 లక్షలు పరిహారం జి.కె. వీధి మండలం గాలికొండ పంచాయతీ చట్రాపల్లి గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి కొండ చరియలు విరిగి పడి మృతి చెందిన కొర్రా 8(20) కుటుంబ సభ్యులకు జాతీయ, రాష్ట్ర విపత్తుల సంస్థ నిబంధనల మేరకు రూ.5 లక్షల ఎక్స్రేషియాను జిల్లా కలెక్టర్ ప్రకటించారు. మరో ముగ్గురు వ్యక్తులు కొర్రా పండన్న (60), కొర్రా సుమిత్ర (18) కొర్రా సుబ్బారావు (25) గాయ పడ్డారని వారిని సప్పర్ల ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలే చేర్పించి చికిత్స అందిస్తున్నారని, వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ్, డి. ఆర్. ఓ, బి. పద్మావతి, సిపి ఓ ఎస్. ఎస్. ఆర్.కె. పట్నాయక్, వివిధ ప్రాంతాల నుండి ఎస్పీ సుమీత్ బర్దార్, ఐటిడి ఏ పివోలు, కట్టా సింహాచలం, అపూర్వ భరత్, సబ్ కలెక్టర్లు కల్పశ్రీ, సౌర్యమన్ పటేల్, తాహశీల్దారులు, ఎంపిడి ఓలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానవంతెనల పై నుండి వరదనీరు...!

**స్తంభించిన రాకపోకలు - ప్రకటనలకే పరిమితమైన ప్రతిపాదనలు**

**కొయ్యూరు, సెప్టెంబర్, 09, ప్రభాతవార్త**



గత కొన్ని రోజులుగా కురుస్తున్న తుఫాను వర్షాల కారణంగా మండలంలో జనజీవనం స్తంభించిపోయింది. మండల కేంద్రమైన కొయ్యూరు, అలాగే కాకరపాడు గ్రామాల మధ్య గల రెండు ప్రధాన వంతెనల పై నుండి కూడా కాలువలు పొంగి ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. అధికారులు కూడా విధులకు హాజరవ్వడానికి ఆటంకం ఏర్పడింది. పొంగి ప్రవహిస్తున్న కాలువలను జీసీసీ మాజీ చైర్మన్ ఎంవీవీ ప్రసాద్, బీజేపీ నేత మేడిబోయిన చక్రరావు పరిశీలించారు. ప్రధాన వంతెనలను పునరుద్దరణ చేయాల్సి ఉందన్నారు. ఈ రెండు వంతెనలను రూ. 4కోట్లతో ఆధునీకరించడానికి ప్రతిపాదించినట్టు 4 సం.ల క్రితం అధికారులు ప్రకటించినా, కార్యరూపం దాల్చలేదు. చిన్న వర్షానికి కూడా ఈ వంతెనల పై నుండి కాలువలు ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోతున్నాయి. ఇదిలా ఉండగా ప్రస్తుత వర్షాలతో మండలంలోని గోపవరం గ్రామం పూర్తిగా జలమయమైంది. ఎం. భీమవరం, బూదరాళ్ళ, అంతాడ పంచాయతీల పరిధిలో కాలువలు పొంగి ప్రవహించడంతో గిరిజనులు అవస్థలు పడుతున్నారు. బూదరాళ్ళ ఘాట్లో కొండచరియలు, చెట్టు విరిగి పడటంతో వాహన రాకపోకలు నిలిచిపోయాయి. యు. చీడిపాలెం గొట్లుపాడు కాలువ ఉధృతంగా ప్రవహించింది. బూదరాళ్ల పంచాయతీ, వంతమర్రి లో వంతల బుజ్జిబాబు ఇల్లు వర్షానికి కూలిపోయింది. ఇదిలా ఉండగా రామరాజుపాలెం వంతెన కొట్టుకుపోవడంతో ప్రజలు ఇబ్బంది పడ్డారని, ఇది ప్రభుత్వ వైఫల్యమేనని అరకు మాజీ ఎంపీ భర్త, నేను సైతం చైర్మన్ కే శివప్రసాద్ ఆరోపించారు.

## నీటి ముంపునకు గురైన వరి పంట పొలాల పరిశీలించిన ఎమ్మెల్యే కొణతాల.

**కసింకోట సెప్టెంబర్, 09, ప్రభాతవార్త**



కసింకోట మండలంలోని ఎన్జీ పాలెం ఏనుగు తుని, తాళ్లపాలెం, గైతల పాలెం తదితర గ్రామాల్లో వర్షపు నీటి ముంపునకు గురైన వరి పంట పొలాలను ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల రైతులతో కొణతాల మాట్లాడారు. రైతులు నష్టపోయిన పంట పొలాలకు ప్రభుత్వం నుంచి పరిహారం అందే విధంగా కృషి చేస్తానని రైతులు ఎవరూ కూడా అధైర్యపడవద్దని భరోసా ఇచ్చారు. మండలం మొత్తం ఇప్పటికే వ్యవసాయ అధికారులు నీట మునిగిన పంట పొలాలను పరిశీలిస్తున్నారని తగిన సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఆయన వెంట జనసేన పార్టీ నాయకులు కలిగట్ల సింహాద్రి, రైతులు ఉన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేస్తే చర్యలే

**విశాఖ సిటీ పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక "కు 59 ఫిర్యాదులు**

**నగర పోలీస్ కమిషనర్ శంఖబత్ర బాగ్చి**

**విశాఖ క్రైమ్, సెప్టెంబర్, 09, ప్రభాతవార్త**







విశాఖ నగర పోలీస్ కమిషనరేట్ లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు 59 ఫిర్యాదులు వచ్చాయని నగర పోలీస్ కమిషనర్ శంఖబత్ర బాగ్చి తెలిపారు. కాన్ఫరెన్స్ హాల్లో సీపీ ఆధ్వర్యంలో జాయింట్ కమీషనర్ ఆఫ్ పోలీస్.ఫక్కిరప్ప, నగర సబ్–డివిజన్ ఏ.సి.పి లు , పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ లు, ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని 59 మంది నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ప్రతీ ఫిర్యాదును సీపీ స్వయంగా పరిశీలించి సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, బాధితుల సమస్యలను తక్షణం పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేస్తే తగు చర్యలు తీసుకోవడతాయని అధికారులకు స్పష్టమైన ఆదేశాలను జారీ చేసారు. వచ్చిన ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి , సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

## నీట మునిగిన వరిపంట పరిశీలన

**ఆనందపురం, సెప్టెంబర్, 09, ప్రభాతవాం**




తుపానుకు నీట మునిగిన వరిపంట ను వ్యవసాయాధికారులు సోమ వారం పరిశీలించారు. మండలంలోని బోని, వెల్లంకి, పొడుగుపాలెం గ్రామాలలో గల పంట పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి సంధ్యా రత్న ప్రభ మాట్లాడుతూ పొలాల్లో ముంపు నీరు తగ్గు ముఖం పడుతోందన్నారు. ప్రస్తుతానికి వారి పంటకు ఎటువంటి ఇబ్బందీ లేదని తెలిపారు. వర్షాలు తగ్గు ముఖం పట్టడంతో రైతులు పొలాల్లో ఉన్న నీరు బయటకు పోయే విధంగా కాలువలు తీసి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## బంగ్లమెట్ట వర్షాలకు జారిపడిన కొండ రాళ్ళు

**ఘటనా స్థలానికి చేరుకున్న 1వ వార్డు యూత్ ప్రెసిడెంట్**

**భీమునిపట్నం సెప్టెంబర్, 09, ప్రభాతవార్త**




జీవీఎంసీ ఫస్ట్ వార్డ్ బైపాస్ రోడ్డు ఆనుకొని ఉన్న బంగ్లా మెట్ట ప్రాంతంలో వరుసగా కురుస్తున్న వర్షాల కారణంగా కొండ రాళ్లు విరుగు పడుతున్నాయి స్థానిక నివాసముంటున్న ప్రజలు ఈ విషయం జీవీఎంసీ ఫస్ట్ డివిజన్ యూత్ అధ్యక్షుడు గరే సదానంద కి తెలియజేయగా వెంటనే విషయం తెలియగానే జీవీఎంసీ కమిషనర్ కనకమహాలక్ష్మి కి స్థానిక విఆర్ఓ రమేష్ వర్మ రాజు కి సచివాలయ సిబ్బందికి తెలియజేసి అధికారులను ఘటనా స్థలానికి తీసుకుని వెళ్లి పరిస్థితిని పరిశీలించడం జరిగింది జీవీఎంసీ కమిషనర్ పరిస్థితిని పరిశీలించి సర్వీస్ రోడ్డుపై రాకపోకలు నిలిపివేయడం జరిగింది పైన నివాసముంటున్న ప్రజలను నివాసాలు ఖాళీ చేసి స్థానికంగా బీసీ హాస్టల్లో నివాసం ఉండమని చెప్పడం జరిగింది సదానంద మాట్లాడుతూ స్థానిక ప్రజలు తెలియజేయడం వల్ల ఎవరికి ఎటువంటి అపాయం కలగకుండా ముందస్తు చర్యలుగా అధికారులతో మాట్లాడటం జరిగింది. అకాల వర్షాలు కారణంగా ఎవరికి ఏ ప్రమాదం జరగకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు ఎవరికి ఏ అవసరం వచ్చినా తక్షణమే నాకు తెలియజేయవలసిందిగా ప్రజలు కోరుకుంటున్నాను ఈ విషయంపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు అధికారులు పాల్గొన్నారు

## విజయవాడ వరద బాధితులకు ప్రభుత్వం ఏర్పాటుచేసిన నిత్యావసర సరుకులు పంపిణీ

**జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్**

**విశాఖపట్నం,సెప్టెంబర్, 09, ప్రభాతవార్త**



విజయవాడలో వరద బాధితులకు అందించు సహాయక చర్యల్లో భాగంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన నిత్యావసర సరుకులను వాహనాల ద్వారా బాధితుల ఇంటి వద్దకే పంపిణీ చేసే కార్యక్రమాన్ని చేపట్టడమైనదని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ విజయవాడ నుండి తెలిపారు.సోమవారం విజయవాడలోని వరద బాధితులకు రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి పర్యవేక్షణలో విజయవాడ 64 వార్డు కండ్రిక ఎన్. ఎస్.సి.బోస్ నగర్, ప్రజాశక్తి నగర్, మధురానగర్ తదితర ప్రాంతాలలోని బాధితులకు పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప చేతుల మీదుగా నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ బాధితులకు నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమంలో ఎన్డీఆర్ఎఫ్, పోలీస్, సచివాలయ కార్యదర్శుల సహకారంతో వరద బాధితుల ఇంటి వద్దకే అందిస్తున్నామని తెలిపారు. శాసన సభ్యులు ఆయా ప్రాంతాలను పరిశీలించి బాధితులకు అవసరమయ్యే మౌళిక సదుపాయాలను కల్పించాలని అధికారులను సూచించారని కమీషనరు తెలిపారు.అనంతరం ఆయా ప్రాంతాలలో వాలిన, విరిగిన విద్యుత్ స్తంభాలను గుర్తించి సంబంధిత విద్యుత్ శాఖ అధికారుల ద్వారా వాటిని పునరుద్దరించే ఏర్పాట్లను చేస్తున్నామని కమిషనర్ తెలిపారు

## అనితమ్మ విస్తృత పర్యటన.. ప్రమాద స్థాయిలో ఉన్న ఇదేసమ్మ వాగును పరిశీలించిన" అనితమ్మ"

**నక్కపల్లి, సెప్టెంబర్, 09, ప్రభాతవార్త**



పాయకరావుపేట నియోజకవర్గం లో ముంపు గురైన వివిధ ప్రాంతాలను రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనితమ్మ పెద్ద ఎత్తున పర్యటించారు. ఇందులో భాగంగా కోటవురట్ల మండలం ఇదేసమ్మ వాగు కోతకు గురవడంతో ఆమె జిల్లా కలెక్టర్ తో కలిసి పరిశీలించారు. యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించమని ఆదేశించారు జిల్లా ఎస్పీ దీపిక పాటిల్ ,కూటమి నాయకులు లాలం కాసినాయుడు, బోడపాటి శివ దత్తు ,జానకి శ్రీను, కొప్పిశెట్టి బుజ్జి, గొట్టివాడ బాబ్జి తదితరులు ఉన్నారు.

## కొండ చరియలు విరిగిపడి మృతి చెందిన కుటుంబానికి 10 లక్షలు ఎక్స్గ్రేషియా ప్రకటించాలి.

**చట్రాపల్లి గ్రామంలో సహాయక చర్యలు, నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలి**

**ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్**

**అరకులోయ, సెప్టెంబర్, 09, ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం గాలికొండ పంచాయితీ చట్రాపల్లి గ్రామంలో కురుస్తున్న భారీ వర్షానికి కొండ చరియలు విరిగిపడి, గ్రామం కొట్టుకుపోయిందని, ఈ ఘటనలో కొర్ర కుమారి ( 20 ) అనే మహిళా మృతి, చెందగా మరో ముగ్గురు తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నారని, మృతి చెందిన కొర్ర కుమారి కుటుంబానికి 10 లక్షల ఎక్స్రేషియా చెల్లించి, చట్రాపల్లి గ్రామంలో సహాయక చర్యలు చేపటి, నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలని ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ లు మాట్లాడుతూ చట్రాపల్లి గ్రామంలో కొండ చరియలు విరిగిపడి మృతి చెందిన కుటుంబానికి 10 లక్షలు ఎక్స్రేషియా ప్రకటించాలని, గ్రామంలో సహాయక చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఇళ్లు కోల్పోయిన ఆదివాసుల కుటుంబానికి ప్రభుత్వం కొత్త ఇల్లు మంజూరు చేయాలన్నారు. గాలికొండ పంచాయితీ చట్రాపల్లి గ్రామంలో సుమారు 30 ఆదివాసి కుటుంబాలు నివసిస్తున్నాయని, కురుస్తున్న భారీ వర్షాలకు కొండ చరియలు విరిగిపడి గ్రామం కొట్టుకుపోయిందని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి సురక్షిత ప్రాంతంలో మోడల్ కాలనీ నిర్మించి ఇవ్వాలని ఈ సందర్భంగా కిల్లో సురేంద్ర, పి బాలదేవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## వై సి పి రాష్ట్ర పద్మశాలి అనుబంధ విభాగం అధ్యక్షురాలు విజయలక్ష్మి కి శుభాకాంక్షలు

**అరకులోయ, ప్రభాతవార్త**



వై సి పి రాష్ట్ర పద్మశాలి అనుబంధ విభాగం అధ్యక్షురాలుగా నియమితులైన, రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ మాజీ అధ్యక్షురాలు జింక విజయలక్ష్మి కి వై సి పి చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు గెద్దం నరసింగరావు శుభాకాంక్షలు తెలియజేసారు. సోమవారం విలేకరుల తో నర్సింగరావు మాట్లాడుతూ వై సి పి రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు, పద్మశాలి అనుబంధ విభాగం అధ్యక్షురాలు గా నియమితులైన విజయలక్ష్మి కి జిల్లా చేనేత విభాగం తరుపున హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నా మన్నారు.

## గోస్తనీ నది ని ఆనుకుని ఉన్న ప్రాంతాన్ని పరిశీలిస్తున్న గంటా శ్రీనివాసరావు

**భీమునిపట్నం సెప్టెంబర్, 09, ప్రభాతవార్త**





టి.నగరపాలెము పంచాయతీ గోస్తనీ నది పరివాహక ప్రాంతం మన శాసన సభ్యులు శ్రీ గంటా శ్రీనివాసరావు , జిల్లా జాయింట్ కలెక్టర్ ,మండల ప్రజా పరిషత్ అధికారులు,మరియు ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు గ్రామ పర్యటనా చేసి స్థానిక నాయకులు పలు సమస్యలు మాట్లాడమైనది. గొల్లవీది గ్రామం దగ్గర శ్రీ రాధా కృష్ణ ఆలయం వద్ద నుంచి బాడా కాలువ వరకు రక్షణ గోడ నిర్మాణం, గోస్తనీ నది పై బ్రిడ్జి పూర్తి చేయాలని, గుమ్మడి పాపారావు ఇంటి దగ్గర నుంచి బోరింగ్ వరకు ప్రొటక్షన్ వాల్ మరియు దువ్వి అప్పన్న, రాము ఇంటి వద్ద సిమెంట్ రోడ్డు,కాలువ, ప్రొటక్షన్ వాల్ నిర్మాణం చేయాలని కోరడమైనది.... సంబంధిత అధికారులు సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు....ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ,జనసేన కూటమి నాయకులు,కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు అందరూ పాల్గొన్నారు....

## రక్షా ప్లాజా షాపు లీజుకై బహిరంగ వేలం కు ఆహ్వానం

**విశాఖ క్రైమ్, సెప్టెంబర్, 09, ప్రభాతవార్త**

విశాఖ నగరంలో రక్షా ప్లాజాలో ఉన్న షాపు నెం:25 (12 చ.అ %ఇ% 23 చ.అ) లీజు నిమిత్తం నిబంధనలకు లోబడి బహిరంగ వేలం నిర్వహించనున్నట్టు పరిపాలన విభాగపు అదనపు సహాయ పోలీస్ కమిషనర్ సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు .. సదరు షాపు అడ్వాన్స్ చెల్లించడంతో పాటుగా ప్రతీ ఏడాది 10 శాతం అద్దె పెంచబడునని పేర్కొన్నారు . కావున ఆసక్తి గల వారు ఈ నెల 11వ తేదీ ఉదయం 11 గంటలకు పోలీస్ బ్యారెక్స్ లో ఉన్న కాన్ఫరెన్స్ హాల్లో జరగబోయే బహిరంగ వేలంలో పాల్గొంటారని ప్రకటనలో తెలిపారు..

## ముంపు గురైన పొలాలను.. పరిశీలించిన "తాసిల్దార్ అంబేద్కర్"...

**నక్కపల్లి, సెప్టెంబర్, 09, ప్రభాతవార్త**



కథ పది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలం లోని గొడిచెర్ల, ఉద్దండ పురం ,గునుపూడి రెవెన్యూ పరిధిలో ఉన్న నీటితో నిండిన వరు పొలాలను తాసిల్దార్ అంబేద్కర్ సోమవారం పరిశీలించారు. ఆయనతో పాటు వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్ తో కలిసి నీటితో ఉన్న వరి పొలాలను పరిశీలించి వ్యవసాయ అధికారులు అడిగి పరిస్థితులు తెలుసుకున్నారు. వీరితో పాటు రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ ,మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు పొడగట్ల పాపారావు, సర్పంచ్ పొడగట్ల వెంకటేశ్వరరావు తో కలిసి వరి పొలాలను చూసి రైతులకు నష్టం జరగకుండా వారికి సహకారం అందించాలని రామకృష్ణ కోరారు. నిండిన పొలాల పరిస్థితులను మాజీ సర్పంచ్ పొడగట్ల వెంకటరమణ, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు వెంకటరమణ, జనసేన పార్టీ నాయకులు నల్లల రత్నాజీ లు కలసి నీటితో నిండిన పొలాలు పైనుంచి వస్తున్న నీటి ఉధృ ఇదే కొనసాగితే రైతులు నష్టపోతారని తాసిల్దార్ అంబేద్కర్ కు వివరించారు. పరిస్థితులను వ్యవసాయ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం వివరాలు తీసుకోవడం జరుగుతుందని ఆయన చెప్పారు.

## పి వి టి జి కుటుంబాలకు పీఎం జన్మన్ వికాస్ యువజన కింద పోడు పట్టాలు పంపిణీ చేయాలి

**అరకులోయ, సెప్టెంబర్, 09, ప్రభాతవార్త**



అరకులోయ మండలం లో పి. వి. టి.జి కుటుంబాలకు పీఎం జన్మన్ వికాస్ యోజన కింద పోడు భూమి పట్టలకు సర్వే చేసిన ప్రతి ఒక్కరికి కొండ పోడు పట్టాలు పంపిణి చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం మండల అధ్యక్షులు, సుంకర మెట్ట సర్పంచ్ గెమ్మెలి చిన్న బాబు డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని సుంకర మెట్ట పంచాయతీ దాబు గుడా గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, పంచాయతీలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ళు మంజూరు చేయాలన్నారు. మంజూరు అయి ఇప్పటి వరకు డబ్బులు అకౌంట్ లో పడని వారికీ తక్షణమే బిల్లులు చెల్లించాలన్నారు. ప్రస్తుతం పీఎం – జన్మన్ పథకం కింద ఒక ఇళ్ళు నిర్మాణనికి ఇస్తున్న 2 లక్ష ల 39 వేల రూపాయలు గిరిజన ప్రాంతంలో ఇల్లు నిర్మాణనికి ఏ మూలకి సరిపోవని చెప్పారు. ఒక్కో ఇల్లు నిర్మాణానికి 5 లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పీఎం –జన్మన్ హౌసింగ్ సర్వేలో సాంకేతిక కారణాలు వలన రిజెక్ట్ అయిన పేర్లు ను కూడా అర్హులుగా గుర్తించి ఇల్లు మంజూరు చేయాలన్నారు. మండల వ్యాప్తంగా అనేక పి.టీ.జి గ్రామాల్లో మౌలిక సదుపాయాలు లేవని, పీఎం– జన్మన్ పథకం కింద ప్రతి గిరిజన గ్రామానికి సీసీ రోడ్డు, డ్రైనేజీ, కొత్త విద్యుత్ స్తంబాలు ఏర్పాటు చేయాలని అన్నారు. .పీఎం –జన్మన్ యోజన లో భాగంగా ఎలక్షన్ కు ముందు సుంకర మెట్ట పంచాయతీ లో 98 పి.వి.టి. జి కుటుంబాలకు సర్వే చేసిన రైతులకు పోడు భూమి పట్టాలు పంపిణి చేయాలని, మండలంలో పీఎం –జన్మన్ యోజనలో పోడు భూమి పట్టాల కోసం సర్వే చేసిన అందరికి పోడు భూమి పట్టాలు పంపిణి చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని, లేని యెడల రైతులతో కలిసి ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో మండల తహశిల్దార్ కార్యాలయం ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఆనంద్ రావు, ప్రేమ్ కుమార్ విజయ్ తదితరులు పాల్గొన్నారు..

## అల్లూరిలో 12 చోట్లా కొండచరియలు విరిగి పడ్డాయ్

**జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ కు సమాచారం అందించిన (ఎంపిటిసి)**

**మోతూగూడెం, సెప్టెంబర్, 09, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా వై. రామవరం మండలం డొంకరాయి పరిధిలో గల బచ్చులూరు గ్రామం ని అనుకుని ఉన్న వలసగెడ్డ వాగు నిన్న రాత్రి కురిసిన భారీవర్షాలకు వరద ప్రవాహ ఉధృతి ఎక్కువై వలసగెడ్డ బ్రిడ్జి కి ఇరువైపులా గండిపడింది, సీలేరు నుండి ధారాకొండ మధ్యలో దాదాపు 12 చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి, వీటి కారణంగా భద్రాచలం – విశాఖపట్నం అంతరాష్ట్ర రహదారి లో రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. ఈ విషయమై స్థానిక ఎంపీటీసీ కరకా వెంకటరమణ జిల్లా కలెక్టర్ శ్రీ దినేష్ కుమార్ వారికి ఫోన్ ద్వారా సమాచారం అందించారు. సంబంధిత ఫోటోలు వీడియోలు పంపించి పరిస్థితి తీవ్రతను వివరించగా వెంటనే స్పందించిన కలెక్టర్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ వారిని పంపించి తగు చర్యలు చేపడతామని ఎంపీటీసీ రమణ కు హామీ ఇచ్చినట్లు తెలిపారు. అలాగే సీలేరు – ధారాకొండ ప్రధాన రహదారి లో ఏర్పడిన అడ్డంకులను విశాఖపట్నం వారితో మాట్లాడి తగు చర్యలు చేపడతాం అని తెలిపినట్లు ఎంపిటిసి తెలిపారు.

## నీట మునిగిన పంటలను పరిశీలించిన.. వ్యవసాయ శాఖ ఏడి శ్రీదేవి


**గొలుగొండ సెప్టెంబర్, 09, ప్రభాతవార్త**



తుఫాన్ ప్రభావంతో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పంట పొలాలు నీట మునిగాయి. వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీదేవి మండలంలో పర్యటించి లోతట్టు ప్రాంతాల్లో ఉన్న పంట పొలాలను పరిశీలించారు. రావణా పల్లి, పాకలపాడు చీడిగుమ్మల, కొత్త మల్లంపేట, అమ్మపేట గ్రామాల్లో ఏవో సుధారాణి తో కలిసి పర్యటించారు. గెడ్డలు ఉధృతంగా ప్రవహించడంతో పంట పొలాలు చాలావరకు నీట మునిగి కనిపిస్తున్నాయి. చెరువులను తలపిస్తున్న పొలాలను పరిశీలించి నీటి ప్రవాహానికి అనువుగా ఉండేలా చర్యలు తీసుకునేలా రైతులకు తగు సూచనలు సలహాలు అందించాలని మండల వ్యవసాయ అధికారిని సుధారాణికి ఆదేశించారు. అలాగే జరిగిన నష్టం గుర్తించి నమోదు చేయాలని, నీటి ప్రవాహానికి మేటలు ఏర్పడితే గుర్తించాలని అన్నారు. అయితే ప్రస్తుతం నాట్లు జరిగి 20 నుంచి 30 రోజులే అవుతుందని అన్నారు. ఆమె వెంట వ్యవసాయ శాఖ సహాయక సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబును జగన్ రెడ్డి అక్రమంగా అరెస్టు చేయించారు: మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్:

**పాడేరు, సెప్టెంబర్, 09, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరు కిడారి క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి,టీడీపీ అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని వైసీపీ జగన్ రెడ్డి అక్రమంగా స్కిల్ డెవలప్మెంట్ కేసులో అక్రమంగా అరెస్టు చేసి ఏడాది పూర్తి అయిందని స్కిల్ డెవలప్మెంట్ లో మూడు వందల కోట్లు అక్రమాలు జరిగాయని కేసులు పెట్టిన జగన్ రెడ్డికి ప్రజలు చీ కొట్టిన పరిస్థితి రాష్ట్రంలో చూశామని నిజమైన ప్రజా నాయకుడు చంద్రబాబేనని స్కిల్ డెవలప్మెంట్ కేసులో కనీసం నిరూపించుకోలేక కోర్టులో జగన్ రెడ్డికి లెంపకాయలు వేసిన పరిస్థితి ఏర్పడిందని రాష్ట్రంలో చంద్రబాబు లాంటి విజనరి లీడర్ ని ప్రజలు కావాలనున్నారని అన్నారు అదే విధంగా విజయవాడ పట్టణంలో భారీ వర్షాలకి ముంపుకు గురైతే కనీసం ప్రజా సమస్యలు పట్టించుకొని జగన్ రెడ్డినని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిద్రహారాలు లేకుండా ప్రజా క్షేమం కోసం ఆహారాత్రులు ప్రజల మధ్యలో ఉంటూన్న గొప్ప విజనరి నాయకుడని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో బాకూరు సర్పంచ్ బాకురు వెంకటరమణ రాజు, దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి,మాజీ సర్పంచ్ నరంజి ప్రసాద్,క్లస్టర్ రూడి త్రినాథ్, యూనిట్ ఇంచార్జి కిల్లో లైకోన్, టీడీపీ నాయకులు రామారావు, మురళ్ళి, కొర్ర సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో.. వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ ఏర్పాటు!

**గొలుగొండ సెప్టెంబర్, 09, ప్రభాతవార్త**

జిల్లా కేంద్రం అనకాపల్లిలో త్వరలో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ ఏర్పాటు చేస్తున్నారని సి డి పి ఓ శ్రీగౌరి ఒక ప్రకటనలో తెలిపారు. గొలుగొండ ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద సిడిపిఓ మాట్లాడుతూ అనకాపల్లి పరిసర ప్రాంతాలలో ఉద్యోగాలు చేసే వారి వసతి సౌకర్యం కోసం ఈ హాస్టల్లో ఏర్పాటు చేస్తున్నారన్నారు. సిడిపిఓ కార్యాలయం పరిధిలో ఉన్న నాతావరం,గొలుగొండ మండలాలకు చెందిన మహిళా ఉద్యోగులు అనకాపల్లి వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ లో ఉండవచ్చు అన్నారు. హాస్టల్ లో చేరడానికి ఆసక్తి కలిగిన వారు తమ అంగికారం తెలపడానికి వివరాలను గొలుగొండ ఐసీడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయము లో కానీ 833033676 ఫోన్ నెంబర్ ద్వారా కానీ తెలియపరచవచ్చని సీడీపీఓ శ్రీ గౌరి ఈ సందర్భంగా అన్నారు.

## నీట మునిగిన పంటలను పరిశీలించిన బుద్ధ



అయకాపల్లి, సెప్టెంబర్, 09, ప్రభాతవార్త

ఇటీవల వరుసగా కురుస్తున్న వర్షాలకు ముంపునకు గురైన పంట పొలాలను మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీష్ టీడీపీ నాయకులతో కలిసి పరిశీలించారు. గత మూడు రోజులుగా నదులు గెడ్డలు వాగులు, వంకలు తుఫాను వల్ల కురిసిన వర్షానికి అనకాపల్లి టౌన్ లో ఆ ఖండంలో 1200 ఎకరాల్లో వరి నాట్లు నీట మునిగిన విషయం రైతుల నుండి తెలుసుకొని మాజీ శాసనమండలి సభ్యులు నాగ జగదీష్, పట్టణ శాఖ అధ్యక్షుల దాడి జగన్నాథ సంపత్, పట్టణ శాఖ అధ్యక్షులు దాడి కే కే ఏ ఏ నారాయణరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు కలిసి ఆవ ఖండం లో రైతులతో కలిసి పంట పొలాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కోట్ని రామకృష్ణ, బొలిశెట్టి శ్రీనివాసరావు, కాంట్రేగుల సత్యనారాయణ, మల్ల గణేష్, కుప్పిలి జగన్నాథం, బోడి వెంకట్రావు, రైతు నాయకులు బుద్ధ మహాలక్ష్మి నాయుడు, యల్లమంచిలి బంగార్రాజు, బుద్ధ సోమేశ్వరరావు ఆవఖండం రైతులందరూ పాల్గొన్నారు.

## ఐటిడిఏ లో కంట్రోల్ రూం ఏర్పాటు: ఐటిడి ఏ పి ఓ వి. అభిషేక్:

పాడేరు, సెప్టెంబర్, 09, ప్రభాతవార్త

బంగాళా ఖాతం ఏర్పడిన అల్పపీడనం నేపధ్యంలో భారీ వర్షాలు కురుస్తున్నందున సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేసామని ఐటిడి ఏ పి. ఓ. వి. అభిషేక్ సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. మూడు షిఫ్టులలో సిబ్బంది అందుబాటులో ఉంటారని చెప్పారు. ఐటిడి ఏ పరిధిలో 11 మండలాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా సమాచారం వెంటనే అందించాలని కోరారు. ప్రతీ రోజు ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 3.00 గంటల వరకు జె. మాధవి, జూనియర్ అసిస్టెంట్ 7780361430, ఎ.ఎమ్.ఈశ్వరరావు జూనియర్ అసిస్టెంట్ 8500374633, సాయంత్రం 3.00 గంటల నుండి రాత్రి 8.00 గంటల వరకు ఎల్. దేవా పాత్రుడు జూనియర్ అసిస్టెంట్ 94418 42177, బి. చైతన్య జూనియర్ అసిస్టెంట్ 9494781751, రాత్రి 8.00 గంటల నుండి మరుసటి రోజు 8.00 గంటల వరకు పి. రవి కిరణ్ కంప్యూటర్ ఆపరేటర్, ఎం. ఎ. జిలాని జూనియర్ అసిస్టెంట్ 9492784678 ఫోను నంబర్లలో అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. కాల్ సెంటర్ ఏర్పాటు : జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో కాల్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉదయం 6.00 గంటల నుండి మరుసటి రోజు ఉదయం 6.00 గంటల వరకు జె. తేజేశ్వరరావు, కె. మధు సూదన్ (8688 158907 ) అందుబాటులో ఉంటారని చెప్పారు. అత్యవసర వైద్య సేవలు 08935 251 737, 6303921374 నంబర్లలో అందుబాటులో ఉంటారని చెప్పారు. అత్యవసర సేవలకు ఫోను సంబర్లకు ఫోను చేయాలని సూచించారు. ఎం హేమలత పరపాలనాధికారి 9441919730, కన్యాకుమారి 8688158907లను పర్యవేక్షణాధికారులుగా నియమించామని పి. ఓ పేర్కొన్నారు.

## చట్రపల్లి బాధితులను ఆదుకోవాలి: ఆదివాసి వికాస్ పరిషత్:

పాడేరు, సెప్టెంబర్, 09, ప్రభాతవార్త

జీకే వీధి మండలం గాలికొండ పంచాయతీ పరిధిలో గల చట్రపల్లి గ్రామం లో బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడడం, ఆదివారం కురిసిన భారీ వర్షం వలన కొండ చరియలు విరిగి చట్రపల్లి గ్రామంలో రెండు ఇళ్లను ధ్వంసం చేసింది ఏడు గురిని కొట్టుకుపోయారని మాత్రమే కాపాడగలిగారని ఇంకో ముగ్గురి ఆచూకీ ఇంకా దొరకలేదని ఆదివాసి వికాస్ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు అడపా బోజు నాయుడు,జిల్లా ప్రధాన కార్యదర్శి పి.చంద్రరావు, చింతపల్లి, జీకే వీధి, కొయ్యూరు మండల కన్వీనర్ ధరలమ్మ ,జిల్లామహిళాఅధ్యక్షులు సావిత్రి పేర్కొన్నారు.ఈ సంఘటనలో మేకలు ఆవులు చనిపోవడం,పంట కూడా ధ్వంసము అయిందని గ్రామ ప్రజలు తెలిపారన్నారు. ఈ సంఘటనలో నష్టపోయిన వారందరినీ ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. జిల్లా అధికారులు మరియు మండల అధికారులు వెంటనే గ్రామాన్ని సందర్శించి నష్టపోయిన వాళ్ళని వెంటనే పరిహారం అందేలా చూడాలని డిమాండ్ వాస్తు డిమాండ్ చేశారు. తాగునీరు ఆహారం అత్యవసర సరుకులు వెంటనే పంపిణీ చేయాలన్నారు.

## సురక్షిత డ్రైవింగ్ కేంద్రం ద్వారా నాలుగేళ్లలో 97,765 మందికి రహదారి భద్రత అవగాహన తరగతులు

మాధవధార, సెప్టెంబర్, 09,ప్రభాతవార్త



విశాఖ ఉప రవాణా శాఖ కార్యాలయంలో సురక్షిత డ్రైవింగ్ అవగాహన కేంద్రం ఏర్పాటు చేసి నాలుగేళ్లు గడిచిందని ఉప రవాణా కమీషనర్ రాజారత్నం తెలిపారు.సురక్షిత డ్రైవింగ్ అవగాహన కేంద్రం ద్వారా విశాఖ జిల్లాలో ఇప్పటి వరకు 97,765 మందికి అవగాహన కల్పించడం జరిగిందని రాజ రత్నం తెలియజేశారు.సురక్షిత డ్రైవింగ్ అవగాహన కేంద్రం ఏర్పాటు చేసి నాల్గవ వార్షికోత్సవం గడిచిన సందర్భంగా రహదారి భద్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మరియు హోండా మోటారు సైకిల్ ప్రైవేటు లిమిటెడ్ ఆధ్వర్యంలో ఎల్.ఎల్.ఆర్.కి హాజరయ్యే అభ్యర్థులకు అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో 2020వ సంవత్సరం ఈ డ్రైవింగ్ సెంటర్ ని ఉప రవాణా కమీషనర్ వారి కార్యాలయంలో ప్రారంభించడం జరిగిందని ఇందులో భాగంగా ఇప్పటి వరకు 97,765 మందికి అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా హోండా ట్రైనర్స్ అశోక్ మరియు చైతన్యలను డి.టి.సి అభినందించారు.ఈ సెంటర్ ద్వారా రహదారి భద్రత అవగాహన కార్యక్రమాలు కొనసాగుతాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్.టి.ఓ మనీషా,ఏ.ఓ లు ఐ రఘు బాబు.జి.కోటేశ్వరరావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళల ఫిర్యాదుల పట్ల చిన్నచూపు



**తూతూ మంత్రంగా మోసానికి పాల్పడిన వారిపై కేసులు నమోదు**


విశాఖ క్రైమ్, సెప్టెంబర్, 09, ప్రభాతవార్త

మహిళల ఫిర్యాదుల పట్ల కొన్ని పోలీస్ స్టేషన్లలో చిన్నచూపు చూస్తున్నారు. నిందితులతో కుమ్మక్కై తూతూ మంత్రంగా మహిళలను మోసం చేసిన వారిపై కేసులు నమోదు చేస్తున్నారు. పెళ్లి చేసుకుంటానని మహిళలను శారీరకంగా ఉపయోగించుకొని మోసం చేసిన వారిపై సెక్షన్ 376 వేయకుండా బెయిలబుల్ సెక్షన్లు వేస్తున్నారు. సరిగ్గా ఇటువంటి కేసును కంచరపాలెం పోలీసులు నమోదు చేయడంతో బాధితురాలు గగ్గోలు పెడుతోంది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక కైలాసపురంలో నివాసముంటున్న ధనలక్ష్మికి గతంలో వివాహమై భర్తతో విడాకులు తీసుకొని కన్నవారి ఇంటి వద్ద ఉంటుంది. ఈమెకు ఒక కుమార్తె కూడా ఉంది. ఇది ఇలా ఉండగా గంగవరం దిబ్బపాలెం ప్రాంతానికి చెందిన కొవిరి మాధవరావు నాలుగేళ్ల క్రితం ధనలక్ష్మిని పరిచయం చేసుకొని ఆమె భర్తతో విడాకులు తీసుకుని ఉండటి తెలుసుకొని పెళ్లి చేసుకుంటానని ఆమెని లోబర్చుకున్నాడు. ధనలక్ష్మి కుమార్తె పేరుతో బ్యాంకులో ఉన్న నగదును ఉద్యోగం ఇప్పిస్తానని మాధవరావు ఆమె నుండి కాజేశాడు. అతనికి వివాహమైన భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారని తెలుసుకొని, తనని ఎందుకు మోసం చేశావని ధనలక్ష్మి నిలదీస్తే, ఉద్యోగం కోసం తీసుకున్న డబ్బులు తిరిగి ఇమ్మని మాధవరావును అడిగింది. ఈ తరుణంలో మాధవరావు ఆమెతో కలిసి ఉన్న ఫోటోలను వీడియోలను తీసి అందరికి షేర్ చేస్తూ బ్లాక్మెయిలింగ్ చేస్తున్నాడని ధనలక్ష్మి పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కంచరపాలెం పోలీసులు నిందితుడిపై సెక్షన్ 376 వేయకుండా బెయిలబుల్ సెక్షన్ల వేసి కేసు కట్టడం పై ఆరోపణలు బలం చేకూర్చింది.

**రౌడీ షీటర్ తో కుమ్మక్కై ఫిర్యాదు తారుమారు...!**

స్థానికంగా ఉన్న ఓ రౌడీ షీటర్ నిందితునికి పక్షాన పలుకుతూ ఫిర్యాదును తారుమారు చేసినట్టు బాధితురాలు చెబుతోంది. వాస్తవానికి ధనలక్ష్మిని పెళ్లి చేసుకుంటానని శారీరకంగా, ఆమెను లోబర్చుకొని మోసం చేసినట్లు సీపీకి ఇచ్చిన ఫిర్యాదులో బాధితురాలు పేర్కొన్నారు. సిపి నుండి వచ్చిన ఫిర్యాదులో పై విషయం లేకుండా అక్కడ ఎస్సైని రౌడీ షీటర్ మేనేజ్ చేయించి సీబిని తప్పుదోవ పట్టించారని ఆమె ఆరోపిస్తుంది. తనకు న్యాయం చేస్తారని నమ్మించి పలుమార్లు లైంగికంగా అనుభవించి మోసం చేశాడని, కాని డబ్బులు తీసుకొని మోసం చేసినట్లు, వీడియో ఫోటోలతో బ్లాక్మెయిలింగ్ కి పాల్పడినట్లు బెయిలబుల్ సెక్షన్లు మాధవరావుపై పోలీసులు నమోదు చేయడంలో రౌడీ షీటర్ పాత్ర ఉందని ఆమె ఆరోపిస్తోంది. అందుచేతనే మాధవరావుపై పెళ్లి చేసుకుని మోసం చేసినట్టు నాన్ బెయిలబుల్ సెక్షన్లు వేయలేదని ఆమె తెలిపారు. అంతే కాకుండా మాధవరావుపై మాధవరావు వత్తాసుగా రౌడీ షీటర్ స్టేషన్ వద్ద హల్చల్ చేస్తూ తనను, తన అండగా నిలిచిన వారిని బెదిరించినట్టు ఆమె తెలిపారు. ఫిర్యాదులో అది కూడా పేర్కొన్నారు, రౌడీ షీటర్ బెదిరించిన విషయాన్ని ఫిర్యాదులో తొలగించారు, పైగా ఎస్సై ద్వారా తెలుసుకున్న సదరు రౌడీ షీటర్, తన అనుచరులతో స్టేషన్ బయట దౌర్జన్యానికి దిగారని ఆమె వాపోయింది. ఒంటరి మహిళలను లోబరుచుకొని అన్ని రకాలుగా మోసం చేసిన వారిపై, డబ్బులు మేటర్ అన్నట్టు పోలీసులు కేసులను నీరు గారుస్తున్నారని, ఇలాగైతే మహిళలకు న్యాయం ఎక్కడ నుంచి జరుగుతుందని ఆమె కంటనీరు పెట్టుకున్నారు. దీనిపై ఎస్సైని వివరణ కోరగా ధనలక్ష్మి మొదట ఇచ్చిన ఫిర్యాదు మేరకే సిఐ భాస్కరరావు సి పి, డి సి పి లతో మాట్లాడి కేసు నమోదు చేసినట్లు చెప్పడం విశేషం. వాస్తవానికి సీపీకి ఇచ్చిన ఫిర్యాదులో పెళ్లి చేసుకుంటానని మోసం చేశాడని, రౌడీ షీటర్ స్టేషన్ వద్ద బెదిరించారని బాధితురాలు పేర్కొంది. వాటి మీద సెక్షన్లు వేసి కేసు కట్టకుండా బెయిలబుల్ సెక్షన్లు వేయడం చర్చనీయమైంది.

## మన్యంలో కుండపోతవాన డుడుమ జోలాపుట్టు జలాశయాలకు భారీగా పోటెత్తుతున్న వరద నీరు......



ముంచంగిపుట్టు, సెప్టెంబర్, 09, ప్రభాతవార్త

మన్యంలో ఎడతెరిపి లేకుండా కుండ పోతగా వానలు కురుస్తుండటంతో మన్యంలోని వాగులు గెడ్డలు ప్రమాద స్థాయిలో పొంగి ప్రవహిస్తున్నాయి. ఆదివారం తెల్లవారుజాము మూడు గంటల నుండి కుండపోత వాన కురుస్తుండటంతో గెడ్డలు మరింత ఉధృతంగా ప్రమాద స్థాయిలో ప్రవహిస్తున్నాయి దీంతో నదీ పరివాహక ప్రాంత ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. నదీ పరివాహక ప్రాంతాల్లో వర్షాలు ఎడతెరిపి లేకుండా కురుస్తుండడంతో మత్స్య గెడ్డ ప్రమాద స్థాయిలో ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో మాచ్ ఖండ్ జలవిద్యుత్ కేంద్రానికి నిరంతరంగా జోలాపుట్టు, డుడుమ జలాశయాలకు భారీగా వరద నీరు పోటెత్తుతుంది. దీంతో అప్రమత్తమైన ప్రాజెక్ట్ అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ఆదివారం తెల్లవారుజాము మూడు గంటల నుండి సోమవారం ఉదయం కుండపోతగా వర్షం కురవడంతో ఆంధ్రా –ఒడిశా రాష్ట్రాల సంయుక్తంగా నిర్వహిస్తున్న మాచ్ ఖండ్ జలవిద్యుత్ కేంద్రానికి జోలాపుట్టు డుడుమ జలాశయాలకు భారీగా వరదనీరు పోటెత్తింది దీంతో రెండు జలాశయాల్లో నీటి నిల్వలు ప్రమాద స్థాయికి చేరుకున్నాయి. దీంతో వరద నీరు గెడ్డ ద్వారా కిందకు ప్రవహిస్తోంది. దీంతో జలాశయం నీటి నిల్వ సామర్థ్యం ప్రమాదకరంగా మారింది. దీంతో జలాశయం పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 2590 అడుగులు కాగా సోమవారం సాయంత్రం నాటికి నీటి సామర్థ్యం 2589.40 అడుగులకు చేరింది. అప్రమత్తమైన జలాశయ సిబ్బంది అధికారులు 3,5,7 8 నెంబర్ల గేట్లను ఎత్తి 40వేల క్యూసెక్కుల నీటిని దిగువన ఉన్న బలిమెల జలాశయానికి భారీగా వరద నీటిని విడుదల చేస్తున్నారు.జోలా పుట్టు జలాశయం నీటి మట్టం సైతం ప్రమాద స్థాయికి చేరుకోవడంతో జోలా పుట్టు జలాశయం నీటి సామర్థ్యం 2750 అడుగులు కాగా సోమవారం సాయంత్రం 7 గంటల సమయానికి 2749.20 అడుగులకు నీటిమట్టం చేరుకుంది. దీంతో ఒడిశా భూభాగంలో ఉన్న స్పిల్ వే జలాశయం నుండి 6 గేట్లు ఎత్తి 44 వేల 500 వందల క్యూసెక్కుల నీరు, ఆంధ్ర భూభాగంలో ఉన్న డ్యాం ద్వారా 4వేల 500 వందల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఎడతెరిపిలేకుండా కురుస్తుండడంతో వరద నీటి ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉండడంతో జలాశయ సిబ్బంది అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు జలాశయాలలో నీటి నిల్వలను పరిశీలిస్తున్నారు. నీటిమట్టం పెరుగుదలను బట్టి నీటి విడుదలకు చర్యలు తీసుకుంటున్నామని ప్రాజెక్టు జలాశయ అధికారులు సిబ్బంది తెలిపారు.

**ప్రమాద స్థాయిలో సుజన కోట మత్స్యగెడ్డ....**

**భయాందోళనలో సుజన కోట పంచాయతీ ప్రజలు....**

ఆదివారం బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా తెల్లవారు జాము మూడు గంటల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మత్స్య గెడ్డ పరవళ్ళ ప్రాంతవ్యాప్త పాత సుజన కోట, పరిసర ప్రాంతాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. మత్స్యగెడ్డ ప్రమాద స్థాయిలో ప్రవహిస్తూ సుజన కోట గ్రామాన్ని తాకుతుంది. నీటిమట్టం అధికంగా పెరగడంతో పొంగిపొర్లుతూ గెడ్డ ప్రవాహం గ్రామంలో ఉన్న గృహాల వైపు నీరు అధికంగా చేరుతోంది. ఇదే స్థాయిలో సోమవారం రాత్రి కూడా వర్షం గాని కురిస్తే నది పరివాహక ప్రాంతంలో ఉన్న ఇళ్లు దెబ్బతినే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల అధికారులు స్పందించి జోలా పుట్టు డ్యాం గేట్లు ఎత్తి నీటి ఉధృతిని తగ్గించాలని సుజన కోట ప్రజలు కోరుతున్నారు.

**సుజన కోట పంచాయతీ ప్రజలను అప్రమత్తం చేసిన సర్పంచ్ వెంగల రమేష్...**

రెండు రోజులపాటు భారీవర్ష సూచన ఉన్న దృష్ట్యా పంచాయతీ ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని నదీ పరివాహక ప్రాంతాల్లో ఉన్న ప్రజలు ఎవ్వరూ ప్రమాద ప్రాంతాలకు వెళ్లరాదని ప్రయాణం చేయరాదని మత్స్యకారులు ఎవరూ చేపల వేటకు వెళ్ళవద్దని సర్పంచ్ వెంగళ . రమేష్ పంచాయతీ ప్రజలకు అప్రమత్తం చేస్తూ పలు సూచనలు చేశారు. అదేవిధంగా వినాయక నిమజ్జనం చేసేవారు సైతం గెడ్డ లోపలికి వెళ్లవద్దని ఆయన సూచించారు.

## సర్పానది పరివాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులు



మాకవరపాలెం, సెప్టెంబర్, 09, ప్రభాతవార్త

మాకవరపాలెం మండలంలో గత మూడు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు వాగులు గెడ్డలు పొంగి పొర్లుతున్నాయి . ఈ మేరకు సోమవారం మండల ప్రత్యేక అధికారి కె.మనోరమ తహసిల్దార్ ఎం వి వి ప్రసాదరావు ఎండిఓ సీతామహాలక్ష్మి ఆధ్వర్యంలో ముంపు ప్రాంతాలను సందర్శించారు. మండలంలో సర్పానది పరివాహక గ్రామాలైన తాడపాల ఈ కోడూరు గ్రామాలను అధికారులు సందర్శించి అక్కడ పరిస్థితిని పరిశీలించారు. తాడపాల గ్రామంలో సర్ప నది ఉధృతంగా పరవహించే అవకాశం ఉన్నందున ప్రజలు రైతులు అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ తెలిపారు. మండలంలోని జి కోడూరులో జాగారం గెడ్డ గతంలో వర్షాలకు దెబ్బతిన్న గట్టు శిథిలం అవడంతో నీరు పొలాల గుండా ప్రవహిస్తుందని కోడూరు రైతులు అధికారులకు తెలియజేశారు. వర్షాలు పడుతున్న సమయంలో చెరువులు వాగులు నిండి ప్రమాదం సంభవించే అవకాశం ఉందని రైతులు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తాసిల్దార్ తెలియజేశారు. గ్రామాల్లో ఎటువంటి సమస్య తలెత్తిన వెంటనే అధికారులకు తెలియజేయాలన్నారు. ఇప్పటికే ముంపు గ్రామాలను గుర్తించి గ్రామ స్థాయి అధికారులను అప్రమత్తం చేసినట్లు తాసిల్దార్ తెలియజేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి చిరంజీవి గ్రామ రెవెన్యూ అధికారులు రైతులు ప్రజలు పాల్గొన్నారు.

## ద్వారక సీఐగా బాధ్యతలు తీసుకున్న డి.వి.రమణ



విశాఖ క్రైమ్, సెప్టెంబర్, 09, ప్రభాతవార్త

ద్వారక పోలీస్ స్టేషన్ సీఐగా బాధ్యతలు డి.వి.రమణ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం మీడియాతో మాట్లాడుతూ ప్రజల రక్షణ కోసం నిరంతరం పనిచేస్తానన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతామన్నారు. వినాయక చవితి నిమజ్జనం సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. ముఖ్యంగా ద్వారకా పరిధిలో ఆర్థికపరమైన మోసాలకు సంబంధించిన ఫిర్యాదులు ఎక్కువగా వస్తాయని, వాటిపై తక్షణమే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అదేవిధంగా శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని, మత్తుపదార్థాలకు బానిసకావొద్దని ఆయన సూచించారు. గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలని అక్రమంగా తరలించిన, వినియోగించిన తమకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తానని, స్నేహపూర్వకమైన పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యతను ఇస్తామని స్పష్టం చేశారు.

## ఏది పోలీస్ భద్రత

**నిమజ్జనాల్లో కనిపించారేమి - రోడ్లు బారులు తీరి ఉన్నా అదుపు చేసేనాథులెక్కడ**

**గందరగోళంలో గణేష్ ఉత్సవ నిర్వాహకులు ప్రజలు - పెదవాల్తేరు, ఆర్టీసీ డిపో వెనక సముద్ర తీరంలో భక్తుల ఇబ్బందులు**

విశాఖ క్రైమ్, సెప్టెంబర్, 09, ప్రభాతవార్త


వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకునేందుకు అవసరమైన అనుమతులకు యాప్ రూపొందించడం సాక్షాత్తూ హెూమ్ మంత్రి ప్రారంభించారు. ఇంత వరకూ బాగానే ఉన్నా ఆ తరువాత ఉండాల్సిన పోలీస్ పాత్ర కనిపించలేదనే అపవాదు గట్టిగా వినిపిస్తోంది. అన్నీ అవసరం మేరకు తీసుకుని అనుమతులు ఇవ్వడం అయితే ఇచ్చారు కానీ నిర్వహణ ఎలా ఉంది, అనుపు ఎలా జరుగు తుంది అనేది పర్యవేక్షించడం లో మాత్రం పోలీస్ యంత్రాంగం పూర్తిగా విఫలం కావడం దేనికి సంకేతం అనుకోవాలో తెలీడం లేదని అంటున్నారు. వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించే వారు అనుసరించాల్సిన విధి విధానాలను పకడ్బందీగా రూపొందించిన పోలీస్ యంత్రాంగం వారు అమలు సంగతి ఎందుకు గాలికి వదిలేశారన్నది పెద్ద అంశంగా ఉంది. బీచ్ రోడ్డుకు విగ్రహాల అనుపుకి సిద్ధం అయ్యే నిర్వాహకులు పెద జాలరి పేట వంటి మార్గాల్లో వెళ్ళేటప్పుడు ఎవ్వరినీ ఎవ్వరూ క్రమ పద్ధతిలో పంపే వారు ఎక్కడా లేరు. ఎవరి ఇస్తాను రాజ్యం వారు డప్పులు, డాన్సులు, ఊరేగింపులు, సౌండ్స్ ఇలా ఎవ్వరూ విషయంలోనూ తగ్గకుండా ఇష్టానుసారం చొచ్చుకు పోయి తగాదాలు పడ్డారు. కొట్టుకున్నారు. ఎగబడి కలబడి కమ్మేసుకుని కబలించేసి రోడ్లపై దొర్లుతూ దేవుని అనుపు సంగతి మార్చి పోయి అనేకమంది విచ్చలవిడిగా రెచ్చిపోయారు. అయినా అదుపు చేసే వారు లేక ఎవ్వరూ ఎవ్వరికీ భయపడక అడ్డూ అదుపూ లేక విచ్చలవిడిగా పెట్రెగిపోవడం తో ఆ వైపుగా వచ్చిన వాళ్ళూ ఇలాంటివి ఊహించని సాధారణ నిర్వాహకులు ఖిన్నులయ్యారు. కను చూపు దూరంలో పోలీస్ అనే వారు లేక ఏం జరుగుతుందో తెలీని గందర గోళం లో సుమారు రెండు కిలోమీటర్ల మేర రోడ్డు దిగ్బంధమై పోయి ఎం జరుగుతుందో తెలీని పరిస్థితి అయిపోయి అందరూ ఇబ్బందులు పడ్డారు. నిర్వాహకులలో గణపతి విగ్రహాలతో కూడా వెళ్లిన ఆడపిల్లలు మహిళలు పడ్డ అబ్బందులు అన్ని ఇన్నని కావు. కొత్త పోలీస్ బాస్ వచ్చాక ఇలా జరగడం ఏమిటని అదరిలోనూ సందేహాలు వెల్లువవుతున్నాయి.

**పెదవాల్తేరు, ఆర్టీసీ డిపో వెనక సముద్ర తీరంలో భక్తుల ఇబ్బందులు :**

వినాయకుని నిమజ్జనం బందోబస్తులో పోలీసులు ఫెయిల్ అయినట్టు సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. వినాయకుని ఉత్సవాలు పురస్కరించుకొని అన్నీ బీచ్ పాయింట్లలో విగ్రహాల నిమజ్జనం సందర్భంగా ఎటువంటి అపశృతి జరగకుండా ఉండేందుకు నగర పోలీస్ కమిషనర్ పలు సూచనలు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే వీటిని కొందరు పోలీసులు గాలికి వదిలేసి నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తుండడంతో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వినాయక విగ్రహాల నిమజ్జనానికి సంబంధించి బీచ్ లో అనుపు కోసం పెదవాల్తేరు, ఆర్టీసీ డిపో వెనక సముద్ర తీరం కేటాయించిన విషయం తెలిసిందే. అయితే ఇక్కడికి వచ్చే వినాయకుని విగ్రహాల తరలింపు సందర్భంగా ట్రాఫిక్ ఏర్పాట్లు చూడడంలో పోలీసులు ఫెయిల్ అయ్యారని వినాయకుని ఉత్సవాల నిర్వాహకులు అంటున్నారు. ముఖ్యంగా ట్రాఫిక్ నియంత్రణకు సంబంధించిన బారికెట్లను పోలీసులు సరిగ్గా సద్వినియోగం చేయకపోవడంతో అటువైపుగా వెళ్లే వాహన, పాదచారులకు సముద్రం వైపు తరలించే వినాయకుని నిమజ్జనాల విగ్రహాలతో ట్రాఫిక్ సమస్య సోమవారం నెలకొంది. పైగా తమకు కావలసిన వారి వినాయక విగ్రహాలను పోలీసులు నిమజ్జనంలోకి తరలించడంపై కొందరు అసహనం వ్యక్తం చేస్తున్నారు. నగర పోలీస్ కమిషనర్ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజాసేవే పరమ విధిగా విధులు నిర్వహిస్తున్న సమయంలో పై విధంగా కొందరు పోలీసులు నిమజ్జన తరలింపులో వ్యవహరించడం గమనార్హం.

## గెడ్డలో కొట్టుకు పోతున్నయువకుడ్ని సాహసించి కాపాడిన పాడేరు ఎమ్మెల్యే

### మత్యరాస విశ్వేశ్వరరాజు:



పాడేరు, ప్రభాతవార్త

బిఏజెన్సీలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు పాడేరు రాయిగెడ్డ బ్రిడ్జి ప్రమాద కారణంగా శరవేగంగా పొంగి ప్రవహిస్తున్న రాయిగెడ్డ బ్రిడ్జిపై నుంచి ఒక యువకుడు బైక్ తో గెడ్డ దాటేందుకు. వెళుతున్న యువకుడిని పాడేరు ఎమ్మెల్యే మత్యరాస విశ్వేశ్వరరాజు వారిస్తున్నా ఆయువకుడు ఎమ్మెల్యే మాట వినకుండా వెళ్ళాడు. దీంతో గెడ్డ వరద ప్రవాహం వేగంగా ఉండటంతో యువకుడు బైక్ నీటి ప్రవాహానికి కొట్టుకు పోతున్న సమయం లో పాడేరు ఎమ్మెల్యే మత్యరాస విశ్వేశ్వరరాజు సాహసించి వరద నీటి ప్రవాహం వేగంగా ప్రవహిస్తున్న ఆ యువకుడ్ని కొట్టుకు పోకుండా కాపాడేందుకు ఎమ్మెల్యే సాహసం తో అయువకుడు వరకూ వెళ్లి బైక్,యువకుడు కొట్టుకు పోకుండా ఎమ్మెల్యే బైకును పట్టుకుని యువకుడు కొట్టుకు పోకుండా సాహసించి ఒడ్డుకు తీసుకు వచ్చారు.ఐతే బైక్ కొట్టుకు పోతున్న సమయంలో ఎమ్మెల్యే,స్థానికులు ఎంత చెప్పినా వినకుండా బైకు ను ఒడ్డుకు తీసుకు రావడానికి మళ్ళీ వెళ్లగా బైకు తో పాటు అందరూ చూస్తుండగా కొట్టుకు పోయాడు.దీంతో కొట్టుకు పోతున్న యువకుడ్ని స్థానికులు గెడ్డలో దూకి కొట్టుకు పోకుండా ప్రాణాలతో కాపాడారు. అయితే బైక్ మాత్రం గెడ్డలో కొట్టుకు పోయింది.యువకుడ్ని కాపాడేందుకు ఎమ్మెల్యే సాహసం చేసి ప్రాణాలకు సైతం తెగించి యువకుడిని కాపాడేందుకు సాహసించడం తో అక్కడ ఉన్న వారంతా ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజును ప్రత్యేకంగా అభినందించారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు పక్కా ఓటరు జాబితా తయారు:




**జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్:**

పాడేరు, సెప్టెంబర్, 09, ప్రభాతవార్త

స్థానిక సంస్థల ఎన్నికలలోపు పక్కా ఓటరు జాబితా సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ స్పష్టం చేసారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ అధికారులు, వివిద రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు జాబితా తయారీపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కచ్చితమై జాబితా తయారు చేయడానికి రాజకీయ పార్టీలు సహకరించాలని అన్నారు. ఇంటింటికి వెళ్లి ఓటరు నమోదు ప్రక్రియకు వెళ్లినపుడు 1686 మంది అందుబాటులో లేరని, 390 మంది తరలి వెళ్లారని, 1387 మంది మృతి చెందారని చెప్పారు. 577 మంది ఓటర్లకు ఫోటోలు సక్రమంగా లేవన్నారు. వాటిని సవరిస్తామని చెప్పారు. డూప్లికేట్ ఓటర్లు, మృతి చెందిన ఓటర్లను ఓటరు జాబితా నుండి తొలగిస్తామన్నారు. మూడు నియోజక వర్గాలలో 2424 మందికి ఒకే విధమైన ఫోటోలు ఉన్నాయని అన్నారు.ఓటరు నమోదుపై బూతు స్థాయి అధికారులకు ఓటరు నమోదుపై శిక్షణ అందిస్తామన్నారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ్, డి. ఆర్. ఓ. బి. పద్మావతి, వివిద రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


## నక్కపల్లి లో జనావాణి కార్యక్రమం..



నక్కపల్లి, సెప్టెంబర్, 09, ప్రభాతవార్త

జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు నక్కపల్లి పార్టీ కార్యాలయంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి బోడపాటి శివ దత్తు జనావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారి నుంచి వినతలు స్వీకరించారు. ఆయనతోపాటు జనసేన పార్టీ నాయకులు ఆకేటి గోవిందరావు, పాము గణేశ్వరరావు, యలమంచిలి చంద్రరావు తదితరులు ఉన్నారు.

## 53 మందిని జీవీఎంసీ ఏర్పాటుచేసిన పునరవాస కేంద్రాలకు తరలింపు.



**- జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి**

విశాఖపట్నం,సెప్టెంబర్, 09, ప్రభాతవార్త

నగరంలో వర్షాలు పడుతున్న దృష్ట్యా కొండవాలు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేశామని, ప్రస్తుతం 45 మందిని జీవీఎంసీ ఏర్పాటుచేసిన పునరవాస కేంద్రాలకు తరలించామని జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా జీవీఎంసీ అదనపు కమిషనర్ మాట్లాడుతూ ఆదివారం నగరం లో ఎడతెరపిలేని వర్షం కారణంగా 8వ జోన్ 91వ వార్డు పరిధిలోని రామకృష్ణ నగర్ సమీపంలో కొండవాలు యొక్క రక్షణ గోడ జారినందున ఆ ప్రాంతంలోని 38 మందిని అప్రమత్తం చేసి జీవీఎంసీ ఏర్పాటుచేసిన గోపాలపట్నం మండల ప్రజా పరిషత్ పాఠశాలకు తరలించగా వారు ఆశ్రయం పొందుతున్నారని, అలాగే జోన్-1 తగరపువలస పబ్లిక్ లైబ్రరీలో ఏడుగురును, జోన్-2 13వ వార్డులో జైభీమ్ నగర్ ప్రాంతం లో నున్న 8 కుటుంబాలు చెందిన 20 మందిని పునరావాస కేంద్రాలకు తరలించి వారికి వసతితో పాటు భోజనం, తాగునీరు, మరుగుదొడ్లు, వైద్యం మొదలైన మౌలిక సదుపాయాలను కల్పించామన్నారు. నగరంలో వర్షాభావ పరిస్థితులు ఉన్నందున ముందస్తుగా 80 పునరావాస కేంద్రాలను సిద్ధం చేశామని, పునరవాస కేంద్రాలలో నున్న ప్రజలు ఆందోళనకు గురికాకుండా వారికి కౌన్సిలింగు చేస్తున్నామని ఆయన తెలిపారు. అలాగే కాలువలలో, ఎర్రిగెడ్డ లో వ్యర్థాలను లేకుండా ఎప్పటికప్పుడు యుద్ధ ప్రాతిపదికన తొలగిస్తున్నామని ఆయన తెలిపారు. నగరం లో వర్షాలు ప్రారంభమైన నుండి జివిఎంసి అధికారులు, జోనల్ కమీషనర్లు, కొండవాలు, లోతట్టు ప్రాంతాలను పర్యటిస్తూ ప్రజలను అప్రమత్తం నిరంతరం చేపడుతున్నారన్నారు. వర్షాలు కురిసే అవకాశం వున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రమాదాలు సంభవించే వరకు వేచి ఉండకుండా ముందస్తుగా పునరవాస కేంద్రాలకు ఆశ్రయం పొందేదుకు కొండవాలు, లోతట్టు ప్రాంతాల ప్రజలు జివిఎంసి అధికారులకు తెలియపరచాలన్నారు. అత్యవసరమైనచో జివిఎంసి టోల్ ఫ్రీ నెంబరు 1800 4250 0009 కు ఫోన్ చేసి ప్రజలు సమాచారాన్ని తెలియచేయాలని అదనపు కమీషనరు తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమ్మె తత్కాలీకంగా వాయిదా: సిఐటియు, ఎఐటియుసి:




పాడేరు, సెప్టెంబర్, 09, ప్రభాతవార్త

ఈనెల 7వ తేదీ తర్వాత ఏ రోజైనా సమస్యలు పరిష్కారం కై బకాయి పడ్డ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సమ్మె చేయాలని నిర్ణయించాం. కాంట్రాక్ట్, ఉద్యోగ వేతనాలు ఆరు నెలలు, ఔట్ సోర్సింగ్ కార్మికులకు అకౌంట్ లో ఒక నెల జీతం బకాయి చెల్లించడంతో పాటు మిగిలిన ఐదు నెల్లలు బకాయి చెల్లిస్తామని చెప్పడంతో పాటు తుపాన్ కారణంగా రోగాలతో వచ్చే ప్రజలకు ఇబ్బంది లేకుండా అందుబాటులో ఉంటామని చెప్పి సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని, సిఐటియు జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్ సుందర్రావు, ఎ ఐ టి యు సి కో కన్వీనర్ అమర్ సోమవారం పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంటాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేసి ప్రతి నెల వేతనాలు చెల్లించాలని భవిష్యత్ లో ఉద్యోగుల వేతనాల చెల్లింపుల్లో ఇటువంటి తాత్సారం వుండకూడదని అధికారులకు పత్రిక ముఖంగా డిమాండ్ చేశారు. ఆరు నెలలు బకాయి వేతనాలు విడుదల కు సహకరించిన జిల్లా కలెక్టర్ వారికి, ప్రభుత్వ వైద్య(సూపర్డెంట్)అధికారులకు, మరియు సిబ్బందికి సి ఐ టి యు, ఎ ఐ టి యు సి మరియు కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ధన్యవాదాలు తెలియజేశారు.

## ఎస్.ఎస్.సి.జి.డి కానిస్టేబుల్ ఉద్యోగాలకు దరఖాస్తులు



**కొయ్యూరు సీఐ పి. వెంకటరమణ వెల్లడి**

కొయ్యూరు, సెప్టెంబర్, 09, ప్రభాతవార్త

ఎస్ ఎస్ సి జి డి కానిస్టేబుల్ ఉద్యోగాలకు అర్హులైన నిరుద్యోగ యువత దరఖాస్తులు చేసుకోవాలని కొయ్యూరు సిఐ పి. వెంకటరమణ ఒక ప్రకటనలో కోరారు. 18 నుండి 23 సంవత్సరాల మధ్య వయసు గల అభ్యర్థులు అర్హులన్నారు. అయితే ఎస్సీ ఎస్టీ అభ్యర్థులకు ఐదు ఏళ్ళు మినహాయింపు ఉంటుందన్నారు. వచ్చేనెల అక్టోబర్ 14 తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అర్హులైన అభ్యర్థులందరూ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు తమ పోలీస్ శాఖ ద్వారా ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్టు సిఐ వివరించారు. మరిన్ని వివరాలకు స్థానిక సచివాలయ మహిళా పోలీసులను, అలాగే పోలీస్ స్టేషన్లోనూ సంప్రదించాలని ఆయన సూచించారు.

## కైలాషగిరి కొండపై బస్సు ప్రమాదం

విశాఖ క్రైమ్, సెప్టెంబర్, 09, ప్రభాతవార్త

– కైలాసగిరి కొండపై పెను ప్రమాదం తప్పింది...బస్సు బ్రేక్స్ ఫెల్యూర్ కావడం తో జరిగిన ప్రమాదంలో 18 మంది గాయలపాలయ్యారు... కైలాసగిరి పై నుండి మొదటి కరువు తిరుగు తుండగా జయశ్రీ ట్రావెల్స్ కి చెందిన బస్సు అదుపు తప్పడంతో డ్రైవర్ చాకచక్యంగా ప్రమాదం జరగకుండా పక్కన ఉన్న కొండను డ్రైవర్ గుద్దేశారు. కొండ చరియలు విరిగిపడి బస్సుకు డ్యామేజ్ కొద్దిగే జరిగినప్పటికి, ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. దీంతో గాయాలపాలైనవారిని అక్కడున్న క్యాబ్ డ్రైవర్స్ హుటా హుటిన కేజీహెచ్ కు తరలించారు...ప్రమాదంలో 16 మందికి స్వల్ప గాయాలు..విషయం తెలుసుకొని నగర సిపి శంఖబ్రత బాగ్చీ బాధితులను పరామర్శించారు. కుటుంభ సభ్యులతో మాట్లాడి దైర్యం చెప్పారు..మెరుగైన వైద్యం అందేలా చూడాలని ఆదేశించారు..

## తోట వలస గ్రామం వద్ద పోలీస్ పికెట్ ఏర్పాటు

**వరద ఉధృత సమయంలో కాల్వ దాటవద్దని అవగాహన కల్పించిన సీ ఐ హిమగిరి**

అరకులోయ, సెప్టెంబర్, 09, ప్రభాతవార్త



అరకులోయ మండలం లోని సిరిగాం పంచాయతీ తోటవలస గ్రామం కు వెళ్లే మార్గమధ్య లో ఉన్న కాలువ పై సోమవారం స్థానిక సి ఐ ఎల్ హిమగిరి ఆధ్వర్యంలో పోలీస్ పికెట్ ఏర్పాటు చేశారు. గత కొద్దిరోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు కారణంగా తోటవలస కు వెళ్లే మార్గ మధ్యలో ఉన్న కాలువ పైనుండి వర్షపు నీరు ఉధృతంగా ప్రవహిస్తూ ఉండడంతో స్థానిక గిరిజనులకు ఎటువంటి నష్టం జరగకుండా ఉండాలన్న ఉద్దేశంతో ముందస్తు చర్యలవాంగా సి ఐ హిమగిరి స్థానిక ఎస్ ఐ ఆర్ సంతోష్, తహసిల్దార్ వేణుగోపాల్ తో కలిసి అక్కడికి చేరుకొని, పరిస్థితిని సమీక్షించి పోలీస్ పికెట్ ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రజలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. వరద ఉధృతిగా ఉన్న సమయంలో కాలువ దాటకుండా ఉండాలని చెప్పారు.

## పాడేరు ఘాట్ లో నేలకొరిగిన భారీ వృక్షం: వాహన రాకపోకలకు అంతరాయం:



పాడేరు, సెప్టెంబర్, 09, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా పాడేరు ఏజెన్సీలో కురుస్తున్న భారీ వర్షాలకు పాడేరు ఘాట్ 12వ మైలు సమీపంలో భారీ వృక్షం రోడ్డుకు అడ్డంగా నేలకొరిగింది. చెట్టు కూలే సమయంలో తప్పించుకున్న వాహనచోదకులు తప్పించుకోవడం .లేదంటే ప్రమాదం జరిగిఉండేది. ఘటనా స్థలంలో స్థానికులతో కలిసి చెట్టును పక్కకు తప్పించిన జనసేన పార్టీ అరకు ఇంచార్జి డా.వంపూరు గంగులయ్య,స్థానికులు చెట్టు రోడ్డు కడ్డ%శీ%గా కూలడంతో కొంతసేపు వాహనాలు రాకపోకలు అంతరాయం ఏర్పడింది.

## తుఫాన్ నష్టం పై నివేదిక తయారు చేయండి : ఎమ్మెల్యే - రేగం మత్స్యలింగం

అరకులోయ, సెప్టెంబర్, 09, ప్రభాతవార్త



బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా అల్లూరి సీతారామరాజు జిల్లా లో గత కొద్ది రోజులుగా విస్తరం గా కురుస్తున్న వర్షా లు కారణం గా జరిగిన నష్టం పై నివేదిక తయారు చేయాలనీ అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం నియోజకవర్గం పరిధి లో ఉన్న తహసీల్దార్ లను ఆదేశించారు. సోమవారం విలేకరులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలు కారణం గా పలు ప్రాంతాలు లో పంట నీట మునిగిందని, అలాగే కొన్ని చోట్ల ఇండ్ల లోకి వర్షపు నీరు, మట్టి, బురద చేరిందన్నారు. ఈ నేపథ్యంలో విస్తారంగా కురుస్తున్న వర్షాలు వలన అన్ని రకాలుగా జరిగిన నష్టం పై తక్షణమే నివేదిక ఇవ్వాలని అధికారుకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. వర్షాల కారణంగా జరిగిన నష్టాన్ని అంచనా వేస్తున్నట్లు తెలిపారు . బాధితులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలన్నారు. వాగులు, గెడ్డలు పొంగి ప్రవహిస్తున్నందున ప్రజల అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. అత్యవసర సమయంలో తప్ప ఎవరు బయటకు రావద్దన్నారు. అలాగే సందర్శిత ప్రాంతాలు తిలకించడానికి విచ్చేస్తున్న పర్యాటకులు అప్రమత్తంగా ఉండాలన్నారు. విస్తారంగా కురుస్తున్న వర్షాలు తగ్గేవరకు అరకు రావద్దని ఎమ్మెల్యే చెప్పారు.




## వానలతో వరదలతో మన్యం విల విల !!

**క్షణ క్షణం భయం భయం!!**

మోతుగూడెం, సెప్టెంబర్, 09, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా లొ గత రెండు రోజులుగా ఎడతెరిపి లేని కుంభవృష్టి వర్షాలు దానికి తోడు ఓడిస్సా సరిహద్దులో జోలపుట్ డుడుమా బలిమెల మాచ్ కొండ్ ఇటు అరకు పాడేరు చింతపల్లి సీలేరు డొంకరాయి మోతుగూడెం చింతూరు ప్రాంతంలో కూడా వర్షాలు 48 గంటల పాటు ఎన్నడు చూడని విధంగా ఆగని ధారాలంగా వర్షాలు కురుస్తునే వున్నయి మన్యప్రాంత ప్రజల్ని భయభ్రాంతులనకు గురిచేసాయి జన జీవనం అస్తవ్యస్తంగా మారింది.ఉహలకు అందని రీతిలో జలపాతాలు వాగులు వంకలు పొంగి పోర్లాయి చివరకు సీలేరు నదిలొ కలిసాయి. ఒకప్రక్క 24 వేల క్యూసెక్కులు నీరు జోలపుట్ డ్యాం గేట్లు ద్వారా వదిలేసారు.దాంతో బలిమెల రిజర్వాయర్ నుండి సీలేరు గుంటవాడ ద్వారా డొంకరాయి జలాశయం లోకి వరద నీరు ఉహలకందని రీతిలొ వరద ప్రవహం ఉరకలెత్తుకోచ్చింది.ఆదివారం అర్ధరాత్రి 1-30 నిమిషాల సమయంలో భయాందోళన కు గురైన డొంకరాయి డ్యాం సెప్టి అధికారులు 7 గేట్లను 6 బినుండి16 అడుగుల ఎత్తువరకు ఎత్తేసారు సుమారు లక్ష పదివేల క్యూసెక్కుల వరద నీటిని దిగువకు వదిలేసారు.సోమవారం ఉదయం తెలతెల వారు తుండగానే పొల్లురు మోతుగూడెం గ్రామ సరిహద్దునున్నా సీలేరు నదికి ఉప్పెనలా వరదనీరు సుమారు 30 అడుగుల ఎత్తుకు పెరిగి ప్రవహించింది .ఆరు గంటలకే చింతూరు శబరి బ్రిడ్జి వద్ద 29 అడుగులు ఉన్న గోదవరి నీటి మట్టం సాయంత్రానికి 5 గంటలకు 39.5 అడుగులు చేరింది. దాంతో మన్యప్రాంత వాసులు క్షణక్షణం భయం భయం తో ఆందోళన చెందుతున్నారు.మరోప్రక్క 12 చోట్ల కొండ చరియలు విరిగి పడి రహదారులు బ్రిడ్జిలు కోతకు గురై విశాఖపట్నం వయా నర్సీపట్నం భద్రాచలం రహదారి రాకపోకలు స్దంబించాయి బంగాళాఖాతం లొ అల్పపిడన ఉపరితల ఆవర్తం తీరం దాటితే కాని మన్యప్రాంతవాసులు జీవనపరిస్దితులు కుదుట పడే అవకాశం లేదన్నట్లుంది ప్రస్తుత పరిస్థితి.

## నాతవరం మండలం తాండవ రిజర్వాయర్ను సందర్శించినా చింతకాయల రాజేష్.




నర్సీపట్నం సెప్టెంబర్, 09, ప్రభాతవార్త

భారీ వర్షాల కారణంగా తాండవ రిజర్వాయర్లో వరద నీరు పెరిగిందని తెలుసుకున్న స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారి తనయుడు చింతకాయల రాజేష్ తాండవ రిజర్వాయర్ను సందర్శించారు. ఈ సందర్భంగా తాండవ రిజర్వాయర్ డీఈ అనురాధను ప్రస్తుత పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.డీఈ అనురాధ అందించిన వివరాల ప్రకారం, మధ్యాహ్నం 3 గంటలకు రిజర్వాయర్లోకి ఎగువ ప్రాంతాల నుంచి 7,600 క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తోంది. రిజర్వాయర్ గరిష్ట నీటిమట్టం 380 అడుగులు కాగా, ప్రస్తుతం నీటిమట్టం ప్రమాదకర స్థాయైన 379.40 అడుగులకు చేరుకుంది.ఇప్పటికే నాలుగు గేట్లు ఎత్తి దిగువకు 8,500 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నట్లు ఆమె వెల్లడించారు. నీరు ప్రవహించే మార్గంలో గెడ్డలు కరగడం వల్ల తాండవ నది మరింత వేగంగా ప్రవహిస్తోందని, దీంతో దిగువ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. అయితే, ప్రస్తుతం ఎటువంటి తీవ్రమైన ప్రమాదం లేదని స్పష్టం చేశారు.ఈ సందర్శనలో చింతకాయల రాజేష్తో పాటు నాతవరం మండల అధ్యక్షుడు నందిపల్లి రమణ, నాతవరం మండల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాచ్ ఖండ్ జలవిద్యుత్ కేంద్రంలో భారీగా చేరిన వరద నీరు.....

**పూర్తిగా నిలిచిపోయిన విద్యుత్ ఉత్పత్తి..**

ముంచంగిపుట్టు, సెప్టెంబర్, 09, ప్రభాతవార్త



ఆంధ్ర ఒడిస్సా రాష్ట్రంల ఉమ్మడి నిర్వహణలో ఉన్న మాచ్ ఖండ్ జల విద్యుత్ కేంద్రంలో వరద నీరు ప్రవేశించడంతో విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేశారు జోలా పుట్టు , డుడుమ జలాశయాల నుండి భారీ భారీ స్థాయిలో నీటి విడుదల కారణంగా విద్యుత్ కేంద్రంలో గల రెండు నెంబర్ జనరేటర్ ద్వారా విద్యుత్ టర్బైన్ ఫ్లోర్ లోకి నీరు ప్రవేశించింది. సోమవారం తెల్లవారి నుండి నీటి ప్రవాహాన్ని అడ్డుకట్ట వేయడానికి ఉద్యోగులు అధికారులు కలిపి ఇసుక బస్తాలు వేసినప్పటికీ అది వరద ఉధృతికి తట్టుకోలేకపోయింది అనంతరం ప్రాజెక్టు లోపల కి చేరిన నీటిని మోటార్లు సాయంతో బయటకు తోడేందుకు ప్రయత్నించారు అప్పటికే వరద ఉధృతి కారణంగా దాని వల్ల కూడా ఎటువంటి ఫలితం లేకపోయింది ఎట్టకేలకు పదిన్నర గంటలకు వినియోగంలో ఉన్న నాలుగు జనరేటర్లు నిలిపివేసి పూర్తిగా విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేశారు. ప్రస్తుతం బ్యాక్ ఫీడింగ్ ద్వారా మూడు క్యాంపులకు విద్యుత్ సరఫరా చేస్తునారు.టర్బో ఫ్లోర్లో నీరు ప్రవేశించడం వలన ఫ్లోర్లో ప్రాజెక్టులో గల ఎంతో విలువైన లూబ్రికేటింగ్ ఆయిల్ నీటిపాలైంది అలాగే మోటర్లు డి వాటరింగ్ పంపులు కూలింగ్ వాటర్ పంపులు మోటర్లు నీటిమనడం వల్ల అవి చెడిపోయి ఉంటాయని అధికారులు భావిస్తున్నారు . నీటి ఉధృతి తగ్గితే గాని విద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పాదన జరిపి జనరేటర్ నష్టం ఏ మేరకు వాటిలిందో వాటితో అంచనా వేయగలుగుతారని ప్రాజెక్టు వర్గాలు అంటున్నారు.

## అభివృద్ధి పనులు చేస్తారా లేదా : మాజీ డిసిఎం



సాలూరు, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త : సాలూరు నియోజకవర్గంలో అభివృది పనులు చేస్తారా లేక ఆటంకం కల్పిస్తున్నారని మాజీ డిప్యూటీసీ సీఎం రాజన్నదొర టీడీపీ ప్రభుత్వానికి ప్రశ్నించారు. సోమవారం తన నివాసంలో విలేకర్లతో మాట్లాడుతూ నియోజకవర్గంలో వైసిపి ప్రభుత్వం హయాంలో బారీ రహాదారులు వంతెనలు అభివృద్ధి పనులకు 1200 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసిందన్నారు. ఈ నిధులతో కొన్ని అభివృద్ధి పనులు జరిగాయని, మరికొన్ని జరుగుతున్నాయని అలాగే ఇంకా జరగాల్సినవి ఉన్నాయని స్పష్టం చేశారు. అంతేకాకుండా మండల పరిషత్ రోడ్డు, కాలువలు అభివృద్ధి పనులు కోసం 2014లో ఉమ్మడి జిల్లా కలెక్టర్ ఎం.ఎం.నాయక్ 90 కోట్లు మంజూరు చేస్తే టీడీపీ నాయకులు అడ్డుకున్నారని విమర్శించారు. మా ప్రభుత్వంలో అందరిని కలుపుకుని అభివృద్ధి పనులు చేశామని ఇప్పుడు తెలుగుదేశం ప్రభుత్వంలో కక్ష సాధింపు చర్యలకు పాల్పడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. వైసిపి నాకులు గొట్టాపు ముత్యాలనాయుడు, చినబాబు, పెద్దిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు



గజపతినగరం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త : యుటిఎఫ్ స్వర్ణోత్సవ సంబరాలు సందర్భంగా సోమవారం గజపతినగరం నియోజకవర్గ స్థాయి క్రికెట్, చెస్, క్యారం ఆటల పోటీలు గజపతినగరం తాలూకా యుటిఎఫ్ నిర్వహించింది. స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఈ ఆటల పోటీలను జిల్లా ప్రధాన కార్యదర్శి జి.ఎ.వి. ఆర్.కె. ఈశ్వరరావు ప్రారంభించారు. ఈ క్రీడ పోటీలు ఎంతో ఆహ్లాదకర వాతావరణంలో ఉత్సాహంగా, ఉల్లాసంగా సాగాయి. ఉపాధ్యాయులంతా అటవిడుపుగా ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన జట్టు జిల్లాస్థాయిలో పాల్గొంటారని తెలిపారు. యుటిఎఫ్ జిల్లా కోశాధికారి చింత బాస్కరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలలో జిల్లా ఆడట్ కమిటీ కన్వీనర్ అల్లు శంకరరావు, రాష్ట్ర కౌన్సిలర్ కె.అప్పారావు, సిపిఎస్ సబ్ కమిటీ కన్వీనర్ పి.రాంప్రసాద్, జిలా ఆడిట్ కమిటీ సభ్యులు జీవి.నారాయణ, నాలుగు మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రమేష్, లంక జగదీష్, ఎం.చంద్ర రావు, తాడెలా రమేష్, ఎ.సూరిబాబు, కె.సత్యనారాయణ, పి.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నీట మునిగిన వరి పొలాలనుపరిశీలించిన అధికారులు



భోగాపురం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త : మండలంలోని బోగాపురం తూర్పు పడమర రెవెన్యూ గ్రామాలలో గత రెండు రోజులుగా కురిసిన వర్షాలకు నీట మునిగిన వరి పొలాలను మండల ప్రత్యేక అధికారి ఎం.సుధారాణి తహశీల్దార్ సురేష్, మండలాభివృది అధికారి అప్పల నాయుడు, మండల వ్యసాయాధికారి వి.హరికృష్ణ, హౌసింగ్ ఎఈ చంద్రునాయుడు రైతులతో కలిసి సోమవారం సందర్శించారు. వ్యవసాయ అధికారి మాట్లాడుతూ నిన్న, మొన్న వర్షం ఆగస్టు నెలలోని సాధారణ వర్షపాతం కంటే అధికంగా వర్షం పడిందని తెలిపారు. మండల కేంద్రంలోని చెరువులు పై నుంచి వచ్చే వరద నీటికి నిండి పోయాయన్నారు. చెరువు మదాలు సమయంలో తెగిపోవడం వల్ల చెరువు నుంచి అధికంగా వరద నీరు పంట పొలాల్లోకి పారుతుంది. సుమారుగా మండలంలో వరి పంట యాభై ఎకరాల్లో మునిగిందని తెలిపారు. ప్రత్యేక అధికారి మాట్లాడుతూ వర్షాలపై రైతులకు నిత్యం సలహాలు, సూచనలు అందించాలని తెలిపారు. వ్యవసాయ అధికారులు నిత్యం రైతులకు అందుబాటులో ఉండాలని తెలియజేశారు. నీరు బయటకు పోయే విధంగా ఏర్పాటు చేయాలని తెలిపారు.

## గాయపడిన కుటుంబానికి మాజీ సీఎం జగన్ ఆర్థిక సాయం



గుర్ల, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త : గత నెల ఆగస్టు 21న అచ్యుతాపురం ఎసిస్టియో ఫార్మ కంపెనీలో జరిగిన విషాదకర ఘటన 17 కుటుంబాల్లో విషాదాన్ని మిగిల్చిందని జిల్లా పరిషత్ చైర్మన్ చిన్న శ్రీను పేర్కొన్నారు. అదే ప్రమాదంలో చిన నాగళ్లవలస గ్రామానికి చెందిన చందక బంగారునాయుడుకి గాయాలు అయ్యాయి. ఈ నేపథ్యంలో వైఎస్సార్ పార్టీ అదినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించడంతో పాటు ఆ కుటుంబానికి చెక్కును ఆయన అందజేసి పరామర్శించారు. తమ పార్టీ అధినేత సీఎం జగన్మోహన్‌రెడ్డి మృతి చెందిన బాదిత కుటుంబాలకు అపననహస్తం అందించేందుకు ముందుకు వచ్చారన్నారు. మృతి చెందిన వారికి ఐదు లక్షలు, ప్రమాదం బారిన పడిన వారికి లక్ష రూపాయలు చొప్పున ఆర్థిక సాయం ప్రకటించారన్నారు. ఈ కారక్రమంలో ఎంపిపి ప్రతినిధి పొట్నూరు సన్యాసినాయుడు, జడ్పీటీసీ శీర అప్పలనాయుడు, వైస్ ఎంపిపి తోట తిరుపతిరావు, అంబళ్ళ చిన్నారావు, మండల పార్టీ అధ్యక్షుడు జమ్ము స్వామినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు నిధులు మంజూరు : ఎంపిడిఓ



లక్కవరపుకోట, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త : మండలంలో ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి సిఫార్స్ మేరకు ఉపాధి నిధులతో గ్రామ సభలు మండలపరిషత్ అలాగే జిల్లా పరిషత్ తీర్మానాల మేరకు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు డుమా ప్రాజెక్టు అధికారి ద్వారా నిధులు మంజూరు అయ్యాయని ఎంపిడిఒ రూపేష్ తెలిపారు. ఎల్.కోట మండలానికి అన్ని గ్రామాలలో రోడ్లు కాలువలు ఇతర పనులు నిమిత్తంగా మొత్తం 81 పనులకు గాను ఆరు కోట్ల 60 లక్షల 75 వేలు మంజూరయ్యాయని ఆయా గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో త్వరలో పనులు చేపడతారన్నారు. గొల్జాం గ్రామానికి రోడ్డు పనులు నిమిత్తం నిధులు మంజూరుకు సిఫార్స్ చేసినందుకు ఎమ్మెల్యేకి సర్పంచ్ తూర్పాటి రామలక్ష్మి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు

రామభద్రపురం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త : వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. వాడవాడల గణపతి విగ్రహాలను నెలకొల్పి పెద్దఎత్తున పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఆరికతోట బీసీ కాలనీలో భారీ విగ్రహానిన ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలో చింతల వీధిలో ఏర్పాటు చేసిన వినాయకునికి పురోహితులు నాగబాబు ఆధ్వర్యంలో ఘనంగా అబిషేకాలు పూజలు నిర్వహించారు. పాత రేగ గ్రామంలో రామ మందిరంలో గణేష్‌కి గ్రామ పురోహితులు జోగారావు ఆధ్వర్యంలో పూజలు అబిషేకాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా కోతకి గురైన ఆర్ అండ్ బి రోడ్డు



లక్కవరపుకోట, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త : మండలంలో వాయుగుండం కారణంగా గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలు కారణంగా వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. చెరువులు నిండుకుండలా నీటితో నిండిపోయాయి. కాలువల్లో నీరు వేగంగా ప్రవహిస్తు ఉందని గొల్లాం గ్రామంలో ఆర్.అండ్.బి రోడ్డుకు ఆనుకుని ఉన్న కాల్వలో నీటి ప్రవహం పెరగడంతో రోడ్డు ఎక్కువ శాతం కోతకు గురై రోడ్డు కొట్టుకు పోయి ప్రమాదకంరగా మారడంతో రాకపోకలు సాగించేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సోమవారం ఎల్.కోట మండల ప్రత్యేక అధికారి జిల్లా విద్యాశాఖాధికారి ప్రేమ్‌కుమార్ సందర్శించి రక్షణ చర్యలు తీసుకునేలా అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ప్రసాదరావు, ఎంపిడిఒ రూపేష్ ఎంఈఒ కూర్మారావు పాల్గొన్నారు.

## వరిపంటను పరిశీలించిన ఎడిఎ, శాస్త్రవేత్తలు



దత్తిరాజేరు, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త : మండలంలోని గడసాం గ్రామంలో తుఫాన్ కారణంగా ముంపునకు గురైన వరిపంట పొలాలను ఏడిఎ మహరాజన్, శాస్త్రవేత్తలు ఎంఎంవి శ్రీనివాస్ స్వాతి ఏరువాక కోఆర్డినేటర్ కె.లక్ష్మణ్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మహరాజన్ మాట్లాడుతూ మండలంలో సుమారు 75 ఎకరాలు వరి పంట ముంపునకు గురైనట్లు పై అధికారులకు తెలిజేశామని మరో రెండు రోజుల్లో పొలంలోకి వెళ్ళి రైతులతో పంట నష్టం లెక్కిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏవో అనురాధ, విఎఎలు రైతులు పాల్గొన్నారు.

## జలాశయం నుంచి 350 క్యూసెక్కుల నీరు విడుదల



శృంగవరపుకోట, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త : భారీ వర్షాలు నేపథ్యంలో మండలంలోని తాటిపూడి గోస్తని నది ఉధృతంగా మారింది. జలాశయంలోకి భారీగా వరదనీరు వచ్చి చేరుకుంది. దీంతో జలాశయం నీటి మట్టం ప్రమాదస్థాయికి చేరుకోవడంతో జలాశయం ఒక గేటును తెరచి 350 క్యూసెక్కుల నీరును కిందకు విడుదల చేశారు. ఈ సందర్భంగా తాటిపూడి ఇరిగేషన్ డిఈ పాడు, ఏఈ తమ్మునాయుడు మాట్లాడుతూ జలాశయం నీటి మట్టం ప్రమాద స్థాయికి చేరుకుంటుందని ఏ సమయంలోనైనా జలాశయం గేటు తెరుస్తామని రెవెన్యూ, పోలీసుశాఖ అధికారులను సమన్వయం చేసుకుని రెండు రోజులు ముందుగానే జలాశయం ఆయకట్టు కిందనున్న పలు గ్రామాల ప్రజలకు సమాచారం అందించడంతో పాటు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశామని తెలిపారు. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 297 అడుగులు కాగా ప్రస్తుతం 295.80 అడుగులు నీటిమట్టం ఉందని ఇరిగేషన్ అధికారులు తెలిపారు.

## ఇంటింటికి కొళాయి పనులను ప్రారంభించిన సర్పంచ్



పాచిపెంట, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త : జలజీవన్ మిషన్ కింద ప్రభుత్వం మంజూరు చేసిన ప్రజల దాహార్తిని తీర్చేందుకు పల్లెల్లో ఇంటింటి కొళాయి నిర్మాణం చేపట్టారు. మండలంలో కొటికిపెంట పంచాయతీలో గల గరెల్లవలస గిరిజన గ్రామంలో సుమారు 90 ఇళ్లకు ఇంటి కొళాయిల నిర్మాణం పనులను కోటికిపెంట సర్పంచ్ ఇజ్జాడ అప్పలనాయుడు, ఎంపిటిసి మాదాల సత్యవతిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జలజీవన్ మిషన్ పథకం గ్రామీణ ప్రాంతాలకు ఎంతో దోహదపడుతుందని ఆయన అన్నారు. పథకం కింద ప్రతి ఇంటికి ఎవరి ఇంటి ముందు వారికి తాగునీటి కొళాయిలను మంజూరు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## వర్షాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి



రామభద్రపురం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త : జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ పాఠశాలలకు శెలవు ప్రకటించిన సందర్భంగా వర్షాల వల్ల సంభవించే ప్రమాదాల బారిన పడకుండా తల్లిదండ్రులను, విద్యార్థులను అప్రమత్తంగా చేసేందుకు నాయుడు వలస పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె.సి విద్యార్థులను అప్రమత్తం చేసేందుకు నాయుడు వలస పాఠశాల ప్రదానోపాధ్యాయులు జెసి రాజు సోమవారం విద్యార్థుల ఇండ్లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన గడచిన రెండు రోజుల నుంచి బారీ వర్షాలు కురుస్తున్నాయని వర్షాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, అదేవిధంగా తల్లిదండ్రులు పిల్లలను బయటకు పంపించకుండా జాగ్రత్లఉ తీసుకోవాలని హెచ్‌ఎం తల్లిదండ్రులను కోరారు. జిల్లా కలెక్టర పాఠశాలకు శెలవు ప్రకటించారని తల్లిదండ్రులు గమనించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

## వర్షానికి దెబ్బతిన్న రోడ్డును పరిశీలించిన అధికారులు



దత్తిరాజేరు, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త : మండలంలోని గడసాం, పోరలి గ్రామాల మధ్య తారు రోడ్డు పనులలో భాగంగా కల్వర్టు నిర్మాణం చేపట్టడంతో డైవర్షన్ రోడ్డు వేయడం వల్ల వర్షానికి కొట్టుకుపోవడంతో ప్రజలకు, వాహనదారులకు ముఖ్యంగా స్కూల్ పిల్లలకు ఇబ్బందులు తప్పడం లేదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుత్తేదారుల నిర్లక్ష్యం వల్లే మూడు చోట్ల రోడ్డుకు గండి కొట్టిందని దానివల్ల వరిపంటకు నష్టం వాటిల్లిందని రైతులు తెలిపారు. వర్షానికి పూర్తిగా పాడైన రోడ్డును అధికారులు తహశీల్దార్ పి.విజయబాస్కర్, ఆర్.అండ్.బి డీఈ రవి కిరణ్, ఇరిగేషన డిఈ పాండు, ఎస్.ఐ ఆర.దమయంతి సోమవారం పరిశీలించారు. వర్షానికి దెబ్బతిన్న రోడ్డు పనులు త్వరితగతిన పనులు చేపట్టాలని టీడీపీ నాయకులు మజ్జి మహేష్ గ్రామస్తులు అధికారులను కోరారు.

## సీఎం సహాయ నిధికి ఐఎంఎ రూ.1.25 లక్షలు



పార్వతీపురం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త : రాష్ట్రంలో వరదల దృష్ట్యా ముఖ్యమంత్రి సహాయ నిధికి పార్వతీపురం శాఖ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఎ) రూ.1.25 లక్షలు విలువ చెక్కును అందజేసింది. ఈ మేరకు చెక్కును సోమవారం ఉదయం జిల్లా కలెక్టర ఎ.శ్యామ్‌ప్రసాద్‌కు కలెక్టర్ కార్యాలయంలో ఐఎంఎ అధ్యక్షుడు డాక్టర్ యాళ్ళ వివేక్, కార్యదర్శి డాక్టర్ వాసుదేవరావు సభ్యులు అందజేశారు. సహాయనిధికి చెక్కును అందించడం పట్ల జిల్లా కలెక్టర అభినందించారు. జిల్లా నుంచి సహాయ నిధికి అందించడం ఆనందంగా ఉందని, ఉదారత కలిగిన సంఘాలు వ్యక్తులు ముందుకు రావడం ముదావహమన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎంఎ సభ్యులు డాక్టర్ బి.వాగ్దేవి, డాక్టర్ వై.వి.పద్మజ, డాక్టర్ ప్రతిమాఏవి, డాక్టర్ హేమంత్ పాల్గొన్నారు.

## బాధితుల కోసం విరాళాలు సేకరణ : ఎమ్మెల్యే



కురుపాం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త : కురుపాం నియోజకవర్గంలో గుమ్మ లక్ష్మీపురం మండల కేంద్రంలో కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ఆధ్వరంలో విజయవాడ వరద బాధితుల కోసం విరాళాలు సేకరించడం జరిగింది. గుమ్మలక్ష్మీపురం నుంచి ఎల్విన్ పేట వరకు వివిధ వర్గాల ప్రజలు, దాతల నుంచి వరద బాధితుల కోసం విరాళాలు సేకరించినట్లు తెలిపారు. చేయి చేయి కలుపుదాం విజయవాడ వరద బాధితులను ఆదుకుంటామని ఈ సందర్భంగా ఆమె అన్నారు. విరాళాల మొత్తాన్ని తుఫాన్ ప్రభావానికి గురైన విజయవాడ వరద బాధతులకు తమ వంతుగా అందిస్తామన్నారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త మల్లేశ్వరరావు, ట్రైబ్ రైట్స్ ఫారం (టిఆర్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు రోబ్బా లోవరాజు, వెంపటాపు భారతి, కళావతి, మన్మధరావు, పాలూరి శ్రీను, మద్ది దొరబాబు, సొంఠన రాజేష్, చిన్న, తడంగి రామారావు, శొంఠన రామారావు, బుడంకాల వెంకటరావు, కింతలి పండు రంగరావు, అల్లి శ్రీను, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎసైన్షియా బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



గరివిడి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త : ఇటీవల అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్‌లో గల ఎసైన్షియా ఫార్మాకర్మాగారంలో జరిగిన దుర్ఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలకు అండగా ఉంటానన్న మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి హామీ నెరవేరింది. మండలంలోని అర్తమూరు గ్రామానికి చెందిన మహంతి నారాయణరావు ఎసైన్షియా కంపెనీ ప్రమాదంలో మృతి చెందిన నేపథ్యంలో ఆయన కుటుంబంకి జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ఐదు లక్షల రూపాయలు అందించారు. మహంతి కుటుంబాన్ని పరామర్శించి మనో ధైర్యాన్ని అందించారు. ప్రభుత్వం ఎల్లప్పుడూ ఇచ్చిన హామీ నెరవేరుస్తుందని ఈ సందర్భంగా మజ్జి శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి మీసాల విశ్వేశ్వరరావు, మాజీ ఎంపిపి కొణిశి కృష్ణంనాయుడు, పొన్నాడ కుమార్, మహంతి రమణమూర్తి, మృతుడు కుటుంబీకులు పాల్గొన్నారు.

## గిరిజన గ్రామాల ఆరోగ్యంపై దృష్టి సారించాలి



పార్వతీపురం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త : మారుమూల గిరిజన గ్రామాల ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఒ డాక్టర్ టి.జగన్మోహనరావు అన్నారు. ఈ మేరకు ఆయన సర్వపాడు, చినఖర్జిల, కె.కొత్తవలస, పెదఖర్జేల గ్రామాలను సోమవారం సాయంత్రం ఆకస్మికంగా సందర్శించారు. వర్షాలు కురుస్తున్న కారణంగా సీజనల్ వ్యాధులు ప్రభావం, ప్రజల ఆరోగ్య స్థితిగతులపై వైద్య సిబ్బందిని ఆరా తీశారు. అక్కడ ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను తనిఖీ చేసి ఏయే వ్యాధులు ఎక్కువగా నమోదు అవుతున్నాయి. వారికి అందజేసిన చికిత్స వివరాలు పరిశీలించి రోగులతో మాట్లాడారు. గర్భిణీల ఆరోగ్య పరిశీలన చేసి వారికి అందుతున్న వైద్య సేవలపై అడిగి తెలుసుకున్నారు. కాన్పు పూర్తి అయ్యేవరకు వారికి పూర్తి ఆరోగ్య పర్యవేక్షణ ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. వెల్నెస్ కేంద్రం వద్ద ఉన్న పీడర్ అంబులెన్స్ పరిశీలించి ఈ వారంలో దాని వినియోగాన్ని గురించి ఆరా తీశారు. ఆరోగ్య లక్షణాలు ఉన్నాయా అడిగి తెలుసుకున్నారు. వారికి గతు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ మలేరియా అధికారి సూర్యనారాయణ, సబ్ యూనిట్ అధికారి ధనుంజయరావు తదితరులు ఉన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

## శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి హుండీ లెక్కింపు



చీపురుపల్లి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త : చీపురుపల్లిలో వెలసిన శ్రీశ్రీశ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి హుండి ఆదాయం నాలుగు లక్షల 70,486 రూపాయలు వచ్చినట్లు దేవాదాయ దర్మదాయశాఖ ఇన్‌స్పెక్టర్ పి.వి.లక్ష్మి సోమవారం తెలిపారు. విజయనగరం జిల్లా చీపురుపల్లి మండలం చీపురుపలి పట్టణం లావేరు రోడ్డు వేంచేసి ఉన్న శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం హుండీలను దేవాదాయశాఖ లెక్కించారు. నాలుగు కోట్ల 70 లక్షల, 486 వచ్చినట్లు అమ్మవారి ఆలయ కమిటీ చైర్మన్ గోవిందరావు కమిటీ సభ్యుల సమక్షంలో దేవాలయం వద్ద తెరచి లెక్కించగా గత మే నెల 27 నుంచి ఈ నెల 9వ తేదీ వరకు ఈ ఆదాయం లభించిందన్నారు. ఈ కార్యకమంలో ఈవో జి.శ్రీనివాసరావు, కానిస్టేబుల్ ఎస్.సలీమ్, విఆర్ఒ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## జలాశయాన్ని సందర్శించిన ఎస్పీ



శృంగవరపుకోట, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త : మండలంలోని తాటిపూడి జలాశయంను ఎస్పీ వకుల్ జిందాల్ సోమవారం సాయంత్రం సందర్శించారు. భారీ వర్షాలు కారణంగా జలాశయం ఒక గేటును తెరచి కిందకు నీరు విడుదల చేసిన నేపథ్యంలో ఆయన పరిశీలించారు. బారీ వర్షాలు కారణంగా ప్రజలకు ఏమైనా ఇబ్బందులు ఎదురైతే సహాయం చేసేందుకు పోలీస్ కంట్రోల్ రూమ్‌లో 9129909483, 08922-224455 నెంబర్లకు సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

## వరద బాధితుల కోసం సీఎం ఎంతో చేస్తున్నారు : గొంప



సాలూరు, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త : విజయవాడలో వరద బాధితుల కోసం ని( ఆహారాలు లేకుండా సేవ చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసిపి నాయకులు విమర్శలు చేయడం అర్థరహితమని రాష్ట్ర రిపబ్లికన్ పార్టీ కార్యదర్శి గొంప ప్రకాశరావు స్పష్టం చేశారు. ఆయన సోమవారం విలేకర్లతో మాట్లాడుతూ వరద బాధితులకు సహాయం చేయడానికి తన మంత్రి వర్గ సహచరులను, అధికారులను ఉద్యోగులను, అలాగే పోలీసులతో సహయ కార్యక్రమాలతో ముఖ్య మంత్రి చంద్రబాబు ఉంటే వైసిపి నాయకులు విమర్శించడాన్ని ఖండించారు. అంతేకాకుండా తనకు ప్రతీ నె ప్రభుత్వం ఇచ్చే పించన్‌ను వరద బాదితుల సహాయార్థం సీఎం ఫండ్‌కు ఇస్తానని తెలిపారు.

## మొక్కజొన్న, వరి పంటలను పరిశీలించిన వ్యవసాయాధికారి



పాచిపెంట, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త : తుఫాన్ అధిక వర్షాల కారణంగా ఎక్కడైనా పంట నష్టాలు వాటిల్లితే వెంటనే సంబందిత రైతుసేవా కేంద్రాలలో తెలియజేయాలని వ్యవసాయ అధికారి కె.తిరుపతి రావు అన్నారు. అలాగే గ్రామ వ్యవసాయ సహయకులు అందరూ క్షేత్ర స్థాయిలో తిరిగి అధిక వర్షాల అనంతరం తీసుకోవాల్సిన చర్యలను రైతులకు వివరించాలని ఆదేశించారు. పాంచాలి, గురువునాయుడుపేట సరయివలస గ్రామాలోల పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో మొక్కజొన్న ఆరు ఎకరాలు పతి 3250 ఎకరాలు వరి రెండు వేల ఎకరాలు సాగుతుందని ప్రస్తుతానికి వరి పంటకు ఎలాంటి నష్టం వాటిల్లేదని గాలులు లేకపోవడం వలన మొక్కజొన్న పంటల కూడా దిబ్బతినలేదన్నారు. ముందుగా పొలాల్లో నీటిని తీసివేయాలని అలాగే రైతులకు సూచించిన సలహలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహయకులు ఈదుబిల్లి శ్రీను, రైతులు పాల్గొన్నారు.

## చంద్రన్నను అన్యాయంగా అరెస్టు చేశారు

**- కిమిడి నాగార్జున**



చీపురుపల్లి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త : రాజకీయంగా అడ్డం తొలగించుకోవడానికి ఏ తప్పు చేయని నారా చంద్రబాబునాయుడుపై అన్యాయంగా అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేసి వైసిపి ప్రభుత్వం తనకు తానే మరణ శాసనాన్ని లిఖించుకుందని విజయనగరం జిల్లా టీడీపీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టు చేసిన రోజే వైసిపి ప్రభుత్వం నైతికంగా పతనమైందన్నారు. చీపురుపల్లిలో సోమవారం నాగార్జున విలేకర్లతో మాట్లాడుతూ చంద్రబాబు అక్రమ అరెస్టు కోట్లాది మంది తెలుగు ప్రజల గుండెలను రగిలిచిందన్నారు. నాలుగున్నర దశాబ్దాలుగా ప్రజా జీవితంలో రాష్ట్ర అభివృద్ధికి, సంక్షేమానికి నిరంతరం శ్రమించిన చంద్రబాబునాయుడును అరెస్టు చేయడంతో ప్రపంచంలో ఉన్న తెలుగు ప్రజలతో పాటు దేశంలోని ప్రముఖులంతా సంఘీభావం తెలిపారన్నారు. హైదరాబాద్‌లో ఐటి ఉద్యోగులు సైతం చంద్రబాబుకు మద్దతుగా పెద్ద ఎత్తున ఉద్యమించారన్నారు. చంద్రబాబును రాజమండ్రి జైల్లో పరామర్శించిన పవన్ కల్యాణ్ బయటకు వచ్చి వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీతో కలిసి పోటీ చేస్తామని ప్రకటించడంతో విజయం తథ్యమైపోయిందన్నారు. చంద్రబాబు ఆధ్వర్యంలో రాష్ట్రం ప్రగతి పథంలో నడుస్తుందన్నారు. కక్ష సాధింపు రాజకీయాలను ప్రజలు ఎప్పుడూ హర్షించరన్నారు.

**OFFICE OF THE RECOVERY OFFICER-II**
**DEBTS RECOVERY TRIBUNAL**
**(Ministry of Finance, Government of India)**
**Ground & 1st Floor, 31-31-21, Narayan Bhawan, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020, A.P.**

**FORM – 17**
**(See Rule No. 53 of the Second Schedule to the Income Tax Act, 1961)**
**NOTICE FOR SETTLING A SALE PROCLAMATION**
**R.P. No.164 of 2022 in OA No.650 of 2016**
**Bank of Baroda, Vizianagaram Branch, Vizianagaram**
**Versus**
**Sri Gadula Muralidhar & Another**

To
**(CD-1) Sri Gadula Muralidhar,** S/o Late Appalanarayana, D.No.11-8-9, Gowda Street, Vizianagaram.
**(CD-2) Smt. Gadula Revathi,** W/o Sri Muralidhar, D.No.11-8-9, Gowda Street, Vizianagaram.

Whereas in execution of Recovery Certificate dated **29.11.2022** in **O.A. No.650 of 2016 for Rs.14,58,032/-** with future interest @ 12.75% p.a. with monthly rests from **20.06.2016** till realization forwarded by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam, the undersigned has ordered the sale of the under mentioned immovable properties..

You, the Certificate Debtors/ Defendants above named, are hereby informed that on or after fifteenth day from the date of service of this notice has been fixed for drawing up the proclamation of sale and settling the terms thereof. You are requested to bring to the notice of the undersigned any encumbrances, charges, claims or liabilities attaching to the said properties or any portion thereof.

**SPECIFICATION OF PROPERTIES**
**SCHEDULE:**
**Property of Second Defendant Smt Gadula Revathi**
**As per Sale deed Doc No. 1164/2000 dated 30.12.2000**

Land of an extent of 3393 sq.yards or Ac.0.70 cents as per measurement and Ac.0.75 cents as per revenue records situate in S.No.184/5 of Nellimarla Village and Mandalam, Vizianagaram District and bounded as follows: **East:** Property belongs to Sri Chandaka Pentam Naidu and others, **South:** Rajinaidu Banda (cheruvu), **West:** Property belongs to Sri Gorle Satyam, Sri Gorle Mukunda and others, **North:** Road leading to Suvvanipeta village.

**(Given under my hand and seal of the Tribunal at Visakhapatnam on the 05th August, 2024)**
**(B.N.S.V.S.K.BANGARRAJU), Recovery Officer-II**
**Debts Recovery Tribunal, Visakhapatnam**

## బాధిత కుటుంబాలకు అండదండగా నిలిచిన వైఎస్ జగన్

### - మృతి చెందిన కుటుంబానికి పార్టీ తరపున రూ.5 లక్షలు సాయం

### - మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం



ఆముదాలవలస, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త : గత నెల ఆగస్టు 21వ తేదీన అచ్యుతాపురం సెజ్‌లో గల ఎసెన్షియా ఫార్మా కంపెనీలో జరిగిన విషాదకర ఘటన 17 కుటుంబాల్లో అంతులేని ఆవేదనను మిగిల్చిందని మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. అదే ప్రమాదంలో మృతి చెందిన ఆముదాలవలస మండలం వంజంగి గ్రామానికి చెందినపైడి రాజశేఖర్ కుటుంబాన్ని మరోమారు సోమవారం తమ్మినేని పరామర్శించారు. తమ పార్టీ అధినేత మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి మృతి చెందిన బాధిత కుటుంబాలకు అపన్నహస్తం అందించేందుకు ముందుకు వచ్చారన్నారు. మృతి చెందిన వాళ్లకి ఐదు లక్షలు, ప్రమాదం బారిన పడి వారికి లక్ష రూపాయలు చొప్పున ఆర్థికసాయం ప్రకటించారన్నారు. ఆ మేరకు ఐదు లక్షల రూపాయల చెక్కును బాధిత కుటుంబానికి తమ్మినేని సీతారాం అందించారు. మానవత్వం మూర్తీభవించిన మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డిని స్ఫూర్తిగా తీసుకుని మిగిలిన రాజకీయ పార్టీలు కూడా బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం ప్రకటించాలన్నారు. గాయపడిన మనసులకు మానవత్వంతో సాయం అందించాలన్నారు. ఇది రాజకీయ పార్టీల కనీస బాధ్యత అన్నారు. 17 ప్రాణాలను పొట్టన పెట్టుకున్న ఎసన్షియా కంపెనీ యాజమాన్యంపై ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం కనీస చర్యలకు ఉపక్రమించకపోవడం ఘోరమన్నారు. కంపెనీ యాజమాన్యం పరిశ్రమలో కనీస భద్రత ప్రమాణాలు పాటించకపోవడమే ఇటువంటి పరిణామానికి దారి తీసిందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కోట గోవిందరావు, మాజీ డీసీసీబి డైరెక్టర్ బొడ్డేపల్లి నారాయణరావు, బెండి జయరాం, వసంత, తమ్మినేని వేణు, సర్పంచ్ ఎన్ని రామచంద్రయ్య, వైస్ ప్రెసిడెంట్ గురుగుబెల్లి అప్పలనాయుడు, కుటికుప్పల సన్యాసిరావు, మన్మధరావు, గురుగుబెల్లి చంద్రయ్య, బొడ్డేపల్లి అనిల్, స్థానిక నాయకులు హరనాథ్, కింతలి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## గణపతి లడ్డు వేలం

కంచిలి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త : కంచిలి మండలం తలతంపర పంచాయతీ కళింగపుట్టుగ గ్రామంలో శ్రీవిజయబాల గణపతి లడ్డు వేలంలో జల్లు రవణయ్య అరవింద దంపతుల కుమారుడు జల్లు అఖిల్ 33,500 రూపాయలకు సొంతం చేసుకున్నారు.

## హిందువులకు తొలిపూజ వినాయక చవితే..!



కోటబొమ్మాళి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త : హిందువులకు తొలి పూజ వినాయక చవితేనని ఈ పండుగ తర్వాతనే అన్ని పండుగలు వస్తాయని అందుకే వినాయకునికి ఆదిదేవుడంటారని భగవద్గీత ప్రవచన కారులు సనపల కరుణ్‌కుమార్ అన్నారు. వినాయక నవరాత్రులు సందర్భంగా సోమవారం మండలంలో గల ఊడికలపాడు శ్రీరామమందిర ప్రాంగణంలో శ్రీశివశంకర భక్త భజన బృందం, వినాయక ఉత్సవ కమిటీ ప్రతినిధులు ఆధ్వర్యంలో సుమారు 2వేలు మందికి అన్నసమారాధన నిర్వహించారు. అలాగే గణేష్ నవరాత్రులు సందర్భంగా కోటబొమ్మాళి పంచాయతీ పరిధి జగనన్న కాలనీలో సుమారు 2వేలు మంది భక్తులకు అన్నసమారాధన నిర్వహించారు.



## గండం తప్పింది

ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త : ఒడిశాలో వాయుగుండం ప్రభావంతో తీవ్ర ముప్పు వాటిల్లుతుందన్న ఆందోళన నుంచి వాయుగుండం తీరం దాటడంతో అధికారులు, ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. సోమవారం భారీ వర్షాలు కురవడంతో అందరూ హడలిపోయారు. పూరి వద్ద తీవ్ర వాయుగుండంగా ఏర్పడి తీరం దాటడంతో మధ్యాహ్నం నుంచి ఎడతెరిపి రావడంతో ఊపిరి పీల్చుకున్నారు. జిల్లా రెవెన్యూ అధికారి అప్పారావు మండలంలో పర్యటించారు. అన్ని శాఖల అధికారులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. శాఖల వారీగా నష్టం అంచనా వేయాలని ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఎటువంటి ప్రాణ ఆస్తినష్టం జరగలేదని, ఇళ్లు కూలలేదని నివేదిక ఇచ్చారు. బాహుదా వరద ఉధృతిని, ఇన్నీసుపేట పద్మాపురం గెడ్డ వరద ఉధృతిని పరిశీలించారు. డొంకూరు సముద్రతీరాన్ని పరిశీలించి పరిస్థితి పర్యవేక్షించారు. ఈ పర్యటనలో తుపాన్ ప్రత్యేకాధికారి శ్రీనివాస్‌రెడ్డి, సిఐ చిన్నంనాయుడు, రూరల్ ఎస్సై శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ముంపునకు గురైన పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే కోండ్రు



సంతకవిటి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త : మండలంలో మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ సోమవారం విజయనగరం జిల్లా కలెక్టర్ అంబేద్కర్‌తో కలిసి సంతకవిటి మండలం రామరాయపురం పంచాయతీలో ముంపునకు గురైన పంటలను పరిశీలించారు. విస్తారంగా కురిసిన వర్షాలు కారణంగా వందల ఎకరాల వరి పంట నీట మునిగి తీవ్ర పంట నష్టం జరగడంతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లిస్తుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రైతులు అధైర్యపడవద్దని అన్నారు. వ్యవసాయ అధికారులు పంట నష్టంపై త్వరితగతిన నివేదిక అందజేయాలన్నారు. రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రైతులకు అన్ని విధాలుగా న్యాయం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంబేద్కర్, రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్, మాజీ తూర్పు కాపు చైర్మన్ కొల్ల అప్పలనాయుడు పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అనాధ ఆశ్రమంలో జేసీఐ సభ్యుల సేవలు



ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త : కంచిలి మండలం మండపల్లి సీతయ్య ఫౌండేషన్ అనాధాశ్రమంలో జేసీఐ సభ్యులు సేవలందించారు. జేసీఐ వారోత్సవాల్లో భాగంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. క్రియాశీలక సభ్యులు సీనియర్ సభ్యులు అధ్యక్షులు షన్ముఖ రావు ఘనంగా సన్మానించారు. అనుదీప్, స్వరూప్‌కుమార్, ఢిల్లేష్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పవన్‌కుమార్, ప్రేమ్‌సాయి, మల్లేస్, జయదేవ్, మధుబాబు, వెచ్చా రాము, మోహనవెంకటేష్, వెచ్చా సంతోష్, రాజ్‌కమల్, తదితరులు పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - జేసీ ఫరూక్ అహ్మద్ ఖాన్



మెళియాపుట్టి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త : మహేంద్రతనయలో వరద ఉధృతి అధికంగా ఉన్న నేపథ్యంలో నది తీర ప్రాంతాలలో ఉన్న రట్టిని, నడసంద్ర, కొసమాల, వసుంధర గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని శ్రీకాకుళం జిల్లా జేసీ ఫరూక్ అహ్మద్‌ఖాన్ టెక్కలి ఆర్డీఓ సుదర్శన్‌దొర అన్నారు. సోమవారం మెళియాపుట్టి మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో అధికారులతో సమావేశమై లోతట్టు ప్రాంతాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా మహేంద్రతనయ నది బ్రిడ్జి పరిశీలించారు. పరిసర గ్రామాల ప్రాంత ప్రజలకు అప్రమత్తం చేయాలని తెలియజేశారు. రట్టిని గ్రామంలోని మహేంద్రతనయ నదిని పరిశీలించారు. అందులో భాగంగానే ఒరిస్సా ప్రాంతంలో అత్యధిక వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మహేంద్రతనయ నదిలో వరద ఉధృతి పెరగవచ్చునని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆయనతో పాటు మండల ప్రత్యేకాధికారి రవికృష్ణ, తహశీల్దార్ హనుమంతరావు, ఎంపీడీఓ చంద్రకుమారి, ఈఓపీఆర్‌డి తిరుపతి పట్నాయక్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వైకుంతరావు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## అమెజాన్ డాట్ ఇన్‌లో ఓనమ్ స్టోర్‌పై రాయితీలు

టెక్కలి, సెప్టెంబర్ 9, ప్రభాత వార్త : అమేజాన్ ఇండియా దేశవ్యాప్తంగా ఓనమ్ స్టోర్ నో అందుబాటులోకి తీసుకువచ్చింది. పండగ సందర్భంగా సంప్రదాయబద్ధమైన దుస్తుల నుండి పూజా అవసరాల వరకు సరికొత్త ఎలక్ట్రానిక్స్, ఉపకరణాలు, హోమ్ డెకార్ వరకు, కస్టమర్స్ అన్ని శ్రేణులలో ఉత్తేజభరితమైన ఆఫర్లను పొందవచ్చు. సృజనాత్మకమైన కస్టమైజబుల్ ఈ-గిఫ్ట్ కార్డ్స్ కూడా అందుబాటులో ఉన్నాయి. అమేజాన్ ప్రైమ్ సభ్యుల కోసం, పండగ అనుభవం కొత్త స్థాయిలను చేరింది-మరింత సౌకర్యవంతమైన బహుమానపూర్వకమైన షాపింగ్ అనుభవం కోసం ప్రత్యేకమైన డీల్స్ అత్యంత వేగవంతమైన డెలివరీని తీసుకువచ్చారు. ఓనమ్ సంబరాలను మెరుగుపరచడానికి నొబిలిటి కేరళ సంప్రదాయ విలక్కు పంచమహల్ ఆయిల్ ల్యాంప్, ఆర్ట్ వర్క్ సాలిడ్ బ్రాస్ గజలక్ష్మి ఆయిల్ దియ లార్జ్ దీపం, పీకాక్ డిజైన్ హ్యాండ్ క్రాఫ్టెడ్ ల్యాంప్ బై డిజైన్ శాస్త్ర, ఫుల్ లగ్జరీ ఇన్ సెన్స్ స్టిక్స్, అక్షయకల్ప ఆర్గానిక్ ఘీ, కేరళ ఇన్ స్టెంట్ సాద్య పలద మిక్స్, అమేజాన్ బ్రాండ్ సాలిమో 6 పీస్ నాన్-స్టిక్ కుక్ వేర్ సెట్ తదితర మరెన్నో పరికరాలు ఉంచారు.

## సంతబొమ్మాళిలో భక్తిశ్రద్ధలతో గణపతి నిమజ్జనాలు





సంతబొమ్మాళి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త : సంతబొమ్మాళి మండలంలో వాడవాడలా గణపతి నవరాత్రులు కార్యక్రమాలు జరుగుతున్నాయి. కొన్ని గ్రామాల్లో మూడు రోజుల పాటు గణపతికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి భక్తులు సోమవారం అన్న సమారాధన కార్యక్రమం చేశారు. మండల కేంద్రం సంతబొమ్మాళిలో వెలమవీధి, దమ్మలవీధి, గారవీధి రామదాసువీధి, గొల్లవీధి, బీసీ కాలనీ వీధుల్లో భక్తిశ్రద్ధలతో గణేష్ నిమజ్జనం కార్యక్రమం నిర్వహించారు. ఈ నిమజ్జనం కార్యక్రమంలో గణనాధుని మేళతాళాలతో కోలాటం నృత్యాలతో ఊరేగింపు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు అన్నసమారాధన కార్యక్రమం చేపట్టారు. వేలాది మంది భక్తులు వెలమ, రామదాసు వీధుల్లో గణేష్ ప్రసాదం ఆరగించారు. స్వామి వారి ప్రసాదం లడ్డును వేలంపాట నిర్వహించారు.

## మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలుగా లలిత కుమారి



వీరఘట్టం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త : వీరఘట్టం మండల మహిళ సమాఖ్య అధ్యక్షులుగా కంబర గ్రామానికి చెందిన కనుగుల లలిత కుమారిని సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం స్థానిక వెలుగు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా కనుగుల లలితకుమారి (కంబర) ఉపాధ్యక్షులుగా కందుల చంద్రకళ (వండువ) కార్యదర్శిగా ఎం.కళావతి (కంబరవలస' ఉప కార్యదర్శిగా పైల పార్వతి (తెట్టంగి), కోశాధికారిగా బలివాడ శ్రీదేవి (వీరఘట్టం)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలో 46 గ్రామ సంఘాలు ఉండగా ఇందులో 43 సంఘాలు హాజరై కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ఏపీఎం శివన్నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన అధికారులు



కంచిలి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త : కంచిలి మండలంలో భారీ వర్షాలు కారణంగా కంచిలి మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూంను మండల ప్రత్యేకాధికారి జి.రఘునాథ్, అసిస్టెంట్ డైరెక్టర్ (యానిమల్ హస్బెండరీ) పరిశీలించి కంచిలి మెయిన్‌రోడ్డు పెట్రోల్ బంక్ వద్ద రహదారిపై చెట్టు కొమ్మలు పడి ఉన్న ప్రాంతాన్ని పరిశీలించి ప్రజా రవాణాకు అంతరాయం లేకుండా చూడాలని, బైరిపురం జంక్షన్ వద్ద వరద నీరు రోడ్డుపై నిలిచి ఉన్న ప్రాంతాన్ని పరిశీలించి డ్రైనేజ్ ప్లేట్ తెరిపించి నీటిని వదిలేలా చర్యలు తీసుకున్నారు. ఎంఎస్‌పల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల నారాయణబట్టి గ్రామం వద్ద రమదారిపై వరదనీటిని పరిశీలించి ఆర్‌అండ్‌బి అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. అనంతరం బూరగాం గ్రామ సచివాలయంను తనిఖీ చేసి పారిశుధ్య పనులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, మండల విద్యాశాఖాధికారులు, మండల వ్యవసాయాధికారి పాల్గొన్నారు.

## భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి



పాతపట్నం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా కురుస్తున్న భారీ వర్షాల పట్ల నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పాతపట్నం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు రెడ్డి శాంతి సూచించారు. వర్షాభావ ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలు అత్యవసరమైతే తప్ప ఎవరూ అనవసరంగా బయటకు రావద్దని కోరారు. భారీ వర్షాల కారణంగా వంతెనలు, కాజ్‌వేలపై నుంచి అధికంగా నీరు ప్రవహిస్తున్నప్పుడు వాటిపై నుంచి ఎవరూ ప్రయాణం చేయవద్దని నీటి ప్రవాహం తగ్గే వరకు వేచి ఉండాలని తెలిపారు. రహదారులు కోతకు గురయ్యే అవకాశం అధికంగా ఉన్నందున వాహనదారులు ప్రయాణ సమయంలో జాగ్రత్తలు వహిస్తూ రహదారి ప్రమాదాలకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## అధికారులు అప్రమత్తంగా ఉండండి



కంచిలి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త : తుపాన్ ప్రభావంతో స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఇచ్ఛాపురం నియోజకవర్గం ఎమ్మెల్యే అశోక్‌బాబు స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం ఉదయం తహశీల్దార్ వై.జయలక్ష్మి, ఎంపీడీఓ వి.నీరజ, వ్యవసాయాధికారి బి.ధనుంజయలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా ప్రజలకు అప్రమత్తం చేసి లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని, వరదనీరు ఎక్కడ కూడా నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, పంట పొలాలు ఎంత వరకు దెబ్బతిన్నాయని మండల వ్యవసాయాధికారి వారి ద్వారా ఆరా తీసారు. వర్షం తగ్గిన తర్వాత పారిశుధ్య పనులు నిర్వహించాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని బ్లీచింగ్ కోఆర్డినేషన్ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కంచిలి ఎస్సీ కాలనీలో ఇళ్లలోకి నీరు చేరిపోతుందని, నీరు చేరకుండా చర్యలు చేపట్టాలని, అలాగే వర్షాలకు కూలిపోయిన రైల్వే ప్రహరీగోడ, మాజీ ఎమ్మెల్యే నరేష్ అగర్వాలా ఇంటి ఎదురుగా కూలిన చెట్లును పరిశీలించి వెంటనే తొలగించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డిటి సంతోష్, వీఆర్వో శ్రీను, తెలుగుదేశం పార్టీ నాయకులు జగదీష్ పట్నాయక్, మురళీమోహన్ పట్నాయక్, కురయ్య, తహశీల్దార్, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## భారీ వర్షాలతో కూలిన గోడ



కోటబొమ్మాళి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త : రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలం హరిశ్చంద్రపురం గ్రామంలో శీపాద క్షేసరమ్మకు చెందిన నివాస గృహంకు చెందిన గోడ పాక్షికంగా కూలిపోయింది. అయితే ఆ సమయంలో ఇంటిలో ఎవరూ లేకపోవడంతో పెద్దప్రమాదం తప్పింది. క్షేసరమ్మ కొన్నేళ్ల క్రితం మృతి చెందడంతో అప్పటి నుంచి ఆ ఇంటిలో ఎవ్వరు నివాసం ఉండడం లేదు. అయితే దీని కారణంగా ఇంటికి ఆనుకుని ఉన్న ఇదే గ్రామానికి చెందిన చాప లక్ష్మి నివాస గృహానికి ప్రమాదం పొంచి ఉందని స్థానికులు చెబుతున్నారు.

## సస్యరక్షణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించిన యూనిట్ ఇన్‌ఛార్జి



కొత్తూరు, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త : మండలంలోని గిరిజన గ్రామం మాకవరం యూనిట్ పరిధిలోని మాకవరం, కాకరగూడ గ్రామాల్లో సామూహికంగా రైతులకు వరి పొలంలో సస్యరక్షణ చర్యలు చేపట్టడం వలన కలిగే ప్రయోజనాలు, వాటి ఉపయోగం గురించి సోమవారం మాకవరం యూనిట్ ఇన్‌చార్జ్ జగన్ రైతులకు వివరించారు. ప్రధానంగా వరి సస్యరక్షణలో భాగంగా పొలం గట్ల చుట్టూ కంది, బంతి, ఆకుకూరలు, కాయగూరలు, తీగజాతి మొక్కలు నాటుకోవాలన్నారు. ఆకుకూరలు వలన పంట పొలాలను హాని కలిగించే పురుగులను ఎటువంటి రసాయన మందులు వాడకుండా నివారించవచ్చన్నారు. అలాగే వరిలో ఎక్కువగా వచ్చే రసం పీల్చు పురుగు, మొవ్వ పురుగు నివారణకు పసుపు రంగు జిగురు పూసిన అట్టలు, లింగాకర్షక బుట్టలను పొలంలో పెట్టడం వలన పంటలకు హాని చేసే పురుగులు ఎటువంటి మందులు లేకుండా నివారించి పంటకు మేలు చేసే మిత్ర పురుగుల సంఖ్య పెరుగుదలకు ఈ సస్యరక్షణ చర్యలు ఎంతగానో ఉపయోగపడతాయని జగన్ రైతులకు సూచించారు. ఒక ఎకరానికి 200రూపాయల అతి తక్కువ ఖర్చుతో మొవ్వ పురుగు మరియు దోమలను నివారించవచ్చని జగన్ తెలియజేశారు. వీటిని రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు అందుబాటులో ఉంటాయని తెలుపుతూ రైతులందరూ తప్పనిసరిగా ఉపయోగించుకోవాలని మాకవరం యూనిట్ ఇన్‌చార్జ్ జగన్ తెలిపారు. కార్యక్రమంలో ఐసిఆర్‌పిలు ఎస్.వెంకటరావు, ఆర్.ధనలక్ష్మి, రమణమ్మలతో సహా పలువురు మహిళలు, రైతులు పాల్గొన్నారు.

## న్యూట్రిషన్ బ్రాండ్ ఫిట్‌డేలో సూపర్ స్టార్ మహేష్ బాబు పెట్టుబడి

అరసవిల్లి, సెప్టెంబర్ 9, ప్రభాత వార్త : భారతదేశంలో ప్రముఖ న్యూట్రాస్యూటికల్ స్టార్టప్ అయిన ఫిట్‌డే, సూపర్ స్టార్ మహేష్ బాబుకు చెందిన సంస్థ జీఎంబి ఎంటర్‌టైన్‌మెంట్ నుంచి వ్యూహాత్మక పెట్టుబడిని అందుకున్నట్లు వెల్లడించింది. పోషకాహారం, ఆరోగ్యకరమైన స్నాక్స్ పరిశ్రమలో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలనే ఫిట్‌డే మిషన్‌లో ఇది ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. 10,000 కంటే ఎక్కువ స్టోర్‌లలో అందుబాటులో ఉన్న ఫిట్‌డే రిటైల్ మార్కెట్‌లో బలమైన పునాదిని ఏర్పరచుకుంది. మహేష్ బాబు పెట్టుబడి ఫిట్‌డే రిటైల్ కార్యకలాపాలను విస్తరించేందుకు కొత్త మార్కెట్‌లలోకి ప్రవేశించేందుకు తోడ్పడుతుంది. ఈ భాగస్వామ్యం ఆరోగ్యం, శ్రేయస్సును ప్రోత్సహించడంలో ఫిట్‌డే నిబద్ధతను నిరూపించడమే కాకుండా న్యూట్రాస్యూటికల్ పరిశ్రమలో వృద్ధి, ఆవిష్కరణల కోసం బ్రాండ్ సామర్థ్యాన్ని హైలైట్ చేస్తుంది.

శ్రీకాకుళం వార్త



## గంజాయి సేవించేవారిపై కూడా కేసులు

### జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి



ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త : గంజాయి సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేస్తామని జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి అన్నారు. గంజాయి అక్రమ రవాణాకు పాల్పడినా, విక్రయించినా, సేవించినా కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు. రెండవ సారి పట్టుబడితే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. ఆంధ్రా ఒరిస్సా సరిహద్దు శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం పురుషోత్తపురం చెక్‌పోస్టు వద్ద 25.56 కిలోల గంజాయిని సీజ్ చేసి ఆరుగురిని అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి చెప్పారు. సోమవారం సర్కిల్ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. పురుషోత్తపురం వద్ద లారీ డ్రైవర్లకు గంజాయిని విక్రయిస్తున్న అదే గ్రామానికి చెందిన బుగ్గ చిరంజీవి, బుగ్గ సావిత్రి, వికెపేటకు చెందిన తెలుకల కృష్ణసాహు ఒడిశా గంజాం జిల్లా పాత్రపురం బ్లాక్ కిన్‌పురియా గ్రామానికి చెందిన రవీంద్రసేఠి, సింహాచలం సేఠి తమిళనాడు తిరునవెల్లి జిల్లా వెట్టూరు గ్రామానికి చెందిన రమేష్ వేలయత్తంలను అరెస్ట్ చేసినట్లు చెప్పారు. బుగ్గ చిరంజీవి తల్లి బుగ్గ సావిత్రి తెలుకల కృష్ణసాహు పురుషోత్తపురం పాత చెక్‌పోస్టు వద్ద పాన్‌షాప్ నిర్వహిస్తున్నారు. ఒడిశా తెలుగోడు సంతలో రవీంద్రసేఠి వద్ద గంజాయి కొనుగోలు చేసి కేజీ 3వేల రూపాయలకు లారీ డ్రైవర్లకు అమ్ముతున్నట్లు చెప్పారు. తమిళనాడుకు చెందిన రమేష్ వేలయత్తం కూడా గంజాయి వ్యాపారం చేస్తూ బుగ్గ చిరంజీవి ద్వారా గంజాయిని కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ క్రమంలో వీరిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వీరి వద్ద నుంచి ఒక ద్విచక్ర వాహనం, ఏడు మొబైల్ ఫోన్‌లను 25.56 కిలోల గంజాయిని సీజ్ చేసినట్లు చెప్పారు. గంజాయిపై ఉక్కుపాదం మోపుతున్నట్లు చెప్పారు. కాలేజీలలో విద్యార్థులు మాదక ద్రవ్యాల పట్ల బానిసలు కాకుండా ఉండేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తాను ఎస్పీగా బాధ్యతలు చేపట్టాక జిల్లాలో ఇది మూడో కేసు అని చెప్పారు. గంజాయి ఎక్కడైనా అక్రమ రవాణా జరిగినట్లయితే తమకు సమాచారం ఇవ్వాలని, గంజాయి సేవించిన వారిపైకూడా కేసులు నమోదు చేస్తామని అన్నారు. కీలకంగా వ్యవహరించిన స్పెషల్ బ్రాంచ్ సీఐ ఇమ్మాన్యుయేల్ రాజును అభినందించారు. విలేకర్ల సమావేశంలో కాశీబుగ్గ డిఎస్పీ, ఇన్‌చార్జ్ క్రైమ్ ఎఎస్పీ పాత్రుని శ్రీనివాసరావు, సీఐ ఎం.చిన్నంనాయుడు, టౌన్ ఎస్సై వి.చిన్నంనాయుడు, రూరల్ ఎస్సై శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## వరి పంటలో రైతులు మెళకువలు పాటించాలి

### - ఏఓ మోహనరావు



ఆముదాలవలస, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త : గత మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు రైతులు మెళకువలు పాటించి సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయాధికారి మెట్ట మోహనరావు తెలిపారు. సోమవారం కొర్లకోట, చీమలవలస, తొగరం, కలివరం, దూసి తదితర గ్రామాల్లో వరదల వల్ల నీట మునిగిన పంట పొలాలు పరిశీలించారు. ఈ సందర్భంగా మోహనరావు మాట్లాడుతూ పంట పొలాల్లో నీరు ఉండకుండా తక్షణమే బయటకు పంపించే ఏర్పాట్లు చేయాలని రైతులకు సూచించారు. వర్షాల కారణంగా పంటలకు తగిన సస్యరక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. రైతులకు ఎటువంటి సందేహాలు ఉన్నా గ్రామస్థాయిలో ఉన్న వ్యవసాయ సిబ్బందిని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రమణమూర్తి, వీఆర్వోలు, వీఏఏలు, రైతులు పాల్గొన్నారు.

## పేకాట శిబిరంపై దాడి.. ఏడుగురు అరెస్టు

సంతబొమ్మాళి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త : నౌపడ స్టేషన్ పరిధి మూడు రోజులు జంక్షన్ జగనన్న కాలనీలో ఏడుగురు పేకాట రాయుళ్లు ఆడుతున్న స్థావరంపై నౌపడ పోలీసులు దాడి చేశారు. సోమవారం కొంత మంది వ్యక్తులు కలిసి పేకాట ఆడుతున్నారని నౌపడ పోలీసులకు అందిన సమాచారంతో పోలీసులు వెళ్లి రైడ్ చేసి ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.11,970 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై కిషోర్ వర్మ తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధికి బిజెపి ఎమ్మెల్యేల ఒక నెల వేతనం



రణస్థలం, సెప్టెంబర్ 9, ప్రభాతవార్త : ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే బీజేపీ ఫ్లోర్ లీడర్ విష్ణుకుమార్ రాజు మరియు వైద్యశాఖ మంత్రి సత్య కుమార్ విజయవాడ కలెక్టరేట్లో సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసి బిజెపి తరఫున ఉన్న ఎనిమిది మంది ఎమ్మెల్యేలు తమ ఒక నెలవారి వేతనాన్ని విజయవాడ వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికి అందిస్తున్నట్టు ముఖ్యమంత్రి తెలియజేయడం జరిగింది. ముఖ్యమంత్రి కూడా దీనిపై అభినందనలు తెలిపారు. ఇదే విషయమై ఎచ్చెర్ల ఎమ్మెల్యే స్పందిస్తూ విజయవాడ వరద బాధితుల సహాయార్థం బిజెపి శాసనసభ పక్షం ముందుకురావడం ఆనందంగా ఉందని, ఎచ్చెర్ల నియోజకవర్గం ప్రజల తరపున ముఖ్యమంత్రి సహాయ నిధికి తమ వంతు విరాళం అందించడానికి త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబు కలుస్తానని తెలియజేశారు.

## వాడబలిజవీధిలో ఘనంగా వినాయక చవితి పూజలు



శ్రీకాకుళం, సెప్టెంబర్9, ప్రభాత వార్త : శ్రీకాకుళం, దమ్మలవీధి (వాడబలిజవీధి) యువకులంతా కలిసి శ్రీ రామమందిరంలో వినాయక చవితి సందర్భంగా శ్రీశ్రీశ్రీ వరసిద్ధి వినాయకున్ని నిలిపారు. స్వామి వారికి భక్తులందరూ పూజలు జరిపి స్వామివారి దీవెనలు పొందారు.

## విజయవాడ ఈస్ట్ 16వ డివిజన్‌లో పర్యటించిన ఎమ్మెల్యే ఎంజీఆర్

### నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



పాతపట్నం, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు విజయవాడ ఈస్ట్ 16వ డివిజన్ భూపేష్ గుప్తా నగర్‌లో వరద నష్టం గణనలో ఇంటింటికి పర్యటించిన పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు. వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ, కలుషిత వాతావరణంలో వున్న ప్రజలకు నిత్యం వైద్య సదుపాయాలు కల్పించేటట్లు ఆదేశించడం, వరదల్లో సర్వం కోల్పోయిన కుటుంబాలకు పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పి ఎన్‌డిఎ కూటమి మరియు ముఖ్యమంత్రి అండగా ఉంటామని భరోసా కల్పించారు.

## పారిశుధ్య పనులు వేగవంతం చేయండి

కోటబొమ్మాళి, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త : మండలంలో గల తిలారు గ్రామంలో పారిశుధ్య పనులను వేగవంతం చేయాలని మండల ప్రత్యేకాధికారి ఆర్.గడ్డెమ్మ అధికారులను సూచించారు. సోమవారం ఆమె తిలారు గ్రామంలో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. అయితే ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు కారణంగా వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ఈ విషయమై గ్రామస్తులందరు స్పందించి ఎవరి ఇంటి వద్ద వారు పరిశుభ్రత చేసుకోవాలని, వాడి వదిలేసిన కొబ్బరి బొండాలు, పాత టైర్లు వంటివి గ్రామానికి దూరంగా వేయాలని, గ్రామంలో పారిశుధ్య పనులు జరిగిన తర్వాత బ్లీచింగ్‌చల్లి, బావుల్లో క్లోరినేషన్ చేయాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు.

10-9pg10.qxd OK:10-9pg10.qxd 1/1/02 6:31 AM Page 1



# బంగ్లా తొలి టెస్టుకు భారత్ జట్టు ఖరారు



## రోహిత్ కెప్టెన్సీలో 16 మందిని ప్రకటించిన బిసిసిఐ

**న్యూఢిల్లీ:** బంగ్లాదేశ్ టెస్టు సిరీస్‌లో తొలి మ్యాచ్ కోసం భారత్ టీమ్ ఖరారైంది. భారత్ వేదికగా ఈ నెల 19న తొలి టెస్టు ప్రారంభం కానుంది. ఈ పర్యటనలో భారత్, బంగ్లాదేశ్ మధ్య రెండు టెస్టులు, మూడు టీ20 మ్యాచ్‌లు జరుగను న్నాయి. ఈ మేరకు దీనికి సంబంధించి రోహిత్ శర్మ కెప్టెన్సీలో 16 మందితో కూడిన జట్టును భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ప్రకటించింది. ఇక రోడ్డు ప్రమాదం తర్వాత చాలా కాలం క్రికెట్‌కు దూరంగా ఉన్న రిషబ్ పంత్, ఈ సిరీస్‌తో దాదాపు 20 నెలల అనంతరం టీమిండియా టెస్టు టీమ్‌లో రీ ఎంట్రీ ఇవ్వనున్నాడు. ప్రస్తుతం జరుగుతున్న దులీప్ ట్రోఫీలో ఇండియా-ఎ జట్టుపై రెండో ఇన్నింగ్స్‌లో టాపార్డర్ విఫలమైన సమయంలో హాఫ్ సెంచరీతో అదరగొట్టాడు. 47 బంతుల్లోనే 61 పరుగులతో సత్తా చాటాడు. అందులో 9 ఫోర్లు, 2 సిక్స్‌లుఉన్నాయి. పంత్‌తో పాటు, ధ్రువ్ జురెల్ వికెట్ కీపర్‌గా ఎంపికయ్యాడు. యంగ్ బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్‌కు కూడా ఈ జట్టులో చోటు దక్కింది. ఇక దులీప్ ట్రోఫీ-2024 తొలి మ్యాచ్‌లో అదరగొట్టిన పేసర్ యశ్ దయాల్ తొలి సారి టీమ్ ఇండియాకు ఎంపికయ్యాడు. ఈ టోర్నీలో తన ప్రదర్శనలో సెలక్టర్ల దృష్టిని ఆకర్షిం చిన దయాల్ ఈ సిరీస్‌తోనే టెస్టు క్యాప్ అందుకునే ఛాన్స్ ఉంది. మరోవైపు ఆకాశ్ దీప్ కూడా జట్టులో తన స్థానం నిలిపుకున్నాడు. ప్రస్తుతం జరుగుతున్న దులీప్ ట్రోఫీలో ఆకాశ్ తొలి మ్యాచ్‌లోనే వరుస ఇన్నింగ్స్‌ల్లో (4/60, 5/56) అదిరే ప్రదర్శన చేశాడు. కాగా బంగ్లాదేశ్ పర్యటన షెడ్యూల్ ప్రకారం తొలి టెస్టు చెన్నైలో ఈ నెల 19 నుండి 23 వరకూ, రెండో టెస్టు కాన్పూర్‌లో 27 నుండి అక్టోబరు 1వ తేదీవ వరకూ జరగనుంది. ఇక తొలి టీ20 అక్టోబరు 6న గ్వాలియర్‌లోను, రెండో టీ 20 అక్టోబరు 9న ఢిల్లీలోనూ, మూడో టీ20 అక్టోబరు 12వ తేదీన హైదరాబాద్‌లో జరగనుంది. భారత్ జట్టు : రోహిత్ శర్మ (కెప్టెన్), యశస్వీ జైస్వాల్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లి, కేఎల్ రాహుల్, సర్ఫరాజ్ ఖాన్, రిషబ్ పంత్ ( వికెట్ కీపర్), ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, అక్షర పటేల్, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, ఆకాశ్ దీప్, జస్ప్రిత్ బుమ్రా, యశ్ దయాల్.




## ఇంగ్లండ్‌కు షాకిచ్చిన శ్రీలంక
### 8 వికెట్ల తేడాతో ఘన విజయం

**న్యూఢిల్లీ:** టెస్ట్ మ్యాచ్‌లో ఆతిథ్య ఇంగ్లండ్‌కు పర్యాటక శ్రీలంక ఊహించని షాకిచ్చింది. కెన్నింగ్‌స్టన్ ఓవల్ వేదికగా సోమవారం జరిగిన ఈ మ్యాచ్‌లో శ్రీలంక 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఫలితంగా మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 1-2 తేడాతో ముగించింది. ఈ సిరీస్‌లోని తొలి టెస్ట్ మ్యాచ్‌ల్లో ఇంగ్లండ్ గెలిచింది. 219 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన శ్రీలంక పథుమ్ నిసాంక సూపర్ సెంచరీతో 127 పరుగులు, 13 ఫోర్లు, 2 సిక్సర్లతో నాటౌట్‌గా చెలరేగడంతో అద్భుత విజయం సాధించింది. నిసాంక 32 పరుగులు, 3 ఫోర్లతో నాటౌట్‌గా నిలిచిన ఏజెంలో మాథ్యూస్‌తో కలిసి శ్రీలంకు విజయతీరాలకు చేర్చాడు. లంక ఇన్నింగ్స్‌లో దిముల్ కరుణరత్నే 8 పరుగులు, కుసాల్ మెండీస్ 39 పరుగులకు ఔటయ్యారు. ఇంగ్లండ్ బౌలర్లలో క్రిస్ వోక్స్, అట్కిన్సన్ తలో వికెట్ పడగొట్టారు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 325 పరుగులు చేసింది. ఓలీ పోప్ భారీ శతకంతో 154 పరుగులు చేసి కదం తొక్కాడు. బెన్ డకెట్ 86 పరుగులు చేసి సెంచరీ అవకాశాన్ని చేజార్చుకున్నాడు. అనంతరం శ్రీలంక తొలి ఇన్నింగ్స్‌లో 263 పరుగులకు ఆలౌట్ అయింది. నిసాంక 64 పరుగులు, ధనంజయ డిసిల్వ 69 పరుగులు, కమిందు మెండీస్ 64 పరులతో అర్ధ సెంచరీలు చేసి రాణించారు. ఆ తర్వాత లంక బౌలర్లు చెలరేగిపోవడంతో ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్‌లో 156 పరుగులకే కుప్పకూలింది. లహీరు కుమార 4 వికెట్లు, విశ్వ పెర్నాండో 3 వికెట్లు, అశిత ఫెర్నాండో 2 వికెట్లు, మిలన్ రత్నాయకే ఒక వికెట్ పడగొట్టారు. ఇంగ్లండ్ ఇన్నింగ్స్ జెమీ స్మిత్ 67 పరుగులతో ఒక్కడే అర్ధ సెంచరీ చేశాడు. 219 పరుగుల లక్ష్య ఛేదనలో శ్రీలంక 2 వికెట్లు కోల్పోయి విజయతీరాలకు చేరింది.

## ఒక్క బంతి పడకుండానే ముగిసిన మ్యాచ్
### వర్షంతో అఫ్ఘాన్, న్యూజిలాండ్ మధ్య తొలి మ్యాచ్ క్లోజ్

**న్యూఢిల్లీ:** అఫ్ఘాన్, న్యూజిలాండ్ మధ్య జరుగుతున్న టెస్ట్ మ్యాచ్ మొదటి రోజే ఆటంకం కలిగింది. భారత్ వేదికగా ఇరు జట్ల మధ్య తొలి మ్యాచ్ వర్షం ప్రభావం కారణంగా ఒక్క బంతి కూడా పడకముందే ఆట ముగిసిపోయింది. ఫలితంగా మ్యాచ్‌ను ఘనంగా ఆరంభించాలనుకున్న ఇరు జట్లుకు చేదు అనుభవమే మిగిలింది. కాగా తమ దేశంలో మ్యాచ్‌కు అనుకూల పరిస్థితులు లేని నేపథ్యంలో భారత్ వేదికగా కివీస్‌తో పోటీకి అన్ని రకాలుగా అఫ్ఘాన్ సిద్ధమైంది. భారత్‌లోని గ్రేటర్ నోయిడాలోని స్పోర్ట్స్ కాంప్లెక్స్ గ్రౌండ్‌లో సోమవారం ఈ మ్యాచ్ ప్రారంభం కావాల్సి ఉంది. అయితే గత రెండు వారాలుగా నోయిడాలో భారీ వర్షాలు కురుసు న్నాయి. దీంతో అవుట్‌ఫీల్డ్ మొత్తం పూర్తిగా తడిచిపోయింది. సోమవారం కాస్త ఎండగానే ఉన్నా అవుట్ ఫీల్డ్ మాత్రం పూర్తిగా ఆరలేదు. ఇలాంటి పరిస్థితుల్లో మ్యాచ్ నిర్వహిస్తే ఫీల్డింగ్ సమయంలో ఆటగాళ్లు జారిపడే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో ఆటగాళ్ల భద్రత దృష్ట్యా తొలి రోజు ఆట రద్దు చేస్తున్నట్లు అంపైర్లు ప్రకటించారు. మంగళవారం నుండి నాలుగు రోజుల పాటు మ్యాచ్‌ను నిర్వహిస్తున్నట్లు వెల్లడిం చారు. అలాగే అనూహ్య పరిస్థితుల్లో తొలి రోజు ఆట రద్దైన కారణంగా మిగిలిన నాలుగు రోజులు అరగంట ఎక్కువ సేపు ఆటను కొనసాగిస్తామని పేర్కొన్నారు.

### ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీలో..
## హాకీ ఇండియా రెండో గ్రాండ్ విక్టరీ




**న్యూఢిల్లీ:** ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీలో పురుషుల హాకీ ఇండియా వరుసగా రెండో విజయం నమోదు చేసింది. సోమవారం జపాన్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ 5-1తో గ్రాండ్ విక్టరీ కొట్టింది. అభిషేక్ 2వ నిముషంలోను, సంజయ్ 17వ నిముషంలో, ఉత్తమ్ సింగ్ 54వ నిముషంలో, సుఖ్‌జిత్ 60వ నిముషంలో గోల్స్ సాధించారు. జపాన్ నుండి కజుమస 41వ నిముషంలో ఒక్కడే ఒక గోల్ చేశాడు. మ్యాచ్‌లో పూర్తి ఆధిపత్యం చెలాయించిన భారత్ భారీ విజయం ఒదు చేసింది. మ్యాచ్‌లో భారత్ తొలి నిముషంలోనే గోల్ చేసి ప్రత్యర్థిపై ఒత్తిడి తెచ్చింది. సుఖ్‌జీత్ 1వ నిముషంలో ఫస్ట్ గోల్ సాధించాడు. తర్వాత రెండో నిముషంలో అభిషేక్ మరో గోల్ చేసి భారత్‌ను 2-0తో ముందంజలో ఉంచాడు. దీంతో జపాన్‌పై ఒత్తిడి మరింత పెరిగింది. ఇక 17వ నిముషం వద్ద పెనాల్టీ కార్నర్‌లో సంజయ్ మరో గోల్ కొట్టడం వల్ల భారత్ ఫస్ట్ హాఫ్‌లో 3-0తో లీడ్‌లోకి వెళ్లింది. ఇక సెకండ్ హాఫ్‌లోనూ అదే ఊపుతో భారత్ మరో రెండు గోల్స్ సాధించి జపాన్‌ను చిత్తుగా ఓడించింది. ఇదే టోర్నమెంట్‌లో భారత్ ఆదివారం చైనాతో జరిగిన తొలి మ్యాచ్‌లో 3-0 తేడాతో భారత్ విజయం సాధించింది. కాగా ఈ నెల 11వ తేదీన మలేషియాతో భారత్ ఢీ తలపడనుంది. ఈ మ్యాచ్‌తో రాబిన్ రౌండ్ ముగుస్తుంది. మొత్తం ఆరు జట్లలో టాప్-4లో ఉన్న టీమ్స్ సెమీ ఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. టోర్నీలో భాగంగా ఈ నెల 16వ తేదీన సెమీస్, 17వ తేదీన ఫైనల్ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఇక ఈ టోర్నీలో భాగంగా హై ఓల్టేజీ మ్యాచ్ ఈ నెల 14వ తేదీన భారత్‌కు, పాకిస్థాన్‌కు మధ్య జరగనుంది.

## యుఎస్ ఓపెన్ ఛాంపియన్‌గా సిన్నర్



**న్యూఢిల్లీ:** యూఎస్ ఓపెన్ పురుషుల సింగిల్స్ విజేతగా ప్రపంచ నంబర్ వన్, ఇటలీ టెన్నిస్ స్టార్ జానిక్ సిన్నర్ నిలిచాడు. న్యూయార్క్‌లోని ఆర్థర్ ఆషే స్టేడియంలో జరిగిన ఫైనల్ పోరులో అమెరికాకు చెందిన టేలర్ ఫ్రిట్జ్‌పై 6-3, 6-4, 7-5 తేడాతో సిన్నర్ విజయం సాధించాడు. దాదాదాపు రెండు గంటల పాటు సాగిన తుది పోరులో ప్రత్యర్థిని సిన్నర్ చిత్తు చేశాడు. మూడు సెట్లలోనూ పూర్తి ఆధిపత్యం సాధించిన ఈ ఇటాలియన్ స్టార్ తొలి యూఎస్ ఓపెన్ టైటిల్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. 23 ఏళ్ల సిన్నర్‌కు ఈ ఏడాదిలో ఇది రెండవ గ్రాండ్ స్లామ్ టైటిల్ కావడం విశేషం. ఈ ఏడాది ఆరంభంలో ఆస్ట్రేలియా ఓపెన్ టైటిల్‌ను గెలుచుకోగా, తాజాగా ప్రతిష్టాత్మక యూఎస్ ఓపెన్‌ను కూడా సిన్నర్ సొంతం చేసుకున్నాడు. అదే విధంగా యూఎస్ ఓపెన్ ట్రోఫీని సొంతం చేసుకున్న మొట్టమొదటి ఇటాలియన్‌గా సిన్నర్ చరిత్రకెక్కాడు. ఇప్పటి వరకూ ఏ ఇటలీ టెన్నిస్ క్రీడాకారుడు కూడా యూఎస్ ఓపెన్ టైటిల్‌ను గెలువ లేదు. ఇక ఈ ట్రోఫీని టెన్నిస్ దిగ్గజం ఆండ్రీ అగస్సీ చేతుల మీదుగా సిన్నర్ అందుకున్నాడు.

## బంగ్లాదేశ్‌కు అదానీ గ్రూప్ వార్నింగ్




**ముంబై, సెప్టెంబర్ 9:** రాజకీయ అనిశ్చితితో సతమతమవుతోన్న పొరుగుదేశం బంగ్లాదేశ్‌లో ఇంధన సంక్షోభం నానాటికీ తీవ్రమవుతోంది. ఇంధన కొరతను తీర్చుకునే క్రమంలో అప్పుల భారం తాత్కాలిక ప్రభుత్వం నెత్తిన నిప్పుల కుంపటిగా మారింది. భారత్‌కు చెందిన అదానీ గ్రూప్‌నకు ఆ దేశం దాదాపు 500 మిలియన్ డాలర్ల బకాయిలు చెల్లించాల్సి ఉంది. దీనిపై తాజాగా ఆ సంస్థ బంగ్లా ప్రభుత్వాన్ని హెచ్చరించింది. ఝార్ఖండ్‌లో అదానీ పవర్‌కు చెందిన గొడ్డా ప్లాంట్ నుంచి మొత్తం విద్యుత్ ఉత్పత్తిని బంగ్లాదేశ్‌కు సరఫరా చేసేందుకు ఒప్పందం జరిగింది. 2017లో అప్పటి ప్రధాని షేక్ హసీనా ప్రభుత్వం ఆధ్వర్యంలో బంగ్లాదేశ్ పవర్ డెవలప్‌మెంట్ బోర్డుతో అదానీ గ్రూప్ 25యేళ్లకు అగ్రిమెంట్ చేసుకుంది. ఈ ఒప్పందం కింద ప్లాంట్‌లో ఉత్పత్తి అయ్యే 1496 మెగావాట్ల విద్యుత్‌ను బంగ్లాదేశ్‌కు సరఫరా చేస్తున్నారు. బంగ్లాదేశ్ విద్యుత్ డిమాండ్‌లో ఇది 10శాతానికి సమానం. 2023 జూన్‌లో ఈ ప్లాంట్‌లో విద్యుత్ ఉత్పత్తి మొదలవగా, అప్పటి నుంచి బంగ్లాదేశ్‌కు సరఫరా చేస్తున్నాయి. ఖర్చులు, ఇతరత్రా కారణాలతో ఈ చెల్లింపులను బంగ్లాదేశ్ ప్రభుత్వం పూర్తి చేయలేక పోయింది. ఈ బకాయిలు ఇప్పుడు దాదాపు 500 మిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. దీంతో అదానీగ్రూప్ మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని బంగ్లా తాత్కాలిక ప్రభుత్వా న్ని హెచ్చరించింది. ఈ పరిస్థితిని ఇలాగే కొనసాగించ లేమని పేర్కొంది. అయితే ప్రస్తుతానికి సరఫరాను నిలిపి వేయడం లేదని స్పష్టం చేసింది. తాజా రాజకీయ పరిస్థితుల కారణంగా బంగ్లాదేశ్ ఆర్థికవ్యవస్థ కుదేలైంది. దీంతో ప్రపంచ బ్యాంకు వంటి ఆర్థిక సంస్థల నుంచి యూనస్ ప్రభుత్వం సాయం కోరుతోంది.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై, సెప్టెంబర్ 9:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో ఉదయం నష్టాల్లో ప్రారంభమైన సూచీలు, తర్వాత కోలుకున్నాయి. ఐసిఐసిఐ, ఐటిసి, హెచ్‌డిఎఫ్‌సి, హిందుస్థాన్ యూనిలీవర్, కోటాక్ మహీంద్రా బ్యాంకు వంటి అధిక వెయిటేజీ కలిగిన స్టాక్స్‌లో కొనుగోళ్లు సూచీలకు దన్నుగా నిలి చాయి. మరోవైపు అమెరికాలో ఆగస్టు నెలకు సంబంధించి జాబ్ డేటా నిరుత్సాహంగా ఉండడం, చైనా వృద్ధిపై ఆందోళనలు ఆసియా మార్కెట్ల నష్టాలకు కారణమయ్యాయి. సెన్సెక్స్ ఉదయం 80,973.75 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైం ది. ఉదయం కాసేపటి వరకు నష్టాల్లో కొనసాగింది. తర్వాత లాభాల్లోకి వచ్చింది. ఇంట్రాడేలో 80,895.05-81,653.36 పాయింట్ల మధ్య కదలాడిన సూచి, చివరికి 375.61 పాయింట్ల లాభంతో 81,559.54 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 84.25 పాయిం ట్ల లాభంతో 24,936.40 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.95గా ఉంది. హిందుస్థాన్ యూని లీవర్, ఐసిఐసిఐ బ్యాంకు, ఐటిసి, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టెక్ మహీంద్రా, ఎన్‌టిపిసి, టాటా స్టీల్, టాటా మోటార్స్, పవర్ గ్రిడ్‌కార్పొరేషన్ వంటి షేర్లు నష్టాల్లోముగిసాయి. అంతర్జాతీయ విపణి లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 71.74 డాలర్ల వద్ద కొనసాగింది.

## సెబీకి ఏథర్ ఎనర్జీ దరఖాస్తు..



**ముంబై, సెప్టెంబరు 9:** దేశీయంగా మరో ఎలక్ట్రిక్ వాహన సంస్థ పబ్లిక్ ఇష్యూకు రాబోతోంది. హీరో మోటోకార్ప్ మద్దతు కలిగిన ఎల క్ట్రిక్ టూవీలర్ సంస్థ ఏథర్ ఎనర్జీ ఐపిఒకు సిద్ధమైంది. ఈ మేరకు సెబీకి ఐపిఒ పత్రాలను సోమవారం సమ ర్పించింది. ఐపిఒలో భాగంగా రూ.3,100 కోట్ల విలు వైన తాజా షేర్లతో పాటు ప్రమోటర్లు 2.2 ఈక్విటీ షేర్లను విక్రయించనున్నారు. ఆఫర్ ఫర్ సేల్‌లో భాగంగా ప్రమోటర్లయిన తరుణ్ సంజయ్ మెహతా, స్వప్నిల్ బబన్‌లాల్ జైన్ 10 లక్షల ఈక్విటీ షేర్లను విక్రయించ నున్నారు. ప్రమోటర్లతో పాటు కలాడియం ఇన్వెస్ట్‌మెంట్ లిమిటెడ్, నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ 2, 2 స్టేట్ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఐఐటిఎం ఇంక్యుబేషన్ సెల్ అండ్ ఐఐటిఎంఎస్ రూరల్ టెక్నాలజీ అండ్ బిజినెస్ ఇంక్యుబేటర్ సంస్థలూ వాటాలను విక్రయి స్తున్నాయి. ఓలా ఎలక్ట్రిక్ ఐపిఒకు వచ్చిన కొన్ని రోజులకే ఏథర్ కూడా ఐపిఒకు సిద్ధమవ్వడం విశేషం. ఇటీవల ఆ సంస్థ రూ.6415 కోట్లు మార్కెట్ నుంచి సమీక రించిన విషయం విదితమే. ఐపిఒ ద్వారా సమీకరించిన నిధులను మూలధన వ్యయాలకు, మహారాష్ట్రలో కొత్త తయారీ కేంద్రం ఏర్పాటుకు, ఆర్అండ్‌డికి వెచ్చించనున్నారు. యాక్సిస్‌కేపిటల్, జెఎం ఫైనాన్షియల్ బుక్ రన్నింగ్ మేనేజర్లుగా వ్యవహరించనున్నాయి.

## హుండాయ్ అల్కాజార్ నయా అవతార్..

**ముంబై, సెప్టెంబర్ 9:** కొత్త ఫీచర్లతో సరికొత్తగా అప్‌డేట్ చేసిన 7-సీటర్ ఎస్‌యువి హ్యుండాయ్ అల్కాజార్ నయా అవతార్‌ను హ్యుండాయ్ ఇండియా విడుదల చేసింది. 2024 హ్యుండాయ్ అల్కాజార్ ఫేస్‌లిఫ్ట్ పెట్రోల్ వేరియంట్‌ను రూ.14.99లక్షలు, డీజిల్ వేరియంట్‌ను రూ.15.99 లక్షల ప్రత్యేక ప్రారంభ ధరతో లాంచ్‌చేసింది. హ్యుండాయ్ అల్కాజార్ అమ్మకాలు గత కొనిన నెలలుగా నిస్తేజంగా ఉన్నాయి. ఇప్పుడొచ్చిన అప్‌డేట్‌తోనైనా ఈ ఎస్‌యువి నెలవారీ విక్రయాల సంఖ్య మరింత పెరుగుతుందని భావిస్తున్నారు. ఈ విభాగంలో టాటా సఫారి, మహీంద్రా ఎక్స్‌యువి నెలవారీ విక్రయాల సంఖ్య మరింత పెరుగుతుందని భావిస్తున్నారు. ఈ విభాగంలో టాటా సఫారి, మహీంద్రా ఎక్స్‌యువి700, ఎంజీ హెక్టర్, సిట్రోయెన్ సి3 ఎయిర్‌క్రాస్, కియా కారెన్స్ వంటివి దీనికి పోటీగా ఉన్నాయి. 2024 హ్యుండాయ్ అల్కాజార్ లుక్స్‌పరంగా క్రెటాను సాగదీసినట్లుగా ఉంటుంది. హెచ్-ఆకారంలో కనెక్ట్ చేసిన ఎల్ఇడి డిఆర్ఎల్‌లు, పెద్ద రేడియేటర్ గ్రిల్, విశాలమైన స్కఫ్ ప్లేట్‌తో బచ్-లుకింగ్ ఫ్రంట్ ఫేస్‌తో కూడిన బోల్డ్-లుకింగ్ డిజైన్ థీమ్ ఇందులో ఇచ్చారు. ఇక వాహనం ఇరువైపులా చేసిన పెద్ద మార్పులు ఏంటంటే, కొత్త 18 అంగుళాల డైమండ్-కట్ అల్లాయ్ వీల్స్, పెద్ద రియల్ క్వార్టర్ విండోస్, బ్లాక్-పెయింటెడ్ క్లాడింగ్, బ్రిడ్జ్-టైప్ రూఫ్ రెయిల్స్. అల్కాజర్ రియర్ ఫేస్ కూడా కొత్త స్పాయిలర్, రీవర్క్ చేసిన బంపర్, స్కిడ్ ప్లేట్ కోసం కొత్త డిజైన్‌తో భారీగా సర్దుబాట్లు చేశారు. సీక్వెన్షియల్ టర్న్ ఇండికేటర్‌లతో కనెక్ట్ చేసిన ఎల్ఇఇ టెయిల్‌ల్యాంప్‌లను కూడా దీనికి ఇచ్చారు. కొలతల విషయానికి వస్తే, అల్కాజర్ అవుట్‌గోయింగ్ మోడల్‌తో పోలిస్తే 2024 ఆల్కాజర్ 60 మిమిపొడవు, 10 మిమి వెడల్పు, 35 మిమీపొడవు అధికంగా ఉంటాయి. 2,760 ఎంఎం వీల్‌బేస్‌లో మాత్రం ఎటువంటి మార్పులేదు.



## గాలా ప్రెసిషన్ ఇంజినీరింగ్ లిస్టింగ్ భేష్


**ముంబై, సెప్టెంబర్ 9:** గాలా ప్రెసిషన్ ఇంజినీరింగ్ షేర్లు అస్థిర మార్కెట్లలో కూడా 41.78 శాతం ప్రీమియం ధర రూ.750 వద్ద బిఎస్ఇలో బలమైన ప్రవేశాన్ని నమోదు చేశాయి. ఇదే క్రమంలో ఎన్ఎస్ఇలో స్టాక్ 36.31శాతం ప్రీమియంతో రూ.721.10 రేటు వద్ద లిస్ట్ అయ్యాయి. వాస్త వానికి మెయిన్ కేటగిరీలో వచ్చిన ఐపిఒ ఇష్యూ సమయంలో ఒక్కో షేరును గరిష్టంగా రూ.529 ధరకు విక్రయించిన విషయం విదితమే. అయితే ఐపిఒ మార్కెట్లు ఊహించిన విధంగానే గ్రాండ్ ఎంట్రీ ఇచ్చింది. లిస్టింగ్ ముందు గ్రే మార్కెట్లలో కంపెనీ షేర్లు రూ.2456250 ప్రీమియం పలికాయి. అంటే దాదాపు 50 శాతం లిస్టింగ్ గెయిన్స్ ఊహించబడింది. కంపెనీ తన ఇష్యూను రిటైల్ ఇన్వెస్టర్ల కోసం సెప్టెంబర్ 2 నుంచి సెప్టెంబర్ 4 వరకు అందుబాటులో ఉంచింది. ఈ క్రమంలో కంపెనీ తన ఐపిఒ ప్రైస్ బ్యాండ్ ధరను రూ.503-529 వద్ద ఉంచింది. అలాగే లాట్ పరి మాణాన్ని 28 షేర్లుగా ప్రకటించింది. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ మార్కెట్ల నుంచి మొత్తం రూ.169.93 కోట్లను విజయ వంతంగా సేకరించింది. ఇందు లో రూ.135.34 కోట్ల వరకు తాజా ఆఫర్ ఉండగా, మిగి లిన మొత్తాన్ని 6,16,000 ఈక్విటీ షేర్లను కంపెనీ ఆఫర్ ఫర్‌సేల్ రూపంలో ఉంచింది.




# వాణిజ్యం

## బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ ఐపిఒకు భారీ స్పందన

**ముంబై, సెప్టెంబర్ 9:** బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ మెగా ఐపిఒకు ఇన్వెస్టర్ల నుంచి భారీ స్పందన లభిస్తోంది. సోమవారం ఉదయం ప్రారంభమైన ఈ ఐపిఒకు భారీ డిమాండ్ కొనసాగింది. ఐపిఒ ప్రారంభమైన నాలుగు గంటల్లోనే సబ్‌స్క్రిప్షన్ దాదాపు పూర్తయింది. రూ.6,560 కోట్లను మార్కెట్ నుంచి సమీకరించాలనే లక్ష్యంతో ఈ ఐపిఒ ప్రారంభమైంది. మధ్యా హ్నం ఎన్ఐఐ కోటా దాదాపు 1.95 రెట్లు ఓవర్‌సబ్‌స్క్రైబ్ అయింది. రిటైల్ కోటా కూడా దాదాపు 85శాతం సబ్‌స్క్రైబ్ అయింది. బజాజ్




హౌసింగ్ ఫైనాన్స్ ఐపిఒలో 68 కోట్ల షేర్లను విక్రయానికి ఉంచగా ఇప్పటికీ దాదాపు 59 కోట్లకుపైగా బిడ్లు దాఖలయ్యాయి. ఈ ఐపిఒలో బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ ఒక్కో షేరు ధరను రూ.66-70 శ్రేణి మధ్యలో కంపెనీ నిర్ణయిం చింది. ఈ ఐపిఒలో భాగంగా ఇన్వెస్టర్లు కనీసం 214 షేర్లతో కూడా ఒక లాట్‌కు బిడ్ దాఖలు చేయాల్సి ఉంటుంది. ఈ ఐపిఒ సెప్టెంబర్ 11వ తేదీన ముగియబోతోంది. 12వ తేదీన ఇన్వెస్టర్లకు షేర్లను అలాట్ చేస్తారు. 13వ తేదీన డీమాట్ అకౌంట్‌లోకి షేర్లు ట్రాన్స్‌ఫర్ అవుతాయి. 16వ తేదీన స్టాక్ మార్కెట్లలో షేర్లు లిస్టింగ్ జరుగుతుంది. తాజాఐపిఒలో భాగంగా రూ.3,560 కోట్ల విలువైన తాజా షేర్లను జారీ చేశారు. అలాగే మాతృసంస్థ అయిన బజాజ్ ఫైనాన్స్ రూ.3వేల కోట్ల విలువైన షేర్లను ఆఫర్ ఫర్ సేల్ ద్వారా విక్రయిస్తోంది. కాగా బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ సంస్థ 2023-24 ఆర్థిక సంవత్సరంలో 1731 కోట్ల రూపాయల నికర లాభాన్ని ఆర్జించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.